అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 12-11-2024

సంపుటి : 10 సంచిక : 313

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

16 పేజీలు వెల : 6.50

51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా



ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి ముర్ము

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ అత్యున్నత న్యాయస్థానం 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు ...15లో

ఫార్మా రగడ...

అధికారులపై బాధిత రైతుల ఆగ్రహం

ఫార్మా కంపెనీ ఏర్పాటుపై తీవ్ర నిరసన

ప్రజాభిప్రాయ సేకరణలో అధికారులకు చుక్కెదురు

వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి

కాడ ప్రత్యేకాధికారి వెంకటరెడ్డికి తీవ్ర గాయాలు

పలు వాహనాలు ధ్వంసం

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం

లగచర్లలో ఘటన..గ్రామంలో భారీ బందోబస్తు



నవతెలంగాణ-కొడంగల్

ముఖ్యమంత్రి నియోజకవర్గంలో 'ఫార్మా' రగడ రాజుకుంది. ఫార్మా విలేజ్ భూసేకరణపై చర్చించేందుకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. అధికారుల వాహనాలను ధ్వంసం చేశారు. కాడ అధికారి వెంకట్‌రెడ్డికి తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని లగచర్ల, పోలేపల్లి, హక్కింపేట్, రోటిబండ ప్రాంతాల్లో ఫార్మా విలేజీ ఏర్పాటుకు మూడు వేల ఎకరాలను సేకరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రైతులను ఒప్పించేందుకు అధికారులు ప్రయత్ని స్తున్నారు. అయితే రైతులు తమ భూములు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. ఫార్మా కంపెనీ వద్దని, తమ భూములు ఇవ్వబోమని అనేక రోజులుగా అయా గ్రామాల రైతులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటి బండ తండా రైతులతో లగచర్ల, హకీంపేట్ గ్రామాల మధ్యలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కొడంగల్ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు.

అయితే ఈ సమావేశానికి బాధిత గ్రామాల రైతులు హాజరుకాలేదు. ఊర్లకు దూరంగా సమావేశం నిర్వహించడంతో తాము రాలేమని బాధిత రైతులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఫార్మా భూ బాధితుడు సురేష్.. అభిప్రాయ సేకరణ చేపడుతున్న ప్రాంతానికి వెళ్లి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు.. రైతులు ఇక్కడికి వచ్చే పరిస్థితి లేదని, అధికారులే లగచర్లకు వచ్చి ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని కోరారు. దీనికి అధికారులు అంగీకరించి గ్రామానికి రాగా.. అప్పటికే అక్కడ ఆగ్రహంతో ఉన్న బాధిత రైతులు 'కలెక్టర్ గో బ్యాక్.. ఫార్మా కంపెనీ రద్దు చేయాలి.. మాకు న్యాయం చేయాలి.. మా భూములు ఇచ్చేది లేదు' అంటూ నినాదాలు చేస్తూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దాంతో కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా రైతులు ససేమిరా అన్నారు. ఈ క్రమంలోనే రైతులంతా అధికారులపై దాడికి పాల్పడ్డారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.. వెంటనే వాహనాల్లో కూర్చొని అక్కడి నుంచి వెళ్లిపోగా.. రైతులు వారిని వెంబడించి రాళ్లతో వారి వాహనాలను ధ్వంసం చేశారు. సమావేశం సమయంలో ఒక మహిళ వెనుక నుంచి వచ్చి కలెక్టర్ భుజంపై కొట్టినట్టు తెలిసింది. అక్కడే ఉన్న కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై మూకుమ్మడి దాడి చేశారు. అతని చొక్కా చింపడమే కాకుండా దాడి చేయడంతో ఆయన అక్కడే స్పృహ తప్పి పడిపోయారు. అక్కడున్న కొంతమంది జర్నలిస్టులు ఆయనకు నీళ్లు తాగించారు. తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. అయితే బాధిత రైతులు అక్కడితో ఆగకుండా అధికారుల వాహనాలపై ...7లో

దీన్ని దాడి అనకండి

లగచర్ల ఘటనపై స్పందించిన వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్



16లో..

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం

మల్టీ జోన్ 2 ఐజీ సత్యనారాయణ

ప్లాన్ ప్రకారమే కొంతమంది దౌర్జన్యం

త్రిసా నేతలు జి.విజయేందర్, మనోహర్ చక్రవర్తి

ఉద్యోగుల విధుల బహిష్కరణ,నల్లబ్యాడ్జీలతో నిరసనకు పిలుపు

13 మంది ఐఏఎస్‌ల బదిలీ

పర్యాటక శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటక శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్‌ను నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా కూడా ఆమె అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బదిలీ అయిన ఇ. శ్రీధర్‌కు దేవాదాయ శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి, రవాణా శాఖ కమిషనర్‌గా కే సురేంద్ర మోహన్‌ను, డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కొనసాగుతున్న కృష్ణభాస్కర్‌ను ట్రాన్స్ సీఎండీగా నియమించారు. పోస్టింగ్ ...15లో

ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

వివరాలు 15లో..

అందరి అభిప్రాయాలూ పరిగణనలోకి తీసుకుంటాం

బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ వెంకటేశ్వరరావు

వివరాలు 15లో..



కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

ప్రజాసమస్యలపై సర్కార్‌కు సూచనలివ్వాలి

10 నెలల్లో 50 వేల ఉద్యోగాలిచ్చాం

త్వరలో కొత్త రవాణా పాలసీ : ఎంవీఐలకు నియామక పత్రాలందజేతలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి, ప్రజాసమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి సలహాలు, సూచనలివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీఏ ప్రధాన కార్యాలయంలో కొత్తగా ఎంపికైన మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లకు (ఏఎంవీఐ) సీఎం నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 నెలల్లో తెలంగాణ ఏదో కోల్పోయిందంటూ ఫాంహౌస్‌లో ఉన్న ఓ పెద్ద మనిషి ఏదేదో మాట్లాడుతున్నారని కేసీఆర్‌నుద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేసీఆర్ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారే తప్ప తెలంగాణ ప్రజలు కోల్పోయిందేంలేదని అన్నారు. "నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు, రైతులు రైతు రుణమాఫీతో రుణ విముక్తు లయ్యారు. కోటి 5 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో లబ్ధి పొందారు. నష్టాల్లో ...16లో

మోడీ పరివార్‌ది విభజన సిద్ధాంతం

దేశాభివృద్ధి పథంలో గాంధీ పరివార్ : ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వివరాలు 16లో..

రవీంద్రభారతిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమంలో పలువురికి అవార్డుల ప్రదానం

ధాన్యం అంతటికీ బోనస్ ఇవ్వాలి

మద్దతు ధరకు కొనాలి : జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్నీ మద్దతు ధరతోపాటు బోనస్ అందించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మాత్రమే బోనస్ ప్రకటించిందని, అలా కాకుండా దొడ్డురకం ధాన్యానికి కూడా బోనస్ అందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం విక్రయించేందుకు అనేక నిబంధనలు పెట్టారని, దాన్ని సవరించాలని అన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పార పట్టేందుకు స్థలం, సమయం లేదని తెలిపారు. ఈ క్రమంలో మిల్లుల్లో నేరుగా పచ్చి ధాన్యాన్నే తీసుకుంటుండటం వల్ల రైతులు ఎక్కువగా అక్కడే అమ్ముకుంటున్నారని చెప్పారు.

మిల్లుల్లో అమ్మే ధాన్యాన్ని యూనిట్‌గా తీసుకోని అక్కడ ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వానాకాలం సీజన్‌లో రూ.2700 నుంచి రూ.3వేల వరకు ధర పెట్టారని, ఇప్పుడు రూ.2150 నుంచి రూ.2200 వరకే కొనుగోలు చేయడం సరి కాదన్నారు. నిబంధనలను సడలించి ధాన్యం అంతటికీ మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్‌చంద్ర, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి ఉన్నారు.

పత్తి కొనుగోళ్లు పున:ప్రారంభం

సీసీఐ నిబంధనలపై వ్యాపారుల సమ్మె

ఉదయం నిలిచిన కొనుగోళ్లు

సీసీఐ, మిల్లర్ల ప్రతినిధుల మధ్య చర్చలు ఫలప్రదం



నవతెలంగాణ-కాశిబుగ్గ/ఆదిలాబాద్‌టౌన్/మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/విలేకరులు

ఓ వైపు ధాన్యం.. మరోవైపు పత్తి కొనుగోళ్లలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంటను మార్కెట్‌కు తీసుకొస్తే తేమ పేరుతో ధాన్యం కొనుగోళ్లకు ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఎదురవుతు న్నాయి. పత్తి విషయంలో సీసీఐ కొత్త నిబంధనలతో వ్యాపారులు కాంటాలు వేసేందు కు ససేమిరా అంటున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొత్త నిబంధనలతో తాము నిరవధిక సమ్మె చేపడుతున్నట్టు కాటన్ మిల్లర్ల సంఘం, ట్రేడర్ల సంఘం ప్రకటించడంతో మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు నిలిచాయి. సీసీఐ పెట్టిన నిబంధనను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 318 జిన్నింగ్ మిల్లుల్లో సోమవారం ఉదయం పత్తి కొనుగోళ్లను బంద్ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సీసీఐ, కాటన్ మిల్లర్ల మధ్య చర్చల అనంతరం మధ్యాహ్నం కొనుగోళ్లను పున: ప్రారంభించారు.

రైతుల ఆందోళన

వ్యాపారుల సమ్మెపై ముందస్తు ...6లో

ఏపీ బడ్జెట్ రూ.2.94 లక్షల కోట్లు

రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



వివరాలు 15లో..

టీజీపీఎస్సీ చైర్మెన్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

సమర్పణకు తుది గడువు 20

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)లో చైర్మెన్ నియామకానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు రాష్ట్ర ...7లో



కేసీఆర్ ఎక్కడా.. ఈ చిచోరా సీఎం ఎక్కడ?

పదేండ్లలో గంగా-జమున తహజీబ్‌ను పాటించాం

మైనార్టీల అభివృద్ధికి కృషి చేశాం : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమంలో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ పదేండ్ల పాలనలో ఒక్క గంట కూడా కర్ఫ్యూ విధించకుండా గంగా-జమునా తహజీబ్‌ను పాటించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) అన్నారు. కేసీఆర్ ఎక్కడ, దసరా, దీపావళి పండుగల సమయంలో నెల మొత్తం కర్ఫ్యూ విధించిన చిచోరా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడ అని ప్రశ్నించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పేద ముస్లిం విద్యార్థులకు నోట్ బుక్కులు, స్టడీ మెటీరియల్‌ను కేటీఆర్ పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వచ్చిన కొత్తలో హిందూ-ముస్లింలమధ్య గొడవలు జరుగుతాయని అనుమానాలు వ్యాప్తి చేశారనీ, కానీ, కేసీఆర్ పదేండ్లలో దేశానికే ఆదర్శంగా ...7లో

కులగణన సర్వే సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలి

క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించాలి : ఉప ముఖ్యమంత్రి భట్టికి టీఎస్‌యూటీఎఫ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కులగణన సర్వే సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సోమవారం లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే నిర్వహణపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో భట్టి నిర్వహించిన సమావేశంలో చెప్పిన అభిప్రాయాలకు భిన్నంగా సర్వే ...6లో

వ్యవసాయ కూలీల కష్టాలు

యాంత్రీకరణతో ఉపాధికి దెబ్బ

భారత ఆర్థిక వ్యవస్థలో, ఉపాధి కల్పనలో వ్యవసాయ రంగానిది కీలక స్థానం. దేశంలో కోట్లాది మంది ప్రజలు ఈ రంగం మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారు. అయితే, ఈ రంగంలో యాంత్రీకరణ రోజురోజుకూ పెరిగిపోతోంది. దీంతో ఈ రంగం మీదనే ఆధారపడి ఉన్న వ్యవసాయ కూలీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వ్యవసాయ రంగంలో ఉపాధి కొరవడి, ఇతర రంగాల్లోకి వెళ్లటానికి తగిన నైపుణ్యాలు లేకపోవటంతో వారు తీవ్ర ఇబ్బందులనే ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు వారి ఉపాధికి, స్థిరమైన ఆదాయానికి హామీని ఇవ్వలేకపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలపై ప్రత్యేక దృష్టిని సారించి, వారికి నైపుణ్యాలను కల్పించాలని నిపుణులు, విశ్లేషకులు సూచిస్తున్నారు.

నైపుణ్యలేమితో ఇతర రంగాలకు వెళ్లలేని దుస్థితి

ఉపాధికి హామీనివ్వని కేంద్ర పథకాలు

ప్రభుత్వం వద్ద లేని సమగ్ర సమాచారం

కూలీల సమస్యలను పరిష్కరించాలి

వారి అవసరాలను తప్పక తీర్చాలి

ఇతర రంగాలకు సరిపోయేలా తగిన స్కిల్స్ అందించాలి

వ్యవసాయ నిపుణులు, విశ్లేషకుల వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌లో వ్యవసాయ కూలీలు అన్ని రకాలుగా వెనకబడి ఉన్నారు. తగిన మూలధనం, నైపుణ్యాలు లేకపోవటంతో ఇటు పట్టణాల వైపు, అటు ఇతర రంగాల వైపు వెళ్లి బతకలేని పరిస్థితులు వారివి. వ్యవసాయం చేసుకుందామనుకున్నా.. వారికి స్వంతంగా భూమి లేని దుస్థితి. 2011 జనాభా లెక్కల ప్రకారం.. భారత్‌లో దాదాపు 23 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వీరిలో 10.68 కోట్ల మంది వ్యవసాయ కూలీలు కావటం గమనార్హం. ఇది భారతీయ శ్రామిక శక్తిలో గణనీయమైన వాటాను కలిగి ఉన్నది. అయితే, ఇంతటి కీలకమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్న శ్రామిక శక్తి మాత్రం అనిశ్చిత పని పరిస్థితులు, తక్కువ కూలీలు, వేతనాలు, సీజనల్ నిరుద్యోగం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నది. ఇలాంటి సవాళ్ల నేపథ్యంలో వ్యవసాయంలో యాంత్రీకరణ వచ్చి చేరటం మరొక



పెద్ద సమస్యగా పరిణమించింది. దీంతో ఈ విధానం కార్మికులను ఉపాధికి దూరం చేస్తోందని వ్యవసాయ నిపుణులు, విశ్లేషకులు భావిస్తున్నారు.

వ్యవసాయ కూలీలు అంటే?

కూలీ కోసం ఇతరుల పంటలు, వ్యవసాయ పనుల్లో ఉండేవారిని వ్యవసాయ కూలీలు అంటారు. సాగు చేసే భూమి, ఉపయోగించే పరికరాలు కూడా వారివై ఉండవు. సాగు కోసం భూమిని సిద్ధం చేయటం, విత్తనాలను విత్తటం, మొక్కలు నాటటం, కలుపు తీయటం, పంటలకు నీరు పట్టటం, పంటలు కోయటం, నూర్పిడి చేయటం, పశువులు, కోళ్ల పెంపకం వంటి పలు వ్యవసాయ పనుల్లో వీరు నిమగ్నమై ఉంటారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది జీవనోపాధి మద్దతుకు, ఆహార భద్రతకు వ్యవసాయ కూలీల పాత్ర కీలకం. భారత కార్మిక శక్తిలో వ్యవసాయ కూలీల వాటా గణనీయంగానే ఉన్నది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) ప్రకారం భారత్‌లో 46.5 శాతం మంది వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు.

వ్యవసాయంలో 47శాతం యాంత్రీకరణే

ప్రస్తుతం దేశ అవసరాలకు అనుగుణంగా ...15లో

GAYATRI BIOORGANICS LIMITED

6-3-1090, TSR Towers, B Block, Third Floor, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500082, Telangana.
Website: www.gayatribioorganics.com, CIN: L24110TG1991PLC013512

30 సెప్టెంబర్,2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (మొత్తం రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-09-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-06-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ వార్షికం 30-09-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ వార్షికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన వార్షికం 31-03-2024 ఆడిట్‌చేసిన
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	-	-	-	-	-
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(17.81)	(21.33)	(11.42)	(39.14)	(30.92)	(68.12)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)(మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(17.81)	(21.33)	(11.42)	(39.14)	(30.92)	(68.12)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	(17.81)	(21.33)	(11.42)	(39.14)	(30.92)	(68.12)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(17.81)	(21.33)	(11.42)	(39.14)	(30.92)	(68.12)
ఈక్విటీ వాటా మూలధనం	7,878.81	7,878.81	7,878.81	7,878.81	7,878.81	7,878.81
ఇతర ఈక్విటీ -బేసిక్ మరియు డైల్యూటెడ్	(0.02)	(0.03)	(0.01)	(0.05)	(0.04)	(0.09)

గమనిక:
1) సెబీ (లిస్టింగ్ ఒబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 30,సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికం కొరకు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు సారాంశం పై విధంగా ఉన్నవి మరియు ఆడిట్‌చేయని ఫైనాన్షియల్ సిద్ధం చేయబడినవి. సదరు త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.gayatribioorganics.com పై అందుబాటులో ఉన్నవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For Gayatri Bioorganics Limited
సం/-
చైర్మన్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2024

7SEAS ENTERTAINMENT LIMITED

L72900TG1991PLC013074Plot No. 60, Flat No. 301, 3rd floor, "Abhi's Hiranya", Kavuri Hills,Madhapur Hyderabad Hyderabad TG 500033 IN

30-09-2024తో ముగిసిన త్రైమాసికం కోసం ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-09-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-06-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ వార్షికం 30-09-2024 ఆడిట్‌చేయని	ముగిసిన అర్థ వార్షికం 30-09-2023 ఆడిట్‌చేయని	ముగిసిన వార్షికం 31-03-2024 ఆడిట్‌చేసిన
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	389.82	362.42	286.06	752.24	561.03	1179.12
2	పూర్తి వ్యయాలు	347.3	328.04	263.01	675.34	513.01	1075.93
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	42.52	34.38	23.06	76.9	48.02	103.19
4	పన్ను ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	40.07	26.9	23.06	66.98	48.02	96.13
5	పన్ను తర్వాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	40.07	26.9	23.06	66.98	48.02	96.13
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	40.07	26.9	23.06	66.98	48.02	96.13
7	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ రూ.10/- చొప్పున)	2232.22	2232.22	1866.01	2232.22	1866.01	1866.01
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
	బేసిక్ :	0.18	0.12	0.12	0.3	0.26	0.52
	డైల్యూటెడ్ :	0.18	0.12	0.13	0.3	0.28	0.52

ముఖ్యాంశాలు:
1) 30-09-2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 11-11-2024 తేదీన నిర్వహించిన సమావేశంలో ఆమోదించబడినవి. ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్) ద్వారా కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 133 ప్రకారం ఆర్థిక ఫలితాలు రూపొందించబడినవి.
2) పైన పేర్కొన్న ఫలితాలు ఐఎన్‌డి ఎఎస్-34లోని నిబంధనలకు అనుగుణంగా మెజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్‌కు అనుగుణంగా రూపొందించబడినవి-ఇంటరిమ్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ సెక్షన్ 133 కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా సాధారణంగా భారత్‌లో అనుమతించబడిన నిర్దేశాలకు అనుగుణంగా రూపొందించబడినవి.
3) బిజినెస్ కంపెనీ యొక్క స్వభావం డెవలపింగ్ గేమింగ్ సాఫ్ట్‌వేర్.
4. గత సంవత్సరం యొక్క అంకెలు రీగ్రూపింగ్ చేయబడినవి, అవసరమైన చోట్ల పోలిక కోసం ఉపయోగించబడినవి.
5. కంపెనీ వారు సింగిల్ సెగ్మెంటును ఆపరేట్ చేస్తున్నారు, కాబట్టి సెగ్మెంట్ రిపోర్టింగ్ అవసరం లేదు. 6) ఆర్కేడ్ అండ్ స్పోర్ట్స్ (క్రికెట్) ప్లాట్‌ఫామ్స్ కొరకు క్రిస్మస్ సీజన్‌లో భాగంగా రెండుకొత్త మొబైల్ క్యాజువల్స్ కంపెనీ వారి ద్వారా విడుదల చేయబడును.

For 7Seas Entertainment Limited
సం/-
(ఎల్.మారుతి శంకర్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01095047

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2024

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఆశాజ్యోతి మండలపు/ మండలపు విశ్వ మోహన్/ LBHYD00003701576	షెడ్యూల్-ఎ : (స్థలం మొత్తం) ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం 19.95 ఎకరాలు, సర్వే నెంబర్లు 134(భాగం), 132(భాగం), 110(భాగం), 108(భాగం), 107 మరియు 104/2 మరియు 136/3, గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: ప్రయివేట్ స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు:రోడ్డు, పడమర: రోడ్డు, షెడ్యూల్(బి): (ప్రాజెక్ట్ స్థలం) ఆస్తికి సంబంధిం స్థలం యొక్క విస్తీర్ణం 7.27 ఎకరాలు, సర్వే నెంబర్లు 107& 108(పి) గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: ప్రయివేట్ స్థలం, దక్షిణం: ప్రయివేట్ స్థలం, ప్రస్తుతమున్న ఫేజ్-4 హెచ్‌ఐజి ఎ నివాసాలు, 40 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: జయభేరి స్థలం& 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర:బిట్ 4, ప్రస్తుతమున్న ఫేజ్ఎల్‌ఐజి ఎంఐజి నివాసాలు, షెడ్యూల్ (సి) (సంబంధిత ఫ్లాట్) ఆస్తికి సంబంధించి పాక్షికంగా పూర్తయిన కండోమినియం నెం.బే లారెల్ 2201, ఫ్లోర్ నెం.21& 22, టవర్ బే లారెల్ (టవర్ ఎఫ్), విస్తీర్ణం సీలబుల్ ప్రాంతం (నిర్మిత విస్తీర్ణం) 7562చ.అ. (7127చ.అ.) నిర్మిత విస్తీర్ణం 435చ.అ. టెర్రేస్ ప్రాంతం, దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 193చ.గ. (సంబంధిత ఫ్లాట్) మూడు కారు పార్కింగ్ లాట్స్‌తో పాటుగా, "బోటానికా లేకవుడ్, (ప్రాజెక్ట్), ఫేస్/ట్-1, స్థలం యొక్క విస్తీర్ణం 7.27 ఎకరాలు, సర్వే నెంబర్లు 107&108 (పి) గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సంబంధిత ఫ్లాట్ ఎరుపు వర్ణంలో ప్లాన్‌లో భాగంగా డిటీనేట్ చేయబడింది మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్, లాబీ& మెట్లు, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:06-11-2024	30/07/2024 Rs. 2,05,99,523.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:12, నవంబర్, 2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత సంతకందారు
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

SAMSRITA LABS LIMITED

(Formerly Known as DR Habeebullah Life Sciences Limited)

Regd. Office: 6-3-354/13/B2, Flat No.B2, Suryateja Apartments, Hindinagar, Punjagutta, Hyderabad-500082, Telangana State, India Contact No. 9490424639 II E-mail id: investorrelations@drhlsl.com, pcproductsindia@gmail.com
CIN No : L85110TG1996PLC099198 II Website : www.drhlsl.com

30 సెప్టెంబర్,2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-09-2024 ఆడిట్‌చేయనివి	గత సం.యొక్క ముగిసిన సంబంధిత 3 నెలలు 30-09-2023 ఆడిట్‌చేయనివి	గత సం. యొక్క ముగిసిన సంబంధిత 3 నెలలు 30-6-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ వార్షికం 30-09-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ వార్షికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	-	-	-	-	-
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(4.48)	(4.85)	(8.72)	(13.20)	(13.46)	(24.99)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(4.48)	(4.85)	(8.72)	(13.20)	(13.46)	(24.99)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(4.48)	(4.85)	(8.72)	(13.20)	(13.46)	(24.99)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-	-	-
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/-చొప్పున)	1,480.87	1,480.87	1,480.87	1,480.87	1,480.87	1,480.87
వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.10/-చొప్పున)						
బేసిక్:	(0.03)	(0.03)	(0.06)	(0.09)	(0.09)	(0.17)
డైల్యూటెడ్:	(0.03)	(0.03)	(0.06)	(0.09)	(0.09)	(0.17)

ముఖ్యాంశాలు:
1 30, సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి, మరియు ఆడిట్ కమిటీచే పరిమిత రివ్యూ చేయబడినవి మరియు సోమవారం, 11, నవంబర్,2024 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2 కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద మరియు భారతదేశంలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలు మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 నియమాలను అనుసరించి నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ (ఐఎన్‌డి ఏఎస్) అనుసరించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3 కంపెనీ ఒకే ఒక రిపోర్టబుల్ సెగ్మెంట్ అనగా హెల్త్ కేర్ సెక్టార్‌ను నిర్వహిస్తున్నది. కావున, సెగ్మెంట్ సమాచారంపై వేరుగా డిస్‌క్లోజర్ అవసరం లేదు.
4 పోల్చదం నిమిత్తం అవసరమైనచోట సంబంధిత గత సంవత్సరం/ కాలవ్యవధుల యొక్క అంకెలు రీ-గ్రూప్/ రీ-అరేంజ్ చేయబడినవి

For SAMSRITA LABS LIMITED
సం/-
కె. కృష్ణం రాజు
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (DIN 00874650)

ప్రదేశం: హైదరాబాద్
తేది:11-11-2024

ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- అవసరమైతే వ్యాపారులపై ఎస్మా ప్రయోగించండి : సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అవసరమైతే అలాంటి వ్యాపారులపై ఎస్మా ప్రయోగించాలని సూచించారు. రాష్ట్రంలో పలుచోట్ల రైతులను మార్కెట్లలో వ్యాపారులు ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు దృష్టికి రావడంపై సోమవారం సీఎం స్పందించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు.

రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలనీ, ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
OS No. 3160 of 2021

Between :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep. by its POA Holder and Manager, Mr. Lokesh Kumar Siddabattula S/o. Apparao, Aged 34 years R/o. Hyderabad. ...Plaintiff

And

Abdul Khaja Pasha

To,
Abdul Khaja Pasha
S/o. Sattar Sab Abdul, Aged about: 36 years, Occ: Private Employee, R/o: 15-21-194, Plot No. 65/1, 3rd Floor, Balajinagar, Near Ysr Statue, Kukatpally, Hyderabad- 500072 ...Defendant

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 02-12-2024 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
OS No. 2891 of 2019

Between :
M/s. ICICI Bank Limited.
Represented by its Power of Attorney Holder ...Plaintiff
And
Gurram Rekha Goud, W/o. Damodar Goud Age: about 25 yrs, Occ: Business, R/o. Plot No. 15, Road No. 1, Rajeev Nagar, Tirmalgiri, Besides Siddi Vinayaka Play School, Hyderabad- 500015.
Also at
H. No. 9-9142, Ram Nagar, Besides Doordarshan Kendra, Karimnagar, Telangana- 505001. ...Defendant

Please take Notice that the above OS No. 2891 of 2019 is posted for your appearance in the above suit on 04-12-2024.
If you fail to attend before the Hon'ble Court in the above suit on 04-12-2024 at 10:30 A.M. the matter will be decided Exparte.

By order of the Hon'ble XIX Junior Civil Judge: At: Hyderabad Dist.
Hyderabad 05-11-2024
G. Adrian Kiran Raj
Advocate

కేసుల నుంచి తప్పించుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ టూర్

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేసుల నుంచి తప్పించుకునేందుకే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిల్లీ పర్యటనకు వెళ్తున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిగా పోలీసుల విచారణకు కేటీఆర్ సహకరించాలని సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని రవాణాశాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన కార్‌రేస్‌లో ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విచారణలో తేలిందనీ, ఇందుకు సంబంధించి ఆయనపై చర్యలు తీసుకునేందుకు గవర్నర్ అనుమతి కోరామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎక్కడ జైలుకు వెళ్లాల్సి వస్తుందేమోననే భయంతో ఢిల్లీలోని బీజేపీ నాయకులతో బేరం కుదుర్చుకునేందుకు కేటీఆర్ వెళ్లారని ఎద్దేవా చేశారు. అమృత్ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలకు పాల్పడిందని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. "మేం ఎవర్నీ జైల్లో పెడతామని అనలేదు.

అమృత్ పథకంలో అవినీతి జరిగితే కేంద్రానికి ఫిర్యాదు చేయవచ్చు. కానీ, మీ మీద జరిగే విచారణను తప్పించుకునేందుకే ఢిల్లీ వెళ్తున్నట్లు తెలుస్తోంది. విచారణకు సహకరించండి. మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి" అని కేటీఆర్‌కు పొన్నం సూచించారు.

కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ఆగిన పత్తి కొనుగోళ్లు

- మాజీమంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్ళు నిలిచిపోయాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అకాల వర్షాలతో దిగుబడి తగ్గి ఇప్పటికే నష్టపోయిన పత్తి రైతులకు, కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం శాపంగా మారడం శోచనీయమని తెలిపారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కనీస మద్దతు ధరకు కూడా అమ్ముకోలేని దుస్థితికి తెలంగాణ రైతాంగాన్ని చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని విమర్శించారు. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, మిల్లుల యాజమాన్యాలు ప్రకటిస్తే సమస్యకు పరిష్కారం చూపే కనీస ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పత్తి రైతులు రోడ్లెక్కి లబోదిబోమంటుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా.. లేనట్లా? రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అలసత్వం, సమన్వయ లోపంతో పత్తి రైతులు చిత్తవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఫోటోలకు ఫోజులిచ్చిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారు? పంట చేతికి వచ్చిన ఈ సమయంలో రైతుల జీవితాలతో చెలగాటమాడటం ఏమిటి? మిల్లుల వద్దకు చేరిన పత్తి లారీల లోడ్లతో రైతులు ఎన్ని రోజులు ఎదురుచూడాలి? పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడానికి సమయం ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులకు రైతుల సమస్యలు పట్టించుకునే సమయం లేదా? తేమ శాతం సడలింపు, కొత్త నిబంధనల విషయమై ఢిల్లీకి వెళ్లి సీసీఐ అధికారులకు విజ్ఞప్తి చేసే తీరిక లేదా? అంటూ ప్రశ్నలు వర్షం కురిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి తేమ శాతం సహా ఇతర నిబంధనల విషయంలో కేంద్రంపై, ఒత్తిడి తేవాలనీ, అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.
బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	టొంగు రాణి / ఆముదాల గౌరమ్మ రవీంద్రరెడ్డి / LBRJY00005176255	(రుణ పత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కవరైనది :- డోర్ నెం.1-148, సర్వే నెం.93/6లో, రాయలం గ్రామం మరియు జిపి వద్ద ఉన్నది, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా., (ఏరియా విస్తీర్ణం : 145.88 చ.గజాలు., ఉత్తరం: మట్టపర్తి యేసు యొక్క భూమి, దక్షిణం : జాయింట్ రోడ్, తూర్పు : వేము సోమేశ్వర శర్మ యొక్క భూమి, పడమర: వి.రాఘవరాజు మరియు ఇతరుల యొక్క భూమి./ లాంఛనప్రాయ స్వాధీనత: 07.11.2024.	15/04/2024 Rs. 28,43,878.00/-	రాజమండ్రి

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 12, 2024,
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

ALPHA GEO (INDIA) LIMITED

CIN: L74210TG1987PLC007580
Regd Office: 802, Babukhan Estate, Basheerbagh, Hyderabad – 500001
Corporate Office: Plot No. 77 & 78,2nd Floor, Kamalapuri Colony, Phase III, Banjara Hills, Hyderabad -500073 Tel: 040-23550502/ 503,
Email: info@alphageoindia.com, Website: www.alphageoindia.com

Extract of Unaudited Consolidated Financial Results for the Quarter and Six Months Ended September 30, 2024 (Rs. In Lakhs)

S. No.	Particulars	For the Quarter ended 30.09.2024	For the Six Months ended 30.09.2024	For the Quarter ended 30.09.2023
1	Total Income from Operations	1869.45	4395.93	238.82
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	196.62	573.21	(403.71)
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	196.62	573.21	(403.71)
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	166.91	569.23	(433.78)
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	188.50	589.06	(380.57)
6	Equity Share Capital (Paid Up)	636.48	636.48	636.48
7	Reserves (excluding Revaluation Reserve)	-	-	-
8	Earnings Per Share of Rs. 10/- each (for continuing and discontinued operations):			
	Basic:	2.79	8.68	(6.78)
	Diluted:	2.79	8.68	(6.78)

1.The above is an extract of the detailed Statement of Unaudited Consolidated Financial Results for the quarter and six months ended September 30, 2024 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and the above said detailed format of the Unaudited Consolidated Financial Results for the quarter and six months ended September 30, 2024 is available on the Stock Exchange Websites - www.nseindia.com; www.bseindia.com and also at Company's website: www.alphageoindia.com 2. The abstract of the Unaudited Standalone Financial Results for the Quarter and Six Months ended September 30, 2024 is as given below:

(Rs. In Lakhs)

Particulars	For the Quarter ended 30.09.2024	For the Six Months ended 30.09.2024	For the Quarter ended 30.09.2023
Total Revenue from Operations	1869.45	3739.05	238.82
Profit before tax from continuing operations	218.54	451.93	(363.82)
Profit after tax from continuing operations	176.85	466.99	(393.89)
Profit / (Loss) from discontinuing operations	-	-	-
Other Comprehensive Income (Net of Tax)	7.85	2.85	0.08
Total Comprehensive Income	184.70	469.84	(393.81)

The detailed Statement of Unaudited Standalone Financial Results for the quarter and six months ended September 30, 2024 is available on the Stock Exchange Websites- www.nseindia.com; www.bseindia.com and also at the Company's website: www.alphageoindia.com

Hyderabad
11.11.2024

For Alphageo (India) Limited
Dinesh Alla
Chairman and Managing Director

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.
బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఎం/ఎస్ తులసి అండ్ కంపెనీ / ఎం/ఎస్ శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ పవర్ లిమిటెడ్/ వి ఎస్ ఆర్ ఆంజనేయులు వట్టెం/ శ్రీ శ్రీనివాస లాజిస్టిక్స్ / వివి నాగలక్ష్మి/వట్టెం శ్రీనివాస్/ LBHYD00005235707/ LBHYD00005344436	మున్సిపల్ నెం.6-3-802 కలిగియున్న మొత్తం భాగం, మొదటి అంతస్తులో, 2953.75 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగియున్నది, అవిభాజ్య వాటా 91.35 చ.గజాలతో, అమీర్‌పేట వద్ద ఉన్నది, హైదరాబాద్, సేల్ డీడ్ నెం. 96/96., ఉత్తరం: కాంప్లెక్స్ యొక్క బహిరంగ స్థలం మరియు మొహిసిన్ కాంప్లెక్స్ కాంపౌండ్, దక్షిణం : మొదటి అంతస్తులో మార్గదర్శి చిట్‌ఫండ్ ఆఫీసు కాంప్లెక్స్, తూర్పు : మొదటి అంతస్తులో వెండర్ యొక్క ఆఫీసు కాంప్లెక్స్, పడమర: 100" వెడల్పు రోడ్.,మున్సిపల్ నెం.6-3-802 కలిగియున్న మొత్తం భాగం, మొదటి అంతస్తులో, 2953.75 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగియున్నది, అవిభాజ్య వాటా 91.35 చ.గజాలతో, అమీర్‌పేట వద్ద ఉన్నది, హైదరాబాద్, సేల్ డీడ్ నెం. 63/96., ఉత్తరం: కాంప్లెక్స్ యొక్క బహిరంగ స్థలం మరియు మొహిసిన్ కాంప్లెక్స్ కాంపౌండ్, దక్షిణం : మొదటి అంతస్తులో జీతారామ్ ఫైనాన్స్ అండ్ ఇన్వె.లిమిటెడ్ ఆఫీసు కాంప్లెక్స్, తూర్పు : రోడ్, పడమర:మొదటి అంతస్తులో వెండర్ యొక్క ఆఫీసు కాంప్లెక్స్, అనుబంధం "ఎ"లోని జాబితా డాక్యుమెంట్ల కాపీలను మేం పరిశీలించాం, ఈ లెటర్‌కు పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించిన వాటిలో, సహజ వ్యక్తుల అందరి యొక్క చట్టబద్ధ సామర్థ్యత, అన్ని సంతకాల యథార్థత, మాకు సమర్పించిన అన్ని పత్రాల యొక్క అధీకృత ధ్రువీకరణ లేదా ఫోటోకాపీల ప్రకారం మరియు పత్రాలలోని అన్ని వాస్తవాల యొక్క కచ్చితత్వం మరియు పరిపూర్ణత., / లాంఛనప్రాయ స్వాధీనత: 06.11.2024.	06/08/2024 Rs. 6,23,66,738.72/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 12, 2024,
ప్రదేశం : హైదరాబాద్ & రాజేంద్రనగర్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

VISHNU CHEMICALS LIMITED

CIN: L85200TG1993PLC046359
Regd. Off: Plot No. C-23, Road No. 8, Film Nagar, Jubilee Hills, Hyderabad – 500 096
Tel: 040-23396817, 23327723/ 29; Fax: 040-23314158
Website: www.vishnuchemicals.com; Email id: investors@vishnuchemicals.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన రెండో త్రైమాసికం మరియు అర్ధవార్షికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్: ముగిసిన అర్థ వార్షికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన అర్థ వార్షికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	26432.12	52249.68	26523.10	34383.83	68270.89	30794.22
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలకు ముందు)	2226.06	5640.30	2962.15	3044.54	7053.48	3082.93
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	2226.06	5640.30	2962.15	3044.54	7053.48	3082.93
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	1694.30	4326.46	2378.34	2284.01	5330.67	2398.74
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	1692.06	4321.97	2375.72	2679.45	5964.05	2396.12
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ము.వి.రూ.2/- చొప్పున)	1310.54	1310.54	1310.54	1310.54	1310.54	1310.54
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (వార్షికం కానిది)						
	బేసిక్: (రూ.)	2.59	6.60	3.74	3.49	8.14	3.77
	డైల్యూటెడ్: (రూ.)	2.59	6.60	3.74	3.49	8.14	3.77
		(Not annualised)	(Not annualised)	(Not annualised)	(Not annualised)	(Not annualised)	(Not annualised)

గమనికలు : సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 30, సెప్టెంబర్,2024తో ముగిసిన రెండో త్రైమాసికం మరియు అర్థ వార్షికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణ్మాతక ఫార్మాట్‌కు పైన పేర్కొన్నవి సారాంశం. సదరు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 11,నవంబర్, 2024 తేదీన నిర్వహించిన కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. వీటి పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nse-india.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.vishnuchemicals.com పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరఫున మరియు కొరకు
For Vishnu Chemicals Limited
సం/-
సిహెచ్. మంజుల
డైరెక్టర్
DIN: 01546339

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11,నవంబర్, 2024

చీపురు పట్టరు.. శుభ్రం చేేయరు

పారిశుధ్యంలోనూ కేటుగాళ్లు | వాల్మీకీలతో పని చేయించి జీతాన్ని పొందుతూ.. రికార్డుల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా చలామణి

సబ్‌కాంట్రాక్టులతో జనరల్ కులాల దోపిడీ

- నష్టపోతున్న వాల్మీకీలు, కింది కులాలు
- శానిటేషన్ విభాగంలో భారీ స్కాం
- రాజస్థాన్‌లో ఆందోళన కలిగిస్తున్న పరిస్థితులు



న్యూఢిల్లీ : భారత్‌లో పారిశుధ్య విభాగంలో 'ప్రాక్సీ(ఒకరికి బదులు ఇంకొకరు పని చేయటం)' రూపంలో భారీ స్కాం జరుగుతున్నది. అసలు పారిశుధ్య పనులకే ఇష్టపడని కొన్ని జనరల్ కేటగిరి కిందకు వచ్చే పెత్తందారీ కులాలు ఇందులో భాగమవుతున్నాయి. శానిటేషన్ విభాగంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతున్న జనరల్ కులాల వారు.. వారు చేయాల్సిన పారిశుధ్య పనులను మాత్రం ఇతరుల చేత చేయిస్తున్నారు. ఇందుకోసం వారు సబ్‌కాంట్రాక్టును చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇతరులకు తక్కువ మొత్తం చెల్లిస్తూ.. పారిశుధ్య పనులను చేయిస్తున్నారు. రికార్డుల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ.. సర్కారు నుంచి జీతాలు, ఇతర అలవెన్సులు పొందుతూ.. కింది కులాల వారితో పనులు చేయిస్తూ దోపిడీకి తెరలేపుతున్నారు. ముఖ్యంగా, ఎన్నో తరాల నుంచి పారిశుధ్య పనుల్లో ఉండే వాల్మీకులు.. పెత్తందార్ల చేసే శ్రమ దోపిడీకి బలవుతున్నారు. ముఖ్యంగా, రాజస్థాన్‌లో ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి.

రాజస్థాన్‌లో ఉండే పుష్పా దేవీ (50).. గత 30 ఏండ్లుగా పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్నది. అయితే, ఆమె చేసే ఆ పనితో లాభపడేది మాత్రం వేరొకరు. కేవలం సగం జీతానికే ఆమె పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్నది. ఏండ్ల నుంచి వస్తున్న వివక్షకు సాక్షిభూతంగా ఆమె పరిస్థితి కనిపిస్తున్నది. ఆమె ప్రతిరోజూ వేకువజామున నిద్రలేచి.. జోద్‌పూర్‌లోని ఐకానిక్ క్లాక్ టవర్‌కు ఐదు కిలో మీటర్లు రబ్బరు చెప్పులతో నడిచి వెళ్తుంది. అక్కడ మార్కెట్లు తెరిచేలోపే.. ఆ ప్రాంతంలో చెత్తా, చెదారాన్ని ఊడ్చి శుభ్రంగా ఉంచుతుంది. పారిశుధ్య కార్మికురాలిగా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఆమె మాత్రం జోధ్‌పూర్ నగర నిగమ్‌లో పేరోల్‌పై లేకపోవటం గమనార్హం. కారణం.. వేరొకరి చేయాల్సిన పనిని ఆమె చేత చేయించటమే. దీనినే ప్రాక్సీ, బద్లీ అని కూడా అంటారు.

'మా ఉద్యోగాలను లాక్కుంటున్నారు'

ఈ పద్ధతి ద్వారా దేశవ్యాప్తంగా వాల్మీకీ పారిశుధ్య కార్మికులు తక్కువ చెల్లింపులను పొందుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాజస్థాన్‌లో మాత్రం ఈ పరిస్థితి తీవ్రంగా ఉన్నది. 2018లో రాజస్థాన్ ప్రభుత్వం పారిశుధ్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ విధానాన్ని కూడా తీసుకొచ్చింది. జనరల్ కేటగిరీ, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు కోటాలనూ కల్పించింది. అయితే, పారిశుధ్య పనుల్లో ఎన్నో తరాల నుంచి ఉంటున్న వాల్మీకులు మాత్రం విస్మరించబడటం గమనార్హం. పెత్తందారీ కులాల వారు మాత్రం ప్రభుత్వ స్వీపర్ ఉద్యోగాలను లాక్కుంటున్నారు. కానీ, ఆ పనిని మాత్రం వారు చేయకుండా, వేరొకరితో చేయిస్తున్నారు. "జనరల్ విభాగం వారు మా ఉద్యోగాలను లాక్కుంటున్నారు. మాకు ఈ పని తప్పనిసరి. మేము మా పిల్లలను పోషించుకోవాలి. మాకు ఇంకో అవకాశం లేదు. వారు(జనరల్ కేటగిరివారు) మా ఉద్యోగాలు కోరుకుంటారు. కానీ, మా పనిని మాత్రం చేయాలనుకోరు" అని పుష్పా తన ఆవేదనను వ్యక్తం చేశారు. బద్లీగా పని చేస్తున్న ఆమె.. ప్రభుత్వం చేసే చెల్లింపులు, ప్రయోజనాలు, భద్రతకు నోచుకోని పరిస్థితి ఉన్నది. " నేనే ప్రభుత్వ పారిశుధ్య కార్మికురాలిని అయ్యుంటే.. నాకు ప్రతి నెలా రూ. 20 వేల చొప్పున జీతం లభించేది. మెడికల్ ఇన్సూరెన్స్, పెన్షన్ వచ్చేది. బదులుగా, నెలకు రూ.5 వేలకు నేను పని చేయాల్సి వస్తున్నది" అని ఆమె వాపోయింది. ఈ సమస్య పారిధ్య విభాగంలో పని చేస్తున్న కార్మికులలో చాలా మందిలో ఉన్నది. సాధారణంగా గత కొన్నేండ్లుగా ప్రభుత్వ పారిశుధ్య కార్మికులుగా వాల్మీకీలను నియమించే సాంప్రదాయం ఉండేది. అయితే, వీటిని జనరల్, ఇతర కులాల వారు పొందుతుండటం ఆందోళన కలిగించే అంశమని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

'సఫాయి' ఉద్యోగాలకు గ్రాడ్యుయేట్లు దరఖాస్తు

ప్రభుత్వ ఉద్యోగం కావటం, ఇతర అలవెన్సులు, ఉద్యోగ భద్రత ఉండటంతో పారిశుధ్య కార్మికులు (సఫాయి కర్మచారి)గా పని చేయటానికి ఇతర కులాలవారు, ఉన్నత విద్యనభ్యసించిన వారు సైతం వెనకాడటం లేదు. ఈ ఏడాది ప్రారంభంలో, హర్యానా కౌషల్ రోజ్‌గార్ నిగమ్ అనే ఒక ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగాల పోర్టల్ ద్వారా శానిటేషన్ ఉద్యోగాల కోసం దాదాపు 46 వేల మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవటం గమనార్హం. పెత్తందారీ కులాల శానిటేషన్ కార్మికులు చీపురుపట్టి పని చేసే పరిస్థితే ఉండదని హర్యానా వాల్మీకి శానిటేషన్ వర్కర్లు చెప్తున్నారు. బదులుగా, వారు చేసే పనిని వాల్మీకీలతో సబ్‌కాంట్రాక్టు చేసుకుంటున్నారని తెలిపారు.

ప్రాక్సీ వాస్తవమే : అధికారులు

పారిశుధ్య విభాగంలో జరుగుతున్న ఈ అవినీతిని రాజస్థాన్‌లో అధికారులు సైతం ఒప్పుకుంటున్నారు. ఈ సమస్య చాలా లోతుకు పాతుకుపోయిందని అంటున్నారు. అయితే, ఇది ఏ ఒక్క రాజస్థాన్‌కు మాత్రమే పరిమితం కాలేదని జోధ్‌పూర్ నగర్ నిగమ్ మునిసిపల్ కమిషనర్ డాక్టర్ టి.శుభమంగళ అన్నారు. ప్రస్తుతం వెయ్యికి పైగా ప్రాక్సీ వర్కర్లు ఉన్నారనీ, బయోమెట్రిక్ హాజరు విధానంతో ఈ సమస్యను అంతం చేయటానికి మునిసిపల్ కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

తగ్గిపోయిన 'పారిశుధ్య' ఉద్యోగాలు

2004-2021 మధ్య ప్రభుత్వ పారిశుధ్య ఉద్యోగాలు చాలా తగ్గిపోయాయి. ఈ పోస్టుల నియామకాలను కాంట్రాక్టర్లకు అప్పగించారని ఒక వార్త సంస్థ తన విశ్లేషణలో వెల్లడించింది. స్వీపర్ పోస్టులను కేంద్రం తగ్గించింది. 2003లో 1.26 లక్షలుగా ఉంటే.. 2021 నాటికి అవి 44 వేలు మాత్రమే ఉండటం గమనార్హం. ఇందులో దళితుల వాటా 58 శాతానికి పైనుంచి 32 శాతానికి పడిపోయింది. సాంప్రదాయంగా, వాల్మీకీ-మెహ్తార్ కమ్యూనిటీ పారిశుధ్య పనిని చేస్తూ వస్తున్నది. భవిష్యత్తులోనూ ఇది అలాగే కొనసాగుతుంది. బిష్ణోయి, చౌదరీ, బ్రాహ్మణ కులాల వారు శానిటేషన్ వర్కర్లుగా ఉద్యోగాలు పొందుతున్నారు. కానీ, వారు ఈ పారిశుధ్య పనినే చేయరు. శానిటేషన్ పనిని అసహ్యంగా చూస్తారు" అని అఖిల భారతీయ దళిత మహాసభ అధ్యక్షులు సర్దార్ ప్రకాశ్ సింగ్ విద్రోహి అన్నారు. ఇకనైనా ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టి.. ప్రాక్సీ భూతాన్ని పారదోలాలని వాల్మీకీలు డిమాండ్ చేస్తున్నారు. పారిశుధ్య పనుల్లో తమకు ప్రాధాన్యతనిచ్చి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

వాల్మీకీల రెండు వారాల ఆందోళన

ఇలా ప్రాక్సీ సమస్యను నివారించటం కోసం ఢిల్లీ కోర్టు శానిటేషన్ కార్మికుల ఫోటో-ఆధారిత హాజరుకు ఆదేశించింది. 2019లో పంజాబ్‌లో 30 మంది ప్రభుత్వ సఫాయి కర్మచారీలు తన పనిని సబ్‌కాంట్రాక్టుకు ఇచ్చినట్టు అధికారులు గుర్తించారు. పారిశుధ్య కార్మికుల నియామకాల్లో తమకు ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది ఆగస్టులో వాల్మీకీ వర్కర్లు రెండు వారాల ఆందోళనకు దిగారు. జనరల్ కేటగిరివారు పనులు చేయకుండా వాల్మీకీలకు తక్కువ వేతనంతో అప్పగిస్తున్నారని ఆరోపించారు.

ప్రజలను మభ్యపెట్టి.. కార్పొరేట్లకు మేలు

నవతెలంగాణ -వీపనగండ్ల



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను మభ్యపెడుతూ.. కార్పొరేట్లకు మేలు చేసేలా వ్యవహరిస్తే సహించేది లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్ అన్నారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభ సోమవారం రెండో రోజు కొనసాగింది. ముందుగా సీపీఐ(ఎం) జెండాను వీపనగండ్ల మాజీ ఉప సర్పంచ్ పెదరాముడు ఆవిష్కరించారు. అమరవీరులకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్, రాష్ట్ర నాయకులు భూపాల్, వెంకట్ రాములు, కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, సీనియర్ నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మహాసభలో వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ప్రజలను మభ్యపెడుతూ.. కార్పొరేట్లు, కాంట్రాక్టర్లకు మేలు చేస్తే ఊరుకునేది లేదని, ప్రజా పోరాటాలు చేపడతామని అన్నారు. ప్రపంచంలో కార్మికవర్గం తమ జీతాల పెంపు కోసం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటాలు చేస్తోందని చెప్పారు. శ్రీలంకలో వామపక్ష నాయకులు అధికారంలోకి రావడాన్ని గుర్తు చేశారు. ఇతర దేశాలు వామపక్షాల వైపు అడుగులు వేస్తున్నాయన్నారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక తమ విధానాలను మరింత వేగంగా అమలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నిక (జమిలీ) నిర్వహణకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. జమిలీ ఎన్నికలకు వ్యతిరేకంగా కేరళలో వామపక్ష ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. హిందూ మతోన్మాదాన్ని పెంచి పోషించేందుకు ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోత పథకం నిర్మాణ కాంట్రాక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ మంత్రివర్గంలో ఉన్న మంత్రికి అప్పగించారని ఆరోపించారు. మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు, లక్ష్మి, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, తుంకుంట భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది తదితరులు పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్

సీపీఐ(ఎం) కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శిగా కూశన రాజన్న

నవతెలంగాణ-కాగజ్‌నగర్



సీపీఐ(ఎం) కుమురంభీం - ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శిగా కూశన రాజన్న ఎన్నికయ్యారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో కాగజ్‌నగర్‌లో జిల్లా మూడో మహాసభ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కూశన రాజన్నను జిల్లా కార్యదర్శిగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులుగా ముంజం ఆనంద్‌కుమార్, ముంజం శ్రీనివాస్, జె.రాజేందర్, అనిత, శారద, నేర్పల్లి అశోక్, దిగిడ బక్కన్న, చాపిలె సాయికృష్ణ, కొరెంగ మాలాశ్రీ, గెడం టీకానంద్‌తోపాటు కో ఆప్షన్ సభ్యున్ని ఎన్నుకున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి బండారు రవికుమార్ తెలిపారు.



భారత్‌లో అసాధారణ వాతావరణం

ఒకప్పుడు వందేండ్లకోసారే

- ఇప్పుడు ఐదేండ్లకోసారి
- ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో 93 శాతం ఈ విధంగానే
- తీవ్ర పరిస్థితుల కారణంగా 3238 మరణాలు
- 32 లక్షల హెక్టార్లలో పంటపై ప్రభావం
- 2.35 లక్షలకు పైగా ఇండ్లు డ్యామేజ్
- సీఎస్ఈ నివేదిక సమాచారం

న్యూఢిల్లీ : భారత్‌లో అసాధారణ వాతావరణ పరిస్థితులు ఆందోళనను కలిగిస్తున్నాయి. ఎప్పుడో వంద సంవత్సరాలకు ఒకసారి చోటు చేసుకునే ఈ కఠిన పరిస్థితులు.. ప్రస్తుతం ఐదేండ్లలోపే సంభవిస్తున్నాయి. క్లైమేట్ ఇండియా 2024: ఏన్ అసెస్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌ట్రీమ్ వెదర్ ఈవెంట్స్' పేరుతో ఒక వాతావరణ సంస్థ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ (సీఎస్ఈ) విడుదల చేసిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నివేదిక సమాచారం ప్రకారం.. భారత్‌లోని కొన్ని ఇతర ప్రాంతాలు ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో 93 శాతం రోజులు ఏదో ఒక తీవ్రమైన వాతావరణ పరిస్థితిని ఎదుర్కొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ మార్పులు గత ఏడాదులతో పోలిస్తే దారుణంగా క్షీణించిన కారణంగానే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని నిపుణులు అంటున్నారు. "2024లో, భారత్ మొదటి తొమ్మిది నెలల్లో, అంటే 274 రోజుల్లో 255 రోజులు(93 శాతం రోజులు) వేడి, చల్లని గాలులు, సైక్లోన్లు, భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నది. మధ్యప్రదేశ్ 176 రోజులతో భారత్‌లో మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువగా అసాధారణ వాతావరణాన్ని చూసింది. కేరళలో అత్యధికంగా 550 మరణాలు నమోదయ్యాయి. తర్వాతి స్థానాల్లో మధ్యప్రదేశ్ (353), అసోం (256)లు ఉన్నాయి. ఏపీలో అత్యధిక సంఖ్యలో 85,806 ఇండ్లు డ్యామేజ్ అయ్యాయి. 142 రోజుల తీవ్రమైన వాతావరణ పరిస్థితులను చూసిన మహారాష్ట్రలో 60 శాతానికిపైగా పంట ప్రాంతం ప్రభావితమైంది. విపత్తుల కారణంగా బెంగాల్ రాష్ట్రం రెండు లక్షల హెక్టార్లలో పంట నష్టాన్ని చూసింది" అని నివేదిక పేర్కొన్నది.

"ఈ రికార్డు గణాంకాలు వాతావరణ మార్పును ప్రతిబింబిస్తున్నాయి. ఇలాంటివి వంద ఏండ్లకు ఒకసారి సంభవిస్తాయి. కానీ, ప్రస్తుతం ప్రతి ఐదేండ్లు లేదా అంతకంటే తక్కువ కాలంలోనే ఇవి చోటు చేసుకుంటున్నాయి" అని సీఎస్ఈ డైరెక్టర్-జనరల్ సునితా నారైన్ అన్నారు. భారత్‌లో ఈ ఏడాది తొమ్మిది నెలల్లో అసాధారణ వాతావరణ పరిస్థితుల కారణంగా 3238 మంది చనిపోయారు. 32 లక్షల హెక్టార్ల పంట భూమి ప్రభావితమైంది. 2,35,862 ఇండ్లు, బిల్డింగ్‌లు ధ్వంసమయ్యాయి. గతేడాది అసాధారణ వాతావరణ పరిస్థితులు నమోదైన రోజులు 273కు గానూ 235గా ఉన్నాయి. అంటే, 86 శాతం అన్నమాట. మరణాలు 2,923 కాగా, పంట నష్టం 18.4 లక్షల హెక్టార్లుగా ఉన్నది. 80,293 ఇండ్లు ధ్వంసమయ్యాయి. అయితే, వాస్తవ పరిస్థితులు మరింత దారుణంగా ఉండొచ్చని అధ్యయనంతో సంబంధమున్న సీఎస్ఈ నిపుణులు చెప్పారు.

సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైకల్యాలకు చోటెక్కడ..?

వైకల్య రకాల కోడ్‌లు లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని మార్చాలి :ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య

వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్డీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య డిమాండ్ చేశారు. వైకల్య రకాల కోడ్‌లు లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఎన్‌పీఆర్డీఓ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ జాయింట్ కలెక్టర్ సుధీర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ.. కుటుంబ యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్-1 ఫారంలో 13వ నెంబర్ కాలమ్‌లో వికలాంగులు అని అడిగారని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని, సర్వే పత్రంలోని కాలమ్ 13లో కోడ్ నింపడానికి, షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారని తెలిపారు. కానీ హ్యాండ్ బుక్‌లో వికలాంగుల వివరాలు సమగ్రంగా లేవని అన్నారు. సకలాంగులకు, కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వికలాంగులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం వికలాంగుల గురించి ఏనాడు పట్టించుకోలేదని, మార్పు తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే పత్రంలో వికలాంగుల వివరాలు (వైకల్య రకాలు) లేకుండా ప్రింట్ చేయడం అంటే వికలాంగుల పట్ల వివక్ష చూపడమేనని అన్నారు. 21రకాల వైకల్యాల కోడ్‌లను వెంటనే చేర్చి సర్వే కొనసాగించాలని కోరారు. దీనిపై సర్వేకు వస్తున్న సిబ్బందిని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు జె.దశరథ్, కార్యదర్శి ఆర్.శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సావిత్రి, మురారి, జిల్లా నాయకులు గణేష్, సలీం, కిష్టయ్య, మారుతి, అనంతలక్ష్మి, రాజు వెంకటయ్య, నారాయణ, ప్రియాంక, భీమయ్య, ఆనంద్, గోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మళ్లీ కాల్పులు

10మంది తీవ్రవాదులు మృతి

ఇంఫాల్ : మణిపూర్‌లోని జిరిబమ్ జిల్లాలో సోమవారం భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10మంది తీవ్రవాదులు మరణించారని అధికారులు తెలిపారు. భారీగా చోటు చేసుకున్న పరస్పర కాల్పుల్లో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కూడా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా వుండడంతో అస్సాంలోని సిల్చార్ మెడికల్ కాలేజీకి తరలించారు. సిఆర్‌పిఎఫ్ పోస్ట్‌పై దాడి జరిగిన నేపథ్యంలో ప్రతీకారంగా జరిపిన కాల్పుల్లో వీరు మరణించినట్లు పోలీసులు తెలిపారు. బోరోబెక్రా సబ్ డివిజన్‌లో జకురాడార్ కరాంగ్ వద్ద ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. మారు వేషాల్లో అత్యాధునిక ఆయుధాలు ధరించిన మిలిటెంట్లు జకుర్ధార్, బోరోబెక్రా పోలీసు స్టేషన్ వద్ద గల సీఆర్‌పీఎఫ్ పోస్టుపై దాడి చేశారని మణిపూర్ పోలీసులు తెలిపారు. ఆ దాడిని సీఆర్‌పీఎఫ్ , పోలీసులు సమర్థవంతంగా తిప్పి కొట్టాయన్నారు. 40 నుండి 45నిముషాల పాటు హోరాహోరీగా సాగిన కాల్పులతో పరిస్థితి అదుపులోకి వచ్చిందని చెప్పారు. కాల్పులు నిలిచిపోయిన తర్వాత ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి, పది మృత దేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆయుధాలు, మందుగుండును కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. క్రిమినల్ కేసును నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మహాయుతి x ఎంవీఏ

- మహారాష్ట్రలోని మూడు డజన్ల స్థానాల్లో రసవత్తర పోరు
- గత ఎన్నికల్లో 5000 కంటే తక్కువ ఓట్ల తేడా
- ఆ నియోజకవర్గాలపైనే ఇరుపార్టీల గురి





ముంబయి: మహారాష్ట్ర ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లోనూ రసవత్తర పోరు సాగుతోంది. ప్రతి అంశం కీలకంగా మారటంతో రెండు కూటముల నుంచి బరిలో దిగిన అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. మ్యానిఫెస్టోలు, ఆకర్షణీయమైన వాగ్దానాలు ప్రకటించినా.. గెలుపు ఓటముల గురించే పెద్ద చర్చ జరుగుతోంది. మహారాష్ట్రలో గత ఎన్నికల్లో 37 స్థానాల్లో గెలుపోటముల మధ్య ఐదు వేల ఓట్ల లోపు తేడా ఉంది.

మహారాష్ట్ర అసెంబ్లీ బలం 288 సీట్లు. ఇందులో ఐదు స్థానాల్లో గెలుపు ఓటములను వెయ్యిలోపు ఓట్ల తేడాతో నిర్ణయించారు. ఒక సీటులో 500 ఓట్ల లోపు తేడా వచ్చింది. రాష్ట్రంలోని చండీవాలి అసెంబ్లీ స్థానం నుంచి శివసేనకు చెందిన భౌసాహెబ్ లాండే హెూరాహెూరీ పోటీలో 409 ఓట్ల తేడాతో గెలుపొందారు.

గోండియా జిల్లాలోని అర్జుని-మోర్గాన్ స్థానంలో ఎన్సీపీ అభ్యర్థి చంద్రికాపురే మనోహర్ గోవర్ధన్ 718 ఓట్ల తేడాతో గెలుపొందారు. పూణె జిల్లాలోని దౌండ్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి రాహుల్ సుభాష్ రావు మొత్తం 746 ఓట్లతో, షోలాపూర్‌లోని సంగోలా నుంచి శివసేనకు చెందిన షాహాజీ బాపు రాజారాం పాటిల్ 768 ఓట్లతో, అహ్మద్‌నగర్ జిల్లా కోపర్‌గావ్ స్థానం నుంచి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) అశుతోష్ అశోకరావ్ కాలే 768 ఓట్లతో గెలుపొంది అసెంబ్లీకి చేరుకున్నారు. కేవలం 822 ఓట్ల తేడాతో గెలుపొంది అసెంబ్లీకి చేరుకున్నారు.

వెయ్యి లోపు తేడా ఉన్న ఈ ఐదు స్థానాలే కాకుండా భివాండీ ఈస్ట్, మూర్తిజాపూర్, ముక్తాయ్ నగర్, బీడ్ నాలుగు స్థానాల్లో ఒకటి నుంచి రెండు వేల ఓట్ల మధ్య తేడా నిర్ణయాత్మకంగా మారింది. ఈ నాలుగింటిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) ఒక్కో సీటు గెలుచుకున్నాయి. ఎస్పీ అభ్యర్థి ఒక స్థానం నుంచి గెలుపొందగా, మరో స్థానం స్వతంత్ర అభ్యర్థి ఖాతాలోకి వెళ్లింది.

మహారాష్ట్ర అసెంబ్లీలోని 28 స్థానాల ఫలితాలు కేవలం రెండు వేల నుంచి ఐదు వేల ఓట్ల తేడాతో తేలింది. ఈ 28 స్థానాల్లో 12 స్థానాలు బీజేపీ ఖాతాల్లో పడ్డాయి. ఎన్సీపీ ఆరు స్థానాల్లో, కాంగ్రెస్ నాలుగు స్థానాల్లో గెలుపొందగా, శివసేన, ఏఐఎంఐఎం, బహుజన్ వికాస్ అఘాడీ(బీవీఏ), సీపీఐ అభ్యర్థులు చెరో రెండు స్థానాల్లో గెలుపొందారు. ఒక సీటు స్వతంత్ర అభ్యర్థికి దక్కింది.

సార్వత్రిక ఎన్నికల ఫలితాలను అసెంబ్లీ కోణంలో చూస్తే.. 31 అసెంబ్లీ స్థానాల్లో ఇద్దరు ప్రత్యర్థుల మధ్య ఓట్ల తేడా ఐదు వేల లోపు ఉంది. ఈ నియోజకవర్గాల్లో ప్రతిపక్ష మహావికాస్ అఘాడి(ఎంవీఏ) అభ్యర్థులు 16 నియోజకవర్గాల్లో ఆధిక్యంలో ఉండగా, 15 నియోజకవర్గాల్లో అధికార మహాయుతి అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల దృష్ట్యా, ఈ స్థానాల రాజకీయ మూడ్ కూడా ఫలితాలపై ప్రభావం పడనుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ గణాంకాలు లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో సమస్యల నుంచి ఓటింగ్ సరళి వరకు చాలా వైవిధ్యాలు ఉన్నాయి. ఏదేమైనా, లోక్‌సభ ఎన్నికల సరళిని చూస్తుంటే, ప్రతి పార్టీ ఈ సీట్లపై తన గణితాన్ని సెట్ చేయడానికి ప్రయత్నిస్తోంది. అయితే ఈసారి అధికార పార్టీ మహాయుతిపై ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తోందని మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) అంటోంది. తాము చేసిన అభివృద్ధి పనులే ఆధారంగా మరోసారి అధికారంలోకి వస్తామని మహాయుతి నేతలు చెబుతున్నారు.

నువ్వు భయపడితే అది భయపెట్టేవాని సమర్థత కాదు.
భయపడే అసమర్థత నీది - జేమ్స్‌టెడ్

సంపాదకీయం


అవే వ్యూహాలు...

"ఎక్కడ ఎన్నికలు మొదలవుతాయో! ఎక్కడ అధికారం కోసం తమ పార్టీ బాహువులను చాస్తుందో! ఎక్కడ తమ పాలనకు వ్యతిరేకత వెల్లువెత్తుతుందో! అక్కడ కచ్చితంగా మత విద్వేషం రగుల్కుంటుంది. ఉన్మాదం తలలెత్తుతుంది." ఇది అక్షరాలా ఆచరిస్తూ ఉన్నది కాషాయ పరివారం. ఆర్ఎస్ఎస్, బీజేపీ కొన్ని దశాబ్దాలపాటు రాజకీయంగా వాడుకున్న ఆర్టికల్ 370ని తాజా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలలోనూ వాడుకొని లాభపడాలని భావిస్తున్నట్టు ఉంది. కాలికి బలపం కట్టుకొని మరీ మహారాష్ట్రాలో తిరుగుతున్న ప్రధాని, తాను పాల్గొన్న ప్రతి సభలోనూ ఆర్టికల్ 370 గురించే ఎక్కువగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఆ పార్టీ మరో కీలకనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో దీనినే ప్రధాన అస్త్రంగా మలుచుకున్నారు. తాజాగా జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించిన నేపథ్యంలో సాక్ష్యాత్తు ప్రధానమంత్రే "ఆర్టికల్ 370 పునరుద్ధరణ తన ప్రాణం ఉన్నంతవరకు జరగదు" అంటూ వ్యాఖ్యానించడం ఎంత వరకు సరైంది?

> ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా అవే విద్వేషాలను రెచ్చగొడుతూ, మరల ఎన్నికల్లో లబ్ధి పొందటానికి ప్రణాళికలు రచిస్తున్న బీజేపీ ఆచరణను ప్రజలు అప్రమత్తతతో తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే దేశంలో విస్తరిస్తున్న వారి వ్యూహాలు, విద్వేష జ్వాలలతో జాతి సమైక్యతకు ప్రమాదం పొంచి ఉంది.

ఆర్టికల్ 370 పునరుద్ధరించాలంటూ జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో ప్లకార్డు ప్రదర్శన బీజేపీ ఎమ్మెల్యేలకు ఆగ్రహం తెప్పించింది. సభలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై యావత్ దేశం ముక్కుమీద వేలు వేసుకుంది. 'మీరు లాక్కున్న హక్కులనూ అధికారాలను తిరిగి ఇవ్వండి' అని కనీసం ప్లకార్డు ప్రదర్శిస్తే తప్పు ఏంటి? ఆ హక్కు కూడా సభలోని సభ్యుడికి ఉండదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్వయంగా ప్రధానమంత్రే కాంగ్రెస్ రాజ్యాంగ విలువలను కాలరాస్తుందంటూ విమర్శలు ఎక్కు పెడుతూ.. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాన్ని అసలు తీర్మానం పెట్టడానికే కుదరదని, సభనే అడ్డుకోవడం చట్ట సభలను, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం కాదా?

జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపర్చబడింది. భారత యూనియన్‌లో కాశ్మీర్ రాజ్యం విలీనానికి సంబంధించిన ఒకానొక చారిత్రక సందర్భంలో ఇది జరిగింది. పరస్పర అంగీకారంతో అక్కడి ప్రజలకు రాజ్యాంగబద్ధ గ్యారంటీ ఇవ్వబడింది. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి రాగానే ఏకపక్షంగా 370 ఆర్టికల్‌ను, అందుకనుగుణమైన 35(ఎ)ను తొలగించింది. ఒక రాష్ట్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. 370 ఆర్టికల్ ద్వారా జమ్ము కాశ్మీర్‌కు లభించిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని, దానిపై రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులందరితో సంప్రదించాలని కేంద్రాన్ని అసెంబ్లీ ద్వారా కోరడం బీజేపీకి నేరంగా కనిపించింది. ఏ రాష్ట్రాన్నైనా విభజించాలంటే ఆ రాష్ట్ర అసెంబ్లీ అభిప్రాయం తప్పనిసరిగా తీసుకోవాలని రాజ్యాంగం చెబుతోంది. కానీ, ఆ రాజ్యాంగాన్నే తుంగలో తొక్కాలనుకుంటున్న కాషాయి పార్టీ ఆ విలువలను గౌరవిస్తుందనుకోవడం అవివేకమే అవుతుంది. బహుశా ఆర్టికల్ 370 ముగిసిన చరిత్ర అని మోడీ-షాలు ప్రకటించినందువల్ల కాబోలు, దాని ఊసెత్తడమే దేశద్రోహమన్న స్థాయిలో బీజేపీ దాడులకు తెగబడుతుంది.



370 ఆర్టికల్ రద్దు చేశాక నెలల పర్యంతం భద్రతా బలగాల పహారాలో విపక్ష నేతల అక్రమ నిర్బంధాలతో, పౌర హక్కుల హననం సాగింది. పత్రికా స్వేచ్ఛ మృగ్యమైంది. ఇంటర్నెట్ బంద్ అయింది. ఈ కాలంలో బీజేపీ రాజేసిన మత విద్వేషాలు, ఉద్రిక్తతలకు అంతే లేదు. అందుకే ప్రజలు ఎన్నికల్లో ఆ పార్టీని తిరస్కరించారు. ప్రత్యేక హోదా ఆకాంక్షను ఓటుతో తెలియజెప్పారు. అయినా బుద్ధి తెచ్చుకోని బీజేపీ తన విద్వేష రాజకీయాలను కొనసాగిస్తోంది. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో బీజేపీ సభ్యుల జుగుప్సాకర ప్రవర్తన ప్రధాని మోడీ, అమిత్‌షా, బీజేపీ కేంద్ర నాయకత్వం డైరెక్షన్‌లోనే జరిగిందన్నది వాస్తవం. సున్నితమైన జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణే అక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుంది. రాజ్యాంగంపై వారికి నమ్మకం కలిగిస్తుంది. ఈ దేశ పౌరులమన్న విశ్వాసం పెంపొందిస్తుంది. రాజకీయ పార్టీలు, అందరితో విస్తృత సంప్రదింపులతోనే జమ్ము కాశ్మీర్‌లో శాంతి సామరస్యాలు నెలకొల్పబడతాయి.

ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా అవే విద్వేషాలను రెచ్చగొడుతూ, మరల ఎన్నికల్లో లబ్ధి పొందటానికి ప్రణాళికలు రచిస్తున్న బీజేపీ ఆచరణను ప్రజలు అప్రమత్తతతో తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే దేశంలో విస్తరిస్తున్న వారి వ్యూహాలు, విద్వేష జ్వాలలతో జాతి సమైక్యతకు ప్రమాదం పొంచి ఉంది.

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం



ప్రభాత్ పట్నాయక్

రష్యా దేశపు పట్టణం కజన్‌లో బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం అక్టోబర్ 22 నుండి 24 వరకు జరిగింది. ఈ చారిత్రాత్మక సమావేశం "భాగస్వామ్య దేశాలు" అనే ఒక కొత్త ప్రాతిపదికన 13 దేశాలను కలుపుకోడానికి ఆమోదం తెలిపింది. ఆ దేశాలు బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా)లో పూర్తి స్థాయి సభ్యత్వం పొందే క్రమంలో ఇది తొలి మెట్టు అవుతుంది. ఆ 13 దేశాలలో బొలీవియా, క్యూబా ఉన్నాయి. సామ్రాజ్యవాదుల పెత్తనం నుంచి తమ తమ దేశాల స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి ప్రయత్నిస్తున్న దేశాలపై అమెరికా నాయకత్వంలో సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా అమలు చేస్తున్న ఆంక్షలను ఈ సమావేశం వ్యతిరేకించింది. ఐఎంఎఫ్‌కు, అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థకు సంస్కరణలు ప్రతిపాదించింది. డాలర్ ఆధిపత్యాన్ని అధిగమించవలసిన ఆవశ్యకతను, అధిగమించడానికి చేపట్టవలసిన చర్యలను కజన్ ప్రకటన క్లుప్తంగా తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలు రష్యన్ ప్రభుత్వసంస్థలు తమ తమ పత్రాలలో వివరంగా ప్రస్తావించాయి.

ఇవన్నీ మనం ఆహ్వానించవలసిన ముఖ్యమైన పరిణామాలు. ఐతే, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ), ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థల పట్ల బ్రిక్స్ అవలంబించిన వైఖరిలో ఉన్న మౌలికమైన పరిమితులను మనం ఎంతమాత్రమూ విస్మరించ కూడదు. ఈ సంస్థలలో మరింత ఎక్కువ భాగస్వామ్యం ఇతర దేశాలకు కల్పించాలనే వైఖరిని బ్రిక్స్ తీసుకుంది. కాని అంతమాత్రం చేతనే మూడవ ప్రపంచ దేశాల సమస్యలు తీరిపోవు. బ్రిక్స్ అనేది భిన్న స్వభావం కల దేశాల కూటమి. దానికి అనేక పరిమితులు ఉన్నాయి. అందుచేత అది ఏదో విప్లవాత్మకమైన ఎజండాను చేపట్టగలదని మనం ఆశించజాలం. ఎటువంటి ఎజండాను చేపడితే అది విప్లవాత్మకమైన మార్పులకు దారి తీయగలదు అన్న అంశాన్ని నేనిక్కడ ప్రస్తావించదలిచాను.

ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలన్నీ ప్రస్తుతం సామ్రాజ్యవాద దేశాల పెత్తనంలో కొనసాగుతున్నందువల్లనే వాటి ప్రకటిత లక్ష్యాలు నెరవేరడం లేదని, వాటిలో ఇతర దేశాలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని భావించి బ్రిక్స్ దేశాలు కజన్‌లో ప్రకటన రూపొందించాయి. ఐతే, ఈ అంతర్జాతీయ సంస్థలు అనుసరించే విధానాల్లో ఉన్న లోపాలను ఇతర దేశాల భాగస్వామ్యంతో చక్కదిద్దవచ్చునని భావించడం సరైనది కాదు. ఈ సంస్థల సారాంశమే తప్పుడు లక్ష్యాలతో కూడినటువంటిది, అందుచేత వాటిని ఎవరు నిర్వహించినా ఆ నిర్వహణ లోపభూయిష్టంగానే ఉంటుంది. గుత్త పెట్టుబడిదారీ విధానం వలన, కార్టెల్స్ వలన కార్మికులు ప్రస్తుత వ్యవస్థలో దోపిడీకి గురౌతున్నారని, వాటి వరకూ నిషేధించి, తతిమ్మా స్వేచ్ఛా మార్కెట్ విధానాలను అమలు చేస్తే కార్మికులపై సాగే దోపిడీని నిర్మూలించవచ్చునని భావించడం ఎంత పొరపాటో, అంతర్జాతీయ సంస్థల పట్ల బ్రిక్స్ అనుసరిస్తున్న వైఖరిదీ అంతే పొరపాటు.

ప్రపంచ వాణిజ్య సంస్థనే ఉదాహరణగా తీసుకోండి. సంపన్న దేశాలు తమ తమ మార్కెట్లను రక్షణాత్మక చర్యలతో నియంత్రిస్తూ ప్రపంచ వాణిజ్య సంస్థ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని కజన్ ప్రకటన పేర్కొంది. ఈ విధంగా వ్యవహరించడం వలన మూడవ ప్రపంచ దేశాలు వివక్షతకు గురవుతున్నాయని ప్రకటించింది.

డబ్ల్యు.టి.వో లో ఇతర దేశాల ప్రాతినిధ్యం మెరుగుపడితే ఈ వివక్షత లేకుండా చూడవచ్చునని తెలిపింది. ఐతే, డబ్ల్యు.టి.వో ఏర్పడడానికి ప్రాతిపదిక స్వేచ్ఛా వాణిజ్య సూత్రం. ఈ సూత్రమే తప్పు. మార్కెట్‌లో మొత్తంగా చూసినప్పుడు డిమాండ్‌కు ఎన్నడూ కొరత ఉండదు అన్న 'సే' సూత్రం మీద స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం ఆధారపడింది. డిమాండ్‌కు కొరత ఉండదు గనుక మార్కెట్ల కోసం పోరాటం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఈ సిద్ధాంతం భావిస్తుంది. ప్రతీ దేశమూ పూర్తి స్థాయిలో ఉద్యోగాలను కల్పిస్తుందని, పూర్తి స్థాయిలో తన వనరులను వినియోగంలోకి తెస్తుందని భావిస్తుంది. స్వేచ్ఛా వాణిజ్యం అమలు చేయక ముందు గాని, అమలైన తర్వాత కాని ఈ స్థితిలో ఏ మార్పూ ఉండదని అంటుంది. ఆ యా దేశాలు ఏయే సరుకులు ఉత్పత్తి చేయాలన్న అంశం మాత్రమే అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మారుతుందని స్వేచ్ఛా మార్కెట్ సిద్ధాంతం చెప్తుంది.



ఇది పెట్టుబడిదారీ విధానపు వాస్తవికతతో బొత్తిగా సంబంధం లేని అర్ధరహితమైన అవగాహన. ఆర్థికంగా బలహీనమైన మూడవ ప్రపంచ దేశాలను స్వేచ్ఛా వాణిజ్యంలోకి నెట్టడమంటే వాటిని మనుగడ కోసం సాగే తీవ్రమైన పోటీలోకి దించడమే. దాని ఫలితంగా వాటి మధ్య పరస్పర సహకారం అందించుకునే అవకాశం దెబ్బతినిపోతుంది. డబ్ల్యు.టి.వో సిద్ధాంతాన్ని ఆచరణలో పెడితే అది వివిధ దేశాల నడుమ సహకారాన్ని పెంపొందించడం కాకుండా వాటి మధ్య పీకలు తెగ్గోసుకునేంత తీవ్రమైన పోటీ నెలకొంటుంది.

ఏ దేశమూ రైతులకు మద్దతు ధరలు అమలు చేయకూడదన్నది డబ్ల్యు.టి.వో నిబంధనలలో ఇంకొకటి. దీనిని భారతదేశం అమలు చేస్తుందా లేక ఉల్లంఘిస్తుందా అన్నది పక్కన పెడితే ఇన్‌పుట్ సబ్సిడీలు అమలు చేయకూడదని, దాని వలన స్వేచ్ఛా మార్కెట్‌లో కొన్ని దేశాలు తక్కినవాటికన్నా ఎక్కువ ప్రయోజనం పొందుతాయని, పండిన పంట విలువ మీద ఆధారపడి కొంతమేరకు సబ్సిడీ ఇవ్వవచ్చునని డబ్ల్యు.టి.వో అంటుంది. స్వేచ్ఛా మార్కెట్ 'సామర్థ్యాన్ని' ఇన్‌పుట్ సబ్సిడీలు దెబ్బ తీస్తాయని అది అర్థం లేని వాదన చేస్తుంది.

అంతర్జాతీయ వాణిజ్యం అంతా డాలర్ కరెన్సీలోనే నడుస్తోందని, దానిని మార్చి అంతర్జాతీయ వాణిజ్యం ఆ యా దేశాల జాతీయ కరెన్సీల ద్వారా జరపాలని బ్రిక్స్ దేశాల ప్రకటన పేర్కొంది. డాలర్ పెత్తనాన్ని లేకుండా చేయాలన్న లక్ష్యం మంచిదే. కాని అది మాత్రమే సరిపోదు. దానితోబాటు ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యాన్ని కూడా తొలగించాలి. ఇది జరగాలంటే కనీసం మూడు షరతులు నెరవేర్చాలి. మొదటిది: అంతర్జాతీయ వాణిజ్యంలో లోటు ఖాతాలు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయడం బదులు మిగులు ఖాతాలు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయాలి. అప్పుడే ఖాతాలలో ప్రస్తుతం ఉన్న అసమానతలు తొలగిపోతాయి. రెండవది: ఈ అసమానతలు తొలగిపోయే వరకూ మిగులు ఖాతాలు ఉన్న దేశాలు లోటు ఖాతాలు ఉన్న దేశాల నుంచి అందవలసిన మొత్తాలను వసూలు చేయకుండా నిలిపివేయాలి. మూడవది: బకాయి ఉన్న రుణాలను చెల్లువేసే పేరుతో ఒక దేశం ఆస్తులను వేరొక దేశానికి బదలాయించకూడదు.

వాణిజ్య ఖాతాలో మిగులు ఉన్న దేశాల ఖాతాలు సర్దుబాటు చేయడం అంటే ఆ దేశం తన ఎగుమతులను పెంచే బదులు దేశీయ వినియోగాన్ని పెంచాల్సి వుంటుంది. అప్పుడు లోటు ఖాతా ఉన్న దేశాల ఎగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. దేశీయంగా వాటి వినియోగం పెరగకపోయినా ఎగుమతులు పెరిగే అవకాశాలు విస్తరిస్తే ఆ దేశంలో ఉత్పత్తిని పెంచవలసి వస్తుంది. దానివలన ఆ దేశంలో ఉపాధి అవకాశాలు పెరిగి అది దేశీయ డిమాండ్ కూడా పెరగడానికి దోహదపడుతుంది. అటు మిగులు ఖాతా ఉన్న దేశాలలోనూ దేశీయ వినియోగం పెరిగి, ఇటు లోటు ఖాతా ఉన్న దేశంలోనూ డిమాండ్ పెరిగి మొత్తం ప్రపంచ స్థూల డిమాండ్ పెరుగుతుంది. సంపన్న దేశాలలోని కార్మికుల వినియోగం పెరిగినందువలన వాని జీవన ప్రమాణాలు మెరుగౌతాయి. ఇటు వెనుకబడిన దేశాలలో ఉపాధి అవకాశాలు పెరిగి అక్కడ కూడా శ్రామికుల పరిస్థితి మెరుగు పడుతుంది.

అలా కాకుండా, వాణిజ్య లోటు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయడం అంటే (ప్రస్తుతం జరుగుతున్నది ఇదే) దేశీయంగా వినియోగాన్ని తగ్గించుకుని ఆ సరుకును ఎగుమతి చేయాలి. దాని వలన దేశీయంగా మాంద్యం నెలకొంటుంది. దాని వలన ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ తగ్గిపోతుంది. దీని ప్రభావం శ్రామికవర్గం మీద ప్రధానంగా పడుతుంది. అందుచేత వాణిజ్య ఖాతాలో మిగులు ఉన్న దేశాలలోనే వాణిజ్యంలో సర్దుబాటు చేయడం మెరుగైన విధానం ఔతుంది. అయితే దీనికి ఆ దేశాలను ఒప్పించడం కష్టం.

వాణిజ్య ఖాతాల్లో మిగులు, లోటులను సర్దుబాటు చేయకుండా డాలర్ ఆధిపత్యాన్ని నిర్మూలించడం అంటే ఆచరణలో అది మరొక దేశపు కరెన్సీ ఆధిపత్యానికే దారితీస్తుంది. బ్రిక్స్ దేశాలు తమలో తాము మాత్రమే వాణిజ్యం నిర్వహించుకుంటాయని అనుకుందాం. అటువంటి వాణిజ్యం నడవాలంటే ఆ యా దేశాల కరెన్సీల మారకపు విలువలను స్థిరంగా ఉండేలా నిర్ణయించాలి (అలా స్థిరమైన మారకపు రేటు లేకపోతే నిరంతరం కొనసాగే స్పెక్యులేషన్ వలన ఆ వాణిజ్యం కొనసాగించడం అసాధ్యం ఔతుంది. అటువంటి వాణిజ్యం అమలులో ఉన్నప్పుడు ఒకానొక దేశం మరొక దేశంతో పోల్చుకున్నప్పుడు లోటు వాణిజ్యంలో ఉందనుకుందాం. ఆ లోటును పూడ్చడానికి తన దేశీయ డిమాండ్‌ను తగ్గించుకోవడం గాని, ఆ రెండో దేశానికి తాను బకాయి పడ్డట్టు రుణ పత్రాన్ని రాసి ఇవ్వడం కాని చేయాల్సి వుంటుంది. అప్పుడు క్రమంగా తన కరెన్సీ వత్తిడికి లోనవుతుంది. దాని వలన స్థిరమైన కరెన్సీ మారకపు రేటును కొనసాగించడం అసాధ్యం ఔతుంది. ఆ దేశపు కరెన్సీ మీద ఖాతాలో మిగులు ఉన్న దేశపు కరెన్సీ పైచేయి సాధిస్తుంది. అంటే బ్రిక్స్ దేశాలు కోరుతున్నట్టు డాలర్ ఆధిపత్యం పోవచ్చు. కాని దాని స్థానంలో మరో దేశపు కరెన్సీ ఆధిపత్యం చెలాయించడం మొదలు పెడుతుంది. అందుచేత ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం డాలర్ రూపంలో ఉన్నా, మరొక కరెన్సీ రూపంలో ఉన్నా అది వాంఛనీయం కాబోదు.

> ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలన్నీ ప్రస్తుతం సామ్రాజ్యవాద దేశాల పెత్తనంలో కొనసాగుతున్నందువల్లనే వాటి ప్రకటిత లక్ష్యాలు నెరవేరడం లేదని, వాటిలో ఇతర దేశాలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని భావించి బ్రిక్స్ దేశాలు కజన్‌లో ప్రకటన రూపొందించాయి. ఐతే, ఈ అంతర్జాతీయ సంస్థలు అనుసరించే విధానాల్లో ఉన్న లోపాలను ఇతర దేశాల భాగస్వామ్యంతో చక్కదిద్ద వచ్చునని భావించడం సరైనది కాదు. ఈ సంస్థల సారాంశమే తప్పుడు లక్ష్యాలతో కూడినటువంటిది, అందుచేత వాటిని ఎవరు నిర్వహించినా ఆ నిర్వహణ లోపభూయిష్టంగానే ఉంటుంది. గుత్త పెట్టుబడిదారీ విధానం వలన, కార్టెల్స్ వలన కార్మికులు ప్రస్తుత వ్యవస్థలో దోపిడీకి గురౌతున్నారని, వాటి వరకూ నిషేధించి, తతిమ్మా స్వేచ్ఛా మార్కెట్ విధానాలను అమలు చేస్తే కార్మికులపై సాగే దోపిడీని నిర్మూలించవచ్చునని భావించడం ఎంత పొరపాటో, అంతర్జాతీయ సంస్థల పట్ల బ్రిక్స్ అనుసరిస్తున్న వైఖరిదీ అంతే పొరపాటు.

ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్‌ల నిర్వహణలో మరిన్ని ఎక్కువ దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలని బ్రిక్స్ ప్రకటన కోరుతోంది. దాని వలన మూడవ ప్రపంచ దేశాలు ఆర్థిక సహాయం మరింత చౌకగా లభిస్తుందని అది భావిస్తోంది. అంతేగాక ఆ సహాయం పొందే దేశాల మీద విధించే షరతులు మరింత సరళతరం ఔతాయని అది ఆశిస్తోంది. ఇందుకోసం బ్రిక్స్ బ్యాంక్ కూడా తన నిధులను తోడు చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేసింది. ఇదెంత మంచి ఉద్దేశ్యంతో చేసిన ప్రతిపాదన అయినా, మూడవ ప్రపంచ దేశాల సమస్యను ఇది పరిష్కరించజాలదు. మరింత ఎక్కువ రుణాన్ని మరింత తేలికైన షరతులతో అందించడం అంటే ఆ దేశాల మెడలకు కట్టిన తాళ్ళ పొడవును మరికొంత పెంచడమే ఔతుంది. దాని వలన ఆ దేశాలు మరి కాస్త ఎక్కువ ప్రదేశంలో సంచరించగలుగుతాయే తప్ప వాటి మెడలకు కట్టిన తాళ్ళు తొలగిపోవు. ద్రవ్య పెట్టుబడి ఆవశ్యకతను తొలగిస్తే తప్ప మూడవ ప్రపంచ దేశాలకు విముక్తి లేదు.

ద్రవ్య పెట్టుబడి పాత్ర లేని అంతర్జాతీయ వాణిజ్యం అనే భావన ఊహాజనితంగా కొందరికి అనిపించవచ్చు. కాని సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్న కాలంలో భారతదేశంతో సహా పలు దేశాలు సోవియట్ యూనియన్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఉభయ దేశాల కరెన్సీల మారకపు రేటును స్థిరంగా ఉండేలా నిర్ధారించడం, ఒక ఏడాదిలో వాణిజ్యంలో ఏర్పడిన మిగులును గాని తగులును గాని తర్వాతి ఏడాదికి వాయిదా వేయడం గాని, పరస్పరం అంగీకరించిన మేరకు సరుకుల, సేవల మార్పిడి ద్వారా సర్దుబాటు చేయడం గాని జరిగేది. ఈ తరహా వాణిజ్యంలో ఒక దేశపు కరెన్సీ ఆధిపత్యం చెలాయించడం అనేది ఉండేది కాదు. వాణిజ్య లోటు ఏర్పడితే ఆ దేశం ఆ లోటును సర్దుబాటు చేయడం కోసం తన దేశంలో పొదుపు చర్యలు చేపట్టడం వంటి పద్ధతుల అవసరం ఏర్పడేది కాదు. సోవియట్ యూనియన్‌లో అమలు అయినది ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థ గనుక అటువంటి ద్వైపాక్షిక ఒప్పందాలను అది సర్దుబాటు చేయగల సామర్థ్యాన్ని కలిగి వుండేది. సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుండి మూడవ ప్రపంచ దేశాలను కాపాడాలని బ్రిక్స్ దేశాలు భావిస్తున్నట్లైతే అవి సోవియట్ యూనియన్ తరహా సహకార ఒప్పందాలను అమలు చేసే విషయాన్ని పరిశీలించాలి.

> ద్రవ్య పెట్టుబడి పాత్ర లేని అంతర్జాతీయ వాణిజ్యం అనే భావన ఊహాజనితంగా కొందరికి అనిపించవచ్చు. కాని సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్న కాలంలో భారతదేశంతో సహా పలు దేశాలు సోవియట్ యూనియన్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కదుర్చుకున్నాయి. ఉభయ దేశాల కరెన్సీల మారకపు రేటును స్థిరంగా ఉండేలా నిర్ధారించడం, ఒక ఏడాదిలో వాణిజ్యంలో ఏర్పడిన మిగులును గాని తగులును గాని తర్వాతి ఏడాదికి వాయిదా వేయడం గాని, పరస్పరం అంగీకరించిన మేరకు సరుకుల, సేవల మార్పిడి ద్వారా సర్దుబాటు చేయడం గాని జరిగేది. ఈ తరహా వాణిజ్యంలో ఒక దేశపు కరెన్సీ ఆధిపత్యం చెలాయించడం అనేది ఉండేది కాదు. వాణిజ్య లోటు ఏర్పడితే ఆ దేశం ఆ లోటును సర్దుబాటు చేయడం కోసం తన దేశంలో పొదుపు చర్యలు చేపట్టడం వంటి పద్ధతుల అవసరం ఏర్పడేది కాదు.

ఇప్పుడు డబ్ల్యు.టి.వో, ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల ఆధిపత్యాన్ని ఆమోదించడం అంటే, వాటిని ఎంత ప్రజాస్వామీకరించినప్పటికీ, సామ్రాజ్యవాదం తన ప్రయోజనాల కోసమే రూపొందించిందన్న వాస్తవాన్ని విస్మరించడమే ఔతుంది.

(స్వేచ్ఛానుసరణ)

ఉదాసీనత..
నీ అపజయ హేతువు !
అడుగు అసలే కదలందీ
దారెట్ల దగ్గరైతది..!!

పని చేయంది
ఎక్కన్నైనా ఫలితముండది!
ఊరికే కూర్చుంటే
నీ ఉనికికే ప్రమాదం సుమా..!!

సంద్రమన్నాక
తప్పని అలజడులుంటయ్ !
జీవితమన్నాక
ఆటుపోటులు కల్లోలం చేస్తయ్ !!

తొవ్వ దొరికేదాకా
గట్టిగ ఉడుం పట్టు పట్టాలె
నడకాపితే నవ్వులపాలైతం!
చెమటోడ్చి చుక్కాని తిప్పాలె !!

గమ్యం..
మస్తు అల్కగనే అనిపిత్తది
దూరం కొండలు నునుపు బేటా!
అదొక అర్థంకాని పద్మవ్యూహం.
కాలయాపన ఒదిలి
అనుక్షణం అప్రమత్తంగ వుండాలె!!

ఎక్కడా ఇమడనితనం..!

అంతటా నెగలకపోతే
ఇంకెక్కడా నెగ్గుకురాలేం భన్నా!
పరిసరాల్ని ఒంటబట్టించుకోవాలె
కాలం కఠినమైనా కత్తి దువ్వాలె
సహనం, క్రమశిక్షణలే బలం !!

ఎన్నకుపోతే..
నీ కోసం ఏముంటదక్కడ!?
నడిచొచ్చిన పాతదారి తప్ప
యుద్ధవిరమణ ప్రకటిస్తే
ఇగ సమరభేరి ముగిసినట్లే..!

ఎన్నిసార్ల..
ఓడినమన్నది కాదు నాన్నా..!
ఫలితం మాత్రం
తీవ్ర పరిణామంలనే అందుతది!!

ఎక్కడా..
ఇసుమంతైన ఇమడలేనప్పుడు
ఓటములు గాక
ఇంకేం ఎదురుంగ వస్తయ్ ..!

కష్టనష్టాలు..
ఎవరికీ అవసరం లేదిక్కడ !
ఒక్క గెలుపే
అందరినీ తలెత్తుకునేలా చేస్తది.
ఏ పాత్రిచ్చినా పరకాయం సేయాలె!!

ఆగిపోతే..
అనవసరంగ ఓడిపోతం బిడ్డా..!
సాగిపోతేనే..
గెలుపుకు చిరునామైతం భన్నా.. !!

(ఒక్క ఓటమికే కృంగిపోయే బిడ్డలకోసం ఓ తండ్రి అంతర్వేదనా గీతం..!)

- అశోక్ అవారి, 9000576581

ట్రంపు - ఇంపు

నజర్





ఆఫీసులో సిబ్బంది అంతా తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. పని ఒత్తిడి మరీ ఎక్కువగా ఉండటంతో, పక్క సీట్లోని వారితో కూడా మాట్లాడుకోకుండా పని చేసుకుంటున్నారు. ఆఫీసు బాయ్ యాదగిరి మాత్రం అన్ని సీట్ల వద్దకు వెళ్లి, వారికేం కావాలో అవన్నీ సమకూర్చుతున్నాడు.

ఇంతలో ఉన్నట్టుండి రఘు "యాహూ.." అని గట్టిగా అరిచాడు. అందరూ ఉలిక్కిపడి రఘువైపు చూశారు. రఘు సీనియర్ క్లర్కు. దాదాపు యాభై ఏండ్లకుపైగా ఉంటాడు. అలాంటి వ్యక్తి చిన్న పిల్లాడిలా అరిచేసరికి అంతా ఆశ్చర్యపోయారు! అయితే రఘు, అరుపుతోనే సరిపెట్టుకోలేదు! యాదగిరిని పిలిచి వెయ్యి రూ॥లు గూగుల్‌పే చేశాడు "పుల్లారెడ్డి స్వీట్లు తీసుకుని రాపో"! అన్నాడు దిలాసాగా.

"నేను పోను సార్"! అన్నాడు యాదగిరి నిర్లక్ష్యంగా.

"ఏం ఎందుకు?" అడిగాడు ఆశ్చర్యంగా రఘు. సాధారణంగా యాదగిరి ఎదురు చెప్పడు.

"ఈ ముష్టి వెయ్యి రూపాయలకు పుల్లారెడ్డి స్వీట్లు రావు సార్!" అన్నాడు యాదగిరి అదే టోన్‌లో.

రఘు రెండువేలు యాదగిరికి పంపాడు. 'రెండువేలు పంపించాను. మొత్తం మూడు వేలు! ఇప్పుడు పో!' అన్నాడు.

రఘు మాటలు వింటూనే పక్క సీట్లోని రాణి కండ్లు తిరిగి పడిపోయింది! మిగిలిన వాళ్లంతా పడిపోకుండా ఎలాగోలా నిలదొక్కుకున్నారు. యాదగిరి అప్పటికే బయటికి వెళ్లిపోయాడు.

రాణిని లేపి కూర్చోపెట్టారు! ఎవరో తెచ్చిచ్చిన నీళ్లు తాగి స్థిమిత పడింది రాణి! ఎప్పుడూ జేబులో నుండి, ఫోను నుండి గాని టెస్టింగ్ ట్రాన్స్‌ఫర్ కోసమైనా ఒక్క రూపాయి కూడా రఘు ఖర్చు పెట్టడు. అందులో కూడా "హాయ్" మాత్రమే పంపుతాడు అలాంటి రఘు ఏకంగా మూడువేల రూపాయలు, ఆఫీసులో స్వీట్లు పంచటానికి ఖర్చు చేస్తున్నాడంటే ఇంకా ఎవరూ నమ్మలేకపోతున్నారు!

"సార్ లాటరీ ఏమైనా తగిలిందా?" అడిగింది రాణి.

"లేదు! స్వీట్లు తినేటపుడు చెబుతాను!" అని రఘు అంటూ ఉండగానే యాదగిరి స్వీట్లు తెచ్చి అందరికి పంచాడు.

"సార్ స్వీట్లు ఎందుకు తెప్పించారు?" ఈసారి యాదగిరి ప్రశ్న.

"మన ట్రంప్ భారీ మెజార్టీతో గెలిచాడు కదా! అందుకే స్వీట్లు తెప్పించాను!" అన్నాడు రఘు ఉత్సాహంగా.

ఆ మాట వింటూనే యాదగిరి కాకరకాయ తిన్నట్లు మొహం పెట్టాడు. మిగిలిన వాళ్లలో కొందరు విచిత్రంగా చూశారు!

"అదేంటి అంతా మొహం అట్లా పెట్టారు? మన ట్రంప్ గెలవటం ఇష్టం లేదా? ఓహో రష్యా, చైనాలో కమ్యూనిస్టులు, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో ఎవరో గెలిస్తే మీకు సంతోషం కదూ? అన్నాడు రఘు.

"ఎవరు గెలిస్తే సంతోషమో తర్వాత మాట్లాడుకుందాం! కాని మీరు మళ్లీ, మళ్లీ మన ట్రంప్ అనకండి సార్! కడుపులో తిప్పుతున్నది" అన్నాడు సురేష్.

"ట్రంప్ గెలిస్తే నాకు ఎంతో ఆనందంగా ఉంది! ఎందుకంటే ట్రంప్ మన పెద్దాయనకు క్లోజ్ ఫ్రెండ్. అందువల్ల ఇక నుండి అమెరికా మన దేశానికి అనుకూలంగా ఉంటుంది! మనకు ఎంతో సహాయం చేస్తుంది!" అన్నాడు రఘు.

"యాదగిరి ఘొల్లున నవ్వాడు.

"సార్! మీరు ట్రంప్‌ను ఫాలో అయ్యారు గాని, ట్రంప్ క్యాంపెయిన్‌ను ఫాలో కానట్లున్నారు! అమెరికా ఫస్ట్ అని నినాదమిచ్చి గెలిచాడు!" అంటే ప్రపంచంలో అన్నింటిలో అమెరికాను మొదటి స్థానంలో నిలుపుతానని ఆయన వాగ్దానం చేశాడు. అంటే మనకు అమెరికా నుండే పోటీ ఉంటుందన్న మాట!" అన్నాడు యాదగిరి.

"అమెరికా ఫస్ట్ అయితే మనం సెకండ్ అవుతాం కదా! పెద్దాయన మనకు కావల్సిన దానిని ట్రంప్ వద్ద నుండి సాధించగలడు! అదే నా నమ్మకం!" అన్నాడు రఘు.

"సార్! అమెరికా తనకు కావల్సింది, ఇతరుల నుండి లాక్కుంటుంది కాని, ఇతరులకు కావల్సిందేది ఇవ్వదు! ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడైనపుడు మనకేమిచ్చాడో చెప్పండి సార్!" అన్నాడు యాదగిరి.

"ఎందుకివ్వలేదు? చాలా ఇచ్చాడు! మనకు కావల్సిన యుద్ధ విమానాలు, మందుగుండు సామాగ్రి, ఇలాంటివెన్నో మనకు అమ్మాడు తెలుసా?" అన్నాడు రఘు గొప్పగా.

"అవన్నీ అమ్మటం సరే! వాటిని తయారు చేసే టెక్నాలజీ ఏదైనా మనకు ఇచ్చారా?" అన్నాడు యాదగిరి.

"టెక్నాలజీ ఇవ్వటానికి అమెరికా ఏమైనా పిచ్చిదా?" అన్నాడు రఘు.

"మిగ్, సుఖోయ్ లాంటి ఫైటర్ జెట్ల టెక్నాలజీని మనకు ఇచ్చి తయారు చేసుకోమని చెప్పింది ఎవరో తెలుసా సార్! మీరు ఇందాక ఆడిపోసుకున్న కమ్యూనిస్టు రష్యానే! అంతే కాకుండా మన రూపాయలే తీసుకుంటామని మాట ఇచ్చి అమలు చేసింది కూడా ఆ పిచ్చి రష్యానే సార్!" అన్నాడు యాదగిరి.

"ట్రంప్ అంటే ఆఫ్ట్రాల్ అటెండర్‌వి నీ కెందుకంత కోపం!" కోపంగా అన్నాడు రఘు.

"ఎందుకంటే నేను నా మాతృదేశాన్ని ప్రేమిస్తున్నాను గనక. విదేశాలలోని ప్రభుత్వ విధానాలు నా దేశానికి, భారతీయులకు ఏవిధంగా ఉపయోగపడతాయో ఆలోచిస్తాను గనక" అన్నాడు యాదగిరి.

"మేం దేశభక్తులం! మా కన్నా ఎక్కువ తెలుసా నీకు!" అన్నాడు రఘు.

"దేశమంటే మట్టి కాదోయ్! దేశమంటే మనుషులోయ్!" అన్నాడు సార్ మన గురజాడ. మన ట్రంప్ అని మీరు నెత్తికెత్తుకుంటున్నది క్రిస్టియన్‌ను. మరి భారతీయ మూలలున్న కమలా హారిస్‌కు ఎందుకు మద్దతివ్వలేదో చెప్పగలరా? కాబోయే వైస్ ప్రెసిడెంట్ భార్య, మన తెలుగమ్మాయని, తెలుగింటి అల్లుడు అని సంబరపడుతున్నారు! బ్రిటన్‌కు రిషిసునాక్ ప్రధాని అయ్యాడని అప్పట్లో ఇదే విధంగా సంబరపడ్డారు! కాని ఆయన మన దేశానికేమైనా సహాయ పడ్డాడా? కనీసం మన కోహినూర్ వజ్రాన్ని తిరిగి మనకు ఇచ్చాడా?" ప్రశ్నించాడు యాదగిరి.

రఘు తలదించుకున్నాడు.

"మన మూలాలు ఉండి విదేశాలకు వెళ్లి అక్కడ గెలిస్తే మనకు ఏమీ లాభం లేదు సార్! మన పెద్దాయనకు మంచి దోస్తానా ఉంటే ఏమీ లాభం లేదు సార్! వారు అనుసరించే విధానాలు మన దేశానికి తోడ్పడాలి! మనం రోజూ తిట్టుకునే ముస్లిం దేశమైన ఇరాన్, కాశ్మీర్‌పై అంతర్జాతీయంగా మనకు మద్దతు ఇచ్చింది! అంతే కాదు! తక్కువ ధరకు క్రూడాయిల్ సరఫరా చేసి డాలర్లకు బదులు రూపాయలే తీసుకున్నది. అమెరికా మాత్రం ఇరాన్ వద్ద క్రూడాయిల్ కొన్నదని మనదేశంపై ఆంక్షలు విధించింది! దాంతో డాలర్లు పెట్టి అధిక ధరకు కొంటున్నాము. ట్రంప్ వచ్చి ఆంక్షలు ఎత్తేసి మనకు మేలు చేస్తాడని మీరు చెప్పగలరా?" అడిగాడు యాదగిరి.

> "దేశమంటే మట్టి కాదోయ్! దేశమంటే మనుషులోయ్!" అన్నాడు సార్ మన గురజాడ. మన ట్రంప్ అని మీరు నెత్తికెత్తుకుంటున్నది క్రిస్టియన్‌ను. మరి భారతీయ మూలలున్న కమలా హారిస్‌కు ఎందుకు మద్దతివ్వలేదో చెప్పగలరా? కాబోయే వైస్ ప్రెసిడెంట్ భార్య, మన తెలుగమ్మాయని, తెలుగింటి అల్లుడు అని సంబరపడుతున్నారు! బ్రిటన్‌కు రిషిసునాక్ ప్రధాని అయ్యాడని అప్పట్లో ఇదే విధంగా సంబరపడ్డారు! కాని ఆయన మన దేశానికేమైనా సహాయ పడ్డాడా? కనీసం మన కోహినూర్ వజ్రాన్ని తిరిగి మనకు ఇచ్చాడా?" ప్రశ్నించాడు యాదగిరి.

రఘు నోరెత్తలేదు!

"సార్ నన్ను మీరు ఆఫ్ట్రాల్ అన్నారు! మీరు డిగ్రీ చదివి ఉద్యోగం చేస్తున్నారు. నేను ఎం.ఎ. పొలిటికల్ సైన్స్ చేశాను. మీరు కూడా బాగా చదువుకోండి సార్! మీకు వీలుకాకపోతే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుకోండి! కాని వాట్సప్ యూనివర్సిటీలో చదువుకుని, మనకు నష్టం చేసేవి, కష్టం కలిగించేవే గొప్పవని ప్రచారం చేయకండి సార్!" అంటూ యాదగిరి కాకినాడ కాజా రఘు నోట్లో పెట్టాడు.

-ఉషాకిరణ్

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు ఏబీసీడీ వర్గీకరణ చేయాలి

రజక వృత్తిదారుల సంఘం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణనను సంపూర్ణంగా బలపరుస్తున్నామని తెలిపారు. రజక వృత్తిదారులందరినీ గుర్తించి కులగణన చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు, మున్సిపాలిటీల్లో వివిధ రకాల ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యానికి నోచుకోని కులాలు సుమారు 65 ఉన్నాయని పేర్కొన్నారు. వారికి కూడా విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ఉన్న వర్గీకరణ ప్రకారం స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.

రజకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలనీ, వారిపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, సాంఘిక బహిష్కరణ, లైంగిక దాడులను అరికట్టేందుకు "ప్రత్యేక రక్షణ చట్టం" చేయాలని డిమాండ్ చేశారు. బీసీ(ఏ) రిజర్వేషన్ పరిరక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రజక ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బాలకృష్ణ, అన్నారపు వెంకటేశ్వర్లు, సి.మల్లేష్, జె. ఉపేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదునూరు మదార్, కంచర్ల కుమారస్వామి, పయిరాల రాములు, కోట్ర నవీన్ కుమార్, మరియాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

Telangana Co-Operative Rural Irrigation Corporation Limited
Rangareddy Division
5-10-193, 1st Floor, HACA Bhavan, Opp. Public Gardens, Hyderabad-500 004.

NIT : 01/EE/RIC/SDF/2024-25, Dt. : 11-11-2024

'e' Tenders are invited for **10 No's** Development works in Rajendernagar Assembly Constituency Ranga Reddy District under SDF 2023-24 grant. Download of Tender Document and Bid Submission **Start Date & Time: 12-11-2024 @ 10.00 A.M. Bid Submission Closing Date & Time: 26-11-2024 @ 2.00 P.M.** Tender Documents all available at https://Telangana e-Procurement Portal. If any clarification may be contacted **Sri. K. Gopal Rao, Ph.No. 9948021869.**

Sd/- Executive Engineer,
T.G.C.R.I.C. Ltd, Rangareddy Division

K V RANGA REDDY LAW COLLEGE
(Affiliated to OU & Approved by the BCI)
AV College Campus, Gaganmahal, Hyd-500029 Website: kvrrlawcollege.com, Ph: 040.27600244

LL.M SPOT ADMISSIONS-2024

The candidates who are allotted to the college have to report on or before 16-11-2024, otherwise his/her admission stands cancelled. The number of candidates not yet reported in the college is Constitutional Law-1, ITEL-5,(For detailed notification please see: www.kvrrlawcollege.com). The spot admissions will be held for left over seats on 18-11-2024 in the college. Interested candidates with TGPGLCET-2024 may apply with

Online Link: https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=kvrr. And submit a copy in the college before 18-11-2024. 12.00 Noon. The candidates have to submit all original certificates, 3 sets of Xerox copies and the Fee on the scheduled dates without fail. Candidates admitted under Spot Admissions will not be eligible for scholarship & Fee Reimbursement.

K. Vinod Reddy,
Correspondent.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, # 48-14-111, శ్రీ నిత్యా కాంప్లెక్స్, విశాఖపట్నం - 530013. ఫోన్ నెం.: 0891-2567546/2505919.
ఈ - మెయిల్ : iob2579@iob.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్థి కొరకు) (రూల్ 8(1))

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న **తేది.09.08.2024 నాటికి రూ.28,38,80,020/- (అక్షరాల ఇరవై ఎనిమిది కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల ఇరవై రూపాయలు మాత్రమే)** మరియు బకాయి పూర్తిగా వసూలు అగువరకు ఒప్పంద రేటు ప్రకారం వర్తించు తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥వితో కలిపి ఈ నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **మెస్సర్స్ శ్రీ శివకామేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ**, # 396/2ఎహెచ్, డోర్ నెం.5-353, విద్యా నగర్, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175. **మరియు సొసైటీ మెంబర్స్ మరియు తనఖాదారులు కమ్ హామీదారులు : 1) శ్రీమతి మండవ సుజాత (తనఖాదారు & హామీదారు), భర్త. శ్రీ మండవ వెంకటేశ్వర రావు**, డి.నెం.2-127/1, గాంధీ చౌక్, వీనస్ బజార్, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101. **2) శ్రీ మండవ శ్రీధర్ (తనఖాదారు & హామీదారు), తండ్రి. శ్రీ మండవ వెంకటేశ్వర రావు**, డి.నెం.2-127/1, గాంధీ చౌక్, వీనస్ బజార్, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101. **3) శ్రీమతి మండవ కుసుమ కుమారి (తనఖాదారు & హామీదారు), భర్త. శ్రీ మండవ శ్రీధర్**, డి.నెం.2-127/1, గాంధీ చౌక్, వీనస్ బజార్, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101. **4) శ్రీమతి దామచర్ల ప్రసన్న కుమారి (హామీదారు)**, ప్లాట్ నెం.301, కనక దుర్గ కాంప్లెక్స్, III ఫేజ్, శ్రీ కనక దుర్గ గుడి ఎదురుగా, KPHB కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500072. **5) శ్రీమతి దామచర్ల లక్ష్మీ కిరణ్మయి (హామీదారు)**, ప్లాట్ నెం.301, కనక దుర్గ కాంప్లెక్స్, III ఫేజ్, శ్రీ కనక దుర్గ గుడి ఎదురుగా, KPHB కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500072. **6) శ్రీమతి బోడె మాధవి (హామీదారు)**, డి.నెం.13-88, పోరంకి, పెనమలూరు మండలం, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521137 వార్లను కోరుతూ **తేది.12.08.2024 న డిమాండ్ నోటీసు** జారీ చేసినారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునదేమనగా సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ననుసరించి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన ఆస్తులను **తేది.07.11.2024** న **స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా సదరు మొత్తం **తేది.09.08.2024 నాటికి రూ.28,38,80,020/- (అక్షరాల ఇరవై ఎనిమిది కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల ఇరవై రూపాయలు మాత్రమే)** ఒప్పంద ప్రకారము వడ్డీ, ఛార్జీలు, అంగీకరించబడిన కాస్ట్లు మొదలగునవి. **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారి ఛార్జికి లోబడి ఉండును. డిమాండ్ నోటీసులో చెప్పిన తేది తరువాత ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును. స్వాధీనత తేది నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.29,57,17,464/- (అక్షరాల ఇరవై తొమ్మిది కోట్ల యాభై ఏడు లక్షల పదిహేడు వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు ఒప్పంద ప్రకారము వర్తించు వడ్డీ & కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి, తిరిగి చెల్లింపు పూర్తి అగుసంతవరకు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తిని విడిపించుకొనటకు గల సమయం గురించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను పరిశీలించవలెను.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : (శ్రీ మెస్సర్స్ శివకామేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి పేరున గల ఆస్తి)
(దస్తావేజు నెం.404/2007, తేది.01.02.2007 ప్రకారం ఆస్తి)

కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట, విద్యానగర్, సబ్ డివిజన్ నెం.396/2ఎ2హెచ్, సర్వే నెం.396, డి.నెం.5-353 లోని విస్తీర్ణం ఎకరా 14.00 సెంట్లులోని వ్యవసాయేతర భూమి మరియు నిర్మాణంతో ఉన్న కాలేజీ భవనం **మెస్సర్స్ శ్రీ శివకామేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ** వారి పేరున కలదు. **హద్దులు : తూర్పు** : రోడ్డు, **పడమర** : శ్రీమతి వై. కమలమ్మ గారి ఆస్తి, **ఉత్తరం** : ఉమ్మడి దారి, **దక్షిణం** : శ్రీ జి. రంగా రావు గారి ఆస్తి.

ఆస్తి నెం.2 : (ఎకరా 15.50 సెంట్లులోని శ్రీ మండవ శ్రీధర్ గారి పేరున గల ఆస్తి మరియు ఎకరా 1.00 సెంట్లులోని శ్రీమతి మండవ కుసుమ కుమారి గారి పేరున గల ఆస్తి)
(దస్తావేజు నెం.473/2007, తేది.05.02.2007 మరియు దస్తావేజు నెం.4982/2007, తేది.22.10.2007 ప్రకారం ఆస్తి)

ఐటమ్ నెం.1 : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట టౌన్ మరియు మండలం మరియు సబ్-రిజిష్ట్రీ వద్ద గల ఆర్.ఎస్.నెం.396/2ఎ2హెచ్/1 లోని విస్తీర్ణం ఎకరా 15.50 సెంట్లులోని వ్యవసాయేతర భూమి **శ్రీ మండవ శ్రీధర్, తండ్రి.** మండవ వెంకటేశ్వర రావు గారి పేరున కలదు.

ఐటమ్ నెం.2 : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట టౌన్ మరియు మండలం మరియు సబ్-రిజిష్ట్రీ వద్ద గల ఆర్.ఎస్.నెం.396/2ఎ2హెచ్/1 లోని విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లులోని వ్యవసాయేతర భూమి **శ్రీమతి మండవ కుసుమ కుమారి, భర్త. శ్రీధర్** గారి పేరున కలదు.

ఐటమ్ నెం.1 యొక్క హద్దులు : తూర్పు : శ్రీమతి ఏలూరి కమలమ్మ & ఇతరులు యొక్క ఆస్తి, **పడమర** : బైపాస్ రోడ్డు, **ఉత్తరం** : శ్రీమతి ఏలూరి కమలమ్మ & ఇతరులు యొక్క ఆస్తి, **దక్షిణం** : కాలువ (కెనాల్) భౌతిక వాగు.

ఐటమ్ నెం.2 యొక్క హద్దులు : తూర్పు : రోడ్డు, **పడమర** : శ్రీ మండవ శ్రీధర్ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : శ్రీ మండవ శ్రీధర్ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : శ్రీ మండవ శ్రీధర్ గారికి చెందిన ఆస్తి.

తేది : 07.11.2024
స్థలం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. NO. 1198 OF 2023

Between :
M/s ICICI BANK LIMITED
Having its Regional Processing Center 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairtabad Rd, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana-500004. ...Plaintiff
And
Chilakala Neelima ...Defendant

To,
CHILAKALA NEELIMA, SRI RAMA MURTHI, A- 531, ALLWYN COLONY, NR. SAI KALYANA MANDAPAM, PHASE 1, KUKATPALLY, HYDERABAD-500072.

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on 28.11.2024 for your appearance. You are hereby informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)
C. V. Srinath
Advocate
Office No. 403 & 404, Legend Commercial Complex, Barkatpura, Hyde-27.

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
OS No. 2895 of 2021

Between :
M/s. ICICI Bank Limited. Represented by its Power of Attorney Holder ...Plaintiff
And
Mr. Mohd. Qamar S/o Mohd. Allauddin, Aged: 41 Years, Occ: Private Employee, R/o. H. No. 8-1-398/PM/173, Flat No. 202, Paramount Colony, Tohi Chowki, Gate No. 3, Golconda, Hyderabad TS- 500008.
Also at:-
Haptic Technologies Pvt. Ltd., Siva Sai Banidhi Road No. 1, Dwarakapuri Colony, 6th Floor, Opp: Sai Baba Temple, Hyderabad, TS- 500082 ...Defendant

Please take Notice that the above OS No. 2895 of 2021 is posted for your appearance in the above suit on 19-11-2024.
If you fail to attend before the Hon'ble Court in the above suit on 19-11-2024 at 10:30 A.M. the matter will be decided Exparte.

By order of the Hon'ble XXII Junior Civil Judge: At: Hyderabad Dist.
G. Adrian Kiran Raj
Advocate
Hyderabad
04-11-2024

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. NO. 1289 OF 2023

Between :
M/s. ICICI BANK LIMITED
Having its Regional Processing Center 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairtabad Rd, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500004. ...Plaintiff
And
N. Jaya Krishna ...Defendant

To,
N. Jaya Krishna, N. Jangaiah, H. No. 18-9-346, Nr. Library, L Chandrayan Gutta, Bandlaguda, Hyderabad- 500005.

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on 28.11.2024 for your appearance. You are hereby informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)
C. V. Srinath
Advocate
Office No. 403 & 404, Legend Commercial Complex, Barkatpura, Hyde-27.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
OS/5367/2023

Between:-
M/s ICICI Bank Ltd.
Having Registered Office at: ICICI Towers, Near Chakli circle, Old Padra Road, Vadodara- 390007 and having its Corporate Office at ICICI Bank Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai - 400 051. And amongst others Having its branch office at H. No. 6-2-1012, TGV Mansions, Opp Institution of Engineers, Khairatabad Road, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500004.
Rep. by its Authorised Signatory POA Holder Sri. N Chandrasekhar S/o. Nallathambi, Age: 46 Years, Occ: Regional Relationship Manager, R/o Hyderabad.
...Plaintiff
And
SNIGDHA MISHRA
S/O. ASHOK KUMAR MISHRA
AGE : 31 YEARS; OCC: PRIVATE SERVICE, HOUSE NUMBER 4-32-1033, PLOT NUMBER A 24 PHASE-2 ALLWWYN COLONY NEAR JALAKANYA HOTEL, KUKATPALLY, HYDERABAD-500072 Mobile No. 8978347602
Also at:
SNIGDHA MISHRA
S/O. ASHOK KUMAR MISHRA
AGE: 31 YEARS; OCC: PRIVATE SERVICE C/o. SEARS IT & MANAGEMENT SERVICES INDIA PVT., LTD PHOENIX INFOCITY, S. NO. 30 (P)35(P) & 38(P), GACHIBOWLI VILLAGE SERILINGAMPALLI, HYDERABAD, TELANGANA- 500081, Mobile No. 8978347602
Also at:-
SNIGDHA MISHRA
S/O. ASHOK KUMAR MISHRA
AGE: 31 YEARS; OCC: PRIVATE SERVICE JAYANAGAR, KORAPUT, JEYPORE, ORISSA- 764005, Mobile No. 8978347602 ...Defendant/s

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter was posted to 03-12-2024 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10:30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/-
N. SUDARSHAN
ADCOVATE
H. No. 8-3-322/4/1403
Flat No.1403, MPM SS Pinnacle Apartment, Near Pillar No. A-1061, Ameerpet, Hyderbad-500073

OIL COUNTRY TUBULAR LIMITED
(CIN: L26932TG1985PLC005329)
"KAMINENI', 3RD FLOOR, KING KOTI, HYDERABAD-500001

30, సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధవార్షికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధవార్షికం	ముగిసిన సం॥
	30-09-2024	30-06-2024	30-09-2023	30-09-2024	31-03-2024
	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
ఆపరేషన్ల నుంచి మొత్తం ఆదాయం	2,305.67	2,536.17	96.70	4,841.84	1969.03
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	(1315.71)	(980.62)	(1483.63)	(2296.33)	(7044.78)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(993.41)	(681.20)	(1240.42)	(1674.61)	(2808.60)
ఈక్విటీ వాటా మూలధనం	4428.95	4428.95	4428.95	4428.95	4428.95
రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహా)	(6521.82)	(96.01)	(935.27)	(6617.83)	(7178.04)
వాటా ఒక్కింటికి రాబడి					
బేసిక్ మరియు డైల్యూటెడ్ అసాధారణ ఐటంల ముందు	(2.97)	(2.21)	(3.35)	(5.18)	(15.91)
బేసిక్ మరియు డైల్యూటెడ్ అసాధారణ ఐటంల తరువాత	(2.97)	(2.21)	(3.35)	(5.18)	(15.91)

గమనిక: 1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు www.bseindia.com,www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.octlindia.com పై అందుబాటులో ఉన్నాయి. 2) ఆపరేషనల్ ఐవేకం రూ.4735.81 లక్షలు కలుపుకొని పూర్తి ఆదాయం **రూ.4841.84లక్షలు** మరియు ఇతర ఆదాయం **రూ.106.03లక్షలు.** 3) ముగిసిన అర్ధ వార్షికానికి సంబంధించి ఇబిఐటిడిఏ **రూ.1,508.14లక్షలు**

ప్రదేశం: హైదరాబాద్
తేది:11, నవంబర్, 2024

సం/-
వి.సూర్యనారాయణ
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్
RBL BANK apno ka bank
రిజిష్టర్డ్ కార్యాలయం: మొదటి వీధి, షాహుపురి, కొల్హాపూర్-416001
నేషనల్ ఆపరేటింగ్ సెంటర్: 9వ అంతస్తు, టెక్నిప్లెక్స్-1, వీర్ సవర్కార్ ఫ్లైఓవర్ దగ్గర, గోరెగావ్ (పడమర), ముంబయి-400062.

బంగారం వేలం ఆహ్వానం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత బంగారు ఆభరణాలపై ("సదుపాయం") ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ వారి వద్ద నుంచి పొందిన రుణ సదుపాయానికి సంబంధించిన బకాయిని చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసులు పంపించడం జరిగింది. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, తనఖాపెట్టిన బంగారు ఆభరణాలపై 21-11-2024 తేదీన వేలం నిర్వహించబడును. ఈ వేలం నిర్వహణ ద్వారా బకాయి మొత్తం పోగా ఒకవేళ అధిక మొత్తం వచ్చినట్లయితే, సంబంధిత రుణగ్రహీతకు ఇవ్వబడును, అదేవిధంగా ఒకవేళ వేలం నిర్వహణ అనంతరం బకాయి ఉన్న మొత్తం రికవరీ కాకపోయినట్లయితే మిగతా మొత్తాన్ని చట్టబద్ధంగా ప్రొసీడింగ్స్ ద్వారా నిర్వహించి రుణగ్రహీత నుంచి రికవరీ చేయబడును. ముందస్తు సమాచారం ఇవ్వకుండానే దిగువ పేర్కొన్న అకౌంటును వేలం నిర్వహణ నుంచి తొలగించే అధికారం ఆర్‌బిఎల్ బ్యాంక్ వారికి ఉంటుంది. అంతేగాక, ముందస్తు సమాచారం ఇవ్వకుండానే వేలం తేదిని మార్చే అధికారం కూడా బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	అకౌంట్ నెంబర్	రుణగ్రహీత పేరు	బంగారు ఆభరణాల వివరాలు (గ్రాముల్లో)	
1	809007706485	గోరారం సుతార్	మొత్తం స్థూల బరువు	41
			మొత్తం ప్యూరిటీ	0.69
			మొత్తం రాయి బరువు	12
			మొత్తం నికర బరువు	28.31

ఆన్‌లైన్ వేలం 21, నవంబర్,2024 తేదీన మ.గం.2-00 నుంచి సా.గం.4-00 వరకు (ఐఎస్‌టి) https://egold.auctiontiger.net ద్వారా నిర్వహించబడును.
వేలంలో పాల్గొనాలని భావించే ఔత్సాహికులంతా మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) వారిని 6351896640/ 7984129853 నెంబర్లపై సంప్రదించగలరు.
షరతులు మరియు నిబంధనల కోసం, దయచేసి వేలం నిర్వహణ పోర్టల్‌ను సంప్రదించగలరు.

తేది:12-11-2024
ప్రదేశం: సికింద్రాబాద్

అధీకృత అధికారి,
ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్

Premier Explosives limited
CIN:L24 110TG 1980 PLC 002633
'Premier House', 11 Ishaq Colony, Near AOC Centre, Secunderabad - 500 015. Ph. Nos. +91-40-66146801 to 05
Fax No. +91-40-27843431 Email: investors@pelgel.com Website: www.pelgel.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు ఆరు నెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ అండ్ కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, సూచించినట్లుగా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన ఆరు నెలలకు		ముగిసిన సం॥	ముగిసిన త్రైమాసికం			ముగిసిన ఆరు నెలలకు		ముగిసిన సం॥
		30.09.2024 (Unaudited)	30.06.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.03.2024 (Audited)	30.09.2024 (Unaudited)	30.06.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.03.2024 (Audited)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	9,459.55	8,285.81	7,841.57	17,745.36	14,036.66	27,171.67	9,459.55	8,285.81	7,841.57	17,745.36	14,036.66	27,171.67
2	మినహాయింపుగల ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం/(నష్టం)	1,222.17	1,061.66	1,615.71	2,283.83	2,753.82	4,024.65	1,228.08	1,068.40	1,622.55	2,296.48	2,767.51	4,061.74
3	మినహాయింపుగల ఐటం	-	-	-	-	-	-	-	-	-	-	-	-
4	పన్నుకు ముందు లాభం/(నష్టం)	1,222.17	1,061.66	1,615.71	2,283.83	2,753.82	4,024.65	1,228.08	1,068.40	1,622.55	2,296.48	2,767.51	4,061.74
5	పన్ను తరువాత లాభం/(నష్టం)	838.73	727.86	1,160.70	1,566.59	1,981.97	2,812.15	842.77	732.60	1,165.72	1,575.37	1,992.02	2,841.76
6	పూర్తి సమగ్ర ఆదాయం	819.13	708.26	1,142.54	1,527.39	1,945.66	2,703.94	823.17	713.00	1,147.56	1,536.17	1,955.71	2,733.55
7	ఈక్విటీ వాటా మూలధనం	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22	1,075.22
8	రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి ఇతర ఈక్విటీ	-	-	-			20,951.07	-	-	-	-	-	20,942.06
9	వాటా ఒక్కింటికి రాబడులు/(నష్టం) రూ.2/- చొప్పున (వార్షికం కానిది)												
	బేసిక్ (రూ.లో)	1.56	1.35	2.16	2.91	3.69	5.23	1.57	1.36	2.16	2.93	3.70	5.27
	డైల్యూటెడ్ (రూ.లో)	1.56	1.35	2.16	2.91	3.69	5.23	1.57	1.36	2.16	2.93	3.70	5.27

పై పేర్కొన్న నివేదిక నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్ఛేంజ్‌తో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసికం మరియు ఆరు నెలల కాలానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు సారాంశం వారి సంబంధిత వెబ్‌సైట్స్ అనగా www.nseindia.com మరియు www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.pelgel.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

సికింద్రాబాద్
11, సెప్టెంబర్, 2024

For Premier Explosives Limited
టి.వి.చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్

B.N. RATHI SECURITIES LIMITED
Corporate Member: NSE, BSE & MCX
Corporate Office: # 6-3-652, IV Floor, "Kautilya", Amrutha Estates, Somajiguda, Hyderabad -82, Tel: 040 - 40527777, 40727777, Fax: 040 - 40526283.
e-mail: bnrsl@bnrsecurities.com www.bnrsecurities.com CIN: L65993TG1985PLC005838

30.09.2024తో ముగిసిన త్రైమాసికం/ కాలవ్యవధి కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్) సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
	30.09.2024 (Unaudited)	30.06.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.03.2024 (Audited)	30.09.2024 (Unaudited)	30.06.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.03.2024 (Audited)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1699.20	1581.97	1404.28	3281.17	2619.62	5630.77	1726.62	1648.35	1456.14	3374.98	2698.18	5746.70
పన్నుకు ముందు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	510.27	418.63	385.06	928.06	660.13	1361.71	526.41	456.48	422.72	982.90	718.18	1415.08
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	381.49	320.48	288.06	701.96	493.67	1014.66	398.52	348.27	315.86	746.80	536.49	1053.42
ఈక్విటీ వాటా మూలధనం	1025.00	1025.00	840.00	1025.00	840.00	1025.00	1025.00	1025.00	840.00	1025.00	840.00	1025.00
రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	-	-	-	-	-	-	-
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) బేసిక్ మరియు డైల్యూటెడ్	-	-	-	-	-	-	-	-	-	-	-	-
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) బేసిక్ మరియు డైల్యూటెడ్	3.72	3.13	3.43	6.84	5.88	11.08	3.89	3.40	3.76	7.29	6.39	10.28

ముఖ్యాంశాలు :

1. పై ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 నియమాలను అనుసరించి 11 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలపై పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు మరియు దానిపై మార్పులులేని ముగింపును వ్యక్తపరిచారు.
2. (ఐఎన్‌డి ఏఎస్) మరియు భారతదేశంలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలు మరియు సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ)చే జారీచేయబడిన మార్గదర్శకాలతో క్రింద జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదవబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి ఈ ఫలితాలు కలవు.
3. సెబీ(లిస్టింగ్ రెగ్యులేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్,2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం ఈ స్టేట్‌మెంట్ సిద్ధం చేయబడింది.
4. ఐఎన్‌డి ఏఎస్ 110 "కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్" ఆధారంగా ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి. కన్సాలిడేటెడ్ ఫలితాలు అనగా బిఎన్ రథి కంట్రోల్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క పూర్తిగా స్వాధీనమైనవి మరియు బి-ప్లై అస్సెట్ మేనేజర్ ఎల్ఎల్‌పి ద్వారా సంపాదించబడినవి.
5. కంపెనీ వారు బిఎన్ రథీ కంట్రోల్ ప్రయివేట్ లిమిటెడ్ వారి యొక్క సబ్సిడీపై ఉన్నారు, కంపెనీ వారు పన్ను కంటే ముందుగా రూ.80.76లక్షల లాభాన్ని 30,సెప్టెంబర్,2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరం ద్వారా పొంది ఉన్నారు. (రూ.53.37లక్షలు 31,మార్చి,2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరం ఆధారంగా)
6. కంపెనీ వారు బి-ప్లయి అస్సెట్ మేనేజర్ ఎల్ఎల్‌పి వారు పాక్షికంగా సంపాదించి ఉన్నారు మరియు 26.77లక్షల నష్టాన్ని కల్పిస్తున్నారు మరియు 30,సెప్టెంబర్,2024తో ముగిసిన అర్ధ వార్షికం. (31,మార్చి,2024తో ముగిసిన సంవత్సరం)
7. ఈక్విటీ బ్రోకింగ్ మరియు సంబంధిత సేవల వద్ద కంపెనీ వారు ఎంగేజ్ అయి ఉన్నారు. ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ 108 "ఆపరేటింగ్ సెగ్మెంట్స్" ప్రకారం మరేఇతర రిపోర్ట్ చేయబడిన సెగ్మెంట్స్ లేవని తెలియజేయనైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2024

for B N Rathi Securities Limited
సం/-
హరి నారాయణ రథి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00010968

పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్
POWER MECH
రిజిష్టర్డ్ & కార్పొరేట్ కార్యాలయం: ప్లాట్ నెం.77, జూబ్లీ ఎన్‌క్లేవ్, మాధాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ.
Phone: 040-30444418, CIN: L74140TG1999PLC032156, Email - cs@powermech.net, Website: www.powermechprojects.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ వార్షికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. కోట్లలో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ వార్షికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ వార్షికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్ చేసిన)	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	955.46	857.08	914.80	1,812.55	1,760.28	4,059.46	1,035.49	1,007.39	932.49	2,042.89	1,797.62	4,206.65
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల & /లేదా అసాధారణ ఐటంలకు ముందు)	89.69	80.31	80.38	170.00	151.93	370.39	100.90	88.14	80.26	189.05	154.90	382.30
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల & /లేదా అసాధారణ ఐటంల తరువాత)	89.69	80.31	80.38	170.00	151.93	370.39	100.90	88.14	80.26	189.05	154.90	382.30
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల & /లేదా అసాధారణ ఐటంల తరువాత)(కన్సాలిడేషన్ విషయంలో పేరెంట్ యొక్క ఈక్విటీ హోల్డర్ యొక్క ఆట్రిబ్యూటబుల్)	64.31	57.59	51.37	121.90	99.21	240.64	67.07	60.13	51.27	127.20	102.27	248.07
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)(కన్సాలిడేషన్ విషయంలో పేరెంట్ యొక్క ఈక్విటీ హోల్డర్ యొక్క ఆట్రిబ్యూటబుల్)	64.00	57.29	51.57	121.27	99.62	239.38	65.46	57.78	47.58	123.24	95.60	221.40
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	15.81	15.81	14.91	15.81	14.91	15.81	15.81	15.81	14.91	15.81	14.91	15.81
7	ఇతర ఈక్విటీ			1,791.27						1,822.19			
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)												
	బేసిక్	40.69	36.44	34.45	77.12	66.55	157.28	42.43	38.04	34.40	80.46	68.60	162.13
	డైల్యూటెడ్	40.69	36.44	34.45	77.12	66.55	157.28	42.43	38.04	34.40	80.46	68.60	162.13

గమనిక:

1) ఈ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 11,నవంబర్,2024 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. సవరించినట్లుగా సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం ఈ ఫలితాలు ఉన్నాయి. చట్టబద్ధమైన ఆడిటర్లు 30, సెప్టెంబర్,2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ వార్షికం కొరకు ఆర్థిక ఫలితాలకు పరిమిత సమీక్షను నిర్వహించారు.
2) పై ఫలితాలు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక మరియు అర్ధవార్షిక ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు మరియు అందుకు సంబంధించిన నోట్స్ వివరాలు స్టాక్ ఎక్ఛేంజి యొక్క వెబ్‌సైట్స్: (www.bseindia.com & www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.powermechprojects.com)పై కూడా అందుబాటులో ఉంటాయి.
3) కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు వారి యొక్క 22,ఆగస్టు,2024 తేదీన నిర్వహించిన సమావేశంలో 1:1 చొప్పున ఈక్విటీ వాటాల యొక్క బోనస్ గురించి ప్రతిపాదించబడింది (ప్రతి ఒక్క ఈక్విటీ వాటాపై పూర్తిగా చెల్లించిన బోనస్ షేర్) మరియు సంబంధిత ప్రతిపాదన కంపెనీ యొక్క సభ్యుల యొక్క 27,సెప్టెంబర్,2024 తేదీన నిర్వహించిన సమావేశంలో ఆమోదించడం జరిగింది. బోనస్ షేర్ యొక్క వాటాల జారీ రికార్డు తేదీగా 8,అక్టోబర్,2024గా నిర్ణయించబడింది మరియు వాటాలు 9,అక్టోబర్,204గా నిర్ణయించబడింది.
4) జులై, 2022లో కంపెనీ యొక్క వివిధ బిజినెస్ ప్రిమైసెస్‌లో ఆదాయ పన్ను చట్టం-1961లోని సెక్షన్ 132 క్రింద ఆదాయ పన్ను శాఖ సర్చ్ ఆపరేషన్ నిర్వహించింది. సదరు యాక్ట్‌లోని సెక్షన్ 148 ప్రకారం కంపెనీ వారు నోటీసులను పొందారు, దీని ద్వారా 2016-17 అ.సం.నుంచి 2022-23 అ.సం. కొరకు ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేశారు. సంబంధిత నోటీసులకు సంబంధించి, అంగీకరించబడిన ఆదాయానికి సంబంధించి కంపెనీ వారు రిటర్న్స్ దాఖలు చేశారు. అ.సం.2021-22 మినహాయించుకొని మిగతా కాలపరిమితి కొరకు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 148 ప్రకారం అస్సెస్‌మెంట్స్ పూర్తయినవి.పూర్తయిన అస్సెస్‌మెంట్స్‌కు అనుగుణంగా, కంపెనీ వారు రూ.6.14కోట్ల ప్రొవిజన్ కోసం (వడ్డీతో కలుపుకొని) 30జూన్,2024 త్రైమాసికానికి సంబంధించి 31-3-2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పైన పేర్కొన్న అస్సెస్‌మెంట్స్‌కు ఆధారంగా 2021-22 అ.సం. ఆడ్జిట్ చేయబడింది మరియు యాజమాన్యం వారు సంబంధిత ఆర్డర్‌పై ఎలాంటి అప్పీల్ చేయకూడదని నిర్ణయించుకున్నారు. 30,జూన్,2024తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ప్రొవిజన్ రూ.51.38కోట్లకు (వడ్డీతో పాటుగా) కలుపబడిందిజ 30-09-2024తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ఇకపై ఎలాంటి ప్రొవిజన్స్ చేపట్టకూడదని భావిస్తున్నది.
5) ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణకు నిర్ధారించుటకు అవసరమైనచోట గత కాలవ్యవధుల కొరకు అంకెలు రీగ్రూప్ మరియు రీక్లాసిఫైడ్ చేయబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది:11-11-2024

బోర్డు తరపున మరియు కొరకు
POWER MECH PROJECTS LIMITED
సం/- ఎస్. కిషోర్ బాబు
ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00971313



కేటీఆర్‌కు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు

- మీ పదవులను బీసీ, ఎస్సీలకు ఇచ్చి మాట్లాడండి
- రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక కుటుంబ సర్వే : మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - వేములవాడ

బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని, మీ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి, ప్రతిపక్ష పదవిని బీసీలకు, ఎస్సీలకు ఇచ్చి మాట్లాడాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో శ్రీ రాజరాజేశ్వరస్వామిని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజుతో కలిసి మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి తెలంగాణ పౌరుడూ సహకరించాలని ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎవరినీ ఇబ్బంది పెట్టేందుకు కాదని, బలహీన వర్గాలకు మాత్రమే పరిమితమైంది కాదు, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక దిక్సూచి అవసరాల కోసం తీసుకుంటున్న సమాచారం అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏం చేసిందని కేటీఆర్ అంటున్నారు.. అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన వారికి మాట్లాడే అర్హత ఎక్కడిది అని అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ఈ కుల సర్వే దేశవ్యాప్తంగా జరగాలన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. ప్రజల స్థితిగతులు తెలవడానికి ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.. ఎలాంటి అనుమానాలూ అవసరం లేదని చెప్పారు. ఆయన వెంట ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, పిల్లి కనకయ్య, వస్తాది కృష్ణ ప్రసాద్‌గౌడ్, చిలక రమేష్ ఉన్నారు.

మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లులు సీజ్

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హెచ్చరిక
- రైల్ మిల్లు తనిఖీ
- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులకు మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లులను సీజ్ చేస్తామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.శ్రీనివాస్ హెచ్చరించారు. రైతులకందని మద్దతు ధర.. మిల్లర్లు సిండికేట్‌గా మారి కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో 'బోనస్‌పై బోనస్ బోగట్టా..?' అని రైతులు పడుతున్న ఇబ్బందులపై 'నవతెలంగాణ'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అదనపు కలెక్టర్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. వేములపల్లి మండలంలోని ఓ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అక్కడ రైతులు ధాన్యం ధర తక్కువగా వేశారని చెప్పడంతో మిల్లు యజమానిని పిలిచి మద్దతు ధర ఇవ్వాలని సూచించారు. తేమ శాతం ఎంత ఉన్నప్పటికీ తప్పనిసరిగా మద్దతు ధర ఇవ్వాలని, అలా కాదని ధర తగ్గిస్తే మిల్లుల్లో ఉన్న ధాన్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేస్తామని హెచ్చరించారు. సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ.. ప్రతిరోజూ మిల్లుల్లో ధాన్యం కొనుగోలు వివరాలను రికార్డులో నమోదు చేయాలని సూచించారు. ఏరోజుకారోజు వివరాలను తమకు సమర్పించాలన్నారు. ధాన్యానికి తక్కువ ధర ఇస్తే ఊరుకోబోమని, తప్పని సరిగా మద్దతు ధర ఇవ్వాల్సిందేనని, అలా ఇవ్వకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అవంతీపురం మార్కెట్‌యార్డు మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం హరీష్, ఏడీఏ దేవ్‌సింగ్, తహసీల్దార్ హరిబాబు, సివిల్ సప్లయ్ డీటీ జావిద్, ఆర్ఐ రామకృష్ణ, మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణచౌదరి, గుడిపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పస్తులతో ఉన్నా పట్టించుకోరా ?

- ఆకలికేక దీక్షకు టీఏజీఎస్ మద్దతు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

మంత్రులు, ఎమ్మెల్యేలు నెలనెలా లక్షల్లో జీతాలు తీసుకుంటుంటే గిరిజన కార్మికులు మాత్రం పస్తులతో ఉంటున్నారని, అయినా వారిని పట్టించుకోవడం లేదని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) భద్రాచలం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సోయం జోగరావు, కుంజా శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పీఎంహెచ్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ బకాయి వేతనాల కోసం ఐటీడీఏ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న ఆకలికేక దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు టీఏజీఎస్ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఐటీడీఏ అధికారులు గిరిజన కార్మికుల సమస్యలపై స్పందించకపోవటం బాధాకరమన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులకు జీతాలు ఇవ్వటానికి డబ్బులున్నాయి గానీ 22 నెలలుగా గిరిజన కార్మికులకు జీతాలు ఇవ్వటానికి డబ్బులు ఎందుకు కేటాయించటం లేదని ప్రశ్నించారు. జులై నెల నుంచి వేతనాల చెక్కును ఆర్థిక శాఖలో ఎందుకు పెండింగ్‌లో ఉంచుతున్నారని నిలదీశారు. ఇది ప్రజా పాలనా లేక పస్తుల పాలనా అర్థంకాని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా వేతనాలు ఎందుకు ఇప్పించలేక పోతున్నారని ప్రశ్నించారు. ఆకలికేక దీక్షల డిమాండ్స్ పరిష్కారం చేయాలని, లేదంటే పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని సీఐటీయూ పట్టణ నాయకులు యన్.నాగరాజు డిమాండ్ చేశారు. 15వతేదీ తర్వాత సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి హీరాలాల్, నాయకులు లక్ష్మి మున్నా, భద్రమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన ట్రైకార్

అందని రుణాలు..ఆందోళనలో లబ్ధిదారులు

- అధికారుల చుట్టూ గిరిపుత్రుల ప్రదక్షిణలు
- ఆసక్తి చూపని బ్యాంకర్లు
- రికవరీ చేయలేమంటూ మొండిచేయి
- కాంగ్రెస్ అయినా కరుణిస్తుందా?
- ఆవేదనలో లబ్ధిదారులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ట్రైకార్ రుణాల కోసం లబ్ధిదారులు కొన్నేండ్లుగా కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ప్రయోజనం లేక అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క బ్యాంకర్లు వారికి సబ్సిడీ రుణాలిచ్చేందుకు ఆసక్తి చూపటం లేదు. ఇచ్చిన రుణాలనే ఇచ్చిన రుణాలనే రికవరి చేయలేక పోతున్నామంటూ సాకులు చెబుతున్నారు. స్వయం ఉపాధికోసం ట్రైకార్ ద్వారా రుణాలు పొందాలని దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగుల పట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. లక్ష్యానికి తగిన విధంగా గ్రౌండింగ్ చేయటంలోనూ, నిధుల విడుదలలోనూ అంటీముట్టనట్టుగా వ్యవహరించింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రకటనలకే పరిమితమవుతుంది తప్పితే..ఇప్పటి వరకు కార్యాచరణకు పూనుకోలేదు.

నిర్లక్ష్యానికి నిదర్శనం..

గిరిజనుల ఆర్థికాభివృద్ధికి 80శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్(షెడ్యూల్ తెగల ఆర్థిక సహాయ సహకార సంస్థ) రుణాలు కేటాయిస్తుంది. స్వయం ఉపాధికోసం వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. గత ప్రభుత్వం వారికి అవసరానికి తగిన విధంగా రాయితీ రుణాలు మంజూరు చేయటంలో విఫలమైంది. సకాలంలో లబ్ధిదారులను గుర్తించి, యూనిట్లను ఏర్పాటు చేసి, రుణాలు విడుదల చేయటంలో అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. 2020-21 సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 875 యూనిట్లకు గ్రౌండింగ్ చేయాలని రూ.7,40,34,000 మంజూరు చేసింది. అయితే మూడేండ్లుగా క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ కొనసాగించి..చివరకు 2023 జూలైనాటికి 191 యూనిట్లు మాత్రమే గ్రౌండింగ్ చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే 2021-22 సంవత్సరంలో 3,490 యూనిట్లకు రూ.27.94 కోట్ల రుణం అందించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నప్పటికీ గ్రౌండింగ్ కాకుండా పెండింగ్‌లో పెట్టటం గమనార్హం. ఈ పరిస్థితి ఇక్కడే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా ఇంచుమించు ఇదే పరిస్థితి. తద్వారా రూ.625 కోట్లు ట్రైకార్ సబ్సిడీ నిధులు పెండింగ్‌లో ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

బ్యాంకర్ల కొర్రి..

రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయకపోవటం ఒక ఎత్తయితే..బ్యాంకర్లు సైతం 20శాతం అప్పు ఇచ్చేందుకు రకరకాల కొర్రీలు పెడుతున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో యూనిట్ల ఏర్పాటు సక్రమంగా కావటం లేదని తెలుస్తున్నది. దీనికి కారణం ట్రైకార్ రుణాల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించకపోవటమే. సర్కారుకున్న ఉదాసీనతే..బ్యాంకర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించటానికి కారణమవుతోందని పలువురు లబ్ధిదారులు వ్యాఖ్యానిస్తున్నారు. మరో పక్క దళారుల దందా కూడా పెరిగింది. అమాయక గిరిజనులకు మాయ మాటలు చెప్పి సబ్సిడీ రుణాలను ఇప్పిస్తామంటూ వారి జేబులకు చిల్లులేస్తున్న వైనం కూడా వెలుగులోకి వచ్చింది.

చిత్తశుద్ధి లేకపోవటమే..

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే విభాగాల్లో ట్రైకార్‌ను ప్రధానమైనదిగా చెప్పుకోవచ్చు. గిరిజనులకు అధికంగా ట్రైకార్ నుంచే ప్రయోజనాలు అందేవి. గిరిజన సంక్షేమ శాఖలో ఉండే పలు శాఖలు తమ తమ పరిధికి లోబడి పనిచేస్తే..ట్రైకార్ మాత్రం అన్నిశాఖల సమన్వయంతో గిరిజనాభివ ద్ధికి కృషి చేస్తున్నది. ట్రైకార్‌కు కేంద్రం నుంచి కూడా నిధులు రాబట్టాల్సిఉంది. కానీ..పాలకులకు ఆ చిత్తశుద్ధి లేకపోవటంతో లబ్ధిదారులకు చేకూరాల్సిన రుణాలు అందటం లేదు. మరో పక్క ట్రైకార్‌కు వచ్చే నిధులను వేరే పథకాలకు మళ్లించడం ఆందోళన కరం. గత ప్రభుత్వం ఐదేళ్లలో ట్రైకార్ పేరుతో ఆదివాసీ గిరిజనులకు రుణాలు అందించటంలో ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని లబ్ధిదారులు విమర్శిస్తున్నారు.

ఆర్థికాభివృద్ధికి రుణాలు కీలకం..

గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ట్రైకార్ రుణాలు అత్యంత కీలకం. ఆ ఉద్దేశంతో నాటి పాలకులు గిరిజనాభివ ద్ధి సంస్థ (ఐటీడీఏ)లతో పాటుగానే గిరిజనుల సంక్షేమం కోసం 1975లోనే ట్రైకార్‌ను ఏర్పాటు చేశారు. ఐటీడీఏల ఆధ్వర్యంలోనే ట్రైకార్ తన కార్యాకలాపాలను నిర్వహిస్తుంది. గిరిజనులకు సబ్సిడీపై వ్యక్తిగత, గ్రూపు రుణాలను రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు బ్యాంకుల ద్వారా ఇస్తుంది. ఏటా నైపుణ్యాభివృద్ధికి శిక్షణలు ఇవ్వడం, ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగులకు శిక్షణలు, ఇతర శాఖల సమన్వయంతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది. ఈ సంస్థకు నిధులు పుష్కలంగానే ఉండేవి. ఐటీడీఏ పరిధిలో పనులు ముందుకు సాగాలంటే అధికారులు ట్రైకార్ నిధులను వాడుకుని మరల జమ చేసేవారు. ఏటా ట్రైకార్ ద్వారా గిరిజనులకు రుణాలు, వేలాది మందికి వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేవారు. కానీ గత ఐదేండ్ల కాలంలో నాటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి.

క్రమంగా నిర్వీర్యం..



గిరిజనులకు ఆర్థికంగా రుణాలు ఇచ్చి లబ్ధిచేకూర్చాల్సిన లక్ష్యంతో ఏర్పాటైన ట్రైకార్‌ను క్రమంగా ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయి.టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత నీరు గార్చే చర్యలకు పాల్పడింది. 2020నుంచి 2025వరకు రెండు ఆర్థిక సంవత్సరాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు ఇవ్వలేదు. మరో రెండేండ్లు యాక్షన్ ప్లాన్ ప్రకటించలేదు.

దీంతో వేలాది మంది గిరిజనులు నష్టపోయారు. బ్యాంకులు గిరిజనులకు రుణాలు ఇవ్వటంలో వివక్ష చూపిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పాతవాటిని క్లియర్ చేసి కొత్తయాక్షన్ ప్లాన్ ప్రకటించాలి. లేదంటే ఆందోళనలకు పూనుకుంటాం.

- ఆర్ శ్రీరాంనాయక్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ గిరిజన సంఘం

లబ్ధిదారులందరికీ రుణాలిస్తాం



రాష్ట్ర వ్యాప్తంగా ట్రైకార్ ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రుణాలు అందించేందుకు కృషి జరుగుతున్నది. ఆ లక్ష్యంతో సుమారు రూ.360కోట్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం హయాంలో ట్రైకార్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. సంస్థకు చెందిన నిధులను మళ్లించి వేరే పథకాలకు వాడారు. ప్రస్తుతం ట్రైకార్‌లో పైసా లేకుండా చేశారు. కనుమరుగైన ట్రైకార్‌ను ఆదివాసీలు కలకాలం గుర్తుంచుకునేలా తీర్చిదిద్దుతా.

-టీజీ ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్యనాయక్

ఏండ్లుగా ఎదురుచూపు



నేను 2021లో చికెన్ అండ్ మటన్ షాపు ఏర్పాటుకు లక్ష రుణం కోసం ట్రైకార్‌లో దరఖాస్తు చేసుకున్నాను. బడ్జెట్ లేదంటూ కాలయాపన చేస్తున్నారు. మూడేండ్లుగా ఎదురు చూస్తున్నాను. అన్ని అర్హతలున్నా..ఎందుకు ఆలస్యం చేస్తున్నారో తెల్వదు. నేనే కాదు.. నాలాంటి వారు చాలా మందే ఎండ్లుగా రుణాల కోసం నిరీక్షిస్తున్నారు.

-కుంజ శ్రీను దరఖాస్తుదారుడు భద్రాచలం

కులగణన సర్వే సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

విధులను కేటాయించారని తెలిపారు. కేవలం ప్రాథమిక ఉపాధ్యాయులను మాత్రమే ఎన్యూమరేటర్లుగా నియమించారని పేర్కొన్నారు. వారిని మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన తర్వాత మాత్రమే సర్వేకు వెళ్లాలంటూ ఆదేశించారని గుర్తు చేశారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఈ ఉత్తర్వులు అమలు జరగడం లేదని తెలిపారు. కొందరు జిల్లా కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు ఉపాధ్యాయులకు లక్ష్యం నిర్దేశించి తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తున్నారని పేర్కొన్నారు. క్రమశిక్షణా చర్యలు, షోకాజ్ నోటీసులంటూ బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రకంగా ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తే సర్వే సక్రమంగా జరిగే అవకాశం లేదని వివరించారు. సర్వేకు ప్రజలందరూ సహకరించేలా ప్రభుత్వం విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కొందరు వివరాలు చెప్పడానికి నిరాకరిస్తున్నారనీ, మరికొందరు ఎన్యూమరేటర్లను అవమానిస్తున్నారని తెలిపారు. కొందరు కుక్కలను వదులుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు కొందరు నేతలు సర్వేకు వచ్చిన అధికారులను రాష్ట్ర ప్రభుత్వ హామీలపై నిలదీయాలంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారని వివరించారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడానికి ఎన్యూమరేటర్లకు ప్రభుత్వం వైపునుంచి తగిన ప్రోత్సాహం ఉండాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి భట్టి, అధికారులు జోక్యం చేసుకుని క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సర్వే సజావుగా సాగేలా చూడాలని కోరారు.

పరిష్కరించాల్సిన సమస్యలు :

- ఎన్యూమరేటర్లందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి.
- సర్వే చేయాల్సిన కుటుంబాల సంఖ్యను గరిష్ఠంగా వందకే పరిమితం చేయాలి. (ప్రస్తుతం 150 నుంచి 200 కుటుంబాలు కేటాయించారు)
- ఎన్యూమరేటర్ల సంఖ్యను పెంచాలి. పట్టణ ప్రాంతాల్లో ప్రయివేటు ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులను కూడా నియమించాలి. అవసరమైతే ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను కూడా వినియోగించుకోవాలి.
- సర్వేకు కుటుంబానికి ఒక్కింటికి ఎంత రెమ్యూనరేషన్ ఇస్తారో వెల్లడించాలి.
- సర్వే ప్రతి రోజూ కనీసం 10, సెలవు దినాల్లో 20 కుటుంబాలను సర్వే చేయాలని లక్ష్యంగా పెడుతున్నారు. ఒక కుటుంబం సర్వే చేయటానికి 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతోంది. కనుక లక్ష్యం నిర్దేశించకుండా చూడాలి.
- అత్యవసరం, అనారోగ్యం తదితర అత్యవసర కారణాలతో కూడా సీఎల్ వినియోగించడానికి వీల్లేదని ఎన్యూమరేటర్లను వేధిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్కరోజు సర్వేలో పాల్గొనకపోతే షోకాజ్ నోటీసులు ఇస్తున్నారు. ఉపాధ్యాయుల్లో ప్రతికూలతకు కారణమయ్యే ఇలాంటి చర్యలను మానుకోవాలి.
- సర్వేకు ప్రజలందరూ సహకరించేలా ప్రభుత్వం విస్తృత ప్రచారం చేయాలి. కొందరు వివరాలు చెప్పడానికి నిరాకరిస్తున్నారు. మరికొందరు ఎన్యూమరేటర్లను అవమానిస్తున్నారు. కొందరు కుక్కలను వదులుతున్నారని సమాచారం. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలి.
- రాజకీయ నాయకులు కొందరు ప్రభుత్వ హామీలపై సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్లను నిలదీయమని రెచ్చగొడుతున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి.
- ఎన్యూమరేటర్లతో గౌరవంగా వ్యవహరించాలి. సానుకూలంగా ప్రోత్సహిస్తూ సర్వే సజావుగా సాగేటట్టు చూడాలి.

పత్తి కొనుగోళ్లు పున:ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం ఇవ్వకపోవడంతో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు సుమారు 500 నుంచి 700 వరకు పత్తి బస్తాలను ఎనుమాముల మార్కెట్‌కు తీసుకొచ్చారు. సమ్మె విషయం తమకు తెలియదని, ముందస్తు సమాచారం ఇస్తే తాము వచ్చేవాళ్లమే కాదని రైతులు మార్కెట్ పత్తి యార్డు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ కార్యదర్శి పోలేపాక నిర్మల అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడారు. మార్కెట్‌కు వచ్చిన పత్తి బస్తాలు మొత్తం కొనుగోలు చేయిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

వ్యాపారులతో చర్చలు

పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతుల ఆందోళన నేపథ్యంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి పోలేపాక నిర్మల వ్యాపారులతో చర్చించారు. కాటన్ మిల్లర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డితో మాట్లాడి కొనుగోళ్లకు వ్యాపారులను ఒప్పించారు. దీంతో మధ్యాహ్నం వ్యాపారులు వేలంపాట క్వింటాల్ ధర రూ.6960గా పాడి కొనుగోలు ప్రారంభించారు. మార్కెట్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ఏనుమాముల సీఐ రాఘవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

ఆదిలాబాద్‌లోనూ కొనుగోళ్లపై అంతరాయం

పత్తి కొనుగోళ్లలో సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోళ్లను నిలిపేశారు. ఈ క్రమంలో ఆదిలాబాద్ లోనూ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. విషయం తెలియక రైతులు పత్తి బండ్లను పెద్దఎత్తున తీసుకొచ్చారు. ఉదయం 11గంటలు దాటినా కొనుగోళ్లఎందుకు ప్రారంభించడం లేదని ఆరా తీశారు. సీసీఐ నిబంధనలు, వ్యాపారుల సమ్మె విషయం ముందుగా చెప్పకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తుగా సమాచారం ఇస్తే పత్తిని తీసుకొచ్చే వాళ్లం కాదని, మార్కెట్‌కు వచ్చాక విషయం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లను చేపట్టాలని రైతులు పంజాబ్ చౌక్‌లో రాస్తారోకోకు దిగారు. విషయం తెలుసుకున్న మార్కెటింగ్ ఏడీ గజానంద్, కార్యదర్శి మధుకర్ రైతుల వద్దకు వచ్చారు. కొత్త నిబంధనలను తొలగిస్తామని హైదరాబాద్‌లో జరిగిన చర్చల్లో సీసీఐ ఒప్పుకుందని, పత్తి కొనుగోళ్లు యథావిధిగా కొనసాగుతాయని చెప్పడంతో ఆందోళన విరమించారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో

ఉమ్మడి మెదక్ జిల్లాలో 46 జిన్నింగ్ మిల్లులున్నాయి. వీటిల్లోనే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. తొలుత అన్ని జిన్నింగ్ మిల్లుల్లోనూ పత్తి కొనుగోళ్లు చేశారు. తాజాగా సీసీఐ కొత్త నిబంధన తెచ్చింది. జిన్నింగ్ మిల్లుల్లో ఉన్న సౌకర్యాలు, సామర్థ్యాన్ని బట్టి ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీగా విభజిస్తారు. వీటిల్లో తొలుత ఎల్-1గా గుర్తించిన జిన్నింగ్ మిల్లుల్లో నిర్దేశించిన సామర్థ్యం మేరకు పత్తిని కొనుగోలు చేస్తారు. ఆ తర్వాత ఎల్-2 కేటగిరీ మిల్లుల్లో చివరిగా ఎల్-3 కెటగిరి మిల్లుల్లో పత్తిని కొనాలని సీసీఐ చెప్పింది. దీన్ని వల్ల ఎల్-2, ఎల్-3 కేటగిరీ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు సవ్యంగా సాగకపోతే తీవ్రంగా నష్టపోతామని మిల్లుల యజమానులు చెబుతున్నారు. ఎల్-1 కింద ఉన్న మిల్లులకు మాత్రమే పత్తిని తెచ్చి అమ్ముకోవాలంటే రైతులపై రవాణా చార్జీల భారం పడుతుందని అంటున్నారు. సోమవారం మార్కెటింగ్, సీసీఐ, మిల్లర్ల ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. సీసీఐ ప్రతిపాదనను వెనక్కు తీసుకునే విషయంలో సడలింపులు ఇస్తామని చెప్పినట్టు తెలుస్తోంది. ఇటీవల నల్లగొండ జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. పత్తి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌కు రూ.7521 మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ, సీసీఐ కేంద్రాల్లో తేమ పేరుతో ఆంక్షలు విధిస్తుండటంతో పెద్దవూర, తిరుమల గిరిసాగర్, మునుగోడు తదితరల మండలాల్లో రైతులు విధిలేని పరిస్థితిల్లో దళారులకే పత్తిని విక్రయిస్తున్నారు. ఇటీవల మునుగోడు మండలంలో రైతులు నిరసన తెలిపారు.

స్క్రాప్ గోదాముల్లో అగ్నిప్రమాదం

- భారీ ఆస్తి నష్టం
- సకాలంలో మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రెండు స్క్రాప్ గోదాముల్లో అగ్ని ప్రమాదం సంభవించిన ఘటన రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆరాంఘర్ స్క్రాప్ గోదాంలో మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. క్షణాల్లో గోదాం మొత్తం మంటలు వ్యాపించి ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. గోదాం పక్కనే జాతీయ రహదారి ఉండటంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సుమారు ఐదు గంటలు కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. గోదాంలో ఉన్న స్క్రాప్ భారీగా అగ్నికి ఆహుతైంది. ఇదే గోదాంలో ఐదు నెలల క్రితం అగ్ని ప్రమాదం జరిగి భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

అదేవిధంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడీలో మధ్యాహ్నం 3 గంటల ప్రాంతాల్లో స్క్రాప్ గోదాంలో మంటలు వ్యాపించాయి. వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా సుమారు నాలుగు గంటలు కష్టపడి రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. నివాసప్రాంతాల్లో ఈ అగ్ని ప్రమాదం సంభవించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ రెండు అగ్ని ప్రమాద సంఘటనలో భారీగా ఆస్తి నష్టం సంభవించిందని పోలీసులు స్పష్టం చేశారు. అయితే, అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య

- అధికారులే కారణమంటూ తల్లిదండ్రుల ఆరోపణ



నవతెలంగాణ-ముథోల్

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పియుసి-2 చదువుతున్న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి చెందిన విద్యార్థిని స్వాతిప్రియ సోమవారం ఆత్మహత్య చేసుకుంది. వ్యక్తిగత కారణాలతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ట్రిపుల్ ఐటీ అధికారులు పేర్కొంటుండగా.. తల్లిదండ్రులు మాత్రం తమ కూతురు ఆత్మహత్యకు కళాశాల అధికారులే కారణమని ఆరోపిస్తున్నారు. విద్యార్థినికి సోమవారం ఉదయమే పరీక్షలు ఉండగా.. అదే రోజు ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చేరవేసిన అధికారులు వారొచ్చేలోపే మృతదేహాన్ని భైంసా ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రులు రవీందర్-ఉజ్వల ట్రిపుల్ ఐటీకి చేరుకొని తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని రోదిస్తూ తెలిపారు. తాము వచ్చేలోపు మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. హాస్టల్ రూమ్‌లో గదిని కూడా శుభ్రం చేశారని ఆరోపించారు. ట్రిపుల్ ఐటీ అధికారులు తమ బిడ్డను బలి తీసుకున్నారని వాపోయారు. పియుసి-3 అబ్బాయి, పియుసి-2 అమ్మాయి గొడవలో తమ బిడ్డను బెదిరించడంతో ఇటీవల ట్రిపుల్ ఐటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు తమ కూతురు ఫిర్యాదు చేసిందని తెలిపారు. అధికారులు స్పందించకపోవడంతోనే ఈ ఘోరం జరిగిందని వారు కన్నీటి పర్యంతమయ్యారు. కూతురు ఆత్మహత్యకు కారణమైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థిని ఆత్మహత్యను నిరసిస్తూ ఏబీవీపీ నాయకులు ట్రిపుల్ ఐటీ ముట్టడికి యత్నించారు. సెక్యూరిటీ సిబ్బంది ఆందోళనకారులపై కర్రలతో దాడి చేశారు. దీంతో ఓ విద్యార్థి నాయకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆగ్రహించిన నాయకులు ట్రిపుల్ ఐటీ ఎదుట బైటాయించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రిపుల్ ఐటీ సీఐ రాకేష్ వాహనాన్ని అడ్డుకున్నారు. భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్‌కుమార్ ట్రిపుల్ ఐటీ వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థి సంఘ నాయకులు ముట్టడించడంతో ఆలస్యంగా చేరుకున్న పోలీసులు వెంటనే చుట్టుపక్కల మండలాల నుంచి ఎస్ఐలను, పోలీస్ సిబ్బందిని రప్పించారు. గేటు ముందు ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. బందోబస్తును ఏఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది తమపై దాడి చేశారని ఏబీవీపీ నాయకులు ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

మావోయిస్టులను అడ్డుకునేందుకు పటిష్ట చర్యలు

- తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల అధికారుల సమన్వయ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా॥ జితేందర్

నవతెలంగాణ- బూర్గంపాడు

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలంగాణ-చత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా॥ జితేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో మావోయిస్టుల కదలికలపై అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం డీజీపీ హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న డీజీపీకి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వాగతం పలికారు. ఆయనతో పాటు ఇంటలిజెన్స్ డీజీపీ శివధర్ రెడ్డి, మల్టీ జోన్-1 ఐజీ పి.చంద్రశేఖర్ రెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించారు. అనంతరం జరిగిన సమావేశంలో.. సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై ప్రస్తుత స్థితిగతులను అధికారులు డీజీపీకి వివరించారు. ఈ సందర్భంగా డీజీపీ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ.. పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకులైన ఆదివాసీలను అభివృద్ధికి, సంక్షేమానికి దూరం చేస్తూ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా, ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నాయన్నారు. సమావేశ అనంతరం డీజీపీతో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో ఇతర సీఆర్పీఎఫ్ అధికారులు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ములుగు జిల్లా ఎస్పీ డా.శభరీష్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, గ్రేహౌండ్స్ ఎస్పీ రాఘవేందర్ రెడ్డి, ట్రైనీలు పాల్గొన్నారు.



బిజినెస్

ఒఎన్‌జిసికి బంపర్ లాభాలు



- క్యూ2లో రూ.11,984 కోట్లు
- ప్రతీ షేర్‌పై రూ.6 డివిడెండ్

ముంబయి : దేశంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి కంపెనీ, ప్రభుత్వ రంగంలోని ఒఎన్‌జిసి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 17 శాతం వృద్ధితో రూ.11,984 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.10,238 కోట్ల లాభాలు నమోదు చేసింది. అదే సమయంలో రూ.35,163 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 4 శాతం తగ్గి రూ.33,881 కోట్లుగా ప్రకటించింది. సోమవారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో ఇన్వెస్టర్లకు డివిడెండ్‌ను అందించాలని నిర్ణయించారు. ఆర్థిక సంవత్సరం 2024-25గాను మధ్యంతర డివిడెండ్ కింద ప్రతీ రూ.5 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.6 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. దీని రికార్డ్ తేదిని నవంబర్ 20గా ప్రకటించింది. సోమవారం ఎన్ఎస్ఇలో ఒఎన్‌జిసి షేర్ విలువ 2.02 శాతం తగ్గి రూ.257.25 వద్ద ముగిసింది.

తగ్గిన బిఒఐ ఎన్‌పిఎలు

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) 2024 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 63 శాతం వృద్ధితో రూ.2,374 కోట్ల నికర లాభాలు సాధించింది. వడ్డీయేతర ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,458 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఐ స్థూల నిరుర్థక ఆస్తులు 5.84 శాతంగా ఉండగా.. గడిచిన క్యూ2 ముగింపు నాటికి 143 బేసిస్ పాయింట్లు మెరుగు పడి 4.41 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 1.54 శాతం నుంచి 0.94 శాతానికి దిగివచ్చాయి. క్రితం క్యూ2లో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.19,872 కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.16,659 కోట్ల ఆదాయం చోటు చేసుకుంది. క్రితం క్యూ2లో నికర వడ్డీ ఆదాయం 4 శాతం వృద్ధితో రూ.5,986 కోట్లుగా.. వడ్డీయేతర ఆదాయం 49 శాతం ఎగిసి రూ.2,518 కోట్లకు చేరింది.

నెప్రో కేర్‌కు రూ.2.19 కోట్ల లాభాలు

వైద్య రంగంలోని నెప్రో కేర్ ఇండియా లిమిటెడ్ 2024 సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 2.19 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఎన్ఎస్ఇలోని ఎస్ఎంఇ వేదికలో లిస్టింగ్ అయినా ఈ సంస్థ రెవెన్యూ 17.69 కోట్లుగా చోటు చేసుకుంది. తాము కొత్తగా ఏర్పాటు చేసిన యూనిట్ల ద్వారా వచ్చే త్రైమాసికాల్లో తమ రెవెన్యూ మరింత పెరగనుందని నెప్రో కేర్ ఇండియా ఎండి, సిఇఒ ప్రతిమ్ సేన్‌గుప్తా పేర్కొన్నారు.

ఫిబ్రవరిలో వడ్డీ రేట్లు తగ్గొచ్చు

- ఎస్‌బీఐ చైర్మెన్ సీఎస్ శెట్టి అంచనా

ముంబయి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వచ్చే 2025 ఫిబ్రవరిలో వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఎస్‌బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టి అంచనా వేశారు. అది కూడా 25 బేసిస్ పాయింట్లు (పావు) శాతం మేర కోత పెట్టొచ్చని పేర్కొన్నారు. అప్పటి వరకు రిటైల్ రుణ గ్రహీతలు వేచి చూడాల్సిందేనని అన్నారు. డిపాజిట్లపైనా వడ్డీ రేట్లు హెచ్చు స్థాయికి చేరి ఉన్నాయన్నారు. రుణాలపై ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించినప్పటికీ ఆ ప్రభావం బ్యాంక్‌లపై తక్కువగాను ఉండొచ్చన్నారు.

పొదుపు కోసం గుల్లక్ సేవింగ్ అకౌంట్

- ప్రతీ నెల కొత్తగా 300 మర్చంట్ భాగస్వాముల నమోదు
- ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ వెల్లడి



హైదరాబాద్ : ఖాతాదారులతో పొదుపు చేయించడమే లక్ష్యంగా సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయతుల్లా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని 60వేల పైగా ఫినో బ్యాంక్ మర్చంట్ పాయింట్లలో కేవలం 15 నిమిషాల్లోనే ఈ సేవింగ్ ఖాతాను, డెబిట్ కార్డును పొందవచ్చన్నారు. ఇందులో ఖాతాదారులు వార్షిక ప్లాన్ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా కనీస ఖాతా బ్యాలెన్స్ మాఫీ కూడా ఉందన్నారు. ఈ ఖాతాలో ఏడాదికి 7.75 శాతం ఆకర్షణీయ వడ్డీ రేటు లభిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ నెల కొత్తగా 300-500 మర్చంట్ పాయింట్లను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఈ రీజియన్‌లో 6.3 లక్షల పైగా ఖాతాదారులున్నారన్నారు. నెలకు రూ.250-300 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందన్నారు.

అడ్డా247తో యాక్సిస్ బ్యాంక్ ఒప్పందం

హైదరాబాద్ : నైపుణ్యాల పెంపునకు గాను అడ్డా247తో ప్రముఖ ప్రయివేటు రంగ విత్త సంస్థ యాక్సిస్ బ్యాంక్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇది మెరుగైన నైపుణ్యం ఉన్న వారికి యాక్సిస్ బ్యాంకులో సేల్స్, రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్‌లో ఉద్యోగులను తీసుకోవడానికి అదే విధంగా తర్వాతి తరం నైపుణ్యం కలిగిన బ్యాంకర్లను నియమించుకోవడానికి ఉపయోగపడుతుందని ఆ బ్యాంక్ వర్గాలు తెలిపాయి. బ్యాంకింగ్ రంగంలో ప్రధానమైన విక్రయాలు, సేవల విభాగంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో పాటు రాణించడానికి దోహదం చేయనుందని తెలిపింది. తమ సంస్థ బ్యాంకింగ్ రంగంలో మానవ వనరులను అందించడానికి ఏర్పాటు చేయబడిందని అడ్డా 247 వ్యవస్థాపకుడు, సిఇఒ అనిల్ నగర్ పేర్కొన్నారు.

బాన్జుకు రూ.140 కోట్ల నిధులు

హైదరాబాద్ : గణిత ఎడ్‌టెక్ సంస్థ బాన్జు తాజాగా 16.5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.140 కోట్లు) నిధులు సమీకరించినట్లు ప్రకటించింది. కొత్త నిధులతో తమ వేదికను భారత్‌లో విస్తరించడం సహా అమెరికా, బ్రిటన్, మధ్య ఈశాన్య దేశాలల్లోకి ప్రవేశించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సంస్థ తెలిపింది. వచ్చే ఐదేళ్లలో 10 కోట్ల విద్యార్థులను చేరుకోవడానికి ఈ పెట్టుబడి సహాయం చేస్తుందని భాన్జు వ్యవస్థాపకుడు, సిఇఒ నీలకంఠ భాను తెలిపారు.

రఘువంశీ గ్రూపు చేతికి బ్రిటన్ కంపెనీ

హైదరాబాద్ : బోయింగ్, జిఇ ఏవియేషన్, హనీవెల్, రోల్స్ రాయిస్, కాలిన్స్ ఏరోస్పేస్, వంటి అంతర్జాతీయ సంస్థలకు అత్యంత కీలకమైన పరికరాలను సరఫరా చేసే హైదరాబాద్‌కు చెందిన రఘు వంశీ గ్రూప్ బ్రిటన్ కంపెనీని స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. ఆయిల్ అండ్ గ్యాస్ పరిశ్రమకు విడిభాగాల్లో ప్రత్యేకత కలిగిన ప్రముఖ ప్రెసిషన్ మెషినింగ్ కంపెనీ పిఎంసి గ్రూపును 100 శాతం కొనుగోలు చేసినట్లు సోమవారం వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రకటన కార్యక్రమానికి భారత్‌లో యుకె డిప్యూటీ హైకమిషనర్ గారెత్ వైన్ ఓవెన్, తెలంగాణ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పిఎ, మిధాని సిఎండి ఎస్‌కె ఝా, ఎఆర్‌సిఐ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ స్వాధీనం అంతర్జాతీయంగా విస్తరించడానికి, తన సామర్థ్యాలను విస్తరించడానికి రఘు వంశీ గ్రూపు ముందడుగుకు దోహదం చేయనుందని రఘువంశీ గ్రూపు ఎండి వంశీ వికాస్ తెలిపారు.

డైమ్లర్ ఇండియా ప్రెసిడెంట్‌గా మైఖేల్ మోబియస్



న్యూఢిల్లీ : ప్రముఖ వాణిజ్య వాహన తయారీదారు డైమ్లర్ ఇండియా నూతన ప్రెసిడెంట్, చీఫ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ సప్లయి చైన్ ఆఫీసర్‌గా మైఖేల్ మోబియస్‌ను నియమించింది. ఆయన నియామకం నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపింది. ముత్తు మారుతాచలం సి స్థానంలో మైఖేల్ బాధ్యతలను చేపడుతున్నారని పేర్కొంది. మైఖేల్‌కు ఈ రంగంలో 30 ఏళ్ల అనుభవం ఉందని వెల్లడించింది.

ఢిల్లీకి ఎందుకు కేటీఆర్ ?!

ఎవరి కాళ్లు పట్టుకునేందుకు వెళ్లారు?

- ఏ బాంబో గ్రహించే పాదాభివందనానికా ?
- ఏడేడు లోకాల్లో యాడున్నా చట్టం వదలదు
- ఈ-కారు రేసుకే ఇంత హైరానా!
- భవిష్యత్తులో మరిన్ని కుంభకోణాలు బయటకు : మాజీమంత్రి కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హెచ్చరిక



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

"ఢిల్లీ ఎందుకు వెళ్లావు కేటీఆర్.. ఎవరి కాళ్లు పట్టుకునేందుకు వెళ్లారు..? రూ.55 కోట్ల ఈ-కార్ రేసు అవినీతి వ్యవహారంపై ఏసీబీ విచారణకు గవర్నర్ రెండు, మూడు రోజుల్లో అనుమతి ఇచ్చే అవకాశం ఉందని వెళ్లారా" అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఏ బాంబో గ్రహించే బీజేపీ, ఆర్ఎస్ఎస్ పెద్దలు, అదానీ, అంబానీల కాళ్లు పట్టుకునేందుకు వెళ్లారా అని అన్నారు. ఏడేడు లోకాల్లో యాడున్నా చట్టం వదలదని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా రూరల్ మండలం చిన్నవెంకటగిరి గ్రామం పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మంత్రి మాట్లాడారు. ఈడీ దాడులని, బీజేపీ పార్టీ అని, అదానీ కాళ్లు పట్టుకున్నానని తనపై వ్యాఖ్యలు చేసిన కేటీఆర్.. ఇప్పుడు మీకు కేంద్ర పట్టాభివృద్ధి శాఖ మంత్రితో పనేంటని ప్రశ్నించారు. రూ.55 కోట్ల ఈ-కార్ రేసులో అవినీతి జరిగిందని గుర్తించి.. ఓ ప్రజాప్రతినిధిగా మిమ్మల్ని ఏసీబీ విచారణ చేయాలంటే గవర్నర్ అనుమతి ఉండాలని, 13 రోజులుగా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులు రెండు, మూడు రోజుల్లో వచ్చే అవకాశం ఉంది కాబట్టే బీజేపీ, ఆర్ఎస్ఎస్ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు వెళ్లారా అని ప్రశ్నించారు. మీ చెల్లి కేసులో ఢిల్లీ పెద్దల సహాయం పొందిన తీరుగానే మీ కేసులోనూ హడావుడిగా ఢిల్లీ పోయినట్టు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. లక్ష్మీబాంబా? తాటాకు బాంబా? తుస్సుబాంబా..? ఏ బాంబో మీకు తెలుసు కాబట్టే.. పరిణామాలను గ్రహించే ఢిల్లీ వెళ్లారని తెలుసని అన్నారు.

ఏ తప్పూ చేయనప్పుడు ఎందుకు ఉలికిపాటు

ఏ తప్పూ చేయనప్పుడు ఎందుకు ఉలికిపాటు కేటీఆర్ అని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఈ-కార్ కేసులో రూ.55 కోట్లు ఖర్చు పెట్టివుంటే చట్టంలో ఏ నిబంధన ప్రకారం విదేశాలకు పంపారో చెప్పాలన్నారు. ఒప్పందం ఎంవోయూపై సంతకం అవడానికి 25 రోజుల ముందు నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్లు విదేశాలకు ఎందుకు పంపారో చెప్పాలని నిలదీశారు. ఇన్‌డైరెక్టుగా మీ తొత్తు సంస్థలకు లబ్ది చేకూర్చేందుకేనా అని అన్నారు. దీనికి కేబినెట్‌ది గానీ, జీహెచ్ఎంసీ అప్రూవల్ గానీ ఉందా అని ప్రశ్నించారు. ఆర్‌బీఐ గవర్నర్ అనుమతి లేకుండా విదేశాలకు ఎలా పంపారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎవర్నీ ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసేది ఉండదని, పేదలను అగౌరవపరిస్తే మాత్రం సహించేది లేదని అన్నారు. ఈ-కారు రేసు కేసుకే ఇంత హైరానా పడితే విద్యుత్ కొనుగోళ్ల, కాళేశ్వరం, ఐఅండ్‌పీఆర్ అంశాలు ఒక్కొక్కటీ ప్రజల ముందు బయటపెడితే అంతరిక్షంలో దాక్కుంటారనిపిస్తుందని తెలిపారు.

పేదల సొమ్మును కొల్లగొడితే మాత్రం చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ చిన్న విషయం కాదని తెలిపారు. ఖమ్మంలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల అవకతవకలపైనా విచారణ నిర్వహిస్తా మన్నారు. ఇటీవల పెయిడ్ ఆర్టిస్టులను పార్టీలో చేర్చుకునేటప్పుడు మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు నవ్వొచ్చేలా ఉన్నా యన్నారు. 8వ వింత అని చెప్పిన కాళేశ్వరం తో.. ఎవరు లబ్ది పొందారో.. కూలిపోవడా నికి కారకులు ఎవరో చెప్పాల న్నారు. ఈ సమావేశంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ బైరు హరినాథబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి, బొర్రా రాజశేఖర్, మద్దినేని స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే రెండేండ్లలో రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లకు కృషి

- అధికారులు కార్యాలయాల్లో కూర్చోవద్దు
- క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలి : రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- హిమాయత్‌నగర్‌లో అడ్వాన్స్ పాట్ హోల్, జెట్ ప్యాచ్ మిషన్లు ప్రారంభం



నవతెలంగాణ-మొయినాబాద్

వచ్చే రెండేండ్లలో తెలంగాణలోని ప్రతి పల్లె నుంచి మండలానికి అక్కడి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కృషి చేస్తున్నట్టు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో రోడ్లను పరిశీలించి తమకు నివేదిక ఇస్తే నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేద్దామని అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజలు సహకరిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో అడ్వాన్స్ పాట్ హోల్ జెడ్ ప్యాచ్ మిషన్ మంత్రి ప్రారంభించారు. అనంతరం రోడ్లపై ఉన్న గుంతలను సిబ్బందితో కలిసి మూసివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని 12 వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి మంత్రివర్గంలో చర్చించినట్టు తెలిపారు. ప్రతి గ్రామానికీ, తండాకు బీటీ రోడ్డు వేయడమే తమ లక్ష్యమని అన్నారు. రెండు నెలల పాటు నిరంతరం అడ్వాన్స్ పాట్ హోల్ జెట్ ప్యాచ్ మిషన్‌తో రోడ్లపై గుంతలను మూసివేస్తామని చెప్పారు. దేశం మొత్తం తెలంగాణ రోడ్ల వైపే చూసే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోయామని ప్రజలు అనుకుంటున్నట్టు ఇటీవల కేసీఆర్ అనడం సిగ్గుచేటని అన్నారు. ఉప్పల్-ఘట్‌కేసర్ పనులు ప్రారంభించి ఇప్పటికీ చేయలేదని కేసీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాకర్‌రావును మన దేశానికి తీసుకువస్తే తండ్రి, కొడుకులు జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం కేంద్రం రూ.30 కోట్లు ఇస్తానంటే కేసీఆర్ పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, కార్యదర్శి దాసరి హరిచందన, శాఖ అధికారులతో పాటు శాసనమండలి చీఫ్ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భీమ్ భరత్, టీపీసీసీ మెంబర్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షులు మణయ్య, జిల్లా మత్స్యకార విభాగం చైర్మెన్ మహేందర్‌ముదిరాజ్, చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్ కుమార్, సీఐ పవన్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- మాజీ సర్పంచుల ధర్నా
- సిరిసిల్ల కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు యత్నం
- అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. గ్రామాల నుంచి తరలివచ్చిన మాజీ సర్పంచులు కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లేందుకు యత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగి.. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ.. తాము చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని దాదాపు ఎనిమిది నెలలుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని, అప్పులు కట్టే దారిలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా నిరసన తెలుపుతున్న తమను పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

టీజీపీఎస్సీ చైర్మెన్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్ హరీశ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు నమూనా పత్రాలను www.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. టీజీపీఎస్సీ చైర్మెన్ పదవికి కావాల్సిన అర్హతలు, ఇతర వివరాలను ఆ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. అర్హులైన వారు ఈనెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు నిర్ణీత దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని కోరారు. prlsecy-ser-gpm-gad@telangana.gov.in ఈ-మెయిల్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తుల నుంచి లేదా ఇతరత్రాగానీ, ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ/స్క్రీనింగ్ కమిటీ నియామకాల ప్రక్రియను చేపడుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. టీజీపీఎస్సీ చైర్మెన్, సభ్యుల నియామకంతోపాటు వీసీల నియామ కానికి కూడా అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. టీజీపీఎస్సీ చైర్మెన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 25న నియమించిన విషయం తెలిసిందే. ఆయనతోపాటు సభ్యులుగా అనితా రాజేంద్ర, అమీర్ ఉల్లాఖాన్, యాదయ్య, రామ్మోహన్ రావు, పాల్వాయి రజనీ కుమారిని నియమించింది. అయితే టీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి పదవీ కాలం వచ్చేనెల మూడో తేదీతో ముగియ నుంది. దీంతో కొత్త చైర్మెన్ నియామకం కోసం ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

విద్యార్థులకు అండగా ఉంటాం

మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం ఆయన హైదరాబాద్ పంజగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు. విద్యార్థినులు మహాలక్ష్మి, జ్యోతి, శైలజలను పరామర్శించారు. వారు త్వరగా పూర్తిగా కోలుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో మాట్లాడిన మంత్రి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. నిమ్స్ ఆస్పత్రిని బలోపేతం చేస్తున్నట్టు చెప్పారు.

మంత్రి వెంట నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, డాక్టర్లు నిమ్మ సత్యనారాయణ, డాక్టర్ గంగాధర్ లు పాల్గొన్నారు.

విద్యార్థినీల్లో ఇద్దరు కోలుకోగా వారిలో ఒకరు డిశ్చార్జి అయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపారు. మరొక విద్యార్థినీ శైలజ పరిస్థితి మరోసారి విషమించినట్టు వెల్లడించారు. రోగులకు, వారి సహాయకులకు ఉచిత ఆహారంతో పాటు, రోగుల సహాయకులకు ప్రత్యేకంగా ఉచిత వసతి కల్పించినట్టు తెలిపారు.

కేసీఆర్ ఎక్కడా..ఈ చిచోరా సీఎం ఎక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

నిలిచేలా పాలన చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ ఎప్పుడు మనుషులను మనుషులుగానే మానవత్వంతో చూశారనీ, మత, ఓట్ల పరంగా చూడలేదని విమర్శించారు. పిల్లలకు మంచి భవిష్యత్ అందిస్తే రాష్ట్రం బాగుపడుతుందనే ఉద్దేశంతో 200కిపైగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారనీ, లక్షా 40 వేల మంది విద్యార్థులపై ఏటా రూ.1.20 లక్షలు ఖర్చుచేసి చదివించారని గుర్తుచేశారు.

మైనార్టీ గురుకులాల నుంచి వచ్చిన విద్యార్థులు నేడు దేశంలోని పలు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుతూ దేశమే గర్వపడేలా చేస్తున్నారని చెప్పారు. మౌలానా అబుల్ కలాం గారి పేరుతో 2, 751 మంది మైనార్టీ విద్యార్థులకు రూ. 20 లక్షలు రూపాయల చొప్పున రూ.438 కోట్లు ఖర్చుచేశామని గుర్తుచేశారు. నాంపల్లిలో 100 కోట్ల రూపాయల విలువ గల రెండెకరాలను కేటాయించి రూ. 40 కోట్లతో అనిసిల్ గుర్బా ను నిర్మించామనీ, మక్కా మసీదు మరమత్తుల కోసం రూ. 9 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. కోకాపేటలో రూ.40 కోట్లతో ఇస్లామిక్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాల గురించి వివరించారు. రాజకీయంగానూ ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ఆ కోటా నుంచి డిప్యూటీ సీఎంను, హైదరాబాద్ డిప్యూటీ మేయర్‌ను కేసీఆర్ నియమించారని గుర్తు చేశారు. ప్రేమ దుకాణం అంటూనే కాంగ్రెస్ నేతలు విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మూసీ సుందరీకరణ పేరుతో 16 వేల మంది పేదల ఇండ్లను కూలగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. మైనార్టీ డిక్లరేషన్, ఆరు నెలల్లో మైనార్టీ జనగణన, మైనార్టీ సబ్‌ప్లాన్‌కు ఏటా రూ.4 వేల కోట్ల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వెయ్యికోట్ల రూపాయలతో మైనార్టీలకు ఉపాధి లోన్లు ఇస్తామని ఇప్పటిదాకా రూ.లక్ష కూడా ఇవ్వలేదని విమర్శించారు. మౌలానా ఆజాద్ పేరుతో తోఫా ఏ తలీమ్ అన్నారనీ, ఇప్పటివరకూ దాని ఊసేలేదని చెప్పారు. పీహెచ్డీ, పీజీ చేసిన వాళ్లకు రూ. 5 లక్షల హామీ ఏమైందని నిలదీశారు. ఇమామ్, మౌలనాలకు రూ.12 వేల హామీ నీటిమీదిరాతలాగే మారిందని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్‌ను మళ్లీ ప్రజలు ఆదరిస్తారనే నమ్మకం తమకుందన్నారు.



సంచార తెగల కాలమ్ చేర్చాలి

- అప్పటి వరకూ సర్వేకు సహకరించం : ఏఐడీఎన్‌టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి చిరంజీవి

నవతెలంగాణ-నవీపేట్

సంచార తెగలకు సంబంధించిన బీసీ కుల సర్వేలో 45వ కాలమ్‌ను పునరుద్ధరించే వరకు సంచార జాతులు సర్వేకు సహకరించవద్దని ఏఐడీఎన్‌టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి చిరంజీవి ప్రకటించారు. 'సర్వేలో సంచార జాతుల తొలగింపు' శీర్షికతో నవతెలంగాణలో సోమవారం ప్రచురితమైన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ హాల్‌లో సోమవారం సమరసత రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన పేరుతో బీసీ కులాల జనగణన చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా బీసీ-ఏ కులాల్లోని సంచార జాతులతో పాటు మరికొన్ని దశాబ్దాలుగా సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నాయని అన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో డీఎన్టీ కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంచార జాతుల కోసం సీడ్ పథకాన్ని అమలు చేసిందని, కానీ తెలంగాణలో సంచార కులాల నమోదు చేయకపోవడంతోనే వారికి ఈ పథక ఫలాలు అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 45వ కాలమ్‌ను తిరిగి సంచార/అర్ధసంచార/డీ నోటిఫికేషన్ కులాల జాబితాను చేర్చి సేకరించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సంచార జాతులు అన్ని ఐక్యమై పోరాడుతాయని హెచ్చరించారు. అప్పటివరకు సంచార కులాలు సర్వేకు సహకరించవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంచార కుల నాయకులు యాదగిరి, చిత్తరంజన్, రమణ, గంగాధర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏం చేయాలో మీరే చెప్పండి

- మూడు నెలల్లో వస్తా.. మైక్రో లెవెల్‌లో రివ్యూ చేస్తా : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- 'సంపూర్ణతా అభియాన్' అమలు తీరుపై సమీక్ష



నవతెలంగాణ - ములుగు

'సంపూర్ణతా అభియాన్' కార్యక్రమాల అమలులో ములుగు, భూపాలపల్లి జిల్లాలు రాబోయే కాలంలో నెంబర్-1 ర్యాంకు సాధించాలంటే ఏం చేయాలో మీరే చెప్పండి అని, మళ్లీ మూడు నెలల్లో తాను వస్తానని, మైక్రో లెవల్‌లో రివ్యూ చేస్తానని, ఏమైనా లోపాలుంటే అధిగమించేలా చూడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం 'సంపూర్ణతా అభియాన్' కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించేందుకు ఆయన ములుగు జిల్లాకు వచ్చారు. ములుగు ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న బండి సంజయ్‌కు జిల్లా కలెక్టర్ దివాకరతోపాటు జిల్లా ఉన్నతాధికారులంతా ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి కలెక్టరేట్‌కు వెళ్లి సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించారు. ఆస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపికైన కన్నాయిగూడెంలో విద్య, వైద్యం, ఆర్థిక ప్రగతికి సంబంధించి గత మూడు నెలలుగా అమలవుతున్న కార్యక్రమాలపై ఒక్కొక్కటిగా ఆరా తీశారు. కన్నాయిగూడెం మండలంలో గర్భిణులకు అందించిన సేవలపై ఆరా తీశారు. అలాగే జిల్లాలో రైతు పంట సాగు, సమస్యలపై వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మహిళా పొదుపు సంఘాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం నుంచి తెప్పించిన నివేదికలో కన్నాయిగూడెంలోని పొదుపు సంఘాలకు నయాపైసా కూడా ఇవ్వలేదని ఉందని, మీరేమో అందరికీ ఇచ్చారని చెబుతున్నారని, ఇదేలా సాధ్యమని ప్రశ్నించారు. కంప్యూటర్ మిస్టేక్ పడిందని, సరిచేస్తామని అధికారులు తెలిపారు.

గోడకూలి ఇద్దరు వలస కార్మికులు మృతి

నవతెలంగాణ-చిన్నశంకరపేట

గోడ కూలి ఇద్దరు వలస కార్మికులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారం తండాలో నూతనంగా కోళ్ల ఫారం షెడ్డు నిర్మిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గోడకూలింది. ఈ ప్రమాదంలో బీహార్, జార్ఖండ్‌కు చెందిన రసికుల్ అలాం, వషికుల్ అలాం అనే ఇద్దరు తాపీ మేస్త్రీలు అక్కడకక్కడే మృతి చెందారు. మరికొంతమంది కార్మికులకు తీవ్ర గాయాలవగా వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ప్రభుత్వ దవాఖానాకు తరలించారు.

ఫార్మా రగడ..

(మొదటిపేజీ తరువాయి)

కూడా తీవ్ర స్థాయిలో దాడికి పాల్పడ్డారు. అధికారుల వాహనాలు, కార్లపై రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. దాంతో పలు వాహనాల అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇదిలా ఉంటే, ఘటన సమయంలో పోలీసు యంత్రాంగం ప్రజాభిప్రాయ సేకరణ సభ దగ్గరే ఉన్నా అధికారులపై దాడిని కట్టడి చేయలేకపోయారు. ఈ ఘటన నేపథ్యంలో లగచర్ల గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధిత రైతులు మళ్లీ ఇలాంటి దాడికి పాల్పడకుండా.. గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మతకల్లోలాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం : సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మతకల్లోలాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు. కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఎల్.బీ.స్టేడియంలో నిర్వహించిన కృతజ్ఞతార్పణ (థ్యాంక్స్ గివింగ్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మత వివక్షకు తావులేదని స్పష్టం చేశారు. కుల, మతాలకు అతీతంగా రాష్ట్రంలో అందరికీ గౌరవం ఉంటుందని తెలిపారు. విద్య, వైద్య సేవల్లో క్రిస్టియన్ మిషనరీల కృషి అభినందనీయమన్నారు. విద్య వ్యాపారంగా మారిన ప్రస్తుత కాలంలోనూ తక్కువ ఖర్చుతో క్రిస్టియన్ మిషనరీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయని ప్రశంసించారు. క్రిస్టియన్ మిషనరీలు నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఆదర్శనీయమని కొనియాడారు. డాక్టర్ సతీష్ సమాజ సేవకు అంకితమై 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. చెడును తొలగించి మంచిని పెంచేందుకు కృషి చేస్తున్న వారందరికి అభినందనలు తెలిపారు. భారతీయ సంస్కృతి ఎంతో బలమైందనీ, భారత దేశం మత సమ్మరస్యానికి ప్రతీక అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ పీడ విరగడ చేసేలా సామాజిక బాధ్యతగా భక్తులకు సందేశం ఇవ్వాలని డాక్టర్ సతీష్‌ను కోరారు. వాటిని రూపుమాపేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వంపై మీ విశ్వాసాన్ని ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు నెహ్రూ కుటుంబం చేసిన త్యాగాలను వివరించారు. రాహుల్ గాంధీకి అందరి మద్దతు ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ఎనిమిది మంది ఐఎఫ్ఎస్‌ల బదిలీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అటవీశాఖలోని ఎనిమిది మంది ఐఎఫ్ఎస్‌లను బదిలీ చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జీవో నెంబర్ 1504ని జారీ చేసింది. చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(ఐటీ అండ్ డబ్ల్యూపీ)గా విధులు నిర్వహిస్తున్న ప్రియాంక వర్గీస్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు(చార్మినార్ సర్కిల్)కు బదిలీ అయ్యారు. డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు(ఎస్‌టీసీ సర్కిల్, హైదరాబాద్)గా విధులు నిర్వహిస్తున్న శివాల రాంబాబు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు(జోగులాంబ సర్కిల్, మహబూబ్‌నగర్)కు బదిలీ అయ్యారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫీల్డు డైరెక్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ జూపార్కుల డైరెక్టర్‌గా డాక్టర్ సునిల్ ఎస్.హిరిమత్, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి పి.శ్రీనివాసరావు ములుగు ఎఫ్‌సీఆర్ఐకు బదిలీ అయ్యారు. ఎస్.వి.ప్రదీప్‌శెట్టి డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఎస్‌టీసీ సర్కిల్‌కు స్థానచలనం పొందారు. హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్టు డైరెక్టర్‌గా కె.శ్రీనివాస్, జె.వసంత నెహ్రూ జూ పార్కు క్యూరేటర్‌గా బదిలీ అయ్యారు. మందాడి నవీన్‌రెడ్డి జయశంకర్ భూపాపల్లి జిల్లా అటవీశాఖ అధికారిగా స్థానచలనం పొందారు.

కులగణన సర్వే గడువు పొడిగించాలి : డీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే చేయడంలో ఎన్యూమరేటర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి తెలిపారు. నిర్ణీత సమయంలో పూర్తయ్యే అవకాశం లేనందున గడువును పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఒక్కొక్క కుటుంబానికి 75 అంశాలతో కూడిన ప్రశ్నావళికి సమాచారం సేకరించడానికి చాలా సమయం పడుతున్నదని తెలిపారు. అదేవిధంగా సరైన ప్రచారం లేని కారణంగా కుటుంబాల యజమానులు ఇండ్లలో అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు. ఉన్నా కూడా కొందరు సరిగా స్పందించడం లేదనీ, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో సర్వే చేయడంలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఉదయం పూట సర్వే చేసేటట్టు చర్యలు చేపట్టాలనీ, ఎన్యూమరేటర్ల సంఖ్యను పెంచి, ఇండ్ల సంఖ్యను తగ్గించాలని కోరారు.

సర్వే చేసే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : తపస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కులగణన సర్వేలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని తపస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు, నవాత్ సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనేక జిల్లాల కలెక్టర్లు ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు సర్వే నిర్వహించాలని చెప్పడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. సర్వేపై ఒత్తిడి తెస్తే వ్యతిరేకించాల్సి వస్తుందనీ, జిల్లాల్లో కలెక్టర్ల ఒత్తిడి వల్ల ఉపాధ్యాయులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. కావున ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులకు స్వేచ్ఛ నివ్వాలనీ, అప్పుడే సర్వే విజయవంతం అవుతుందని తెలిపారు. ఈనెల 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆరోజు సర్వే విధుల నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని సూచించారు. ఒక్కో కుటుంబ సర్వేకు సుమారు 45 నుంచి 50 నిమిషాల సమయం పడుతున్నదనీ, రోజుకు ఆరు నుంచి ఎనిమిది కుటుంబాలు చేసేందుకు అనుమతించాలని కోరారు. సర్వే గడువును పెంచాలని తెలిపారు. ఉపాధ్యాయులకు మంచి వాతావరణం కల్పించాలనీ, ఒత్తిడి లేకుండా సర్వే జరిగేలా అధికారులను ఆదేశించాలని సూచించారు.

టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దు చేయాలి

- వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జంగిటి కైలాసం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీయూటీఎఫ్ నిబంధనావళికి విరుద్ధంగా అప్రజాస్వామికంగా ఏర్పడిన రాష్ట్ర కార్యవర్గాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, మాజీ అధ్యక్షులు జంగిటి కైలాసం డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని కైలాసం, నాయకులు ఆర్ వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటేశ్వరరావు, బుర్రా రమేష్ కలిసి ఫిర్యాదు చేశారు. టీయూటీఎఫ్ రాష్ట్ర ఆరో విద్యా మహాసభలు, ప్రతినిధుల సభ ఈనెల 10,11 తేదీల్లో రెండు రోజులపాటు ఆదిలాబాద్‌లో జరుగనున్నట్లు ప్రకటించారని తెలిపారు. ఆదివారం రాష్ట్ర విద్యా మహాసభ జరిగిందని వివరించారు. సోమవారం ప్రతినిధుల సభలో రెండేండ్ల ఆర్థిక నివేదిక, ప్రధాన కార్యదర్శి నివేదిక, సభ్యత్వ నమోదు వివరాలు, కౌంటర్ ఫైల్స్ జిల్లాల వారీగా సభ్యత్వాల జాబితా, ఆయా జిల్లాల సభ్యత్వాల మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రతినిధుల జాబితా విడుదల చేసి ప్రతినిధుల సభ ఆమోదం పొందాలని పేర్కొన్నారు. ఆ తర్వాత ఎన్నికల కమిటీకి వాటిని అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇవేవీ చేయకుండా ఆదివారం రాత్రి ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన డి మల్లారెడ్డి, దామెర శ్రీనివాస్ ఎన్నికల నిర్వహణకు సిద్ధపడ్డారని పేర్కొన్నారు. ప్రతినిధుల సభకు హాజరైన చాలామంది ఈ ప్రక్రియను వ్యతిరేకించారని తెలిపారు. వివరాలన్నీ లేకుండా ఎన్నికలను ఎలా జరుపుతారు అవి వచ్చిన తర్వాతే ప్రతినిధుల సభ ఆమోదం పొందాక జరపాలని ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మెజార్టీ జిల్లాలు పాల్గొనకుండా అప్రజాస్వామిక విధానాలతో ఎన్నిక జరిగినట్టు ప్రకటించుకున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికైన టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గాన్ని వెంటనే రద్దు చేసి నిబంధనల మేరకు వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బీజేపీకి బీ టీమ్‌గా కేసీఆర్ అండ్ కో

- కులగణనను అడ్డుకుంటున్న బీఆర్ఎస్‌ను బీసీ సంఘాలు నిలదీయాలి
- అందుకే ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం
- ధర్నాచౌక్‌ను ఎత్తేసినోళ్లు ధర్నాలకు దిగడం విడ్డూరం : మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కేసుల నుంచి తప్పించుకునేందుకు మహారాష్ట్రలో బీజేపీకి బీటీమ్‌గా కేసీఆర్ అండ్ కో పనిచేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కుల గణన కోసం వచ్చే అధికారులను నిలదీయాలని కేటీఆర్ పిలుపు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. కులగణనను అడ్డుకునేలా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్‌ను బీసీ, కుల సంఘాలు నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. కుల గణనను అడ్డుకుంటే బీఆర్ఎస్ బీసీ ద్రోహిగా మిగలటం ఖాయమని హెచ్చరించారు. సామాజిక తరగతుల వారిగా జనాభా లెక్క తేలితేనే సంక్షేమ వాటా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సర్వేను బహిష్కరించడమంటే తమ హక్కులను, అభివృద్ధిని వదులుకోవడమే అవుతుందని చెప్పారు. క్లబ్బులు, పబ్బులు బంద్ అయ్యాక కొందరు నేతలు అరాచకంగా తయారయ్యారనీ, విజ్ఞత లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఒక్క కేసీఆర్ కుటుంబానికి తప్ప ఎవ్వరికీ లబ్ది చేకూరకూడదనే ఉద్దేశంతోనే ఇంటింటి సర్వేను బీఆర్ఎస్ అడ్డుకుంటున్నదని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణంపై తప్పుడు ప్రచారం చేస్తూ ఆటో డ్రైవర్లను ఉసిగొల్పడాన్ని తప్పుబట్టారు. ఓలా, ఊబర్ క్యాబ్లు, బైక్ టాక్సీలకు ప్రగతి భవన్‌లో పచ్చా జెండాలు ఊపి ప్రారంభించినప్పుడు ఆటో డ్రైవర్లు గుర్తుకు రాలేదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. గత ప్రభుత్వం రుణ మాఫీ చేయకపోవడంతో ఎంతో మంది రైతులను బ్యాంకులు బ్లాక్ లిస్టులో చేర్చడం, పలు సాంకేతిక సమస్యల కారణంగా మిగిలిన రైతులకు రుణ మాఫీ ఆలస్యమవుతోందన్నారు. రుణమాఫీని బరాబర్ చేసితీరుతామన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ అందిస్తున్నట్టు చెప్పారు. ఒక్కో గ్యారంటీని నెరవేర్చుకుంటూ పోతామని స్పష్టం చేశారు. గూడు లేని పేదలకు రూ. 5 లక్షలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పులకు ఇప్పటికే రూ. 54 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఎన్నో హామీలిచ్చి మోసం చేసిందని గుర్తు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ టిల్లుగా వ్యవహరిస్తున్నారనీ, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు పెడుతూ మాజీ మంత్రి హరీష్ రావు గౌరవం పోగొట్టుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాలు, తరుగు పేరుతో రైతులను నిండా ముంచిన మిల్లర్ల పట్ల తాము కఠినంగా వ్యవహరిస్తుంటే...మిల్లర్లతో కుమ్మక్కైన బీఆర్ఎస్ రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ సీఎం, మంత్రులు సచివాలయానికి రాలేదని గుర్తుచేశారు.

తాము మాత్రం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లో రాజకీయ పర్యటనలు చేస్తే..తాము మాత్రం రాజ్యాంగ పరిరక్షణ కోసం, కుల గణన కోసం పనిచేసే శక్తుల విజయాన్ని కాంక్షించి సొంత ఖర్చులతో ప్రచారం చేస్తున్నామని చెప్పారు. మేమేంతో మాకంత అన్న నినాదాన్ని నిజం చేసేందుకు సామాజిక విప్లవకారుడిలా రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా తమ ప్రచారం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

టీయూఎంహెచ్ఈయూ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డీ ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయూఎంహెచ్ఈయూ-సీఐటీయూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషన్‌ను సోమవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యలో వైద్య ఆరోగ్యశాఖలోని కొంత మందిని రెగ్యులర్ చేయడం హర్షణీయమని అన్నారు. కానీ మెజార్టీ ఉద్యోగులను విస్మరించడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య రంగానికి బలమైన ఆయువు పట్టుగా ఉండి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని చెప్పారు. నేటికీ రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఏఎన్ఎంలు ఏకకాలంలో 36 రకాల రికార్డులు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్య ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. 23 ఏండ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు ఎనిమిది, తొమ్మిది, పదో పీఆర్సీల ప్రకారం బేసిక్‌పే ఇచ్చారని గుర్తు చేశారు. కానీ తెలంగాణలో తొలి పీఆర్సీ బేసిక్ పే ఇవ్వకుండా 30 శాతం వేతనాలను పెంచడం వల్ల ఏఎన్ఎంలు ప్రతినెలా రూ.ఐదు వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బేసిక్ పే ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ బకాయిలను వెంటనే ఇవ్వాలని కోరారు. రెండో ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్ల ఏఎన్ఎంలు 23 ఏండ్లుగా పనిచేస్తున్నా కనీస వేతనాలు ఇవ్వకుండా, రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే వారందరిని ఎలాంటి షరతులు లేకుండా, రాత పరీక్షను రద్దుచేసి యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందనను బట్టి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్, కోశాధికారి ఏ కవిత, వివిధ జిల్లాల నాయకులు డి కిరణ్మయి, కే సరోజ, పి మంజుల, సంపూర్ణ, నేహా, మమత, లక్ష్మి, దైవమని తదితరులు పాల్గొన్నారు.

కులగణన వ్యతిరేకిస్తే కేటీఆర్‌కు పుట్టగతులుండవు

లింగం యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కులగణన వ్యతిరేకిస్తే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పుట్టగతులుండవని టీపీసీసీ అధికార ప్రతినిధి లింగం యాదవ్ హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలోనే చారిత్రాత్మకమైన కులగణన సర్వే తెలంగాణలో జరుగుతున్నదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ తగ్గించినప్పుడు కేటీఆర్ మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. సామాజిక అసమానతలు పోవాలనీ, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉండాలని కులగణన సర్వే ప్రభుత్వం చేపట్టిందని స్పష్టం చేశారు. మోడీ ఓబీసీ అని ప్రచారం చేసుకుంటున్నారు కదా.. ఎందుకు దేశ వ్యాప్తంగా కుల గణన చేయడం లేదని ప్రశ్నించారు. 11 నెలల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పది నెలల్లోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని చెప్పారు. బీజేపీ పదేళ్లలో రైతు రుణమాఫీ ఎంత చేశారో చర్చకు సిద్ధమా..? అని ప్రశ్నించారు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా 55కోట్లు ఈ కార్ రేస్ కి ఎలా ఇచ్చారని మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు.

కులగణనను బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తున్నది? : ప్రొఫెసర్ మురళీ మనోహర్

కులగణనను బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తున్నది? అని ప్రొఫెసర్ మురళీ మనోహర్ ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణనను వ్యతిరేకించే వారంతా దేశద్రోహులను విమర్శించారు. వారంతా దేశాన్ని విడగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. గతపదేండ్లుగా అనేక వృత్తులపై అధ్యయనం చేయని బీజేపీ, ఏ గణాంకాల ఆధారంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రూపొందించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా కులగణనకు సహకరించాలని కోరారు. కులగణన విజయవంతమైతే తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. ప్రొఫెసర్ సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలంటే కులగణన అవసరమని తెలిపారు. కులగణనకు ప్రజలు సహకరించాలని నియోజకవర్గాల వారీగా పర్యటించనున్నట్టు చెప్పారు. ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ కులగణన ఎజెండాను అడ్డుకోవడం అంటే దేశ అభివృద్ధిని అడ్డుకోవడమేనని స్పష్టం చేశారు. బీజేపీ విభజన అనే ప్రచారం చేస్తున్నదని తప్పుపట్టారు. కులగణన ద్వారా ఐకమత్యం పెరుగుతుందని తెలిపారు. 75 ఏండ్ల కల కులగణన అనీ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని కొనియాడారు. బలహీన వర్గాలు చదువుకోవడం, బాగుపడటం బీజేపీకి ఇష్టం లేదని విమర్శించారు.

ప్రొఫెసర్ పీ.ఎల్. విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ కులగణన వ్యతిరే కించే వారు సమాజ వ్యతిరేకులని విమర్శిం చారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు వ్యతిరేకిస్తు న్నాయని తెలిపారు. బీజేపీ కులగణన మీద తప్పుడు ప్రచారం ఆపకపోతే ప్రజల్లోకి వెళ్లి చైతన్యం చేస్తామన్నారు. ఈ నెల 13న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

కేటీఆర్‌కు ఢిల్లీలో ఏం పని? : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కేటీఆర్‌కు ఢిల్లీలో ఏం పని? ఆయన్ను ఢిల్లీకి పిలిచిందెవరు? అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. అమృత్ టెండర్ల పైన ఫిర్యాదు చేయడానికి ఏముంది..? స్వయంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డినే ఎలాంటి అవినీతి లేదని తేల్చి చెప్పారని గుర్తుచేశారు. అమృత్ టెండర్ల పైన కేటీఆర్‌కు అవగాహన విమర్శించారు. రూ.8,888 వేల కోట్ల కుంభకోణం అని నోటికొచ్చినట్లు వాగి లీగల్ నోటీసులు తెప్పించుకున్నారని ఎద్దేవా చేశారు. అసలు టెండర్ రూ.3,500 కోట్లు అయితే ఇష్టానుసారంగా మాట్లాడి పరువు తీసుకున్నారని తెలిపారు. కేంద్రానికి కంటే ముందు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమృత్ పేరుతో ఢిల్లీ లో బీజేపీ నేతల కాళ్లు మొక్కడానికి వెళు న్నారని ఆరోపించారు. ఫార్ములా ఈ వ్యవహారం నుంచి బయట పడటానికే కేటీఆర్ ఢిల్లీ ప్రయాణమని విమర్శించారు. రాష్ట్ర గవర్నర్ ఎఫ్ఐఆర్‌కు అనుమతి ఇస్తారన్న భయంతోనే కేటీఆర్ హడావిడిగా ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. కేటీఆర్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేదనీ, అడ్డగోలుగా ఇచ్చిన నిధులకు లెక్క చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ, కాళేశ్వరం లాంటి కుంభకోణాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నాల చేస్తున్నారని చెప్పారు. బతుకమ్మ చీరల పేరిట సిరిసిల్ల నేతన్నల బతుకులను కేసీఆర్ ఆగం చేస్తే బకాయిలను కాంగ్రెస్ సర్కారు తీర్చిందని తెలిపారు.

13న గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటితో ముఖాముఖి

మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13న హైదరాబాద్ గాంధీభవన్‌లో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొననున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు గాంధీభవన్ (ఇందిరాభవన్‌లో) నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజ్ఞప్తులు అందించవచ్చు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనతో ప్రతి వారం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

మహబూబ్‌నగర్ అభివృద్ధి పై సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు

మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



మహబూబ్‌నగర్ అభివృద్ధికి బీఆర్ఎస్ ఏమీ చేయలేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలాడారని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, కురువ విజయ్ కుమార్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీల నిర్మించారనీ, పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారనీ, ఇంటింటికి నల్లా నీళ్లిచ్చి తాగునీటి ఎద్దడిని తొలగించారని గుర్తుచేశారు. అమర్ రాజా కంపెనీ మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనని స్పష్టం చేశారు. మన్నెంకొండ దేవస్థానానికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ టౌన్‌లో అంధుల కాలనీలో 75 ఇళ్ళు కూల్చేశారని విమర్శించారు. మేము అంధులను ఆదుకున్నందుకు తన తమ్ముడిని అక్రమంగా జైల్లో పెట్టారనీ, బెయిల్ రాకుండా చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి వుంటే పాలమూరు జిల్లాకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయిన మొదటి నెలలోనే రూ.30 వేల కోట్లతో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు ఇచ్చారనీ, కురుమూర్తి దేవాలయం గోపురం నిర్మించారని తెలిపారు.

కాంగ్రెస్‌తో దళితులకు అన్యాయం : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తెచ్చి హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసి, 18,500 కుటుంబాలకు దళితబంధు ఇచ్చారని తెలిపారు. మరో 5,000 కుటుంబాలకు దళితబంధు సాయం డబ్బు అకౌంట్స్‌లో ఉన్నా ఇంతవరకు లబ్దిదారులకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ సర్కారుపై విరుచుకపడ్డారు. దళితబంధు లబ్దిదారులు తనను కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే దళిత మహిళలపై పోలీసులు బూటుకాలుతో తన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపైనా దాడి చేశారని ఆరోపించారు. దళితులకు రెండో విడత దళితబంధు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. దళిత బంధు రూ.12 లక్షల కోసం కాంగ్రెస్ నేతలను నిలదీయాలని ఆయన సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో రైతులు తిరగబడి కలెక్టర్‌ను ఉరికించారనీ, దళితబంధు ఇవ్వకపోతే హుజురాబాద్ నియోజకవర్గంలో అలాంటి పరిస్థితులు ఉంటాయని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే మూసీ నిర్వాసితుల వద్ద పాదయాత్ర చేయాలని సవాల్ చేశారు.

పత్తి కొనుగోలు బందుతో నష్టపోతున్న రైతులు

- మద్దతు ధరలకు కొనుగోళ్లు ప్రారంభించాలి : తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లులు ఆకస్మికంగా పత్తి కొనుగోళ్లు బందుపెట్టటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి సాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లుల యజమానుల నిరసనతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీసీఐ, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉంటే వాటిని పరిష్కరించుకోవడానికి ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలితప్ప, పత్తి కొనుగోళ్లను నిరాకరించడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించి కొనుగోళ్లను ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 318 జిన్నింగ్ మిల్లులు సోమవారం నుండి ఆకస్మిక నిరసలు తెలియజేస్తూ, పత్తి కొనుగోలు నిలిపి వేశాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు లక్షల బస్తాల్లో పత్తి వస్తున్నదని పేర్కొన్నారు. దీపావళికి నెల రోజుల ముందు నుండే మార్కెట్‌లకు పత్తి అమ్మకానికి రైతులు తెస్తున్నారని తెలిపారు. వ్యాపారులు దీపావళి నుండి కొనుగోళ్లు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాళ్ళకు మద్దతు ధర రూ.7,521లుగా నిర్ణయించినప్పటికీ, చాలా సందర్భాల్లో రూ.ఆరువేల నుంచి రూ.ఏడు వేల వరకు మాత్రమే కొనుగోలు చేశారని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాల పేరు చెప్పి, తేమ 8 శాతానికి మించి ఉన్నదనీ, ఫారిన్ నాలుగు శాతానికి మించి ఉన్నదని మద్దతు ధరలు తగ్గించి కొనుగోళ్ళ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి మార్కెట్‌లో తన కొనుగోలు కేంద్రాన్ని తెరవాలనీ, కేంద్ర నిబంధనల ప్రకారం పత్తిని మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ కొనుగోలు చేయకపోవడం, నిబంధనలను పాటించకపోవడం వల్ల జిన్నింగ్ మిల్లులు కొనుగోలులు చేస్తున్నాయని తెలిపారు. జిన్నింగ్ మిల్లుల ఆరోపణల ప్రకారం " జిల్లాలో నిర్ణయించిన మిల్లులు కొనుగోలు చేసిన తర్వాతనే మిగిలిన మిల్లులు కొనుగోలు చేయాలనే నిబంధన విధించారనీ, ప్రభుత్వం మార్క్‌ఫెడ్, సీసీఐ నిర్ణయంపై ఎలాంటి అభ్యంతరం చెప్పలేదనీ, అందువల్ల తాము పత్తి కొనుగోలు చేయకుండా నిరసన తెలుపుతున్నామని" ప్రకటించారు. ఇది వ్యాపారుల మధ్య పరిష్కరించుకోవాల్సిన సమస్య అనీ, పత్తి కొనుగోళ్ల ఆపడం వలన ఆకాల వర్షాలకు, మంచుకు, తేమ అశించి, మార్కెట్‌కు వచ్చిన పత్తి దెబ్బతింటుందని తెలిపారు. ఈ ఏడాది అతి వర్షాల వల్ల పత్తి ఉత్పత్తి ఎకరాకు 3,4 క్వింటాళ్ళకు మించి దిగుబడి రాలేదని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో 1,2 కాతలే వస్తున్నాయని పేర్కొన్నారు. ఎకరాకు 50 నుండి 60 వేల పెట్టుబడి పెట్టారని తెలిపారు. పెట్టుబడి రావాలంటే కనీసం ఎకరాకు 10 క్వింటాళ్ళ దిగుబడి రావాలనీ, ఒకవైపున రైతులు నష్టపోయి ఉన్న పరిస్థితులలో మార్కెట్‌లలో కొనుగోలులు ఆపడం మరింత నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు పంటలు దెబ్బతినప్పుడు కొలుగోలులు ఆపడం సీసీఐ, ప్రభుత్వం, జిన్నింగ్ మిల్లులు కలిసి మరింత నష్టపరచడం జరుగుతున్నదని విమర్శించారు. కుంటిసాకులతో రైతులను నష్టపరచొద్దనీ, ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టీడబ్ల్యూజేఎఫ్‌పై తప్పుడు ప్రచారం

- సైబర్ క్రైమ్ డీసీపీకి ఫిర్యాదు
- అధ్యక్షులు సోమయ్యపై ట్రోలింగ్‌కు ఖండన
- నిందితులను గుర్తించి అరెస్టు చేయాలి : ఫిర్యాదు చేసిన ఫెడరేషన్ నేతలు



నవతెలంగాణ -హైదరాబాద్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యపై తప్పుడు ఆరోపణలతో బ్రోచర్ సృష్టించి సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఉపాధ్యక్షులు పి ఆనందం, పి రాంచందర్, బి విజయ్‌కుమార్, గుడిగ రఘు, బి. జగదీష్, బి రాజశేఖర్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, ఇ చంద్రశేఖర్, ఎస్.కె సలీమా తదితరులు హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్ డీసీపీ ధార కవితను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో జర్నలిస్టుల సమస్యలపై పనిచేస్తున్న తమ సంఘం మీద, అలాగే రాష్ట్ర అధ్యక్షుడిపై కొందరు వ్యక్తులు లేనిపోని అభాండాలు వేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తమ సంఘం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడైన యూసుఫ్‌కు సంబంధించిన ఒక అక్రమ కేసు విషయంలో ఇటీవల తాము ఏడీజీపీ మహేష్ భగవత్‌ను కలిసిన ఫొటో, యూసుఫ్ క్రిమినల్ అంటూ మరో ఫొటోను మార్ఫింగ్ చేసి పలు తప్పుడు ఆరోపణలతో బ్రోచర్‌ను సృష్టించారనీ. దాన్ని సోషల్ మీడియాలో పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వైరల్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు బ్రోచర్ ద్వారా ట్రోల్ చేసి ఫెడరేషన్ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వ్యక్తులను వెంటనే గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలనీ, దీని వెనుక కుట్రను బయటపెట్టాలని డీసీపీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సభ్యుడు కె పాండురంగారావు, మాజీ నేషనల్ సభ్యులు పద్మనాభరావు, కంతేటి రమా దేవి, హెచ్‌యూజే నాయకులు ఈ రత్నాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి :తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికారాబాద్‌జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కడా ప్రత్యేక అధికారి, తహశీల్దార్, ఇతర అధికారులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ వి.లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులపై దాడికి పాల్పడిన వారితో పాటు ఉసిగొల్పిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దాడులతో ఉద్యోగులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉద్యోగులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా ప్రజాభిప్రాయానికి ఉద్యోగులు తమ విధి నిర్వహణలో బాగంగా వెళ్లారే తప్ప అక్కడి రైతులతో తమకెలాంటి పేచి లేదని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే శాంతియుతంగా నిరసన తెలిపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హింసకు పాల్పడితే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఈ సంఘటనపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

ఉపకులాల వర్గీకరణకు అభ్యర్థనలను పంపండి

- కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ అదనపు సంచాలకులు సి.శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపకులాల వర్గీకరణకు సంబంధించిన వినతులను, అభిప్రాయాలను, అభ్యర్థనలను కమిషన్‌కు అందించాలని కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ అదనపు సంచాలకులు సి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాలల్లోని ఉపకులాల వర్గీకరణ అధ్యయన కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లోని మొదటి అంతస్తులో బి బ్లాక్ కార్యాలయాన్ని ప్రారంభించారు. షెడ్యూల్ కులాలకు చెందిన సంఘాలు, వ్యక్తులు తమ వినతులను అందించాలని కోరారు.

ఉదయం 10.30నుంచి సాయంత్రం 5గంటల వరకు కార్యాలయంలో సయ్యద్ అబ్దుల్ రఫీ ఉంటారని పేర్కొన్నారు. లేదా onemancommission.scsc@gmail.com మెయిల్‌కు పంపాలని తెలిపారు.

కులగణన సర్వేకు అందరూ సహకరించాలి



కమిషనర్ బి.వెంకట్రాం

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రాం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పలు కాలనీలలో చేపట్టిన ఇంటింటి కుల గణన సర్వే కార్యక్రమాన్ని సోమవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన సమగ్ర సర్వేతో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉప కులాలకు సమ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, ఎన్విరాన్మెంట్ అధికారి శ్రీనివాస్, పలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

5000 మీటర్ల రేసులో
హయత్ నగర్ వాసికి మూడవ స్థానం

నవతెలంగాణ-హయత్‌నగర్



5000మీటర్ల రేసులో హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కలశాలలో చదువుతున్న విద్యార్థి మూడవ స్థానంలో నిలిచాడు. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ సింథటిక్ ట్రాక్‌లో జరిగిన ఇంటర్ కాలేజీయేట్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో హయత్ నగర్ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న ధోనిని ప్రిన్సిపాల్ ప్రసాద్, ఫీజికల్ డైరెక్టర్ అనిత, అధ్యాపక బృందం ఆ క్రీడాకారుడ్ని అభినందించారు.

గోడ రంగులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ఎల్బీనగర్ నుంచి మంద మల్లమ్మ వరకు నిర్మించిన అండర్ పాస్ ఇరువైపులా గోడలను ఆకర్షణీయమైన రంగులు వేశారు. ఈ మేరకు ఆ ప్రదేశాన్ని సోమవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నగరం అందంగా కనిపించాలి,రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులకు రోడ్లు శుభ్రంగా ఉండి కనువిందు చేసే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గ రూపురేఖలు మార్చి అద్భుతంగా తీర్చిదిద్దుతాము అని తెలపడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ప్రతి చిన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే చింతలకుంట అండర్ పాస్ పక్కన మరియు నాగోల్ బ్రిడ్జి వద్ద కూడా గోడలపై పెయిటింగ్ పనులు ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ పరిశీలనలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త మధు సాగర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ కుంట సుందరీకరణ పనుల పరిశీలన



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలోని పోచమ్మ కుంట సుందరీకరణ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రతి చెరువు కూడా మురికి కూపాలుగా కాకుండా మిషన్ భగీరథ పథకంతో చెరువు పూడికలు తీసి సుందరీకరణ చేసి.. ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాలాపూర్ రెవెన్యూలో 42 చెరువులు కుంటలు ఉన్నాయని తెలిపారు. చెరువులన్నీ కూడా గొలుసు కట్టు చెరువులని, చుట్టుపక్కల కాలనీలు ఉండడంవల్ల మురికి నీరు చేరుతుందని దుర్వాసన వస్తుందని భావించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఎస్ ఎన్‌డిపి నాళాల ద్వారా మురికి నీరు పెద్ద చెరువు చుట్టూ ఎస్ఎన్‌డిపి నాలాను ఏర్పాటుచేసి బయటకు పంపించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పోచమ్మ కుంటకు గత ప్రభుత్వ హయాంలో రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, టెండర్ పిలిచి ఈ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని తెలిపారు. చెరువులు గుర్రపు డెక్కతో నిండి ఉండకుండా కచ్చితంగా ప్రతి చెరువులు కూడా బ్యూటిఫికేషన్ చేయాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని 11 చెరువులను సుందరీకరణ చేయడం జరిగిందని, చెరువుల సుందరీకరణకు గత ప్రభుత్వ హయాంలో 40 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేయడం జరిగిందన్నారు. కొన్ని జరుగుతున్నాయని, దానికి సహకరించాలని రాజకీయ కోణంతో చూడకుండా ప్రజల అవసరాలు తీర్చే విధానానికి తోడ్పడాలని కోరారు. అంతేకాకుండా హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించాలంటే అధికారుల అనుమతి అవసరం లేదని, హెచ్ఎండిఏ వారి బాధ్యతగా భావించి గుర్రపు డెక్కన్ తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, నాయకులు తుపాన్ రెడ్డి, పలు కాలనీల ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ- నాగోల్

రక్తదానం చేసి తోటి వారికి ప్రాణ దాతలు కావాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్యఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. పవిత్ర కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ శైవ క్షేత్ర పీఠం తెలంగాణ ఆధ్వర్యంలో టెలిఫోన్ కాలనీ రామకృష్ణ పురంలోని ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్తీక మాసం శివుని పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి.. వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలలో మరియు అనారోగ్యాలకు గురైన పరిస్థితిలో ఉన్న వారికి మనం చేసే ఈ రక్తదానం వారి పట్ల మనం ప్రాణ దాతలు అవుతామని, అందుకోసం ఆరోగ్యవంతులైన ఎవరైనా సరే రక్త దానం చేసి తోటి వారికి ప్రాణ దాతలు కావాలని సూచించారు. ఆరోగ్యాలను కాపాడుకోవడం కోసం ఉచిత వైద్య శిబిరాలను సందర్శించి, వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యులు ఇచ్చే పలు సూచనలను, సలహాలను పాటించి వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజేషనల్ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఎల్ వి కుమార్, నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హేమ, తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ కోటేశ్వరావు, యాదలి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, సాంబ మూర్తి, గోపాల్, సత్యలక్ష్మి, రేణుక, నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరించడం అభినందనీయం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

విద్యార్థి దశలోనే సీఎం సహాయనిధికి విరాళాలు సేకరించడం అభినందనీయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్లో 8వ, 6వ తరగతి చదువుతున్న కూరపాటి సూర్య తేజ్ భట్, కూరపాటి ధరణి తేజ్ భట్(అన్నా, చెల్లెలు) లను సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంప్ ఆఫీసులో సన్మానించారు. సీఎం సహాయ నిధి కోసం విరాళాలు సేకరిస్తున్న మన్నెగూడ హెవెన్స్ కార్నర్‌కి చెందిన చిన్నారులను ఎంతగానో అభినందించారు. ఒక లక్ష నూట పదహారు రూపాయలు సేకరించిన అనంతరం సీఎంకు తన సమక్షంలో అందజేస్తానని తెలిపారు. గతంలో కూడా ఈ చిన్నారులు కేరళలో తుఫాన్లు సంభవించినప్పుడు విరాళాలు సేకరించి ఆ స్కూల్ యాజమాన్యానికి అందించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రతి పౌరుడు కూడా సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పిల్లలు చేస్తున్న మంచి పనిని అభినందించి ఆశీర్వదించారు. విద్యార్థులను వెన్నంటి ప్రోత్సాహిస్తున్న తల్లీదండ్రులైన కూరపాటి నరసింహారాజు, గీతా స్రవంతిలను ఆయన అభినందించారు.

ప్రజాస్వామ్య విరుద్ధంగా
పాలన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య



నవాతెలంగాణ-తుర్కయంజాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య విరుద్ధంగా పాలన సాగిస్తున్నాయని, దేశంలో మళ్లీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా బీజేపీ కుట్రలు పన్నుతోందని, జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదకరమని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో స్థానిక పద్మశాలి భవన్‌లోని సీతారాం ఏచూరి ప్రాగంణంలో సీపీఐ(ఎం) ఇంజాపూర్ జోన్ బాధ్యులు మండల సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం సీపీఐ(ఎం) శాఖ 6వ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుల గణనను బీజేపీ జీర్ణించుకోలేక పోతుందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రజలకు రేవంత్ సర్కార్ ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల అమలు కోసం రానున్న రోజుల్లో పోరాటం చేయాలని సీపీఐ(ఎం) శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

ప్రజల చేతిలో ఆయుధంగా సీపీఐ(ఎం) పోరాటాలు నడుస్తాయని తెలిపారు.



తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు. ఇల్లు లేని నిరుపేదలు అనేక మంది ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని, వారికి గూడు కల్పించాలని డిమాండ్ చేశారు. సుందరయ్య కాలనీలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల కోసం పెద్ద పోరాటం నిర్వహించి..260 ఇండ్లు సాధించిన ఘనత సీపీఐ(ఎం) పార్టీదే అని అన్నారు. అనంతరం సుందరయ్య నగర్ కాలనీలో సీపీఐ(ఎం) మూడు శాఖలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. మహిళా శాఖ కార్యదర్శిగా కందుకూరి శారద, మిగతా రెండు శాఖలకు ఐతరాజు కృష్ణ, పొట్టేల్ శ్రీనివాసులు ఎన్నికైనట్టు తెలిపారు. లక్ష్మీనగర్ కాలనీ అగ్గలరీ శాఖ కార్యదర్శిగా ఇల్లూరి భాస్కర్ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి కిషన్, జిల్లా కమిటీ సభ్యులు ఇ.నరసింహ, ఎస్ఎస్ఆర్ నగర్ శాఖ కార్యదర్శి ఆశీర్వాదం, సీనియర్ నాయకలు బడుగు శంకరయ్య, కొండిగారి శంకర్, బడుగు మాల్యాద్రి, ఎం. ఆంజనేయులు, బి. మల్లేష్, సాయిరాం, నరసింహ, కె.కుమార్, కె. సత్యం, రత్నమ్మ, శేషమ్మ, మల్లెల సువర్ణ, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పురపాలిక పరిధిలోని 17వ వార్డు పరిధిలోని శ్రీరామ నగర్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్ ఆధ్వర్యంలో రూ.43లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల అన్నివర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీని గత ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేశారని, తాను ఎమ్మెల్యే పదవి చేపట్టిన



తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రూ.100 కోట్లను తుర్కయంజాల్‌కు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, నారని శేఖర్ గౌడ్, వంగేటి గోపాల్‌రెడ్డి, రమేష్, మాజీ వార్డు సభ్యులు జంగారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కోట్లాది రూపాయల నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేయటం జరిగిందని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు.

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ, 31వ, 3వ, 26వ డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సోమవారం స్థానిక కార్పొరేటర్లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, రామిడి కవిత రాంరెడ్డి, రామిడి మాధురి వీరకర్ణ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

40వేల నగదు, 3సెల్ ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ-హయత్ నగర్

దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన అంతరాష్ట్ర ముఠాను ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్, క్రైమ్ ఎస్ఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఉమేష్, కార్తిక్, నితిన్ కుమార్ అలియాస్ మిట్టూ... వీరంతా ఒకే ప్రాంతానికి చెందిన వారు. సెప్టెంబర్ 12న తొర్రూర్ క్రాస్ రోడ్ హయత్ నగర్‌లో ఉన్న సాయి బాబా గుడిలో ఉన్న హుండీ పగులగొట్టి అందులో ఉన్న నగదును కాజేశారు. మరల అక్టోబర్ 25న మన్సూరాబాద్‌లోని సెంట్రల్ బ్యాంక్ కాలనీలో ఉన్న శ్రీ శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో కూడా హుండీ పగులగొట్టి అందులో ఉన్న నగదును తీసుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సోమవారం ఎల్బీనగర్‌లోని సిరీస్ రోడ్ వద్ద ద్వీ చక్ర వాహనంపై అనుమాన స్పాదంగా కనిపించగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుండి 40వేల రూపాయల నగదు, 3సెల్ ఫోన్లు, ఒక ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

'సర్వేతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం'



నవతెలంగాణ - హస్తినాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయకుండా, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సర్వేల పేరిట కాలయాపన చేస్తోందని హస్తినాపురం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆందోజ్ సత్యం చారి ఆరోపించారు. ఎన్నికల్లో అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక కనీసం వారిని పట్టించుకోకుండా మొండి చెయ్యి చూపించిందని ఎద్దేవా చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలను హైడ్రా పేరిట భయభ్రాంతులకు గురి చేసి పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కుల గణన సమగ్ర సర్వే చేస్తున్న అధికారులు వ్యక్తిగత సమాచారం ఇవ్వాలని కోరగా.. ప్రజలు తిరస్కరిస్తున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సుపరిపాలన హయాంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోతున్నారని సత్యం చారి ఆవేదన వ్యక్తం చేశారు.

వన భోజనాల కార్యక్రమంలో ఉప్పల

నవతెలంగాణ- నాగోల్

ఆర్య వైశ్య ఆఫీసర్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మరియు సైదాబాద్ ఎస్బిహెచ్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కోదండ రామాలయం నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈమ్మడి జ్యూవెలరీస్ అధినేత రమేష్, తమ్మయి వెంటారిస్ Pvt అధినేత ప్రకాశ్, ప్రెసిడెంట్ రెనుగుంట నమశివయ, ప్రధాన కార్యదర్శి రవి గుప్త, కోశాధికారి బద్రినాథ్, ప్రాజెక్ట్ చైర్మెన్ కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేస్తా

- ఇక రైతులకు ఇబ్బంది ఉండదు
- వర్తక వ్యాపారం మరింత విస్తృతం, అభివృద్ధి
- మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్



పండ్ల మార్కెట్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా వర్తక వ్యాపారుల సహకారంతో మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం పాలకవర్గ సభ్యులు , అధికారులతో కలిసి బాటసింగారంలోని పండ్ల మార్కెట్‌లో వ్యాపార క్రయ విక్రయాలను చిలుక మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. మార్కెట్‌లోని ప్రతి వర్తకుడి అమ్మకాలను తనిఖీ చేసి కొనుగోలుదారులకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వలన వ్యాపారులు రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. లాభదాయకమైన వ్యాపారం లేక వర్తకులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు వెన్నంటూ ఉంటామన్నారు. కొహెడలో అంతర్జాతీయ స్థాయి ప్రామాణికాలతో నూతన మార్కెట్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. నూతన పాలకవర్గం సహకారంతో రైతులకు న్యాయం చేస్తామన్నారు. వచ్చే మామిడి సీజన్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా చూసేందుకు పై స్థాయి అధికారులతో మాట్లాడి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తామని అన్నారు. కమీషన్ ఎక్కువ తీసుకునే వర్తకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు శ్రేయస్సే మాకు ముఖ్యమని అన్నారు. అధికారులు, వర్తకులు, కొనుగోలుదారులు, రైతులు, పాలకవర్గంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. మార్కెట్ అభివృద్ధి మరింత వేగవంతం చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్, సీహెచ్. భాస్కర చారి, డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్త, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది, రైతులు, వర్తక వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.





సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పావనీ మణిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీ మణిపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వారి నివాసానికి వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులతో కలిసి వారి నివాసంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బండారి నీలం రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, నాంపల్లి సుధాకర్ రెడ్డి, వంజరి ప్రవీణ్, సురేందర్ రావు, రాజేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, పాకాలరాజన్న,పెద్ది నాగరాజు,పెద్ది సీను డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, నాగేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గడ్డం రవి, గిరిబాబు, వెంకటరెడ్డి, సత్తిరెడ్డి, లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-కీసర

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం కీసర మండల పరిధిలోని కరీంగూడకు గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.60 వేల చెక్కును తోటకూర వజ్రేష్ యాదవ్ అందచేశారు ఈ కార్యక్రమంలో కీసర మండల అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మంచాల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో కాప్రా మున్సిపల్ కార్యాలయం నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని వికలాంగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. మెట్రోరైల్‌లో వికలాంగుల పాసులు అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు మీర్‌పేట్ కార్పొరేటర్ ప్రభుదాస్, వికలంగుల సమాఖ్య ప్రతినిధులు బాబు, జానీ, కుంటి అంజి, లక్ష్మి, చంద్ర శేఖర్, పాండు నాయక్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాల సమస్యను పరిష్కరించాలి

- ప్రజావాణిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం వైఖరి కొనసాగుతుందని సీపీఐ (ఎం) కాప్రా సర్కిల్ కార్యదర్శి జి.శ్రీనివాసులు అన్నారు. సోమవారం కాప్రా సర్కిల్ పరిధిలో సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో సంబంధిత మున్సిపల్ అధికారులకు మెమోరండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాప్రా సర్కిల్ పరిధిలోని చక్రిపురం చౌరస్తా నుండి నాగార్జున నగర్ పోచమ్మ గుడి కుషాయిగూడ బస్‌స్టాప్, కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్, ఈసీఐఎల్ చౌరస్తా, కుషాయిగూడ బస్సు డిపో హౌసింగ్ బోర్డ్ ఫేజ్-2 నుండి మల్లాపూర్ శివ హెూటల్ జనప్రియ నాచారం చౌరస్తా వరకు ఎనిమిది నెలలుగా 128 వీధి దీపాలు వెలగడం లేదని తెలిపారు. దీంతో రహదారులు అంధకారంలో ఉన్నాయని చెప్పారు. దీని వలన నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతా ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు విన్నవించినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలో వీధి దీపాల సమస్యపైన ఫిర్యాదు చేసిన వెంటనే వీధి దీపాల సమస్య పరిష్కరించుటకు చర్యలు తీసుకునే అధికారులు కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా సమస్యల పరిష్కరించడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కన్పిస్తోందన్నారు. ఇప్పటికైనా అంధకారంలో ఉన్న వీధి దీపాల సమస్యను పరిష్కరించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిటీ సభ్యులు సిహెచ్.ప్రసాద్, డీకే దుర్గయ్య, జెన్ని తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-ఘట్కేసర్

యూనియన్ బ్యాంక్ పేదలకు చేసిన సేవలు మరువలేనివని రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. యూనియన్ బ్యాంకు 106వ వార్షికోత్సవం సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బ్యాంకులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహకార బ్యాంక్ చైర్మెన్ సింగిరెడ్డి రామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంక్ 1919లో మహాత్మాగాంధీ ప్రారంభించారని తెలిపారు. బ్యాంకు ప్రారంభించి 106 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. నాటి నుంచి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ డైరెక్టర్ గోపు బాలరాజు యాదవ్ యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ వివేక్ కుమార్ సహకార బ్యాంకు ఎండి రాహుల్ బీబీఎం క్రిసోలైట్ త్రీపర్ణ, జి. సంధ్య పి. రవికుమార్ పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేయాలి

- బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగ నిర్వహించాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధికారులను కోరారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్‌లో సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, మరియు రాజకీయ కుల సర్వేను ఇంటింటి తిరిగి సేకరించేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ సర్వేలో ప్రజలు తప్పకుండా పాల్గొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అప్రపతిష్ట పాల్జేసేందుకు సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 70 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ఇప్పటి వరకు ఇలాంటి సర్వే దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రకటించిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు నేడు సర్వే చేపడుతుందన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ కమిషనర్ జీ.రామలింగం, కార్పొరేటర్ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

- కాప్రా తహశీల్దార్ సుచరిత



నవతెలంగాణ - జవహర్‌నగర్

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని కాప్రా మండల తహశీల్దార్ సుచరిత అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని పలు సర్వేనెంబర్లలో అక్రమంగా నిర్మించిన రేకుల రూంలు, బేస్మెంట్లను తహశీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ విజయేంద్ర సాయి, రమేష్‌లు రెవెన్యూ సిబ్బంది సాయంతో కూల్చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లఘించి నిర్మిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రైనీ డాక్టర్ అభయ కేసు నిందితులను శిక్షించాలి

- ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు ఎన్. సృజన, ప్రధానకార్యదర్శి ఎం. వినోద



నవతెలంగాణ-కాప్రా

కలకత్తా ఆర్‌జీకార్ జూనియర్ ట్రైనీ మెడికల్ డాక్టర్ అభయ కేసులోని నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు ఎన్. సృజన, ప్రధానకార్యదర్శి ఎం. వినోదలు అన్నారు. నిందితులను శిక్షించి బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ కమలానగర్ జిల్లా ఆఫీస్ నుండి సోనీ షోరూం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో కలకత్తా ఆర్‌జికార్ జూనియర్ ట్రైనీ మెడికల్ డాక్టర్ కేసును దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఆర్‌జికార్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ అభయను అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను శిక్షించాలన్నారు. అత్యాచారం జరిగి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ దోషులను గుర్తించి శిక్షించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. అధికార పార్టీ అండతో అత్యాచారాలకు పాల్పడుతున్న దుండగులను చట్టం శిక్షించకపోవడం వల్ల మహిళలపై హింస, అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచారు. ఇప్పటికైనా బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దోషులను తేల్చి వెంటనే శిక్షించాలన్నారు. దేశంలో అనేక ప్రాంతాల్లో పసివయసు నుంచి పండు ముసలి వరకు మహిళల మీద అత్యాచారాలు జరుగుతున్నా వాటిని అరికట్టే పాలకులు లేరన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక నాయకులే అత్యాచారాలకు పాల్పడి సమర్థించుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ మహిళలను వంట ఇంటికే పరిమితం చేయాలని చూస్తోందన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు కాకుండా సమాజం అభివృద్ధి చెందదని బీజేపీ పెద్దలు గ్రహించాలన్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, అభివృద్ధి, నేటి ఆధునిక యుగంలో కూడా మహిళలను రెండో తరగతి పౌరులుగా చూడడం అన్యాయం అన్నారు. దేశంలో డ్రగ్స్, మద్యం, సెక్స్ సినిమాలు, సెక్స్ సాహిత్యం వల్ల అత్యాచారాలు పెరుగుతున్నాయన్నారు. తక్షణం వాటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్స్ ఆర్. లక్ష్మీ, పి. మంగ, సఫియా సుల్తానా, ఏ. విజయ, సిహెచ్ లీలావతి, బి.మీనా కుమారి, ఎన్. పద్మ, జిల్లా కమిటీ సభ్యులు శారద, ఎస్ నాగమణి, శోభ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ తీగలు తెగి పలువురికి గాయాలు

- ప్రమాదం నుండి బయటపడిన బోడుప్పల్ మేయర్
- యాజమాన్యం నిర్లక్ష్యమే వరుస ప్రమాదాలకు కారణం
- రెసిడెన్షియల్ అనుమతులు కమర్షియల్ నిర్మాణాలు





నవతెలంగాణ-బోడుప్పల్

ప్రారంభోత్సవం కార్యక్రమానికి హజరైన బోడుప్పల్ మేయర్‌కు ఆదివారం రాత్రి పెను ప్రమాదమే తప్పింది. లిఫ్ట్ తీగలు తెగడంతో లిఫ్ట్‌లో ఉన్న కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నేతలకు బలమైన గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే..బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఉన్న అక్రుతి టౌన్‌షిప్‌లోని కమర్షియల్ విభాగంలో ఆదివారం రాత్రి కాఫీ షాప్ ప్రారంభోత్సవానికి బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌తో పాటు బోడుప్పల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలుపై అంతస్తులో ఉన్న కాఫీ షాప్‌లోకి వెళ్లేందుకు లిఫ్ట్ ఎక్కారు. అలా ఎక్కారో లేదో లిఫ్ట్ డోర్ క్లోజ్ చేసేలోపే లిఫ్ట్ తీగలు తెగిపోయాయి. దీంతో లిఫ్ట్ సెల్లార్ గుంతలో పడింది. దీంతో లిఫ్ట్‌లో ఉన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డికి కాలుకు బలమైన గాయమైంది. మరో నాయకుడు పులకండ్ల జంగారెడ్డికి వెన్నెముకకు బలమైన గాయం కావడంతో హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు. మేయర్ అజయ్ యాదవ్, మరికొందరు నేతలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

అడుగడుగునా నిర్లక్ష్యమే !

అకృతి టౌన్ షిప్ ముందు భాగంలో రెసిడెన్షియల్ అనుమతులు పొంది కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి కనీస సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ బిల్డింగ్‌లో ప్రమాదం జరగడం ఇదే మొదటి సారి కాదు.. ఇలాంటి ఘటనలే గతంలోనూ జరిగాయి. వీఐపీలకు ప్రమాదం జరిగింది కాబట్టి బయట ప్రపంచానికి తెలిసింది. సామాన్య ప్రజలకు ఇలాంటి ఘటనలు జరిగితే అసలు బయటకు వచ్చే అవకాశమే లేదు. మరి ఎన్ని ప్రమాదాలు జరిగాయో లెక్కే లేదు. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు యాజమాన్యంపై చర్యలు తీసుకుంటారా? లేక అధికార పార్టీ నేత బిల్డింగ్ కాబట్టి వదిలేస్తా చూడాలి.

గాయాలైన వారికి వజ్రేష్ యాదవ్ పరామర్శ

లిఫ్ట్ ప్రమాదంలో గాయాలపాలై నగరంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పులకండ్ల జంగారెడ్డిని సోమవారం మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్స అందించాలని కోరారు. కాలుకు గాయమైన కార్పొరేటర్ పద్మారెడ్డిని తన నివాసంలో కలిసి పరామర్శించారు. గాయాలపాలైన వారిని పరామర్శించిన వారిలో బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి తదితరులు ఉన్నారు.

మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు...

లిఫ్ట్ ప్రమాదానికి బిల్డింగ్ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని సదరు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బోడుప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అసర్ల బీరప్ప మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు.

నోటీసులు జారీ చేశాం

అకృతి టౌన్‌షిప్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగిన లిఫ్ట్ ప్రమాదం ఘటనపై సదరు బిల్డింగ్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశాం. లిఫ్ట్ ప్రమాదానికి గల కారణాలు, యాజమాన్యం నిర్లక్ష్యం లాంటి ఆరోపణలపై త్వరగా వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చాం. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తాం.

- బోడుప్పల్ కమిషనర్ జి. రామలింగం

ఆలయాల దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత



నవతెలంగాణ-ఘట్కేసర్

కార్తీక మాసం సందర్భంగా ప్రసిద్ధ ఆలయాల సందర్శనకు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. సోమవారం ఘట్కేసర్‌లో ఆమె మాట్లాడుతూ.. కార్తీక మాసం పురస్కరించు కుని భక్తులు దైవ క్షేత్రాలను దర్శించుకోవటానికి దివ్యదర్శిని ప్యాకేజ్ టూర్ టీజీఎస్ఆర్టీసీ బస్. ఇన్ వెబ్ సైట్‌లో టూరిజం ప్యాకేజీ నందు ఆన్‌లైన్ టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని చెప్పారు. చెంగిచెర్ల డిపో నుండి ప్రతి శని, ఆదివారాలతో పాటు భక్తులు కోరితే సోమవారం కూడ ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు. 35 మందికిపైగా భక్తులు ఉంటే వారు కోరిన చోటు నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఉదయం 7 గంటలకు చెంగిచెర్ల నుండి బస్సు బయలుదేరి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి ఘట్కేసర్ మీదుగా చీరాల లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయం, కీసరగుట్ట ఆలయం, రత్నాలయం, బద్రీనాథ్ ఆలయం, వర్గల్ సరస్వతి దేవాలయం, కొమురవెల్లి మల్లన్న దేవాలయం, కొండ పోచమ్మ ఆలయాలను దర్శించుకుని తిరిగి రాత్రి 8 గంటలకు చెంగిచెర్ల చేరుకుంటుందని చెప్పారు. పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300 ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

పెండింగ్ పనులు ప్రారంభమయ్యేలా చూడాలి

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ - చర్లపల్లి

పెండింగ్ పనులను సత్వరమే ప్రారంభమయ్యేలా చూడాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులకు సూచించారు. నాచారం డివిజన్‌లో కొత్తగా ఏఈగా నియమితులైన కీర్తి, డీఈగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణలు సోమవారం సోమవారం కార్పొరేటర్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులతో పలు అభివృద్ధి పనుల విషయమై చర్చించారు. ప్రధానంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నున్న పాత బ్రిడ్జి స్థానంలో రూ.94 లక్షలతో మంజూరైన కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అలాగే అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో పోచమ్మ గుడి వద్ద ఉన్న పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి రూ.64 లక్షలు నిధులు మంజూరై మూడేండ్లు దాటిందన్నారు. ఆ పనులను సత్వరమే ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. సరస్వతీ నగర్ కాలనీలో పార్క్ డెవలప్మెంట్ కొరకు రూ. 16 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభించలేదని, సత్వరమే ఆ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ నగర్ యువజన సంఘం భవనం నిర్మాణం మూడేండ్లు దాటినా నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. రైతు బజార్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం, ఎర్రకుంటలోని హిందూ శ్మశాన వాటికను వైకుంఠధామంగా తీర్చిదిద్దేందుకు, పలు రోడ్లు తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి జెన్ శేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీస్ రోడ్డు నుండి బోడి రోడ్డు వరకు 550 మీటర్లు పొడవు వేస్తున్న బీటీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ సాధారణ నిధులు రూ.30 లక్షలు, స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు రూ.30 లక్షల మొత్తం రూ.60 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం చేస్తున్నాని చెప్పారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్‌అలీ, నాయకులు శేఖర్ ముదిరాజ్, కృష్ణయ్య, బుచ్చిరెడి, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, నరసింహ, జితేందర్ నాయక్, హనుమంత్, చక్రపాణి, నరసింహులు, గణేష్, నరేష్, వివిధ కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని ఆండాలు నగర్‌లో రూ.20లక్షలతో ఏర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్డు పనులను, మహాత్మా గాంధీ నగర్ శ్మశాన వాటికలో రూ.17లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి చేయడం కోసం అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని, అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేస్తే ప్రజలు ఇబ్బంది పడుతారని చెప్పారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన వారెవరూ నాయకుడు అనిపించుకోరని అన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, ప్రజల సొమ్ము వృధాగా పోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీనుద్దీన్, రాము యాదవ్, వెంకన్న, భాగ్యనందరావు, ఉస్మాన్, సంతోష్ నాయుడు, సాదిక్, వంశీ ముదిరాజ్, సందీప్ పల్లపు, ఆది నారాయణ, జోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ స్కూల్‌లో వార్షిక స్పోర్ట్స్ మీట్ డే..





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్ నగర్ లోని సెయింట్ మార్టిన్స్ స్కూల్ లో సోమవారం వార్షిక స్పోర్ట్స్ మీట్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్, మర్రి లక్ష్మణ్‌రెడ్డిలు పాల్గొన్నారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సెయింట్ మార్టిన్స్ స్కూల్ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటలలో కూడా ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ఆటలు ఎంతగానో అలరించాయి. స్కూల్‌లో నిర్వహించిన పోటీలలో మెరుగ్గా పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ యాదవ్, జై కిషన్ యాదవ్ గారు ఈ కార్యక్రమంలో సెయింట్ మార్టిన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధ హరికృష్ణన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు పరిశీలన

- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మౌలాలిలోని నెహ్రూ నగర్‌లో సీసీ రోడ్డు పనులను సోమవారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అత్యవసరమైన పనుల కింద కమిషనర్ ఆమ్రపాలితో మాట్లాడి కొన్ని పనులకు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. సుమారు రూ.3 కోట్ల 60 లక్షల జీహెచ్ఎంసీ నిధులు మౌలాలికి మంజూరు చేయించారని చెప్పారు. దానిలో భాగంగా మౌలాలిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.



నారెడ్డి కేశవరెడ్డికి పలువురు నివాళ్లు..



నవతెలంగాణ-మేడ్చల్

బీజేపీ నాయకుడు నారెడ్డి కేశవరెడ్డి ప్రథమ వర్థంతి సందర్భంగా ఆయనకు బీజేపీ, వివిధ పార్టీల నేతలు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం అత్వెల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన వర్థంతి సభలో పలువురు నేతలు పాల్గొని ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రంరెడ్డి,అర్బన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రెడ్డి,నేతలు నందారెడ్డి, జగన్ గౌడ్, లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, సాయినాథ్ రెడ్డి, కేశవరెడ్డి కుమారుడు వంశీదీప్ రెడ్డి, వివిధ పార్టీల నేతలు మల్లేష్ గౌడ్, కొండల్ రెడ్డి, రవిందర్ రెడ్డి, వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహా కిచెన్స్ హెూటల్‌ను ప్రారంభించిన బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని బీరప్పలో ఏర్పాటు చేసిన ఆహా కిచెన్స్ హెూటల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యజమానులు చైతన్య, మురళిని అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాల గురించి వేచి చూడకుండా స్వయం ఉపాధి ఏర్పరచుకున్నందుకు అభినందించారు. నాణ్యమైన తిను పదార్థాలను సరసమైన ధరలో ప్రజలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ , ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రాజకుమార్, శ్రీనివాస్ యాదవ్, పిట్టల నరేష్, మాస శేఖర్, ఈరేలి రవీందర్ రెడ్డి, రామాంజనేయులు, రమేష్ గౌడ్, కిషోర్ నిరంజన్ ,సుఖ కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, ఆటో బాలు, మార్గ శీను గణేష్, భాను ,సంతోష్, ఫారూఖ్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్, తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

పైప్ లైన్ సమస్యలు పరిష్కరించాలి

- కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పలి

సివరేజి పైప్ లైన్ సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్‌లో ఉన్న పైప్ లైన్ సమస్యల గురించి, హైద్రాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఎస్ అండ్ ఎస్ బి జనరల్ మేనేజర్ ప్రభాకర్‌ను, స్థానిక కార్పొరేటర్ కలసివినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ డివిజన్లో, సివరేజ్ లైన్స్, ఈనాడు కాలనీ, విశాల్ టవర్స్‌లో నుంచి కూకట్‌పల్లి స్మశాన వాటిక, మెడికల్ సొసైటీ వరకు.. వివేకానంద నగర్ కాలనీలో, రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, కుమ్మరి బస్తీ, వివి నగర్ కాలనీ అపార్ట్‌మెంట్‌లలో, తరచుగా మురుగునీరు, రోడ్డు మీద పొంగి ప్రవహిస్తుందన్నారు. కావున వీలైనంత తొందరలో పైప్ లైన్స్ మార్చి వేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని వినతి పత్రంలో కోరారు.



ఏండ్లు గడుస్తున్నా పరిష్కారం కానీ సమస్యలు



- ప్రజావాణి దరఖాస్తు దారులతో అధికారుల దురుసుతనం
- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం ప్రజావాణిలో సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒకటి - రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్న వికలాంగుల, వృద్ధాప్య, వితంతు పెన్షన్ల గురించి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డితో మాట్లాడితే దురుసుగా గత రెండు సంవత్సరాల నుంచి ఏ పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. పెన్షన్ల సమస్య ఏదైనా ఉంటే కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లాలన్నారు. గతంలో రోడ్ల కబ్జాల మీద ఇచ్చినటువంటి దరఖాస్తుల గురించి మాట్లాడితే ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తు తీసుకొని వచ్చి మాట్లాడండి అని సమాధానం చెబుతూ.. ఇక ఇక్కడి నుండి వెళ్లాలని సిబ్బందితో వీళ్ళని బయటికి పంపించండి అని చెప్పడం జరిగిందన్నారు. గతంలో పనిచేసిన అధికారులు ఏదైనా సమస్య మీద వెళితే ఖచ్చితంగా సమాధానం చెప్పి.. సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేసే వాళ్లన్నారు. కానీ ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు గట్టిగా మాట్లాడితే పోలీసు వాళ్ళను పిలుస్తాం, కేసులు పెడతామని చెప్పేసి బెదిరిస్తున్నారన్నారు. సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజలు సమస్యల మీద వెళితే సమాధానం చెప్పేది కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. షాపూర్ నగర్ ప్రాంతంలో ఇంటి టాక్స్‌ల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. 60 గజాలు స్థలం ఒకే స్లాబ్ ఉన్న వాళ్లకు వేలల్లో టాక్స్ నోటీసులు వస్తున్నాయని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం టాక్స్‌లు చెల్లిస్తున్న ఏరియర్స్ పేరుతోటి నోటీసులు పంపిస్తు కట్టాలని అంటున్నారన్నారు. దీని మీద విచారణ చేసి న్యాయం చేయాలని తెలిపారు. ప్రజావాణిలో ఇచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో సర్కిల్ పరిధిలో ఉన్న ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వసుల అంజయ్య, రావుల స్వాతి, కృష్ణ, యాదవ రెడ్డి, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెక్కులు అందజేశారు. 27 మందికి నిధులు మంజూరు కాగా.. సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మొత్తం 27 మందికి రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఐదు వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అంజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఉన్నారు.

ప్రజలకు సర్వే పేరిట అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు..

ప్రజలకు సర్వే పేరిట, ప్రజలకు దక్కాల్సిన పథకాల్లో అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ.. మాట్లాడిన రేవంత్ రెడ్డి, వీడియోను సర్వేకు వచ్చిన అధికారులకు చూపెడుతూ.. ఇప్పుడు ఏమోహంతో రేవంత్ రెడ్డి సర్వే చేపడుతున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే కార్యాలయానికి సోమవారం కులగణన సర్వే చేయటానికి అధికారులు వచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇతర పథకాల్లో కోతలు విధిస్తే సహించేది లేదన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన గోప్యత హక్కులకు విరుద్ధంగా ఆస్తులు, అంతస్తులు, వాహనాలు తదితర, స్థిర, చరాస్తుల వివరాలు ఎలా సేకరిస్తారని అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. గడువులోపు సర్వే పూర్తీ చేయాలనే ఆతృతలో, తప్పులు దొర్లే ప్రమాదం ఉందని అలా జరగకుండా.. పేద, బడుగు, బలహీనవర్గాలతో పాటు మైనారిటీలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సర్వే ద్వారా.. ప్రజలకు సరైన న్యాయం దక్కేలా వివరాలు నమోదు చేయాలన్నారు. మొదట ప్రజాప్రతినిధుల వివరాలు సేకరించే కంటే, ప్రజల వివరాలు సేకరించాలని సూచించారు.



శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

కార్తీక మాసపు రెండవ సోమవారం పురస్కరించుకుని.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు కూకట్‌పల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఈ కార్తీక మాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్య ఫలితం ఉంటుందని అన్నారు. ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



విద్యార్థులు భావితరాల మేధావులుగా ఎదగాలి



- మండల విద్యాధికారి జెమిని

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు విద్యతో పాటు ఎంచుకున్న రంగాలలో ప్రతిభ కనబరిస్తే భావితరాల మేధావులుగా ఎదుగుతారని కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని సూచించారు. ఈ మేరకు సోమవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో.. గాజులరామారం డివిజన్ పరిధి, ప్రకాశం పంతులు నగర్‌లోని ఎ.ఎం.ఎస్.పాఠశాలలో కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని పదిహేను పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు అనంతరం బహుమతులను ప్రధానం చేశారు. వ్యాస రచన అంశంపై "ఆధునిక సమాజంలో సామాజిక మాధ్యమాల పాత్ర" అనే పోటీలో ప్రథమ బహుమతి యు.సాత్విక (నాగార్జున హై స్కూల్), రెండో బహుమతి స్వాతి (శ్రీ సాయి స్కూల్), మూడో బహుమతి మశ్రఫా (ఎ.ఎం.ఎస్.స్కూల్)విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

చిత్రలేఖనం..."వ్యర్థల నిర్వహణ"అంశంపై..

మొదటి: జె.శ్రీనాథ్(శ్రీ సాయి స్కూల్) ద్వితీయ: ఏం.నిహారిక (సాధన స్కూల్), తృతీయ:నిషాద్ జబిన్(ఎ. ఏం.ఎస్ స్కూల్) బహుమతి పొందారు.

వక్తృత్వం: 'యువతలో డ్రగ్స్ ప్రభావం'అంశంపై..

మొదటి:శీలా(నాగార్జున హైస్కూల్), ద్వితీయ: ప్రియా సోని (సాధన ప్రతిభ స్కూల్), తృతీయ: సుమయ్య ఫాతిమా(ఎ.ఎం.ఎస్ స్కూల్).కైవసం చేసుకొని అదరహో అనిపించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జెమిని మాట్లాడుతూ విద్యార్థులు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే ప్రపంచం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతారని ఆకాంక్షించారు. ఇటువంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని భవిష్యత్తులో ఈ ప్రయోగాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాప కులు తుటే విజయ్ కుమార్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, ఎ.ఎం.ఎస్ స్కూల్ కరెస్పాండంట్ సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ సాజిత్, అక్బర్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్తీకమాసంలో దీపావళి పండగ అనంతరం జరుపుకునే సదర్ ఉత్సవాలు జగద్గిరిగుట్టలో ఎంతో సందడిగా సాగాయి. అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ బీజేపీఅసెంబ్లీ కన్వీనర్ జీకే.శేఖర్ యాదవ్ అధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశం, తదితరులు హాజరయ్యారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మల్లారెడ్డి ఆస్పత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

- మేడ్చల్ జోన్ డీసీపీకి ఫిర్యాదు చేసిన టీయూడబ్ల్యూజే నేతలు
- మల్లారెడ్డి వార్తలు బైకాట్ చేద్దాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జర్నలిస్టులపై దాడులకు తెగబడిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజేయూ) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు. గత శనివారం మల్లారెడ్డి ఆస్పత్రిలో మృతుల బంధువులు చేపట్టిన.. ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ఆస్పత్రి వర్గాలు బౌన్సర్లతో దాడులు చేయించారు. ఈ మేరకు సోమవారం పెట్ బషీరాబాద్‌లోని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డిని కలిసి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ.. వైద్యులు ఉండాల్సిన ఆస్పత్రిలో బౌన్సర్లకు ఏం పని అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రి ఆవరణలో బౌన్సర్లను నియమించి.. రోగులను, బంధువులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి తన పలుకుబడిన ఉపయోగించి విద్య, వైద్య రంగంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిం చారు. మీడియా జోలికొస్తే మల్లారెడ్డిని వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరించారు. తాను ఏం చేసినా చెల్లుతుందని భావిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి ఆందోళన చేపడతామన్నారు. మల్లారెడ్డికి సంబంధించిన రాజకీయ, విద్య, ఆస్పత్రిలకు సంబంధించిన వార్తలను బైకట్ చేయాలని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. సమగ్ర విచారణ జరిపించి.. యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య అధికారులను ఆస్పత్రిలో బౌన్సర్ల విషయమై వివరణ తీసుకొని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివాజీ, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, నాయకులు రాజేందర్, రాజు, బాధిత జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి కేసులో ఆస్పత్రి యాజమాన్యం పై కేసు నమోదు చెయ్యాలి : సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్..



మల్లారెడ్డి ఆసుపత్రిలో శనివారం మీడియా జర్నలిస్టులపై మల్లారెడ్డి ఆసుపత్రి సిబ్బంది, బౌన్సర్లు దాడి చెయ్యడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే కేవలం అరెస్టులు సరిపోవని.. కావున అరెస్టు చేసి జైలుకు పంపాలని సోమవారం మీడియా మిత్రులతో పాటు పేట్ బషీరాబాద్ డీసీపీని కలిసి సీపీఐ అభిప్రా యాన్ని తెలియజేశారు. ఆస్పత్రిలు, కళాశాలలు, పాఠశాలు రక్షణ పేరిట రోగులు, తల్లితండ్రులు భయపడేలా వాటి ఆవరణలో బౌన్సర్లను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఏదైనా జరిగితే స్థానిక పోలీసు వారికి చెప్పాల్సింది పోయి వారే చట్టాన్ని చేతిలోకి తీసుకొని భౌతిక దాడులకు దిగుతున్నారని తెలిపారు. కాబట్టి ఇలాంటి వారిని, వారి యాజమా న్యాలను కూడా అరెస్టు చేసి జైలుకు పంపిస్తే తప్ప నేరస్తులు బయపడేలా లేరని, పేర్కొన్నారు. రెండు, మూడు రోజులు పోలీస్ స్టేషన్‌లో ఉండటం వల్ల ఎలాంటి భయం ఉండట్లేదని కావున వెంటనే అరెస్టు చెయ్యాలని అన్నారు.

అలాగే స్వయంగా డాక్టర్లే వారి నిర్లక్ష్యం వల్ల మహిళా మరణించిందని ఒప్పుకున్నప్పుడు ఇంకా ఆ యాజమాన్యం, ఆస్పత్రిపై చర్యలు తీసుకోకపోవడం మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యం దారుణమన్నారు. వెంటనే ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల పక్షపాతీ కాంగ్రెస్

- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలోని అన్నివర్గాల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని,ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసించే ప్రభుత్వం కట్టబెట్టారని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. సమగ్ర కుల సర్వే కార్యక్రమంలో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్యుమరేటర్లతో కలిసి కరపత్రాలను అందజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల సర్వే తెలంగాణ ప్రజల భవిష్యత్తుకు పునాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన వలన తెలంగాణ ప్రజల భవిష్యత్తు మారుతుందని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు.. తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కులగణన నిర్వహిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తూ.. ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా కులగణకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు బి.సంజీవరావు అంగన్వాడి టీచర్ ఉమా, ఆర్ పి. సత్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పర్యటన..



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్‌లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పండావ సతీష్ గౌడ్ పరిశీలించారు. డివిజన్ పరిధిలోని మిగిలిన అభివృద్ధి పనుల సమస్యల పరిష్కారం కొరకు.. సోమవారం సర్కిల్ అధికారి డీఈ శంకర్, ఏఈ రాధాకృష్ణ, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ మేరకు.. గతంలో రూ. 25 లక్షల వ్యయంతో మంజూరు చేసిన కమ్యూనిటీ హాల్ కొరకు పనులు త్వరగా ప్రారంభిచేలా చర్యలు తీసుకోవాలని డీఈ.శంకర్‌ను ఆదేశించారు. పర్యటన అనంతరం బస్తీ ప్రతినిధులు దీనదయాల్ నగర్ అధ్యక్షులు కాసుల మహేందర్, సీనియర్ నాయకులు సతీష్‌తో జోనల్ కమిషనర్‌ను కలిశారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ మంగళవారం బస్తీకి వచ్చి సమస్యని పరిశీలించి.. సాధ్యమైనంత తొందరగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు కాసుల మహేందర్ జనరల్ సెక్రెటరీ హరిప్రసాద్, సాయిలు యాదవ్, నాగరాజ్ బసవరాజ్, బాగయ్య పాల్గొన్నారు.

కుల గణనకు ప్రజలందరూ సహకరించాలి



- పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కులగణనకు ప్రజలందరూ సహకరించాలని పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో.. వివేకానంద నగర్‌లోని సప్తగిరి కాలనీలో పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ ఇంటి వద్ద, కూకట్‌పల్లి డీసీ.కృష్ణయ్య ,జీహెచ్ఎంసీ అధికారులు కలిసి ఆరెకపూడి గాంధీ వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలి సారిగా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సమగ్ర కుల గణన చేపట్టడం జరిగిందన్నారు. ఇది చాలా గొప్ప విషయం అని, సమగ్ర కుల గణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ సమగ్ర కులగణన ద్వారా బడుగు బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతుల కులాల జాబితాను సిద్ధం చేసి.. అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో భాగంగా, ప్రతీ కుటుంబం నుంచి సమగ్ర కుటుంబ సమాచారాన్ని సేకరించి, ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. కాబట్టి, ప్రజలందరూ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబర్‌లతో పాటు స్థిరాస్తి, భూమి, వాహనాల వివరాలు.. తీసుకున్న రుణాలు మొదలగు అన్ని వివరాలు సేకరించి ప్రభుత్వానికి ఇస్తారు. కాబట్టి భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు లబ్ది పొందే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. అధికారులు ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహిం చాలన్నారు. ఎక్కడ ఏ పొరపాటు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రజలు కూడా కులగణన కోసం వచ్చిన అధికారులకు పూర్తిగా సహకరించాలన్నారు. నిజాలు మాత్రమే చెప్పాలని అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొని పూర్తి వివరాలు అందించాలని ఎమ్మెల్యే తెలియచేసారు.

ప్రజలందరూ సిబ్బందికి సహకరించాలి..

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిల ఆదేశాల మేరకు.. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న, కులగణన సమగ్ర కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందవనంలో, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. మొదటగా కార్పొరేటర్ వివరాలు నమోదు చేస్తూ.. దరఖాస్తు నింపడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, కులగణన సర్వేలో భాగంగా, ప్రతీ కుటుంబం నుండి సమగ్ర కుటుంబ సమాచారాన్ని సేకరించి, ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది. కాబట్టి, ప్రజలందరూ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబర్‌లతో పాటు స్థిరాస్తి, భూమి, వాహనాల వివరాలు, తీసుకున్న రుణాలు మొదలగు అన్ని వివరాలు సేకరించి, ప్రభుత్వానికి ఇస్తారు కాబట్టి, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు లబ్ది పొందే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, ఫారూఖ్, ఖలీమ్, శివ, ఎన్యుమరేటర్‌లు పాల్గొన్నారు.



ఈ కారు రేసింగ్‌తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి..?



- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలోని గాంధీ భవన్‌లో ఫార్ములా ఈ కారు రేస్‌లకు సంబంధించి నిధుల విడుదలలో ఏ తప్పు జరగలేదని.. తప్పు జరిగితే జైలుకేవెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్‌లు ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో తనను జైల్లో పెట్టి.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందాలనుకుంటే అందుకు సిద్ధమని కేటీఆర్ అన్నారు. అరెస్టు అవుతానని కేటీఆర్ ముందుగానే మానసికంగా సిద్ధమవుతున్నారని.. తప్పు చేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని సత్యం శ్రీరంగం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ నాయకుడైన శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్‌ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్ అసలు ఈ రేసింగ్‌తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. కార్ల రేసింగ్‌పై అనేక విమర్శలు వచ్చాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కడుపుకాల్చి వాతపెట్టినట్లు చేసినా బీఆర్ఎస్‌కు సిగ్గు రాలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో సామాన్యులు మంత్రులను కలిసే పరిస్థితి ఉండేది కాదని.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మంత్రులతో సహా స్వయంగా ముఖ్య మంత్రితో కూడా ప్రజలకు కలిసే అవకాశం ఉందని అన్నారు. పదకొండు నెలలు అధికారంలో లేకపోతే కేటీఆర్, హరీష్ రావ్‌లు తట్టుకోలేక నిస్సహాయ స్థితిలో మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్‌కు ఇన్ని లక్షల కోట్ల సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలంగాణ ప్రజలకి తెలుసని పేర్కొన్నారు.

టీపీసీసీ నాయకుడు చనాగని దయాకర్ బర్త్ డే వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

టీపీసీసీ అధికార ప్రతినిధి చనాగని దయాకర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎన్ఎస్‌యూఐ మేడ.శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేత అనునిత్యం విద్యా నిరుద్యోగ ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమకారుడని గడచిన 10 ఏళ్లలో నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమ గొంతుకై పోరాటం చేసిన వ్యక్తి దయాకర్ అని అన్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి చనాగని దయాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, ప్రవీణ్, సతీష్, శేఖర్, చంద్రశేఖర్, రోహన్, మల్లేష్, శ్రీకాంత్, అనిల్, పండు తదితరులు పాల్గొన్నారు.

కూలి పోయిన ప్రహరీ గోడ





నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంకు సంబంధించిన ఉద్యోగుల క్వార్టర్స్ తార్నాక ప్రధాన చౌరస్తాలో ఉంది. వాటి సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ తార్నాక నుంచి లాలాపేట్ వైపుగా వెళ్తుంది. ఆ ప్రహరీ తార్నాక బస్టాండ్ సమీపంలో కొంత వరకు కూలి పోయింది. ఓయూ అధికారులు, బిల్డింగ్ డివిజన్ డివిజన్ వారు స్పందించి వెంటనే కూలి పోయిన ప్రహరీని తిరిగి పునర్ నిర్మాణం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి

- ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు అలివేలి రాజు



నవతెలంగాణ-ఓయూ

చదువుల తల్లి, ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్శిటీలో సీట్ పొందిన విద్యార్థులకు హాస్టల్, మేస్ సదుపాయాలు కల్పించాడంలో అధికారులు నిర్లక్షం వహిస్తున్నారని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు అలివేలి రాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండంత ఆశలు పెట్టుకొని మంచి ర్యాంకులు సాధించి ఉస్మానియా యూనివర్శిటీలో విద్యాభ్యాసం చేయాలని వస్తున్న విద్యార్థులకు హాస్టల్, మేస్ వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ అకాడమిక్ పిజి అడ్మిషన్ ప్రక్రియల్లో ఉస్మానియా యూనివర్శిటీలో మొదటి, రెండవ, మూడవ విడత కౌన్సెలింగ్లో యూనివర్శిటీలో సీట్ సంపాదించిన విద్యార్థులకు కనీస వసతులు కల్పించక పోవడం చాలా బాధాకరం. రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ పేర్లతో విభజించి యూనివర్శిటీలో నూతన విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఆవేదనకు గురవుతున్నారు. యూనివర్శిటీలో సీట్ పొందిన మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులకు యూఎమ్ఎస్ పోర్టల్ ద్వారా హాస్టల్, మేస్ సదుపాయాలు ఉస్మానియా అధికారులు కల్పిస్తున్నారు. ఇప్పుడు రూమ్స్ లేవు, వసతులు లేవని పోర్టల్ మూసి వేసి విద్యార్థులకు ఆన్లైన్‌లో డిపాజిట్ కట్టకుండా హాస్టల్ అడ్మిషన్ ప్రక్రియను మూసి వేశారు. ఇప్పటికైనా ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు విద్యార్థులకు హాస్టల్, మెస్ సదుపాయాలు కల్పించి విద్యార్థులకు అభ్యున్నతికి దోహదపడాలని కోరారు.

ముదిరాజులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి



- తెలంగాణ ముదిరాజ్ మహాసభ విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారా హిల్స్

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు నవంబర్ 21న నిర్వహించనున్నట్లు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం తెలిపారు. మహాసభ సభ్యులతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ సామాజిక వర్గానికి మేలు జరగాలన్న ఉద్దేశంతో, ముదిరాజుల సంక్షేమాన్ని కోరుతూ ఆనాడు బండా ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించి 10 సంవత్సరాల సమయం గడుస్తున్నందున దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన అభయహస్తం, కామారెడ్డి డిక్లరేషన్లలో ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఏలోకి మార్చుతామన్న మాటను నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణనలో తమ ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సంపూర్ణ సహకారం అందించి స్పష్టంగా ముదిరాజులం అని సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా ముదిరాజ్ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య యువత అధ్యక్షులు పండుగ బాలు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుద్వార్‌లో సిక్కుల ప్రార్థనలు



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్‌లోని గురుద్వార్‌లో సిక్కులు ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. 15వ తేదీ గురునానక్ దేవ్ జి మహారాజ్ 555 జయంతిని పురస్కరించుకొని గురుద్వార్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నమని తెలిపారు. ర్యాలీగా గురుద్వార్ నుంచి క్లాక్ టవర్ ప్యాట్నీ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సిక్కులు చేసిన విన్యాసాలు అబురపరచే విధంగా ఉన్నాయి. గురుద్వార్ సభ్యులు సికింద్రాబాద్ ప్రబంధక్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బల్దేవ్ సింగ్ బగ్గా, జగన్మోహన్ సింగ్, ప్రధాన కార్యదర్శులు సత్విందర్ సింగ్ బగ్గా, జోగిందర్ సింగ్ ముజ్రల్లు ర్యాలీలో పాల్గొన్నారు.

దక్షిణాది రాష్ట్రాలంటే ఎందుకు అంత చిన్న చూపు

- మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే.నాగేశ్వరరావు
- ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికే రూ.31 వేల కోట్లు నిధులు
- ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కేవలం రూ.24 వేలకోట్లు
- దక్షిణాది రాష్ట్రాలపై ఎందుకు సవతి తల్లి ప్రేమ



నవతెలంగాణ-బంజారా హిల్స్

దక్షిణాది రాష్ట్రాలంటే కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపో.. దక్షిణాది రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో డాక్టర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన డిజాక్ ఆవిర్భావ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వక్తలతో కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం భాష, సంస్కృతి సాంప్రదాయాల పట్ల ప్రేమ చూపుతూనే దక్షిణాది రాష్ట్రాల ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. దీనికి నిదర్శనం ఒక్క ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికే 31 వేల కోట్లు నిధులు సమకూర్చిన కేంద్ర ప్రభుత్వం ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కేవలం 24 వేల కోట్లు కేటాయించడం చిన్నచూపు కాదా అని ప్రశ్నించారు. హిందీ భాషపై మమకారం ఉంటే తప్పులేదు? కానీ, దక్షిణాది రాష్ట్రాలలో నివసిస్తున్న ఉత్తరాది రాష్ట్రాల వారు తమ భాష తమ వేషం తమ సంస్కృతి సాంప్రదాయాలను ఎందుకు పాటించడం లేదో ఇక్కడి ప్రజలకు చెప్పగలరా అన్నారు. ఇక్కడే ఉంటూ ఇక్కడే వ్యాపారాలు వాణిజ్య కార్యకలాపాలు చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించుకొని తమ రాష్ట్రాల అభివృద్ధి పైనే చిత్తశుద్ధి చూపిస్తున్నారు. కానీ.. దక్షిణాది రాష్ట్రాలపై ఎందుకు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ భషల్లో రాజ్యాంగ బద్దమైన ప్రతిభాష ముఖ్యమే భద్రాచలం గిరిజన హరిజనుల భాష కూడా ముఖ్యమే, ఆదిలాబాద్ జిల్లా ఆదివాసుల భాష కూడా అంతే ప్రాముఖ్యత చూపాల్సిన కేంద్ర ప్రభుత్వం ఈ వివక్షులు ఆకాంక్షల పేరట దక్షిణాది రాష్ట్రాలకు మొండి చేయి చూపి వారిని అభివృద్ధిలో ముందుకు సాగనివ్వడం లేదనే అభిప్రాయాన్ని జేఏసీలోని వక్తలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీ జాక్ ఫౌండర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, హైదరాబాద్ ఇంచార్జ్ సంపత్, ఉపాధ్యక్షులు పవన్ కుమార్, సతీష్ విశారదన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో రాష్ట్రీయ ఏకతా పర్వ్

- హాజరైన మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేంద్ర
- అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

సర్దార్ వల్లభాయ్ జయంతి ఉత్సవాలలో భాగంగా కేంద్రీయ విద్యాలయ్ తిరుమలగిరి రాష్ట్రీయ ఏక్తా పర్వ్ నిర్వహించారు. మూడు రోజుల పాటు ఉండే ఈ కార్యక్రమాల్ని కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి జి.కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేంద్ర సోమవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పాతికేళ్లలో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దటంలో యువత, విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే దిశగా యువశక్తి పని చేయాలని అన్నారు. ఏక్‌భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకంచేసే విధంగా కృషి జరుగుతోందని చెప్పారు. కేంద్రీయ విద్యాలయం ఒక పాఠశాల బోధనకి మాత్రమే పరిమితం కాకుండా, అన్ని కోణాల్లోనూ విద్యార్థుల మనోవికాసానికి దోహదం చేస్తోందని తెలిపారు. భారత సంస్కృతి ప్రపంచం యావత్తుకూ స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రీయ ఏకతాపర్వ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయటానికి ఓహదం చేస్తుందన్నారు. దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా 2047 నాటికి మార్చడంలో యువత, నేటి విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థుల పూర్తి స్థాయి సమార్థ్యాన్ని వెలికి తీయటంలో, ఆత్మనిర్భర భారత స్వప్నాన్ని సాకారం చేయటంలో నూతన విద్యా విధానం దోహదం చేస్తుందన్నారు. ఈటల రాజేంద్ర మాట్లాడుతూ.. 75 ఏళ్ళ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలు, సుగుణాలతో సుసంపన్నం చేయటానికి ఈ మాదిరి ఉత్సవాలు దోహదపడతాయని తెలిపారు. అంతకు ముందు, కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్రీయ విద్యాలయాల సంఘటన్ ఒక ఉన్నతమైన బ్రాండ్ గా ఎదిగిందని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం ప్రకారం ప్రతి ఒక్కరూ పలు భాషలను నేర్చుకునే అవకాశం కల్పిస్తుందనీ, మాతృభాషలో విద్యాభ్యాసానికి అవకాశం కల్పించిందనీ గుర్తుచేశారు. తెలుగు, తమిళ, కన్నడ మలయాళం లాంటి పలు భాషలకు క్లాసికల్ భాష హోదా ఉందనీ, పలు భాషలు, సంస్కృతులకు ఒకే వేదిక కల్పించేందుకే రాష్ట్రీయ ఏకతా పర్వ్‌ను ఏటా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలోని వివిధ సంస్థానాలను ఏకంచేసిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ వేడుకలు వివిధ ప్రాంతాలలోని విద్యార్థులను సాంస్కృతికంగా ఏకంచేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, పలువురు ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా 25 కేంద్రీయ విద్యాలయ ప్రాతీయ విభాగాల నుంచి వెయ్యి మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ ఉత్సవాలలో పాల్గొంటున్నారు. ఉత్సవాలలో భాగంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కింద జంట రాష్ట్రాల సంస్కృతి, కళలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఏర్పాటు చేశారు.

శాటిలైట్ ద్వారా గ్రామీణ విద్యార్థులకు విద్య



- మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఇంటర్‌నెట్‌తో సంబంధం లేకుండా శాటిలైట్ ద్వారా గ్రామీణ, రిమోట్ ఏరియాల్లో ఉండే విద్యార్థులకు పాఠాలు నేర్పించే టెక్నాలజీ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మాజీ ఐపీఎస్, జై భారత్ పార్టీ అధ్యక్షుడు వీవీ.లక్ష్మీ నారాయణ అన్నారు. సోమవారం లక్డీకాపూల్‌లో గ్రామీణ విద్యాజ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఐలెర్న్ ఇంజిన్స్, మెటా లెర్న్ ఇన్‌స్పైర్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన శాటిలైట్ డిజిటల్ ఎడ్యుకేషన్ స్టూడియోను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఇంటర్‌నెట్ అనేది పరిపాటిగా మారిందని కానీ ఇప్పటికీ ఇంటర్‌నెట్ లేని గ్రామాలు, రిమోట్ ఏరియాలు చాలా ఉన్నాయని ఆ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల కోసం శాటిలైట్ టీవీ టెక్నాలజీ ద్వారా పాఠాలు నేర్పించేందుకు ఈ సంస్థలు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ప్రపంచంలో విద్యను మించిన ఆయుధం లేదని క్వాలిటీ విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో వీరు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. మరిన్ని రాష్ట్రాల్లో ఈ టెక్నాలజీని సంస్థలు ముందుకు తీసుకురావాలని కోరారు. గ్రామీణ విద్యాజ్యోతి ఫౌండర్ డాక్టర్ సోమ శేఖర్ మాట్లాడుతూ.. తాము ముందుగా ఈ శాటిలైట్ డిజిటల్ ఎడ్యుకేషన్‌ను ట్రెస్మా సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే బడ్జెట్ స్కూళ్ళలోకి తీసుకొస్తున్నామని అంచెలంచెలుగా దీన్ని మరింత విస్తరిస్తామని అన్నారు. ఈ రకమైన విద్యావిధానానికి ఇంటర్‌నెట్‌తో అవసరం లేదని శాటిలైట్ ద్వారా టీవీల్లోనే విద్యార్థులు పాఠాలు నేర్చుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, లెర్న్ ఇన్‌స్పైర్ చైర్మన్ కళ్యాణ్ శెట్టి, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అధ్యక్షుడు డాక్టర్ కులభూషణ్ శర్మ, ఆలిండియా ప్రయివెట్ స్కూల్స్ అసోసియేషన్ డైరెక్టర్ షిజు అగస్టిన్, శేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఘనంగా సదర్ సమ్మేళనం

- అలరించిన దున్నపోతుల విన్యాసాలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ 107 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటిసారిగా సదరు పండుగను విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పండుగను ఘనంగా నిర్వహించి యాదవుల చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను, దున్నపోతులపై ఆటను ప్రదర్శించి వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులకు యాదవుల యొక్క గొప్పతనాన్ని, పాడిపశువులను పూజించే గొప్ప సంస్కృతిని విద్యార్థులకు తెలియపరిచారు. రానున్న రోజుల్లో సదరును అధికారికంగా ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ నియోజకవం, తెలంగాణ యూత్ ఐకాన్ నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఓయూతో తనకున్న అనుబంధన్ని తెలిపారు. యాదవుల యొక్క అభివృద్ధి ఏ విధంగా సాధ్యమే విద్యార్థులకు వివరించారు. ద్వారకపూడి యాదవ్ రచించిన హరేకృష్ణ యాదవులు అనే పుస్తకాన్ని విడుదల చేశారు. అనంతరం అంజన్ కుమార్ వారసుడు అరవింద్ కుమార్ యాదవ్ గోపూజ నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకరుడు తుమ్ నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి సభలు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించాలని దానికి యువత విద్యార్థుల ముందు రావాలన్నారు. టీజీవిపి స్టేట్ ప్రెసిడెంట్ నక్క శ్రీశైలం యాదవ్, టీఆర్ఎస్వీ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొల్లు నాగరాజ్ యాదవ్, యాదవ సంఘం స్టేట్ ఉపాధ్యక్షుడు రేముడల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇదే విధంగా సదరు వేడుకలు నిర్వహించుకుందామన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ సదర్ సమితి నేతలు, శ్రవణ్ యాదవ్, వికాస్ యాదవ్, లెనిన్ యాదవ్, మహేష్ యాదవ్, గణేష్ యాదవ్ ఓయూ విద్యార్థులు పాల్గొన్నారు



సమతా నగర్ కాలనీలో క్రీడా పోటీలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని పాత బోయినపల్లి సమతా నగర్‌లో బాల బాలికలకు సమతా నగర్ కాలనీ అసోసియేషన్ వారు క్రీడా పోటీలు నిర్వహించారు. బాలబాలికలకు లెమన్ అండ్ స్పూన్ రేస్, నెమ్మదిగా సైక్లింగ్ ఉపన్యాసము వ్యాసరచన, టగ్ ఆఫ్ వార్ బాల్ ఇన్ ద బాస్కెట్ వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బాల బాలికలు ఆసక్తితో పాల్గొని వారి క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కాలనీ మహిళా విభాగం సదాలక్ష్మి, ప్రమీల, ఝాన్సీ, స్రవంతి, మీనాక్షి, కిరణ్మయి, సుధా తదితర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు లోహిదాస్, కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు రాంచందర్‌రావు, సహాయ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, సహాయ కోశాధికారి పిటీవీ రామకృష్ణ, యువజన విభాగం పర్యవేక్షణలో నిర్వహించారు. కాలనీవాసులు పాల్గొని వారి పిల్లల ప్రదర్శిస్తున్న క్రీడ నైపుణ్యం చూసి ఆనందిచారు. బాలల దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి బన్సీలాల్ పేట డివిజన్ లోని బండ మైసమ్మ నగర్ డీక్లాస్ లో 71 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులు పరిశీలించారు. నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయ్యే వరకు బస్తీ ప్రజలు అధికారులకు సహకరించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు అధికంగా నివసించే బండ మైసమ్మ నగర్ ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చాలనే ఉద్దేశంతోనే డ్రైయినేజీ, వాటర్ లైన్‌లు ఏర్పాటు చేయగా, రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. అంతేకాకుండా స్థానిక ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్‌ను కూడా నిర్మించినట్లు తెలిపారు.

మల్టీ పర్పస్ హాల్ నిర్వహణపై అసంతృప్తి

నగరంలోనే మొట్ట మొదటగా నిర్మించిన బన్సీలాల్ పేట డివిజన్ లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్వహణ తీరు పట ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఫంక్షన్ హాల్‌ను సందర్శించిన ఆయన దృష్టికి స్థానికులు పలు ఫిర్యాదులు తీసుకొచ్చారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన ఫంక్షన్ హాల్‌ను తీసుకున్న వారు అనేక అవస్థలు పడాల్సి వస్తుందని చెప్పారు. లైట్లు సక్రమంగా వెలగకపోవడం, టాయిలెట్స్‌ల నుంచి దుర్వాసన రావడం పట్ల ఆయన అధికారులను ప్రశ్నించారు. వెంటనే అన్ని సమస్యలు పరిష్కరించాలని, ఫంక్షన్ హాల్‌ను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శుభకార్యల నిర్వహణ కోసం ప్రయివేట్ ఫంక్షన్ హాల్స్‌లకు లక్షలాది రూపాయలు ఖర్చు చేయలేక పేదలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మొట్ట మొదటి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో బోయగూడలో నిర్మించినట్లు వివరించారు. పేదలకు అందుబాటులో ఉండే విధంగా నామమాత్రపు ధరకే ఫంక్షన్ హాల్‌ను కేటాయిస్తు వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ఫంక్షన్ హాల్‌కు కావాల్సిన సామాగ్రి అంతా తానే ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. ఫంక్షన్ హాల్ నిర్వహణ, పర్యవేక్షణ సరిగా లేని కారణంగా తాను అందజేసిన సామాగ్రిలో కొంత సామాగ్రి కనిపించడం లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వ వైఖరి, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం లక్ష్యం నెరవేరకుండా పోతుందని అసహనం వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా...

అనంతరం ఆయన బన్సీలాల్ పేట డివిజన్ బోయగూడలో గల గాంధీ ఆసుపత్రికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని సందర్శించారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థుల సంఖ్య, సమస్యలపై అధ్దికారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 400 మంది నర్సింగ్ విద్యార్థులు ఉన్న కాలేజీలో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయి ప్రతిపాదనలను రూపొందించి అందజేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నిధులను మంజూరు చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, డీసీ సమ్మయ్య, ఇఇ సుదర్శన్, టౌన్ ప్లానింగ్ ఎసీపీ సుష్మిత, ఎలెక్ట్రికల్ ఎడీఈ దుర్గా ప్రసాద్, వాటర్ వర్క్స్ డీజీఎమ్ ఆనిష్, శానిటేషన్ డీఈ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, ఫహీం తదితరులు ఉన్నారు.

కులగణనలో వీరశైవ లింగాయత్ లింగబలిజ అని నమోదు చేయించుకోండి



- తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్

నవతెలంగాణ-బంజారా హిల్స్

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 40 లక్షల జనాభా కలిగిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సామాజిక వర్గం కుల నమోదులో చేసిన అనేక పొరపాట్ల వల్ల జనాభా ఎక్కువగా ఉన్నా పూర్తి శాతం నమోదు కాకపోవడంతో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ అధ్యక్షులు బెడకన హనుమంతు విచారం వ్యక్తం చేశారు. వైస్ చైర్మెన్ మాడపు వీర మల్లేష్, ముఖ్య కార్యదర్శి మల్కాపురం శివకుమార్, ఉపాధ్యక్షులు గౌరీ శంకర్, రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆలూరేష్ ఈశ్వర ప్రసాద్, కోట గుండప్ప, పాసారం శ్రీనివాస్, రాజకుమార్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇప్పటికైనా కళ్ళు తెరచి కచ్చితంగా తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు కోడ్ 115 అని సూచిస్తూ వీరశైవ లింగాయత్ లింగ బలిజ అని నమోదు చేయించుకోవాల్సిందిగా తెలంగాణ రాష్ట్రంలో గల అందరూ వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ తొలగింపు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గాజుల రామారంలోని మోడల్ మార్కెట్ బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ జి.ప్రణీత్‌ను తొలగిం చారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించారనీ, ఈ విషయమై పలుమార్లు హెచ్చరించినా మార్పు రాకపో వడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి సోమవారం బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతి లేకుండా డాక్టర్ ప్రణీత్ విధులకు గైర్హాజరైనట్టు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యం కారణంగా రోగులకు, ముఖ్యంగా రెగ్యులర్ చెక్-అప్స్, టీ-డయాగ్నస్టిక్స్ కోసం వచ్చే రోగులకు తీవ్ర అసౌకర్యం కలిగిందని తెలిపారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి, నిరంతర వైద్య సేవల అందుబాటు ను నిర్ధారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. డాక్టర్ జి.ప్రణీత్‌ను మెడికల్ ఆఫీసర్ పోస్టు నుంచి తక్షణమే తొలగిస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. జిల్లా వైద్య సేవల్లో పనిచేసే డాక్టర్లు, సిబ్బంది అందరూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని డాక్టర్ రఘునాథ్ స్వామి ఆదేశించారు. ప్రజలకు సేవలందించడంలో ఏదైనా లోపం ఉంటే, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

కాంట్రాక్టు కార్మికుల కుటుంబీకులను విధుల్లోకి తీసుకోవాలి



- ఎంప్లాయిస్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వెంకటేష్

నవతెలంగాణ-ధూల్‌పేట్

జీహెచ్ఎంసీ కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తూ వివిధ కారణాల చేత చనిపోయిన, వయస్సు మీరిన వారి కుటుంబీకులను విధుల్లోకి తీసుకోవాలని జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు పూర్తయిన అనారోగ్య కారణాలతో చనిపోయిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శానిటేషన్ రఘు ప్రసాద్‌ను కలిసి మెమోడరం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు అంజన్న, ఎం.శ్రవణ్ కుమార్, ఎం.మీనా తదితరులతో కలిసి మాట్లా డుతూ.. హైదరాబాదులో గత కొన్ని ఏండ్లుగా చాలామంది మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు అనారోగ్యాల పాలు అయ్యారన్నారు. దీంతో పనిలోకి రాని పరిస్థితి ఉన్నందున వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారిపోతుందన్నా రు. సర్కిల్ -7, సర్కిల్-8, సర్కిల్-9 తదితర సర్కిల్‌లలో అనేక ఏండ్ల నుండి పారిశుద్ధ్య సేవలు రెయిన్‌బోల శ్రమిస్తున్న కార్మికులలో 60 ఏండ్లు పూర్తయిన, చనిపోయిన కార్మిక కుటుంబాలకు విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ధరలు పెరుగుతున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకి జీతాలు మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, సూపర్‌వైజర్లకు కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో కార్మికులతో పెద్ద ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కిషన్, జి.యాదమ్మ, రాజ్‌కు మార్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఘనంగా అపర్ణా నియోమాల్ షాపింగ్ ఫెస్టివల్'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అపర్ణా కన్‌స్ట్రక్షన్ అండ్ ఎస్టేట్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం అపర్ణా నియోమాల్ షాపింగ్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నెల రోజుల బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల రోజుల పాటు సాగిన ఈ లక్కీడ్రా ముగింపు కార్యక్రమం లో 16 మంది విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. రూ.4,999 లేదా అంతకంటే ఎక్కువ కొనుగోళ్లు చేసిన వారు బహుమతుల్లో టీవీఎస్అపాచీ ఆర్ఆర్ 310 మోటార్ సైకిల్ ఉన్నాయి. ఆటో మొబైల్ భాగస్వామి అభినవ్ టీవీఎస్ ఎలక్ట్రానిక్ భాగస్వామి, క్రోమా నుంచి ప్రీమియం ఎలక్ట్రానిక్స్ అనుబంధంతో వాషింగ్ మెషీన్, రిఫ్రిజిరేటర్, లెడ్ టీవీ, వాటర్ ప్యూరిఫైయర్, ఎయిర్డైయర్ ఇతర ఉపకరణాల వంటివి విలాసవంతమైన గడియారాలు బహు మతిగా ఇచ్చే భాగస్వామి కమల్ వాచ్ గొప్ప బహుమతి టీవీఎస్అపాచీ ఆర్ఆర్ 310 అందించబడింది. విజేతలను అపర్ణా నియో సెంటర్ హెడ్ సునీల్‌ద్వివేది సత్కరించారు.ఈ కార్యక్రమంలో నియోమాల్ ఇన్‌చార్జి సునీల్, ఉద్యోగులు, వినియోగదారులు పాల్గొన్నారు.

సురేష్‌కు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సహ ఉద్యోగి సురేష్‌కు మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ స్టాఫ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. మత్స్య శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సురేష్ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో సురేష్ చిత్ర పటానికి నివాళ్లర్పించారు. కలెక్టరేట్ ఏఓ రామ్మోహన్ మాట్లాడుతూ సురేష్ చాలా మంచి వ్యక్తి అనీ, వృత్తి పట్ల మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. అందరూ తమ తమ వ్యక్తిగత ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఉద్యోగంలో ఒత్తిడి ఉన్నా, ఎవరికీ వారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల న్నారు. ఎప్పటి కప్పుడు హెల్త్ చెకప్ చేపించుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం ఎల్.సుగుణా భాయ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రెండు రోజుల సెమినార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అనంత లా కాలేజీ, విశ్వభారతి కాలేజీ అఫ్ లా కలిసి యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లా, ఓయూ అనుసంధానంతో "న్యూ క్రిమినల్ లాస్ ఏన్ ఎరా ఆఫ్ ట్రాన్స్‌ఫామిషన్ ఆఫ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం" అనే అశంపై జరిగిన రెండు రోజుల సెమినార్ సోమవారంతో ముగిసింది. ఈ సదస్సులో ఈ.ఎఫ్ఐఆర్, అడ్మిస్సబిలిటీ అఫ్ ఎవిడెన్స్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వివిధ అంశాలపై విస్తారంగా చర్చించారు. ప్రముఖ విద్యా వేత్తలు ప్లినరీ సెషనల్‌లో జరిగిన చర్చ న్యాయ విద్యార్థులను ఆలోజింపజేసేలా ఉన్నది. ఇందులో భాగంగా "న్యూ క్రిమినల్ లాస్" వాసిన వ్యాసాల సంకలనంతో కూడిన పుస్తకాన్ని జస్టిస్ నగేష్ భీమాపక తెలంగాణ హైకోర్టు జడ్జి, ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి, చైర్మెన్ టీఎస్‌సీహెచ్‌ఈ, ప్రొఫెసర్ నల్సార్ యునివర్సిటీ, ఫార్మర్ డీన్, మహీంద్రా యూనివర్సిటీ, ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి డీన్ ఓయూ, కరస్పాండెంట్ రవి అనంత, డాక్టర్ ఎం.వి.చంద్ర మతి, డాక్టర్ ఎస్.రామ్ ప్రసాద్, చైర్మెన్ బోర్డు ఆఫ్ స్టడీస్‌తో కలిసి ఆవిష్కరించారు. రెండో రోజు జరిగిన వాలిడిక్టరీ సభలో డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, ఫార్మర్ జాయింట్ సెక్రెటరీ, యూజీసీ న్యూ క్రిమినల్ లా లోని వివిధ సెక్షన్ల గురించి వివరించారు. సెమినార్‌లో జరిగిన సెషన్స్‌పై పూర్తి నివేదికను డాక్టర్ ఎం.వి.చంద్రమతి (కన్వీనర్ అఫ్ సెమినార్, ప్రిన్సిపాల్ అనంత లా కాలేజీ) వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధికా యాదవ్, ప్రిన్సి పాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా, డాక్టర్ ఎస్.రామప్రసాద్, చైర్మెన్ బోర్డు అఫ్ స్టడీస్, అడ్వేకేట్, కె.బాలక్రిష్ణ, కరస్పాండెంట, రవి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II nd ADDL JUNIOR CIVIL JUDGE, CUM XIII ADDL JUDICLA MAGISTRATE OF FIRST CLASS R.R.DIST
At: Rajendranagar
O.S.No.595 OF 2024

Between
Sri.V.Raju & others ...Plaintiffs
And
The Tahsildar Rajendranagar, R.R.District & another ...Defendants
TO
All Concerned
(Defendant No-2)

Please take Notice that the Plaintiffs filed the above Original suit to Declare the Plaintiffs as Plaintiffs as legal hairs of Late Vollep Shankramma, W/o, V.Veeraiah, living behinds plaintiffs herein as a legal heirs the above case stands posted to 12-12-2024.in case anybody has any right or interest to objections or claims they may appear before the Hon ble court on 12-12-2024, at 10-30 AM, either in person or through Counsel with all documentary evidence in support of their claim or objection falling which the matter will be decided by the Hon ble court in accordance with Law.

(BY ORDER OF THE COURT)
S.VENKATREDDY
Advocate
#H.No 7-1-95, Gaganpahad
Rajendra Nagar RR Dist.
PH NO: 9391047712

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: KUKATPALLY
O.S.No.114 of 2024

BETWEEN:
Mrs.Mussaloji Sudharani and others ...Plaintiff/s
AND
The Tahsildar,Kukatpally Mandal, Medchal- Malkajgiri District, state of Telangan PIN-500037 and others
All concerned ....defendants
to
All concerned .....(Defednants)

Please take notice that the above O.S. is filed for declaring the Plaintiffs are the owners of suit schedule property being the legal heirs and successors of their late Husband and Father i.e.late Mussaloji Srinivas Chary and the same is posted on 28.11.2024 at 10:30 A.M for your appearance. You may appear either in person or through an advocate before the said court and said date, failing which the matter will be decided exparte.

//BY COURT ORDER//
GOTURI VENKATESHAM, UMA MAHESHWAR RAO, RAM PRASAD,Advoctes
Office at:12-10-1009/1,BHARATH NAGAR,HYDERABAD-18
#9849783154.

IN THE COURT OF I ADDL. DISTRICT JUDGE SANGAREDDY
M.V. O.P. No. 17 OF 2019

Between
Cheruvukindi Hameed & another ...Claimants
And
Thummala Ramakrishna & Others .....Respondents
To,
Smt. Thummala Jyothi w/o Ramakrishna, aged about 50 years, occu: Not known, R/o H.No. 5-5-35/315/6/4, Saibaba Nagar, Kukatpally, Hyderabad.
(owner of Vehicle No. A.P. 28 CE, 4726)
.... Respondent No. 3

Whereas the above named Claimants have made applications to this Court for grant of compensation under Motor Vehicles Act on account of death of their Son in a motor vehicle accident.

Take notice that you wanted to appear in this Court in Person or by a pleader duly instructed on 19-11-2024 at 10-30 A.M.. to show cause against the said application, failing which the said application will be heard and determined ex-parte.

Given under my hand and the seal of the Court.

// Judge //
M. GOVERDHAN RAO
MD. Sadath Ali
V. Vijay Kumar
M. Jagadish Chandra
ADVOCATES
SANGAREDDY.
Ph. 9849085159

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB.No.379 Of 2024

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd.,Garmilla Branch. ....Disputant
And
ARRABELLY RAMA DEVI & Others ....Opponents
To,
OP-3 KUSAMA MALLIKARJUN S/o. RAJALINGAM, Age: 48yrs. Occ: Police constable at Intelligence Dept. Warangal, R/o. H.No: 2-4- 1298, Ashok colony, Hanamkonda, Dist: Warangal.
OP-4 AMBALA UDAYKIRAN, S/o. JOSEPH, Age: 55yrs, Occ: Inspector of Police, CID Dept. Hyd. RO-Sangareddy,R/o. Plot No: 916, Pragathinagar, Kukatpally, Hyderabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-12-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// BY ORDER OF THIS COURT //
Legal Offier for the Disputant, Garmilla.

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DIST. JUDGE, ATRANGAREDDY DIST. AT LB NAGAR
O.S.NO. 232 OF 2024

Between :
B. Satyanarayana & others. ... Plaintiffs
AND
B. Laxmi & others. ... Defendants.
To
Smt. A.G. Bhagya W/o. G. Shankar, Aged 53 years, Occ: Home Maker,R/o. H.No. 12-5-87/1, SP Nagar, Musapet, Hyderabad.

NOTICE

Whereas the Plaintiffs filed the above case against you & others. The case is posted on 20-11-2024for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
P. RAVI,
Advocate,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE - CUM - III ADDL. METROPOLITAN MAGISTRATE, AT: KUSHAIGUDA
O.S. No. 1044 OF 2024

Between:
1) **Kamal Chawda,** W/o. Late Morarji Chawda, A/a. 79 yrs, Occ: Household, R/o. C-8, Asha Officers Colony, Ramakrishna Puram, Neredmet, Malkajgiri, Medchal-Malkajgiri District.
2) **Kavita Rajiv Tank,** W/o. Rajiv Tank, D/o. Late Morarji Chawda, A/a. 55 yrs, Occ: Household, R/o. #B307, Neeladri Mahal, Nandi Durga Road, Benson Town, Bangalore North, Bangalore, Karnataka State.
3) **Sheetal Parmar,** W/o. Pankaj Navin Parmar, D/o. Late Morarji Chawda, A/a.52 years, Occ: Household, R/o. H.No. 6-73, Magadha Village, Rajendranagar Mandal, Kokapet, BCIT, Ranga Reddy District. **...Plaintiffs**
A N D
1) **The Tahsildar,** Malkajgiri Mandal, Medchal- Malkajgiri District.
2) **All Concerned** **...Defendants**
To,
All Concerned (D2)

Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of **Late M.H.CHAWDA,** who died intestate on **06.03.2004** Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on **25.11.2024** at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **Y.V. RAMANA MURTHY,**
Advocates,
Opp: Sub Registrar Office, Vajpayee Nagar, Neredmet X Road, Secunderabad.
Mob: 9849727030

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: KUSHIAGUDA
A.S.NO.178 OF 2022

BETWEEN:
1.ARSHIA AKRAM (died perL.Rs)
2.MOHD.ZUBAIR AKRAM, S/o Ch.Sami Reddy, Aged about 49yrs, Occ: Advocate
3.MD.UMAIR AKRAM, S/o Mohd. Zubair Akram, Aged about 24 yrs, Occ: Student
4.MD.AMAIR SOHAIL, S/o Mohd. Zubair Akram, Aged about 22 yrs, Occ: Student
5.SADYA ZUBAIR, D/o.Mohd. Zubair Akram, Aged about 19 yrs, Occ: Student All are R/o H.No.2-3 -759/1/4, ZT Nagar, Golnaka, Amberpet, Hyderabad.
...PETITIONERS/ APPELLANTS
AND
8.CHERUKU BALAMMA, W/o Late Balaiah, Aged about 92 yrs, Occ: Nil, R/o Pocharam Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
...RESPONDENT NO.8

NOTICE

Please take Notice, that the above case is filed by the petitioners against respondents for the suit schedule property, vide A.S.No 178 of 2022 and the same stands posted on 24.12.2024 at 10:30 am for appearance of Respondent No.8 either by you personally or through your counsel on the above said date before Hon'ble I Addl District judge, Medchal-Malkajgiri District, At Kushaiguda and otherwise the case will be decided as per law. Hence this Notice.

SUIT SCHEDULE A-PROPERTY

All that the Open Plot bearing No.1494/A, admeasuring 150 sq. yds in Sy.Nos.739 to 749, Situated at Korremula village, Ghatkesar Mandal, the then Ranga Reddy District and now Medchal-Malkajgiri, **NORTH** : Plot No.1493 **SOUTH:** Plot No.1494, **EAST:** 25 Feet Wide Road, **WEST**: Plot No.1481

[By Order of the Court]
MOHAMMED ZUBAIR AKRAM
Advocate,

IN THE COURT OF HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DIST :: AT : KUSHAIGUDA
O.S.NO.341 OF 2024

BETWEEN:
S.Suryaveni and Others ...Plaintiffs
and
The Mandal Tahsildhar, Malkajgiri Mandal and another ....Defendants
To
All Concerned

The General public hereby informed that S.Suryaveni, W/o. Late S.satyanarayana and others have filed suit for Declaration of Legal Heirs to declare the plaintiffs as legal heirs of Late Satyana rayana Sekharamantri was died on 08-12-2023 leaving intestate the Plaintiffs. The case is posted for any claims are objections on 22.11.2024 from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble II Addl. Senior Civil Judge :: M.M. Dist at Kushaiguda on 22.11.2024 at 10:30am failing which the matter will be decided on the material available.

(By order of the Court)
Sd/-
YATA BHASKAR
PENCHALA SURENDER RAO
Advocates
H.No.1-7-92, South Kamalanagar, Post: ECIL, Hyderabad -500062
Cell No.9849613691/7997444488

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XII th ADDL JFCM AT RAJENDERNAGAR
OS. NO. 158 OF 2016

BETWEEN
Bogdadi Begum and others ....Plaintiffs
AND
B.Satti Reddy S/o Mallaiah@ Malla reddy and others ...defendants
TO,
1.B.Satti Reddy S/o Mallaiah@ Malla reddy aged about 75 years, Occ: Household, R/o H.no. 9-63, Bharath Nagar, Boduppal Village, Uppal mandal, RR Dist. (D1)
2.Mohd. Shafeeq -Ul-Hasan S/o Late Mohd Hashim Khaleel, Aged about 55 years, R/0. H.NO.10-3-3/9, Mehdipatnam, Hyderabad. (D3)

Take notice that the above suit is filed against you and others and whereas this notice is hereby published for your appearance and you are required to appear before the Hon'ble court on 20/11/2024 at 10.30 AM personally or through counsel. In default of your appearance on the above day, the said suit will be heard and decided in your absence.

By the order of the Hon'ble court
MD.KHAJA MOHIN KHAN
ADVOCATE
H.NO.8-72. (POST) KANDI, MANDAL KANDI. DIST. SANGAREDDY. TELANGANA.
CELL.7396698844

Form No.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES (Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- VI AAMM, MEDCHAL-MALKAJGIRI AT: L.B.NAGAR.
O.S. No. 1763 Of 2022
(O.S. No. 351 Of 2021)

Between :-
Union Bank Of Indi (e-Andhra Bank), A body corporate constituted under the provisions of Banking Companies (Acquisition and Transfer of undertakings) Act V of 1980 having its Head office at Mumbai, with a Branch office H.no. 1-91 1, Plot 49-54, Veera Reddy Nagar, Boduppal-500039. ...PLANTIFF
AND
M/s SRI BALAJI TRADERS, Prop : B.Srikanth Yadava, Major, s/o Narsinga Rao, # 6-8-7, Raju Colony, Masjid Lane, Balanagar, Hyderabad-500042. ...DEFENDANT

Whereas the **PLAINTIFF** has instituted a suit against you for recovery of suit amount

You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material cuestions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **09-12-2024** at 10-30 O'clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.

Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

Given under my hand and seal of this court this 08th day of November 2024 **Judge**

Notice:1 should you appeared your witness will not attend on their own accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call upon the witness to produce on applying to the court and on depositing the necessary expenses.
2.If you admit the claim you should pay the money into court together with cost of the suit to avoid execution of the decree, which may against your person and property or both.

Srinivasa Rao Chakrala,
Advocate

IN THE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE, RR DIST. AT: LB NAGAR
OS NO.275 OF 2024

BETWEEN:
Ramidi Toofan Reddy ....Plaintiff
And
S.Ramu ....Defendant
To.
S.Ramu, S/o.Vishwanadham, Aged 50 years, Occ.Business R/o.Plot no.177, Vijayapuri colony Phase -I, Vanastalipuram, Hayathnagar, RR Dist. & Medical & Health colony, Near Shivasainagar, Vanastalipuram, Hayathnagar, R.R.Dist.70.

Please take notice that the above Plaintiff filed the above suit for Recovery of Money of Rs.1,71, 517/- against Defendant and suit is posted to 29-11-2024 for your appearance in above the Hon'ble Court on.29-11-2024 at. 10:30 AM either in person or through an Advocate, failing which the matter will be decided Exparte.

(BY THE ORDER OF THE COURT)
S.VENKATA CHARY
ADVOCATE
#.16-230, RN REDDY NAGAR, MEERPET, BALAPUR, RR DIST.
Cell: 9849275227.
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT: LB NAGAR
O.S.No.495 OF 2022

BETWEEN:
J.Nagalah (died per Lr) ...Plaintiffs
AND
Smt.K.Yadamma & others ...Defendants

NOTICE

To
Ch.Anjaneyalu S/o venkata-ramana, Aged about 68yrs, Occ: Retired Employee, R/o H.No. 12/2 R.T.Ground Floor, Near Banjara Super Market, Panjagutta, Hyd.
(Defendant No.16)

Whereas the above named Plaintiffs have filed the above suit against you and other Defendants in OS.No.495/2022 for Partition and Separate Possession in respect of Suit Schedule A to C Properties i.e. Schedule-A: All that agriculture land bearing Sy.No.82/E admeasuring Acre 6.00gts Situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District. Schedule-B: All the agriculture land bearing Sy No.85/EE admeasuring Acre5.37gts situated at Yathbarpally(V) Moinabad (M), Ranga Reddy District Schedule-C: All the agriculture land bearing Sy. No.94/E admeasuring Acre 6.17 gts situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District,.

Take notice that the above suit OS.No.495 of 2022 is posted on 20-11-2024 at 10.30 A.M for your appearance and Written Statement if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available.

//BY ORDER OF THE COURT//
SAMPURNA ANAND
RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

---

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎట్: సూర్యాపేట సమక్షములో
O.S.NO.9/2022

బిట్వీన్:
మండల్‌రెడ్డి కుశలవరెడ్డి ....వాది
మరియు
మండల్‌రెడ్డి నాగార్జున్‌రెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు
వీరికి,
1) మండల్ రెడ్డి నాగార్జున్ రెడ్డి : తండ్రి కొండల్ రెడ్డి (లేట్) వయస్సు : 55 సవంత్సరాలు, నివాసం : ఇంటి.నెం. 11-12-349, రోడ్ నెం.5, ఆర్.కె.పురం, సరూర్ నగర్ హైదరాబాద్- పిన్ : 500035. (డి.నెం. 1)
2) నాగిరెడ్డి ఇందిర : భర్త శ్రీనివాస్ రెడ్డి (లేట్), @ తండ్రి కొండల్ రెడ్డి (లేట్) వయస్సు 65 సవంత్సరాలు, నివాసం : ఫ్లాట్ రోడ్ నెం.504, వైష్ణవి, ఎస్ఆర్ఆర్‌వీ, ఎజెన్సీ, ఆర్.కె.పురం, హైదరాబాద్- పిన్ : 500035. (డి.నెం. 2)
3) ఉప్పల సునంద : భర్త నర్సింహ్మారెడ్డి (లేట్), @ తండ్రి కృష్ణా రెడ్డి (లేట్) వయస్సు : 50 సవంత్సరాలు, నివాసం : ఇల్లా నెం. 189, ఇందుర్య, హరిత, బండ్లగుడ, నాగుల్, హైదరాబాద్- పిన్ : 500068. (డి.నెం. 5)
4) నల్లబొలు కమల : భర్త రమణ రెడ్డి (లేట్), @ తండ్రి మండల్ రెడ్డి నారాయణ, @ నారాయణ రెడ్డి, వయస్సు: 75 సవంత్సరాలు, నివాసం : ఇంటి నెం.11-20-39/జి/బి, ఉషోదయ అపార్ట్ మెంట్, పాత ఆర్ఆర్ కోర్టు కంప్లెక్స్, సరూర్‌నగర్ హైదరాబాద్-పిన్ :500035. (డి.నెం. 7)

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన ఓ.ఎస్. 9/2022లో మీరు హాజరుకై తేది:29-11-2024 నాడు ఉదయం గం॥ 10-30 ని॥లకు పైన తెలిపిన గౌరవ శ్రీ మహారాజ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేట వారి సమక్షంలో వాయిదా కలదు. కావునా మీరు వ్యక్తి గతముగా కానీ లేక న్యాయవాది ద్వారా హాజరై మీ అభ్యంతరాలు / ఆక్షేపణలు తెలుపు కొనవచ్చును. లేనచో తదుపరి చర్యలు గౌరవ శ్రీ మహారాజ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు చట్ట ప్రకారముగా చేపట్టుదురు.

(గౌరవ శ్రీ మహారాజ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
నూకల సుదర్శన్‌రెడ్డి అడ్వకేట్
ఇం.నెం. సి/11,రోడ్ నెం.3. విద్యానగర్ కాలనీ, సూర్యాపేట-508213, నల్గొండ (జిల్లా),సెల్:9848398224.
తేది:12-11-2024
సూర్యాపేట.

కరెంట్ మీటరు పోయినది

సవితారాణి D/O.LATE యశోదదేవి, R/o.1-9-34/B రామ్‌నగర్, జమిస్తాన్‌పూర్, హైదరాబాద్ నివాసం గల మీటర్ నెం:SC.NO.F1010591 గల మీటర్ పోయినది

IN THE COURT OF THE HON'BLE VI ADDL DISTRICT AND SESSIONS JUDGE AT:: KUKATPALLY
O.S.No.21 of 2023

Between:-
VASCON ENGINEERS LTD ...Plaintiff.
AND
M/s Paradigm Corporation Pvt.Ltd ...Defendants
To,
1)M/S.PARADIGM CORPORATION PVT LTD, A Company Registered under the provisions of Companies Act, 1956, having its address at Plot No.1292, Road No.65, Jubliee Hills, Hyd-500033.
2)SHRI.THOTA NARMADA REDDY wife of not known. Age: Major, Occupation-Director of M/s. Paradigm Corporation Pvt Ltd.
3)SHRI.THOTA GURUNATH REDDY wife of not known. Age-Major, Occupation-Director of M/s. Paradigm Corporation Pvt Ltd.
4)SHRI.VASU THOTA REDDY wife of not known. Age - Major, Occupation-Director of M/s. Paradigm Corporation Pvt Ltd.
5)SHRI.KALAKOTA VENKATA REDDY wife of not known. Age - Major, Occupation-Director of M/s. Paradigm Corporation Pvt Ltd. No.1 to 5 Plot No. 1292, Road No.65, Jubliee Hills, Hyd- 500033.
6)M/s.Rajapushpa Properties Pvt Ltd, A Company registered under the provisions of Companies Act, 1956, having its address at Plot No.34, Survey No.70 and 71, Silicon Valley, Madhpur, Hyd TG, 500081 IN Rajapushpa Summit, 6th Floor, Nanakramguda Road, Financial District, Gachibowli, Opposite ICICI Bank, Hyd-500032
7)Shri.Mahender Reddy Parupati wife of not known. Age-Major, Occupation-Director of M/s. Rajapushpa Properties Pvt Ltd.
8)Shri.JayachandraParupati Reddy wife of not known. Age: Major, Occupation-Director of M/s. Rajapushpa Properties Pvt Ltd.
9)Shri. Sreenivas Reddy Parupati wife of not known. Age-Major, Occupation-Director of M/s. Rajapushpa Properties Pvt Ltd.
10)Shri.Parupati Reddy Charan Raj wife of not known. Age-Major, Occupation-Director of M/s. Rajapushpa Properties Pvt Ltd.
11)Shri.Sujith Reddy Parupatiwife of not known. Age:Major, Occupation-Director of M/s.Rajapushpa Properties Pvt Ltd. 7 to11-Plot No.34, Survey No. 70 and 71, Silicon Valley, Madhpur, Hyd
Madam/Sir,

Please take notice that, the plaintiff above have filed suit for Specific performance against you all and the same is posted on 27-11-2024 for your appearance. Please make yourself available before the above said court at 10-30 A.M. other wise the matter will be decided in your absence.

//By order of the court//
Ajay Kulkarni
Umesh, Sachin, Advocates
B-IV,B14 Amrutha Arcade
Kachiguda, Hyderabad-27
Cell: 9849170837

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS:: AT: SECUNDERABAD
O.S.No.18 OF 2024

BETWEEN:
Smt.P.Kamla Bai@Kamala Bai & others Rep., by their GPA Holder Sri Sanjay Katariya ...Plaintiffs
AND
P.Rajesh Jain & Another ....Defendants
ALL CONCERNED ...Defendant.No.2

NOTICE

The General Public hereby informed that, the above named Plaintiffs filed a Suit before the Hon'ble III Senior Civil Judge, City Civil Courts, Secunderabad to declare the Plaintiffs and Defendant.no.I as the legal heirs of Late Sri B.Prem Raj Jain and also to declare the Plaintiffs as owners and possessors of suit schedule property-A to C. The said case is posted to 16-12-2024 for Respondents appearance, if anybody have any objection in the above said matter, the said person/s are hereby directed to appear before the above said Hon'ble Court in person/s or through your advocate/s on 16-12-2024 at 10-30 A.M, failing which, the said Hon'ble Court will decide the said suit.

SUIT SCHEDULE PROPERTY-A

All that Part and Parcel of a House bearing no.7-2-993, admeasuring 80 Sq.yards or 66.8 Sq.Meters, consisting of Two rooms, Ground and Two Floors,situated at Subash Road, Secunderabad Telangana State and bounded by:- **NORTH :** Subash Road, **SOUTH:** House. No.7-2-45, **EAST:** House.No.7-2-994, **WEST:**House.No.7-2-992

SUIT SCHEDULE PROPERTY-B

All that Part and Parcel of a House bearing no.7-2-993/1, admeasuring 120 Sq.ft, consisting of One Shutter, situated at Subash Road, Secunderabad Telangana State and bounded by:- **NORTH :** Subash Road, **SOUTH :** House. No.7-2-45, **EAST :** House. No.7-2-994, **WEST:** House.No.7-2-992

SUIT SCHEDULE PROPERTY-C

All that Part and Parcel of a House bearing no.7-2-45, admeasuring 70 Sq.yards or 63.7 Sq.Meters, consisting of Three rooms, situated at Subash Road, Secundera bad Telangana State and bounded by:- **NORTH :** House. No.7-2-993 **SOUTH :** Lane, **EAST:** House No. 7-2-994,**WEST:**House.No.7-2-992

(BY ORDER OF THE COURT)
K.L.B. KUMAR
Advocate
Flat No.G-2. H.No. 11-5-8, Happy Homes Castle Apart..Red Hills. Nampally. Hyderabad-500004.
Ph: 9866301129
Counsel for the Plaintiffs

నోటీసు
ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.NO.419/2024
AS 108/2020

పావులూరి శేషారత్నం ....పిటిషనరు
వర్సెస్
ఇంటూరి కోటేశ్వరరావు (డైడ్) వగైరా ...రెస్పాండెంట్లు
To,
R4)ఉండవల్లి ప్రసన్నలక్ష్మి W/O.లేటు శ్యామ్ ప్రసాద్. LCH 386, సైదాబాద్ కాలనీ, హైదరాబాద్-59,

పై తెలిపిన పిటీషనరు పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన నంబరు పిటిషన్ ఆర్డర్22 రూల్ 4 CPC ప్రకారం వారసులను పొందుపరచమని పిటిషన్ దాఖలు చేయగా కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది 15.11.2024 కి వాయిదా వేసియున్నారు ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను పై తెలిపిన కోర్టు వారు ఎదుట పై తెలిపిన తేదీ15.11.2024న ఉదయం 10గంటల 30 నిమిషాలకు హాజరుపడి మనవి చేసుకొనవలెను లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ ను తీర్మానించదరు అని తెలియజేయడ మైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు//

ఇట్లు
మొలకలపల్లి అజయ్ బాబు
గుంటూరు రామమూర్తి
పిటిషనర్ల తరఫున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

IN THE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT: L.B. NAGAR
O.S.No.2475 of 2018

Between:-
Punjab & Sind Bank, Sec Bad. ...Plaintiff
Vs.
1.Mr.Nakka Rajanikanth and others ...Defendants
To
1)Mr.Nakka Rajanikanth, S/o Mr. N.Manik Rao, Aged: Major, Occ: Business, R/o:Plot No.34, SKD Nagar, B.N.Reddy Nagar, Vanasthalipuram, R.R.Dist 500070.
2)Mrs.Sindhu Reddy Mulla, W/o Mr.N.Rajinikanth, Aged: Major, Occ: Household, R/o: Plot No.34, SKD Nagar, B.N.Reddy Nagar, Vanasthalipuram, R.R.Dist 500070.
3)Mr.M.Agnivesh Reddy, S/o M.Raghava Reddy, Aged: Major, Occ: Business, R/o:H.No.11-4-12 6/1, Srinagar Colony, L.B.Nagar, R.R.District 500074.

Please, take notice that the Plaintiff herein filed the above OS, against you for recovery of money, in the said suit the Hon,ble Court pleased to order notice to you, and the said matter posted to 22.11.2024, for your appearance, as such you are required to appear on the said date either in person or through a counsel, at 10.30 A.M, failing which the matter will be decided in your absence. Please take Notice.

//By Order of the Hon'ble II ASCJ, R.R.Dist//
D.Gangadharam,
Advocate,
11-9-244,S.B.I.Colony, Kothapet, Hyderabad -35.
Counsel for the Plaintiff.

IN THE COURT OF HON'BLE XI ADDL, DISTRICT & SESSION JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.No.11 OF 2024

Between:
Smt.P.Subhadra & another ...Plaintiffs
AND
Kallem Kamalamma & others ...Defendants
To.
1.M.Vedavathi W/o.Narsimha Rao Aged:70yrs, Occ:Nil, R/o. Koheda Village, Hayath Nagar Mandal, R.R.Dist. (Defendant No.17)
2.Smt.M.Manorama W/o. M.Indrasena Reddy, Aged 57 yrs, Occ: Agriculture, R/o.H.No.16-2-7 51/A/82, Asmanghad, Hyderabad. (Defendant No.30)
3.Sri.Mangisetti Venkateeewarlu, S/o.Veeraiah, aged about 47, Occ :Business, R/o.H.No.40, Sree puram Colony, Malakpet, Hyderabad (Defendant No.31)
4.Podishetty Sowjanya, D/o. Podishetty Jagadish Kumar, Aged about 23yrs, Occ: Service, R/o. H.No.1-8-531/2, Chikkadpally, Hyd-020. (Defendant No.32)
5.M.Krishna Yadav, S/o.Yadagiri Yadav, Aged about 46yrs, Occ: Business, R/o.H.No.3-5-100/6, Narayanguda, Hyderabad. (Defendant No.33)
6.Ramidi Mohan Reddy, S/o.R. Ranga Reddy, Aged about 46 yrs, Occ:Business, R/o.H.No.1-93, Koheda Village, Hayathnagar Mandal, Ranga Reddy District. (Defendant No.39)
7.Rayilla Ramesh, S/o.R.Chinna Jangaiah, Aged about 35yrs, Occ: Business, R/o.H.No.3-97, Midgil Village and Mandal, Mahaboobnagar District. (Defendant No.40)

Whereas the Petitioners herein has instituted a suit for Partition, Separate Possession and for Perpetual Injunction against you. You are hereby summoned to appear before the Hon'ble XI Addl. District & Session Judge, Ranga Reddy District at L.B.Nagar, in person or through an Advocate duly instructed, on 21-11-2024 at 10:30 a.m., failing which the matter will be heard as per law.

//By order of the Hon'ble Court//
SHAIK FIROZ BEGUM
P.CHANDRASHEKAR
Advocates
#Flat No.101 & 102, H.No.3-1-799, Nimboliadda, Kachiguda, Hyderabad
Cell No.98486 75670

ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి చర్యలు

● జోనల్ కమిషనర్ టీ. వెంకన్న



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజావాణిలో తమకు అందిన ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసు కుంటున్నామని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. ఆయన పర్యవేక్షణలో సోమవారం చాంద్రాయణగుట్ట నర్కి పూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాలకు పం పించి వాటి పరిష్కారానికి ఎప్ప టికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ యుబీడీ డిప్యూటీ అమీనా బి, ఎ.ఎంసీ రాజారావు, ఎలక్ట్రికల్ ఈఈ రామారావు, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులను అనాథలను ఆదుకోవాలి

● స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల పై జీవనం సాగిస్తున్న అనాథలు నిరాశ్రయులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ 264 అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు వాసంతి, సాహిత్య, ప్రియ, శుభం, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ పరిధిలో అక్రమంగా ప్రకటనల బోర్డుల నిర్వహణ

బల్దియాలో ప్రకటనల బోర్డులపై నిషేధమున్నా యథేచ్ఛగా దందా

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో రోడ్డు ప్రమాదాలకు అధికశాతం రోడ్లపై, స్తంబాలు, ఇతర ప్రాంతాలల్లో ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు సైతం ప్రధాన కారణమని పలు సర్వేలు వెల్లడించాయి. నగరంలో టవర్లు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలతో ప్రమాదముందని అధికారులు సైతం అంగీకరించిన సందర్భాలున్నాయి. ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌ను హోర్డింగ్ ఫ్రీ సిటీగా చేస్తామని అటు అధికారులు, ఇటు నాయకులు హామీలిచ్చారు. ఈ క్రమంలో ఎట్టకేలకు హోర్డింగ్‌లపై నిషేధం విధించారు. అయితే అది క్షేత్రస్థాయిలో ఆశించిన తీరులో అమలు కావడం లేదు. జీహెచ్ఎంసీ పరిధిలో అనధికారికంగా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ప్రకటనల బోర్డులను పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. హోల్డింగ్‌లు, ప్రకటనలపై నిషేధమున్నప్పటికీ అక్రమార్కులు యథేచ్ఛగా తమ దందాను కొనసాగిస్తున్నారు. మాసబ్ ట్యాంక్ ఫ్లైఓవర్ నుండి తాజ్ కృష్ణ వరకు, మాదాపూర్ శిల్పారామంతో పాటు తదితర ప్రాంతాలల్లో 3/4 (త్రీ బై ఫోర్ సైజ్ ప్రకటనలు)లో కియాస్కిలను ఏర్పాటు చేశారు. ఇలా దాదాపు 100 బోర్డులను వరకు ఏర్పాటు చేసిన అక్రమార్కులు ఒక్కో బోర్డుకు వారానికి రూ. 10, 000ల చొప్పున వసూలు చేస్తున్నారని సమాచారం. అయినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వస్తున్నాయి.



రోడ్డుపై ఆ సంస్థల లాలీపాప్‌లు ఏర్పాటు..

జీహెచ్ఎంసీలో పోల్స్‌పై ఆకతి సూత్ర హైలైఫ్ ఈవెంట్స్, సినిమా పోస్టర్ల డిప్లేల ప్రకటనల బోర్డులు అక్రమంగా వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఉద్యోగులు అక్రమార్కులకు అండగా నిలవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా ఐ క్యాచ్ లాంటి సంస్థ లాలీపాప్‌లను ఏర్పాటు చేసి జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హిమాయత్ నగర్ నుండి లిబర్టీ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన లాలీపాప్లను యుద్ధ ప్రాతిపదికన తొలిగించిన అడిషనల్ కమిషనర్ (అడ్వటైజ్‌మెంగ్ విభాగం) లాలీపాప్లపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదనేది ప్రశ్నార్థకంగా మారింది. మరికొందరు సీఎస్ఆర్ నిధుల కింద రోడ్డును బాగు చేస్తున్నామని చెప్పి ఆ సంస్థలే ఆ రోడ్డుపై లాలీపాప్‌లు ఏర్పాటు చేస్తూ ఆదాయాన్ని పెంచుకుంటున్నాయి. వాళ్ళు జీహెచ్ ఎంసీకి ఇచ్చేది రూపాయి అయితే, వారు సంపాదించేది మాత్రం పది రూపాయలుగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి అబ్బాస్



నవతెలంగాణ-ధూల్‌పేట్

బీజేపీ అవలంభిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి అబ్బాస్ అన్నారు. కార్వాన్ జోన్ సీపీఐ(ఎం) 5వ మహాసభలు కార్వాన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ సీనియర్, స్థానిక జిల్లా నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ మహా సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ దేశాన్ని పరిపాలిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం వాటి అమలు మాత్రం చేయలేదన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నా, ఇలాంటి విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వారిని సమస్యల వలయంలోకి నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలు అదుపు చేసే విషయంలో బీజేపీ విఫలమైందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా బడా కార్పొరేట్, భూస్వామ్య, పెట్టుబడిదారీ సంస్థలకు ఊడిగం చేస్తూ వారి లాభాల కోసం ఆరాటపడుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇచ్చి వాటిపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం తగదన్నారు. చేసిన వాగ్దానాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటానికి సంసిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జోన్‌ల వారీగా నాయకులు, కార్యకర్తలు పార్టీకి విధి, విధానాలతో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని దిశ, నిర్దేశాలు సూచించారు.

నూతన కమిటీ..

కార్వాన్ జోన్ నూతన కమిటీ జోన్ కార్యదర్శిగా జి విఠల్, కమిటీ నాయకులుగా బి.రాములు, చుక్క నర్సింహ, శశికళ, డి యాదయ్య, ఎ నర్సమ్మ, ఎండీ బాబా, కో ఆప్షన్ తదితరులు ఎన్నికయ్యారు.

'జన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్ పండుగ'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఛత్ పండుగ వేడుకలు సోమవారం నగరంలో జన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఏడాది హైదరాబాద్ లో జన్ సేవా సంఘ్ స్ఫూర్తికి మూలమైన మాజీ డీజీ వికె.సింగ్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో మహాపర్వ ఛత్ పూజ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ట్విన్ సిటీ హైదరాబాద్‌లో 29 ఘాట్‌లలో ఇందులో లక్షలాది మంది ఛత్ భక్తులు ఛత్ మాతా ఉపవాసం ఆచరించి, అస్తమించే సూర్యుడికి అర్ఘ్యం సమర్పించారు. మరుసటి రోజు ఉదయించే సూర్యుడికి అర్ఘ్యం సమర్పించడం ద్వారా ముగించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పోలీసు శాఖతో పాటు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ప్రభుత్వం, యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.అధికారులు, ఉద్యోగులు సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు, సంఘ్ కార్యకర్తలకు జన్ సేవా సంఘ్ జనరల్ సెక్రటరీ రాజీవ్ చౌబే కృతజ్ఞతలు తెలిపారు.



సర్వేకు ప్రజలందరూ సహకరించాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే పేరుతో ఇంటింటి సర్వే నిర్వహిస్తుంది. అందులో భాగంగా సోమవారం మేర సంఘం ప్యానల్ అధ్యక్షుడు కీర్తి రాజ్ గోపాల్ ఇంటిని ఎన్యూమరేటర్లు ఆశ వర్కర్లు.. కుల గణన చేపట్టారు. ప్రతి మేర బంధువులకు కుల గణన ఫారం గురించి అందులో ఉన్న వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా కీర్తి రాజ్ గోపాల్ మాట్లాడుతూ 50కి పైగా ప్రశ్నలకు సమాధానాలు ఎన్యూమరేటర్ మన గురించి తెలుసుకుంటారు. కుటుంబ సభ్యుల సంఖ్య, చదువు, ఆదాయం, బ్యాంకు ఖాతాలు, పెళ్లి సమయంలో వయసు, పిల్లల వయసు, ఉద్యోగాలు, వృత్తి, వ్యాపారం, భూమి, కుల వృత్తి, ఇంటి మీద అప్పు, కులాంతర వివాహాలు వంటి వివరాలన్నీ ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. అందరూ ప్రభుత్వానికి సహకరించి వివరాలు తెలపాల్సిందిగా కీర్తి రాజ్ గోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయ కులు మేరు బంధువులకు తన వంతుగా అభ్యర్థించారు. తద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరూ లబ్ధి పొందవచ్చునని, మేరు జనాభా ఆధారంగా వివిధ హోదాలలో పదవులు దక్కే అవకాశం ఉంటుందన్నారు.

'రూ.4 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి'

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పెండింగ్ లో ఉన్న రూ.4 వేల కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని, విద్యార్థుల స్కాలర్ షిప్ రూ.5,500 నుండి రూ.20 వేలకు పెంచాలని, లేకపోతే ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి జిల్లా కలెక్టరేట్లు, ఎమ్మార్వో ఆఫీసులను ముట్టడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి11 నెలలు గడుస్తున్న ఇంత వరకు స్కాలర్ షిప్ ఫీజులకు ఒక్క రూపాయి బడ్జెట్ కేటాయించలేదని, కానీ కొందరి కాంట్రాక్టర్ల బిల్లులు వేల కోట్లు ఎలా పాస్ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గత 11 నెలల కాలంలో ఎంత బడ్జెట్ పన్నులు, అప్పుల రూపంలో తెచ్చారని, ఏయే పద్ధతుల కింద ఎంత బడ్జెట్ ఖర్చు పెట్టారో శ్వేత పత్రం జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు.సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేకపోతున్నారని, ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారని, విదేశీ విద్యకు పోలేకపోతున్నారని ఆరోపించారు. విద్యార్థుల విషయంలో రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని, విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని, స్కాలర్ షిప్‌లను రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణ, జిల్లపల్లి అంజి, లాల్ కృష్ణ, అనంతయ్య, నందగోపాల్, రాజేందర్, రవి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటో, ప్రయివేట్ ట్రాన్స్ పోర్టు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

● 21న నగరంలో డ్రైవర్ల మహాధర్నా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆటో, ప్రయివేట్ ట్రాన్స్ పోర్టు రవాణా డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఈ నెల 13 నుంచి 24వ తేదీ వరకు పలు ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలంగాణ ఆటో అండ్ ప్రయివేట్ ట్రాన్స్‌పోర్టు యూనియన్స్ ఐక్య కార్యాచరణ సమితి హెచ్చరించింది. ఈ మేరకు సోమవారం సమితి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డ్రైవర్ల సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీపీటీఎంఎం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, బీఎంఎస్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.పెంటయ్య గౌడ్‌లు మాట్లాడుతూ ఆటో, టాక్సీ డ్రైవర్ల ఉపాధిని దెబ్బ తీసే ఓలో, ఉబర్, రాపిడో యారి బైకుల అక్రమ వ్యాపారాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఆటో మీటర్ రేట్లు పెంచాలని కోరారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం పునరాలోచన చేయాల న్నారు. గ్రేటర్, జిల్లాలలో ఆటో, గూడ్స్ వాహనాలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, ఆత్మహత్యలు చేసు కున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాల న్నారు. ప్రయివేట్ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని, ఆర్టీఏ కార్యాలయాల్లో యూనియన్ల పేరుతో చలామణి అవుతున్న బ్రోకర్లకు అడ్డుకట్ట వేయాలని, సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుగుణంగా గ్యాస్ అవుట్ లెట్లను పెంచాలని రవాణా రంగంలో 'వన్ నేషన్ వన్ టాక్స్' విధానం అమలు చేయాలని, ప్రయివేట్ ఫైనాన్సర్ల దోపిడి నుండి రవాణా కార్మికులకు విముక్తి కోసం 'డ్రైవర్ బంధు' పథకం ప్రవేశపెట్టాలని, హైదరాబాద్ నగరంలో అన్ని విద్యా సంస్థల వద్ద స్కూల్ వ్యాన్స్‌కు పార్కింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 13, 14న రోడ్లపై బిక్షాటన, 15, నుండి 17 వరకు జిల్లాలలో సభలు, 18 నుండి 20 వరకు అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వోలకు వినతి పత్రాల అందజేత, 21న హైదరాబాద్ నగరంలో 'మహాధర్నా', రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడి స్తామని వారు హెచ్చరించారు. మహాధర్నాకు వేలాది మంది డ్రైవర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ యాదగిరి, టీఏటీయూ రవి, ఈశ్వర్, ఎన్టీఏడీయూ రవికుమార్, జేబీఎస్ శ్రీనివాస్, కిషన్, టాక్స్ శ్రీధర్ రెడ్డి, నాయకులు వజ్రలింగం, సాయిలు, శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి

● చంద్ర పుల్లారెడ్డి 40 వర్ధంతి సభలో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

చంద్ర పుల్లారెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని విప్లవ వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని పలువురు వక్తలు తెలిపారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) రామచంద్రన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలుట్ల ఉపేందర్ అధ్యక్షతన గోదావరి లోయ రైతాంగ ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్ర పుల్లారెడ్డి 4వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, సీపీఐ (ఎంఎల్) రామచంద్రన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలుట్ల ఉపేందర్, సీపీయు ఎస్ఐఆర్ ఎం ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూర నరసయ్య, హాజరై చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి విద్యను మధ్యలోనే వదిలేసి జాతీయోద్యమంలో ప్రవేశించిన గొప్ప మేధావి చంద్ర పుల్లారెడ్డి అని కొనియాడారు. దోపిడి పీడన లేని సమ సమాజం కోసం నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రాలు సిద్ధించాలని లక్ష్యంతో ఎంతోమంది విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి చరిత్ర విప్లవోద్యమానికి నాంది పలికారని వారి అడుగుజాడల్లో ప్రయాణిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)రామచంద్రన్ రాష్ట్ర నాయకులు ఏలుట్ల మల్లేష్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పి.మల్లేష్, పీడీఎస్‌యు జంట నగరాల అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనతో కురుమ కులస్తులకు ఎంతో మేలు



● రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎంఎల్‌సీ ఎగ్గే మల్లేశం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న కులగణన, కురుమ కులస్తులకు ఎంతో మేలు ఉపయోగకరంగా ఉంటుందని, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎంఎల్‌సీ ఎగ్గే మల్లేశం అన్నారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం భవనంలో రాష్ట్ర కురుమ సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎగ్గే మల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా కురుమ, కులస్తులు ఉన్నారని, ఈ కుల గణన ద్వారా కురుమల సంఖ్య ఎంత ఉందో తెలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కులగణనలో ప్రతి ఒక్క కురుమ తమ పేర్లను నమోదు చేసుకోవాలని, కురుమ నిరుద్యోగ యువతను తమ ప్రాంతాల్ని ఎంచుకొని కుల బంధువుల పేర్లను ఈ ప్రక్రియ లో నమోదు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికలు త్వరలో నిర్వహిస్తామని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. త్వరలో కోకాపేట్ లో కురుమల ఆత్మగౌరభవనం ప్రారంభానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో ఉన్న కురుమ కులస్తులు తమ పేర్లను తప్పనిసరిగా ఈ కులగణనలో రాయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, రాష్ట్ర ట్రస్ట్ బోర్డు సభ్యులు, కట్ట మల్లేశం, చీర శ్రీకాంత్, కొలుపుల నరసింహ, కొండల్‌రాజు, ఎక్కాల కన్నా, చిట్ట శైలేందర్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు టి.అరుణ్ కుమార్, క్యామ మల్లేశం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ్మగుంట బాలమణి, మిరియాల విజయ, జంట నగరాల కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కురుమ సంఘం పదాధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య, గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆర్‌వీ. మహేందర్ కుమార్ ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

మూసీ ప్రక్షాళనకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వాడొద్దు

● సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యాసంజీవనాయక్



నవతెలంగాణ-ముషీరాబాద్

మూసీ ప్రక్షాళనకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఒక్క రూపాయి వాడినా సహించేది లేదని తెలంగాణలోని కొడంగల్ మండలం రోటీ బండా తండా పై ప్రభుత్వం చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యాసంజీవనాయక్ అన్నారు. 3వేల ఎకరాల లంబాడీల భూములను లాకోని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలనే కుట్ర చేస్తున్నారని అందులో భాగంగానే గిరిజనులపై దాడులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల భూములు బలవంతంగా లాక్కోవాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. సోమవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సేవాలాల్ సేనా తెలంగాణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంజీవ నాయక్ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం లక్ష 50వేల కోట్లు ఖర్చుచేయనున్నట్లు ప్రకటించిందని అయితే మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదని కానీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఒక్కొ రూపాయి తీసినా సహించబోమని హెచ్చరించారు. సబ్ ప్లాన్ నిధులను ఖర్చుచేస్తే ప్రభుత్వంపై కేసులు పెట్టి కోర్టుకు ఈడ్చుతామన్నారు. గిరిజనులకు ఉన్న 10శాతం రిజర్వేషన్లను తొలగించాలనే కుట్ర చేస్తున్నారని దీన్ని వెంటనే తిప్పికొట్టాలన్నారు. జనాభా లెక్కల తరువాత ఎవరు ఎంత శాతం ఉన్నారో తేల్చాకనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 6 లేదా 9వ తేదీలలో వికారాబాద్‌లో అంబేద్కర్ జాతర నిర్వహించి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రమేష్ మహారాజ్, సేవాలాల్ సేనా కన్వీనర్ మాలోత్ సైదానాయక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కళ్యాణనాయక్, కిషన్ నాయక్, స్వరాజ్, హుసేన్, అజయ్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మానవీయ విలువలు, నైతిక జీవనతత్వామే శాశ్వతం..

● సుప్రసిద్ధ రచయిత పెద్దింటి అశోక్ కుమార్



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థులకు పాఠ్యాంశాల ద్వారా మానవీయ విలువలను, నైతిక జీవనతత్వాన్ని నిరంతరం బోధించాల్సిన అవసరముందని సుప్రసిద్ధ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ అన్నారు. సిటీ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో జరిగిన పాఠ్యభాగ రచయితతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మనిషికి, పశువుకు మధ్య ప్రేమ సంబంధాలు శాశ్వతంగా కొనసాగితేనే జీవవైవిధ్యం నిలుస్తుందన్నారు. మన చుట్టూ సంచరించే జీవులలో మనం నేర్చుకోవాల్సిన ఎన్నో మంచి లక్షణాలున్నాయన్నారు. పాఠ్యాంశాల అధ్యయనం ద్వారా పొందే మార్కుల కంటే, అంతర్గతంగా వాటిలో దాగిన జీవన విలువలను విద్యార్థులు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వ విద్యాలయం నిర్దేశించిన పాఠ్య ప్రణాళికలో సమకాలీన అంశాలను చేర్చి విద్యార్థులలో సాహిత్యం పట్ల ఆసక్తిని పెంచుతున్న తెలుగు శాఖను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. పాఠ్యప్రణాళిక రూపకల్పనలో అన్ని శాఖలు తాజా రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక అంశాలను చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్లేషకులుగా పాల్గొన్న నాగార్జున కళాశాల, నల్లగొండ తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్.వెల్దండి శ్రీధర్ మాట్లాడుతూ.. 'జిగిరి'నవలలోని పాత్రలను రచయిత అద్భుతంగా తీర్చిదిద్దరని, అక్కడక్కడ ఆయా పాత్రలలో రచయిత పరకాయ ప్రవేశం చేశారన్నారు. 12 భాషలలోకి అనువాదమై జాతీయ స్థాయి గుర్తింపు పొందిన నవలను సిలబస్‌లో చేర్చటమే కాక పాఠ్యభాగ రచయితతో ముఖాముఖి ఏర్పాటు చేయటం వినూత్నమని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ దత్ శుక్లా మాట్లాడుతూ.. పెద్దింటి అశోక్ కుమార్ సభల్లో వినిపించే కోడి కథ తనకి చాలా ఇష్టమని, ఆ కథ నుండి తానెంతో స్ఫూర్తి పొందానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్. కోయి కోటేశ్వరరావు, ఆచార్యులు డాక్టర్.నీరజ, అవధానం సుజాత, డాక్టర్.అనంత లక్ష్మి, డాక్టర్.కాకునూరి సూర్యనారాయణ మూర్తి, డాక్టర్.కమల సుధారాణి, డాక్టర్.రాజేంద్ర కుమార్, శ్రీకాంత్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రైలు పట్టాలు దాటుతుండగా ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాంపల్లి ప్రభుత్వ రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రభుత్వ రైల్వే స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం హఫీజ్ పెట్ -చందానగర్ వద్ద సోమవారం ఉదయం పట్టాలు దాటుతుండగా ఓ వ్యక్తి ని గుర్తుతెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అతని ఒంటిపై బ్రౌన్ కలర్ లుంగి, చెవులకు రెండు పోగులు ఉన్నట్లు తెలిపారు. శవాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించామన్నారు. మృతిని సంబంధికులు ఎవరైనా ఉంటే నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

15న 'హైపెక్స్-24' ఎగ్జిబిషన్ ప్రారంభం

● పిలాటెలిక్ అండ్ హాబీస్ సొసైటీ కార్యదర్శి సాగి శ్రీనివాసరాజు




నవతెలంగాణ-హిమాయత్ నగర్

పిలాటెలిక్ అండ్ హాబీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నవంబర్ నుండి 17 వరకు ఉ.10.30 నుండి సా.6 వరకు రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్టీసీసీఐ)లో మూడు రోజుల పాటు 'హైపెక్స్-2024' (తపాలా స్టాంపులు, నాణేలు, పేపర్ కరెన్సీ, పురాతన వస్తువులు) ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు పిలాటెలిక్ అండ్ హాబీస్ సొసైటీ కార్యదర్శి సాగి శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సొసైటీ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో దేశం మొత్తం నుంచి 60 స్టాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురేష్ కుమార్ సింఘాల్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్టీసీసీఐ), చీఫ్ పోస్ట్ మాస్టర్ హైదరాబాద్ జీపీఓ వై.ప్రసాద్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు.అదే విధంగా ముగింపు కార్యక్రమానికి ప్రముఖ కాయిన్ కలెక్టర్ డి.రాజారెడ్డి వై.ప్రసాద్ లు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ కు గుర్తుగా తాము ఒక స్మారక సావనీర్ లేబుల్‌ను తీసుకొస్తున్నట్లు తెలిపారు.పాఠశాలలు, ఇతర సంస్థలలో ప్రదర్శనలు, సెమినార్లు, వర్క్ షాప్‌లు నిర్వహించడం ద్వారా అభిరుచులను వ్యాప్తి చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో సొసైటీ ట్రెజరర్ నిధి వికాస్ లఖోటియా, జాయింట్ సెక్రెటరీ ఎస్.శ్రీకాంత్, ఎంసీ మెంబర్ బద్దం సంతోష్ రెడ్డి, మణికిరణ్, ఉపాధ్యక్షులు డి.రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సాహిత్యమూ ఓ ఉద్యమమే. స్వాతంత్రోద్యమం ముందు నుండి ఇది రుజువవుతూనే ఉంది. సమాజాన్ని చైతన్య పరచడంలో తన వంతు పాత్ర పోషిస్తుంది. అటువంటి సాహిత్యాన్ని సృష్టిస్తున్న వారిలో మహిళలు సైతం సగభాగం ఉన్నారు. ఒక విధంగా చెప్పకోవాలంటే సగం కంటే ఎక్కువే ఉన్నారు. వివిధ సామాజిక సమస్యలపై తమ కలాన్ని కదిలిస్తున్నారు. తమ అక్షరాలతో సమసమాజం కోసం తపిస్తున్నారు. అలాంటి వారే ఈ నలుగురు రచయిత్రులు. ఈరోజు వారు రచించిన గ్రంథాలకు తెలుగు యూనివర్సిటీ నుండి సాహితీ పురస్కారాలు అందుకోబోతున్న సందర్భంగా మానవి వారికి అభినందనలు తెలియజేస్తోంది.

సమసమాజాన్ని కోరుతున్న రచయిత్రులు




దళిత బతుకు వ్యధలే 'కెరటం'

డా.తాళ్ళపల్లి యాకమ్మ... మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఈమె దళిత కుటుంబంలో పుట్టారు. ఎంఏ తెలుగు, సంస్కృతం చేసి ఎం.ఫిల్, పీహెచ్డీ పట్టా అందుకున్నారు. టి.పి.టి పూర్తి చేసి ఏపీ సెట్, యూజీసీ నెట్‌లో క్వాలిఫై అయ్యి ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్‌గా జడ్పిహెచ్ఎస్ కురవి, మహబూబాబాద్ జిల్లాలో పని చేస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే రచన వ్యాసంగం తన ప్రవృత్తిగా ఎంచుకున్నారు. ఇప్పటి వరకు బోయ జంగయ్య సాహిత్యానుశీలన, మమతల మల్లెలు, జగడం ఒక పరిశీలన, కెరటం, రక్షణ, మట్టి బంధం, దు:ఖ నది అనే పుస్తకాలను ముద్రించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ వారి ఉత్తమ రచయిత్రి అవార్డు, డాక్టర్ పుట్ల హేమలత, పలుగుల భూమారెడ్డి స్మారక ఉత్తమ ఉపాధ్యాయ, నందివాడ రత్నశ్రీ, పర్సా సైదులు పురస్కారాలు అందుకున్నారు. అలాగే ఉరిమళ్ళఫౌండేషన్ జాతీయస్థాయి ఉత్తమ కవితా పురస్కారం, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, వెంకట సుబ్బు మెమోరియల్ అవార్డు వంటివి ఎన్నో అందుకున్నారు.

ప్రస్తుతం పురస్కారం అందుకోబోతున్న 'కెరటం' నవలలో వస్తువు దళిత జీవితం. మాదిగ గూడెంలోని కటిక దారిద్ర్యం, దళితుల అమాయకత్వం, మౌఢ్యం, నిరక్షరాస్యత మొదలైన విషయాలు ఇతివృత్తంగా ఆమె చిత్రించారు. ఇందులోని పాత్రలన్నీ కథాగమనంలో సహజాతి సహజంగా ఒదిగిపోయేలా రాశారు. స్వయంగా దళిత వర్గానికి చెందిన రచయిత్రిగా ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఉపాధ్యాయునిగా ఎదిగి తన కాళ్ళ మీద తను నిలబడే శక్తిని సంపాదించారు. అయినప్పటికీ తన పుట్టి పెరిగిన మూలాలను మరిచిపోలేదు. తను ఏ వర్గానికైతే చెందిందో ఆ వర్గం వారి గురించి ముఖ్యంగా మన సమాజంలో వారు ఎదుర్కొనే వివక్ష గురించి, అణచివేత గురించి హింస గురించి రాయాలన్న పట్టుదలే ఆమెతో ఈ 'కెరటం' నవల రాయించింది.

ప్రజలకు మరింత చేరువవుతుంది



చాగంటి తులసి... 1937లో విజయనగరంలో పుట్టారు. ఈమె ప్రముఖ రచయిత చాగంటి సోమయాజులు కుమార్తె. తండ్రి, ఆయన స్నేహితులు గొప్ప సృజనాత్మక రచయితలు, కవులు, మేధావులు. వారి మధ్య గొప్పవారు అన్న స్పృహ లేకుండా వారి వాత్సల్యంతో అతి సహజంగా పెరిగారామె. అంతే సహజంగా ఎదిగారు. వారి పెంపకంలో చదవడం అలవర్చుకున్నారు. సొంత నిర్ణయాలు తీసుకునే విధంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఇచ్చింది ఆ కుటుంబం. ఆ స్వేచ్ఛను ఉపయోగించుకొని మంచి కవయిత్రిగా తీర్చి దిద్దబడ్డారు. వలయం, తిరోగామి వంటి ఆలోచింపచేసిన కథలు రాసిన ఆమె 1946లో బాలపత్రికలో మొదటికథ రాశారు. 50వ దశకం నుంచే పురోగామి దృక్పథంతో కథలు రాయడం మొదలుపెట్టారు. 14 కథలతో వచ్చిన 'తులసి కథలు' కథాసంపుటి, 'యాత్ర' చిన్న నవల, 'సాహితీ తులసి' అనే వ్యాససంపుటి, 'తగవు' అనే నాటిక ఆమె తెలుగు రచనలు కాగా అనువాదాలు ఎక్కువ చేసారు.

హిందీ నుంచీ రాహుల్‌సాంకృత్యాయన్ 'ఓల్గా నుంచి గంగ వరకు', సఫ్దర్ హష్మి 'హల్లాబోల్', డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అనువదించారు. ప్రసిద్ధ తెలుగు కథలెన్నింటినో హిందీ, ఒరియాలోకి అనువదించి వివిధ పత్రికలలో ప్రచురించారు. హిందీలో 'మహాదేవీకీ కవితామే సౌందర్య భావన్' అనే విషయంపై డాక్టరేట్ తీసుకున్న ఆమె ఒడిశా ప్రభుత్వ విద్యాశాఖలో రీడర్‌గా పనిచేశారు. తర్వాత దక్షిణ కొరియా సియోల్‌లోని హాంకుక్ యూనివర్సిటీలో గెస్ట్ ప్రొఫెసర్‌గా హిందీ బోధించారు. పదవీ విరమణ తర్వాత ప్రస్తుతం విజయనగరంలో వుంటున్నారు.

మధ్యతరగతి జీవులనెంత బాగా చిత్రిస్తారో బడుగు జీవుల్నీ అంతే సహానుభూతితో చిత్రిస్తారామె. గుడిసెవాసులకి బుల్డోజర్లనుంచి ఎంత ప్రమాదం వుందో ప్రకృతినుంచీ కూడా అంత ప్రమాదం వుందని చెప్పే కథ 'స్వర్గారోహణ'.


ఈమె సాహిత్య సేవలకు గాను పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సర్వోత్తమ కథారచయిత పురస్కారం, ఢిల్లీ తెలుగు అకాడమీ ఉగాది సమ్మాన్, కొండేపూడి శ్రీనివాసరావు పురస్కారం, తాపీ ధర్మారావు పురస్కారం, అరసం సత్కారం, నాళం కృష్ణారావు స్మారక సత్కారం, మొదలైన పురస్కారాలను అందుకున్నారు. 1994లో చాసో సాహిత్య ట్రస్టును స్థాపించి ప్రతి ఏడాది ఉత్తమ సాహిత్య స్రష్టలకు చాసో స్ఫూర్తి అవార్డు ఇస్తున్నారు. ప్రస్తుతం రచయిత్రి ఉత్తమ గ్రంథం కింద తన 'రంగంటే ఇష్టం' గ్రంథానికి పురస్కారం అందుకోబోతున్న ఈమె 'పురస్కారం వల్ల ఈ పుస్తకం మరింత మందికి చేరువకాబోతుంది. ఈ పుస్తకం ముద్రించినపుడు ఎంతో మంది నాకు ఫోన్లు చేసి ఎంతో బాగుంది అని అభినందనలు తెలియ జేశారు. ఇది కేవలం నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పుస్తకమం మాత్రమే కాదు, ఎన్నో వ్యాసాలు ఇందులో ఉన్నాయి. ఇవన్నీ సమాజానికి, సాహిత్యలోకానికి ఈ రూపంలో మరింతగా చేరువకాబోతున్నందుకు సంతోషంగా ఉంది' అంటున్నారు. అలాగే కొత్తగా రాసేవారైనా, ప్రస్తుతం రాస్తున్న వారైనా, బాగా ప్రాచుర్యం పొందిన రచయితలైనా నిరంతరం అధ్యయనం చేయాలని ఆమె కోరుకుంటున్నారు.

కట్టలు తెంచుకున్న నీటి వరద



మెర్సీ మార్గరేట్... ఇంతకు ముందు 'మాటలమడుగు' అనే తన కవిత్వ సంపుటిని వెలువరించారు. ప్రస్తుతం పురస్కారం అందుకోబోతున్న 'కాలం వాలిపోతున్న వైపు' ఆమె రెండవ కవిత్వ సంపుటి. తన మొదటి పుస్తకం ఆమెకు ఎంతో గుర్తింపునూ, ప్రాచూర్యాన్ని కలిగించినప్పటికీ రెండవ పుస్తకం రూపా, సారాల విషయంలో ముందడుగునీ, విభిన్నతనీ, విస్తరణనీ కలిగి ఉందని చెప్పకోవచ్చు. మాటల మడుగులో చాలావరకు గోప్యమైన నైరూప్యత కనిపిస్తుంది. ఒక రకమైన ఇంప్రెషనిస్ట్ యాటిట్యూడ్‌తో కవి చేసిన మానసిక సంచారం చదువరుల దృష్టికి వస్తుంది. జీవితం పట్ల, సమకాలీనత పట్ల నిర్దిష్టం కాని భావ ప్రవాహగానం వినిపిస్తుంది. ఈ ధోరణి నుంచి బయటపడి సమకాలీనత పట్ల కాంక్రీట్ అప్రోచ్ దృక్పథ ధోరణితో కవిత్వాన్ని పండించడాన్ని ఈ పుస్తకంలో మనం చూస్తాం. తను జీర్ణం చేసుకోలేని సమకాలీన పాలక రాజకీయాల పట్ల, మతోన్మాద వ్యాపారం పట్ల, స్త్రీల పీడనకు నిలిపి ఉంచగలుగుతున్న పితృస్వామ్య రాజకీయాల పట్ల, కులాన్ని అన్ని రకాల పెట్టుబడిగా ముందుకు తెచ్చిన కుల భావజాలం పట్ల, మెట్రో కల్చర్ మృగ్యమవుతున్న మానవ సంబంధాల పట్ల, పర్యావరణ కాలుష్యం పట్ల ఆగ్రహంతో క్షోభతో కొన్నిసార్లు కట్టలు తెగిన నీటి వరదల, మరికొన్ని సార్లు కంట్రోల్డ్ టోన్‌తో ఈ కవి కవిత్వం చేయటం ఈ పుస్తకంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.

నడుస్తున్న ఉద్యమాల్లో భాగం.. ఈ నాటకాలు



దేవి... నాటకం ప్రక్రియలో తన 'స్వాతంత్రోద్యమ వీరుల నాటక త్రయం' గ్రంథానికి పురస్కారం అందుకోబోతున్నారు. ఈ గ్రంథం గురించి ఆమె 'నాటకం రాయడంలోనో, దర్శకత్వం వహించడంలోనో నిపుణత మాట అటుంచి ప్రాథమిక శిక్షణ అయినా లేదు నాకు. ప్రజానాట్యమండలి కోసం ఆయా సందర్భాల్లో అవసరం అయ్యింది కాబట్టి వీధినాటికలు, పాటలు, నృత్యరూపకాలు రాశాను. ఒక రకంగా అవసర రచయితను. ఈ నాటకలు... మతోన్మాదం చరిత్రను వక్రీకరిస్తున్న కాలంలో, స్వాతంత్ర్య పోరాట యోధులకు లేని మతం రంగు అద్దుతున్నపుడు, వారి చరిత్రను కళంకితం చేస్తున్నపుడు రాయల్సి వచ్చిన నాటకాలు ఇవి. గడిచిపోయిన కాలం మార్చలేనిది, వక్రీకరించకూడనిది. అయితే వ్యక్తుల ఆచరణను, ప్రజాసమూహాల ఘర్షణలను ఆయా నిర్దిష్ట కాలపు పరిస్థితుల్లో మాత్రమే చూడాలి. వ్యక్తుల పోరాట పటిమ జనాన్ని ఉత్తేజ పరుస్తుంది. ఎవరూ పరిపూర్ణులు కారు. కాని తమ బలహీనతలను అధిగమించి వ్యక్తిగత ప్రయోజనం కంటే ప్రజా ప్రయోజనాన్ని ఆశయంగా స్వీకరించే వరవడి ఉద్యమపథంలోనే దిద్దుకోగలుగుతాం. ఉద్యమం వ్యక్తులను ప్రత్యక్షంగానే కాదు పరోక్షంగా కూడా ప్రభావితం చేస్తుంది.

ఈ ఉద్యమ కారుల చరిత్రను, నాటి పరిస్థితులను వీలయినంత, సమాచారం లభించినంతమేర లోతుగా చదివిన తరువాత ఈ నాటకాల రూపకల్పన జరిగింది. వ్యక్తుల వ్యక్తిగత వీరత్వాన్ని, సుగుణాలను పొగడడం కాకుండా వారిని అలా మలచిన ఘటనలు, ప్రజలు, వ్యక్తులు, భావాలను వ్యక్తీకరించాలన్నదే అభిమతం. రచయితలు తన అవగాహనను బట్టి, తమ చైతన్య స్థాయిని బట్టి చారిత్రక ఘట్టాలను చిత్రీకరిస్తారు. నడుస్తున్న కాలాన్ని అర్థం చేసుకోవడానికి గతాన్ని వాఖ్యానిస్తారు. ఈ వాఖ్య, వక్కాణింపు రచయిత సృజనాస్వేచ్ఛ. అయినా వాస్తవ ఆధారాలు మాత్రం వక్రీకరించే హక్కు ఎంత మాత్రం ఉండదు. రచయిత సమగ్రదృష్టి సమాజాన్ని ఆలోచింపచేసే దిశగా ఒక ముందడుగుకు స్ఫూర్తిగా సామరస్యం నిర్మించే క్రమంలో సాగాలి. సృజనకారులు విద్వేషాన్ని, విధ్వంసాన్ని తృణీకరించాలి. న్యాయమైన పోరాటాల పక్షం నిలబడాలి. ఈ నాటకాలు ఈ దృష్టితో రాసినవి. ఇవి నడుస్తున్న ఉద్యమాల్లో భాగం. ప్రజలకోసం నాటకం ఆడే ఎవరైనా వీటిని నిరభ్యంతరంగా ప్రదర్శించవచ్చు' అని తన మాటలో అంటారు.

- సలీమ

వ్యవసాయ కూలీల కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో వ్యవసాయ రంగమూ యాంత్రీకరణ వైపు మళ్లుతున్నది. ఇది వ్యవసాయ కూలీలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. కొన్నేండ్లుగా ఈ రంగం మీదనే ఆధారపడిన వారు.. ఉపాధి కోసం ప్రత్యామ్నాయాలను చూసుకోవాల్సిన పరిస్థితులను ఇది కల్పిస్తుంది. వ్యవసాయం యాంత్రీకరణ చెందుతున్న కారణంగా అనేక పనుల కోసం వ్యవసాయ కూలీలకు డిమాండ్ తగ్గిపోతున్నది. దేశంలో పెరుగుతున్న జనాభా, డిమాండ్‌కు తగిన విధంగా రైతులు కూడా యంత్రాలు ఉపయోగించక తప్పని పరిస్థితి దేశంలో ఉన్నది. ధాన్యాలు, తృణధాన్యాలు, నూనెగింజల వంటి పంటల విషయంలో మాత్రం అధిక ఉత్పత్తికి కూలీల కంటే యంత్రాల ఉపయోగంతోనే సాధ్యమవుతుంది. వ్యవసాయం, పశు సంవర్ధక, ఫుడ్ ప్రాసెసింగ్‌పై 2022లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం.. భారత్‌లోని వ్యవసాయ పనుల్లో 47 శాతం వరకు యాంత్రీకరించబడ్డాయి. అధిక ఉత్పత్తితో పాటు ఖర్చులు తగ్గటం, పని త్వరగా జరుగుతుండటం వంటి కారణాలు యాంత్రీకరణను తప్పనిసరి చేస్తున్నాయి.

సన్న, చిన్న రైతుల పైనా దెబ్బ

వ్యవసాయ కూలీలనే కాకుండా చిన్న రైతులను కూడా యాంత్రీకరణ తీవ్ర ఇబ్బందులకే గురి చేస్తున్నది. భారత వ్యవసాయ రంగంలో, శ్రామిక శక్తిలో సన్న, చిన్నకారు రైతులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ఇతర వారు ఇతర పెద్ద రైతుల్లా డబ్బులను వచ్చించి యంత్రాలను ఉపయోగించి వ్యవసాయం చేసే స్థితిలో లేరు. దీంతో సన్న, చిన్నకారు రైతులు ఉత్పత్తిలో, ఆదాయాన్ని రాబట్టుకోవటంలో వెనకబడిపోతున్నారని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.

'నైపుణ్యాభివృద్ధి కోసం తగిన శిక్షణనివ్వాలి'

యాంత్రీకరణ దెబ్బతో ఉపాధిని కోల్పోతున్న వ్యవసాయ కూలీలకు ఇతర రంగాల్లో అవకాశాలు సృష్టించటంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని అంటున్నారు. ఇందుకు వారిలో ఉన్న నైపుణ్యాలను మెరుపర్చాలనీ, ఇది వారు ఉపాధిని పొందటంలో ఎంతో కీలకమని నిపుణులు చెప్తున్నారు. ఉత్పత్తి, నిర్మాణ, సేవా రంగాల్లో పెరుగుతున్న పరిశ్రమల్లో పని చేయటానికి తగిన విధమైన శిక్షణను కార్మికులకు అందించాలని సూచిస్తున్నారు. దీంతో ఆర్థికంగా తగిన వేతనాలు పొందటం, ఉద్యోగ భద్రతకు ఇవి దోహదం చేస్తాయనీ, యాంత్రీకరణతో ప్రభావితమవుతున్న వ్యసాయం రంగం నుంచి ఇతర సెక్టార్‌లోకి వెళ్లి, వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా చేస్తాయని నిపుణులు చెప్తున్నారు. గ్రామీణ కుటుంబాల శ్రేయస్సు కోసం స్థిరమైన, నమ్మకమైన ఆదాయ మార్గం చాలా ముఖ్యమని వారు అంటున్నారు. స్థిరమైన ఆదాయం ఉంటే.. ఆ కుటుంబాలు విద్య, ఆరోగ్యం వంటి అత్యవసరాలపై ఖర్చు పెట్టే స్థోమతను సంపాదిస్తారనీ, దీంతో పేదరికం కొంత వరకు తగ్గి వారి బంగారు భవిష్యత్తుకు దోహదం చేస్తుందని చెప్తున్నారు. వ్యవసాయం కాకుండా ఇతర రంగాలలో ఉపాధిని చూపటం ద్వారా గ్రామీణ కుటుంబాలు భూమి మీదనే ఆధారపడటాన్ని తగ్గించుకుంటాయి. దీంతో వ్యవసాయంలో యాంత్రీకరణ జరిగినా పెద్ద ఇబ్బందేమీ ఉండదని నిపుణులు చెప్తున్నారు.


పరిష్కారం చూపని ప్రభుత్వ పథకాలు

వ్యవసాయ కూలీల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకొచ్చినా.. అందులో చెప్పకోదగ్గవి, వారికి కొంత వరకు ఉపయోగపడేవి బీమా, పెన్షన్ స్కీంలు మాత్రమే. భారత ప్రభుత్వం అసంఘటిత కార్మికుల కోసం సామాజిక భద్రత చట్టం, 2008ని తీసుకొచ్చింది. అసంగటిత రంగంలోని కార్మికుల (వ్యవసాయ రంగంలోని కూలీలు కూడా)కు సామాజిక భద్రత ప్రయోజనాలను కల్పించటం ఈ చట్టం ముఖ్యోద్దేశం.

అసంఘటిత కార్మికుల కోసం సంక్షేమ పథకాలను రూపొందించటాన్ని ఈ చట్టం తప్పనిసరి చేస్తుంది. ఇందులో ఆమ్ ఆద్మీ బీమా యోజన, రాష్ట్రీ స్వాస్త్య బీమా యోజన వంటివి ఉన్నాయి. వీటితో పాటు అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన-జీవిత బీమా, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన- ప్రమాద బీమా, ప్రధాన మంత్రి శ్రమ్ యోగి మాన్-ధన్ యోజన (పీఎం-ఎస్‌వైఎం) వంటి కేంద్ర తీసుకొచ్చిన పథకాలు వ్యవసాయ కూలీలను కవర్ చేస్తాయి. అయితే, వీటితో పాటు ఇతర పథకాలు వ్యవసాయ కూలీకి ప్రయోజనం చేకూర్చినా.. ప్రత్యేకించి వ్యవసాయంలో యాంత్రీకరణ పరిస్థితుల వల్ల కోల్పోయిన ఉపాధికి మాత్రం పరిష్కారం చూపవని నిపుణులు చెప్తున్నారు.

వ్యవసాయ కూలీలను ఇతర పనులకు మళ్లేలా తీసుకున్న చర్యలేమిటి అన్నదాని పైనా మోడీ సర్కారు వద్ద సరైన సమాధానం లేదు. దీనిపై సమగ్ర వివరాలు కోరుతూ ఒక ఎంపీ కేంద్రాని ప్రశ్నను సంధించగా.. ప్రభుత్వం నేరుగా సమాధానం ఇవ్వకుండా పొంతన లేని సమాధానాలు చెప్పటం గమనార్హం. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ప్రధాన మంత్రి ముద్ర యోజన వంటి పథకాలు, కార్యక్రమాల గురించి తన ప్రతిస్పందనలో కేంద్రం వివరించింది. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం వద్ద సరైన సమాచారం లేదనీ, ఇది తగిన రీతిలో ప్రభావవంతమైన విధానాన్ని తయారు చేయటంపై ఎఫెక్ట్ చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. "అన్ని విధాలుగా వెనకబడి ఉన్న కూలీల కోసం గ్రామాల వద్ద ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ప్రత్యేకించి మహిళలకు ఉపాధిలో ప్రాధాన్యతనివ్వాలి. దీనితో పాటు వారికి విద్య, ఆరోగ్యం వంటి సదుపాయాలను కల్పించాలి. జీవన పరిస్థితులను మెరుగపర్చే చర్యలు తీసుకోవటం ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వ్యవసాయ కూలీలలో నిరుద్యోగం, పేదరికం సమస్యను పరిష్కరించొచ్చు" అని వారు సూచిస్తున్నారు.

ఏపీ బడ్జెట్ రూ.2.94 లక్షల కోట్లు



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,94,427.25 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు.

బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం అంచనా రూ. 2,35,916.99 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ. 32,712.84 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు రూ. 34,743.38 కోట్లు, ద్రవ్య లోటు రూ. 68,742.65 కోట్లుగా పయ్యావుల తన బడ్జెట్ ప్రసంగం ద్వారా వెల్లడించారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు.

తల్లికి వందనం.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో క ృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. ఆ తర్వాత వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభను ఎల్లుండికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అలాగే 22 వరకు శాసనసభ సమావేశాలు జరుగుతాయని స్పీకర్ వెల్లడించారు.

శాఖల వారీగా కేటాయింపులు ఇవీ..

- పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలు - రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు
- బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు
- మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు
- మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు
- ఉన్నత విద్య - రూ.2,326 కోట్లు
- ఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు
- పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు
- పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు
- గృహ నిర్మాణం - రూ.4,012 కోట్లు
- జలవనరులు - రూ.16,705 కోట్లు
- పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు
- ఇంధన రంగం - రూ.8,207 కోట్లు
- రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు
- యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు
- పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు
- పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు

అందరి అభిప్రాయాలూ పరిగణనలోకి తీసుకుంటాం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల నిర్ధారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఆ కమిషన్ చైర్మెన్ బి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సమగ్రంగా నివేదికను తయారు చేసిన తర్వాత ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని కమిషన్ చైర్మెన్ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ విచారణలో ప్రజలు నుంచి విలువైన సమాచారం లభించిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి, సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి, బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను నిర్ధారించడం కోసం అవసరమైన నివేదికను తయారు చేయడానికి స్వచ్ఛంద సంస్థల(ఎన్జీవో), కుల సంఘాలు, సంక్షేమ సంఘాలతో మంగళవారం బహిరంగ విచారణను నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. జిల్లాలు పర్యటించి అందరి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని నివేదిక తయారు చేస్తామని ప్రకటించారు.

ఎస్సీ,ఎస్టీ కేసులు పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి



ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీసు, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్ రెడ్డి, తిరుపతి, కిషోర్ కుమార్ కమిషన్ చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించి వివరించారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మెన్‌ను కోరారు. అలాగే, భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని, ఎంతమంది బాధితులకు పరిహారం అందిందన్న వివరాలను చైర్మెన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మెన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. హసన్‌పర్తి మండలం మునిపల్లిలో దళితుల భూమి సమస్యపై వారం రోజుల్లో నివేదికను అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి నెలా చివరివారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించాలని, దానికి అన్ని కులాలు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్‌కు సూచించారు. సివిల్ రైట్స్ డే.. సందర్భంగా ప్రజలకు భూ సమస్యలు, మూఢనమ్మకాలు తదితర సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందేలా సీఎం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధమైనదని, బాధితులకు కమిషన్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్స్‌లో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈనెల 18న ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఎస్సీ, ఎస్టీ కేసులపై మాట్లాడనున్నట్టు చెప్పారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ, ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలని, కేసుల తీవ్రతను బట్టి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసు శాఖకు సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన మొత్తం 21 కేసులపై తహసీల్దారుల నుంచి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజుల్లో సమగ్ర నివేదికను కమిషన్‌కు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేష్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్‌కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, జవహర్‌లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ సీజేఐలు డివై చంద్రచూడ్, ఎన్‌వి రమణ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్‌లాల్ ఖట్టర్ తదితరులు పాల్గొన్నారు. సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే ఉంటారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, తన చిన్నాన్న జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా కూర్చొన్న కోర్టు గది నుంచి తన మొదటి రోజును ప్రారంభించారు.

పలు కీలక తీర్పుల్లో భాగస్వామి

జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీలోని బరాఖంబా రోడ్‌లోని మోడ్రన్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా 1980లో ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని క్యాంపస్ లా సెంటర్ నుంచి గ్రాడ్యుయేషన్ పట్టా తీసుకున్నారు. 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరును నమోదు చేసుకున్నారు.

తీస్ హజారీ కాంప్లెక్స్‌లోని జిల్లా న్యాయస్థానంలో తొలుత ప్రాక్టీస్ చేశారు. 2004లో ఢిల్లీ ప్రభుత్వం తరపున నేషనల్ క్యాపిటల్ టెరిటరీకి స్టాండింగ్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 జనవరి18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్‌గా సేవలు అందిస్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎన్నికల బాండ్లను రద్దు చేయడం, ఈవీఎంలు విశ్వసనీయమైనవని ప్రకటించడం, 370 అధికరణ రద్దును సమర్థించడం, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం లాంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో జస్టిస్ ఖన్నా భాగస్వామిగా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తండ్రి జస్టిస్ దేవరాజ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. చిన్నాన్న జస్టిస్ హన్సరాజ్ ఖన్నా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరించారు.

13 మంది ఐఏఎస్‌ల బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

కోసం ఎదురుచూస్తున్న సీహెచ్ హరికిరణ్‌ను ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా, శివశంకర్ లాహోటిని ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా, జి.సృజనను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా, చిట్టెం లక్ష్మిని ఆయూష్ డైరెక్టర్‌గా ఇంటర్ బోర్డు కార్యదర్శిగా కృష్ణ ఆదిత్యను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్‌ను కార్మిక శాఖ కమిషనర్‌గా, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెన్షియల్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌కు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల సమన్వయ కర్తగా అదనపు బాధ్యతలు అప్పగించారు.



చరిత్రలో నిలిచిపోయే సినిమా

వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ ఆర్ టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వైజాగ్ లో ప్రీరిలీజ్ ఈవెంట్ ని ఘనంగా నిర్వహించారు.
హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'బర్మా నుంచి వైజాగ్ కి శరణార్థిగా వచ్చిన వాసు అనే కుర్రాడు కథ ఇది. ఒక మాస్ సినిమా చేద్దాం, అందరికీ నచ్చే సినిమా చేద్దామని భావిస్తున్నప్పుడు కరుణ కుమార్ ఈ కథతో వచ్చారు. తను అద్భుతమైన మేకర్. ఈ 14న ఈ సినిమా మీ అందరి ముందుకు వస్తుంది. టార్గెట్ రెండు సార్లు మిస్ అయింది. ఈసారి మాత్రం గట్టిగా కొడతాను. నేను మామూలుగా మాటలు చెప్పే వ్యక్తిని కాదు. కానీ ఈసారి సినిమా చూసి, ఆ నమ్మకంతో చెప్తున్నాను' అని అన్నారు.
నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, 'ఈ సినిమా తర్వాత పరిశ్రమలో వరుణ్ తేజ్ వన్ అఫ్ ది బిగ్గెస్ట్ మాస్ హీరో అవుతారు. డైరెక్టర్ ఎంతో రీసెర్చ్ చేసి కథ రాసుకున్నారు. టీం చేసిన హార్డ్ వర్క్ కి డెఫినెట్ గా ఈ మూవీ మంచి విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను' అని చెప్పారు.
డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ,' వైజాగ్ కి చాలా పెద్ద చరిత్ర ఉంది. ఆ చరిత్రలో కొంత పార్ట్ ని ఈ సినిమాగా చూపిద్దాం అనుకున్నాను. ఒక చిన్న మత్స్యకార గ్రామంగా మొదలై వైజాగ్ ఈరోజు ప్రపంచ పటంలో ఒక పవర్ హౌస్ గా నిలిచింది. ఇంత దూరం వచ్చిందంటే దీని వెనక చాలామంది మనుషులు ఉన్నారు. వైజాగ్ లో పుట్టి పెరిగిన వారి జీవితాలు చాలామందికి తెలియదు. ఆ జనరేషన్ ని మళ్ళీ ఒకసారి క్రియేట్ చేద్దామనుకున్నాను. వైజాగ్ లో సామ్రాజ్యాల స్థాపించిన వాళ్ళు ఉన్నారు. వాళ్లందరి ఇన్స్పిరేషన్ గా తీసుకొని ఈ సినిమా చేశాను' అని అన్నారు.
నిర్మాత డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల మాట్లాడుతూ,'మా బ్యానర్ లో జరిగిన ఫస్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ 'హాయ్ నాన్న'కి వైజాగ్ వచ్చాము. మీరు గొప్పగా ఆదరించారు. ఈ సినిమా నిన్ననే చూశాను. వరుణ్ తేజ్ ఈ సినిమాకి ప్రాణం పోశారు. చరిత్రలో నిలిచిపోయే సినిమా ఇది. కరుణ్ కుమార్ చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశారు' అని తెలిపారు.

అమ్మ ప్రేమ లాంటి ఊరి కథ



సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, శ్రీవిష్ణు

తన తొలి మూవీ 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీని అనౌన్స్ చేశారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ఎం ఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైన సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రామానాయుడు స్టూడియోస్ లో పూజా కార్యక్రమాలతో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు హీరో శ్రీవిష్ణు క్లాప్ కొట్టారు. సురేష్‌బాబు కెమెరా స్విచాన్ చేశారు. దర్శకులు శ్రీకాంత్ ఓదెల, శౌర్యువ్, మహేష్ బాబు పి తొలి షాట్‌కి దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్‌ని అల్లు అరవింద్ మేకర్స్‌కి అందజేశారు. నిధి ప్రదీప్ హీరోయిన్ గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్నారు.
హీరో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ, 'నేను చేసిన ఫస్ట్ సినిమా 'మేం ఫేమస్' నీ అందరూ చాలా గొప్పగా ఆదరించారు. నెక్స్ట్ ఎలాంటి ప్రాజెక్ట్ చేయాలని ఏడాదిన్నరగా ఆలోచించాను.చాలా కథలు విన్నాను.అలాంటి సమయంలో ఈ సినిమా రైటర్, డైరెక్టర్ సుభాష్ చంద్ర ఈ కథ చెప్పారు. ప్యూర్ ఆంధ్ర, భీమవరం వైబ్ లో అద్భుతంగా వుంది. అభినవ్ చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. చాలా మంచి కథ తీసుకోచ్చారు' అని అన్నారు.
హీరోయిన్ నిధి ప్రదీప్ మాట్లాడుతూ, ' ఈ ప్రాజెక్ట్ లో పార్ట్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది.చాలా మంచి స్క్రిప్ట్ ఇది. ఈ సినిమాతో హీరోయిన్ గా పరిచయం కావడం చాలా హ్యాపీగా ఉంది' అని తెలిపారు.
డైరెక్టర్ సుభాష్ చంద్ర మాట్లాడుతూ,'ఇది అమ్మ ప్రేమ లాంటి ఒక చక్కటి ఊరు కథ. గోదారి గట్టున కూర్చొని ఫ్రెండ్స్ తో కబుర్లు చెప్పుకుంటే ఎలా ఉంటుందో ఈ సినిమా అంత హాయిగా ఉంటుంది. ఇందులో రెండు ప్రేమ కథలు ఉన్నాయి. సుమంత్, హీరోయిన్ ది ఒక లవ్ స్టోరీ అయితే, తండ్రీకూతుర్లది ఒక లవ్ స్టోరీ' అని చెప్పారు

ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు



రామ్ కుమార్ , గోపీ మోహన్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'ధూం ధాం'. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మించారు. దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందించిన ఈ సినిమా ఇటీవల విడుదలై, సకుటుంబంగా ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ గురించి ప్రొడ్యూసర్ రామ్ కుమార్ మాట్లాడుతూ, 'మా సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. థియేటర్స్ లోకి వెళ్లిన వాళ్లంతా ఎంటర్ టైన్ అవుతున్నారు. కలెక్షన్స్ బాగున్నాయి. ఈ సినిమాతో చేతన్ కుటుంబ ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. మా సంస్థలో మరొక మూవీని మరికొద్ది రోజుల్లో అనౌన్స్ చేస్తాం' అని చెప్పారు.
రైటర్ గోపీ మోహన్ మాట్లాడుతూ, 'ఈ సినిమా ఫస్టాఫ్ లో మంచి పాటలు, సెకండాఫ్ లో కామెడీ ఉండాలని ప్లాన్ చేశాం. మేము అనుకున్నట్లే సాంగ్స్ కు , కామెడీని ఆడియెన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఫస్ట్ మూడు రోజులు యూత్ ఎక్కువగా మూవీస్ చూస్తుంటారు. ఈరోజు నుంచి ఫ్యామిలీస్ మా మూవీకి బాగా వస్తారని ఆశిస్తున్నాం. కొడుకుని ప్రేమించే తండ్రి, తండ్రిని బాగా గౌరవించే కొడుకు కథ ఇది. నా నెక్స్ట్ మూవీ గల్లా జయదేవ్ రెండో అబ్బాయితో ప్లాన్ చేస్తున్నా. నా డైరెక్షన్ లోనే ఆ సినిమా చేస్తాను' అని అన్నారు.

తొలి టెస్టుకు ఆసీస్ జట్టు ఇదే

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ



సిడ్నీ: ఈనెల 22నుంచి జరిగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్‌తో తలపడే ఆస్ట్రేలియా జట్టును ఆ దేశ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. యువ బ్యాటర్ మెక్‌స్వీనేకు చోటు కల్పించిన బోర్డు... 13మంది ఆటగాళ్ల బృందానికి కెప్టెన్‌గా కమిన్స్ ఎంపికయ్యాడు. తొలి టెస్ట్‌కు సీనియర్లకు చోటు కల్పించిన బోర్డు.. యువ ఆటగాడు మెక్‌స్వీనే టెస్టుల్లో అరంగేట్రం చేయనున్నాడు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా ఏ జట్టు అయితే సిరీస్‌ను చేజిక్కించుకుంటే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్స్‌కు చోటు దక్కించుకోనున్నాయి. ఈ క్రమంలో ఇరుజట్లు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. భారతజట్టు స్వదేశంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ వైట్‌వాష్‌కు గురవ్వడంతో ఈ సిరీస్ గెలుపు తప్పనిసరి అయ్యింది. భారత్ 4-0తో టెస్ట్ సిరీస్‌ను నెగ్గితే నేరుగా డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరనుంది.

తొలి టెస్టుకు ఆసీస్ జట్టు: కమిన్స్(కెప్టెన్), బోలాండ్, అలెక్స్ క్యారీ, హేజిల్‌వుడ్, హెడ్, ఇంగ్లిస్, ఖవాజా, లబూషేన్, లియాన్, మిచెల్ మార్ష్, మెక్‌స్వీనే, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్.

పట్నా పైరెట్స్ ఘన విజయం

ప్రొ కబడ్డీ సీజన్-11



లక్నో: ప్రొ కబడ్డీ సీజన్-11లో పట్నా పైరెట్స్ తన జోరును కొనసాగిస్తోంది. సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో పట్నా జట్టు 40-27పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. పట్నా జట్టులో అయాన్(10), దేవాంక్(6) రైడ్స్‌లో రాణించగా.. సందీప్(5), దీపక్(4) ట్యాకిల్స్‌లో మెరిసారు. ఇక గుజరాత్ జట్టులో పార్థీక్(5), గుమన్(5) రైడ్స్‌లో రాణించగా.. ట్యాకిల్స్‌లో రాకేశ్(4), మోహిత్(4) మాత్రమే రాణించారు. పట్నా జట్టు నాలుగుసార్లు గుజరాత్‌ను ఆలౌట్ చేయగా.. రైడ్‌ల రూపంలో 19, ట్యాకిల్స్ ద్వారా 14పాయింట్లు సాధించింది. ఈ గెలుపుతో పట్నా 7మ్యాచుల్లో 22పాయింట్లతో 7వ స్థానానికి ఎగబాకింది.

సంగీత సేనకు తొలి విజయం

ఆసియాకప్ మహిళల హాకీ



రాజ్‌గిర్(బీహార్): మహిళల ఆసియాకప్ హాకీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారతజట్టు శుభారంభం చేసింది. సోమవారం జరిగిన గ్రూప్ లీగ్ తొలి మ్యాచ్‌లో భారత్ 4-0గోల్స్‌తో మలేషియాపై ఘన విజయం సాధించింది. కెప్టెన్ సలీమా నేతృత్వంలోని భారత జట్టు తొలుత డిఫెన్స్‌కే ప్రాధాన్యతనిచ్చింది. తొలి గోల్‌ను 6వ నిమిషంలో సంగీత కుమారి కొట్టి భారత్‌కు 1-0 ఆధిక్యతలో నిలిపింది. తొలి అర్ధభాగం ముగిసే సరికి భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఈ అర్ధభాగంలో ఎక్కువ పెనాల్టీ కార్నర్‌లు లభించినా గోల్ చేయడంలో విఫలమైంది. ఇక మూడో క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్ కోసం తీవ్రగా ప్రయత్నించినా.. భారత్ 2గోల్స్ కొట్టగా.. మలేషియా ఆటగాళ్లను భారత మహిళా డిఫెండర్లు సమర్థవంతంగా నిలువరించారు. మూడో క్వార్టర్‌లో ప్రీతీ దూబే రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచింది. దీంతో మూడో క్వార్టర్ ముగిసే సరికి భారత్ 3-0గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. సంగీత కుమారి నాల్గో క్వార్టర్‌లో ఒక గోల్ కొట్టడంతో భారత్ 4-0తో విజయం సాధించింది. ఈ ఏడాది ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో ఆడిన 16 మ్యాచ్‌లలో భారత్ ఏకంగా 13 మ్యాచ్‌లలో ఓడింది.

అంతేగాక పారిస్ ఒలింపిక్స్‌కూ అర్హత సాధించలేదు. దీంతో ఈ ఆసియా కప్‌లో రాణించి మార్గం సుగమనం చేసుకుంది. 14న జరిగే రెండో లీగ్ పోటీలో భారతజట్టు థాయ్‌లాండ్‌తో తలపడనుంది.

ఛాంపియన్స్ ట్రోఫీపై నీలి నీడలు..?

పాక్ ప్రభుత్వ నిర్ణయంపైనే పీసీబీ ఆశలు



లాహోర్: వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీ సజావుగా సాగే సూచనలు కనబడడం లేదు. భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) టీమిండియా ఆటగాళ్లను పాకిస్తాన్‌కు పంపేందుకు సుముఖంగా లేకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. హైబ్రీడ్ మోడల్‌కు బిసిసిఐ ప్రతిపాదిస్తుండగా.. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) అందుకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు సిద్ధమవుతున్న పాక్‌కు ఇబ్బందులు తప్పడం లేదు. భారత జట్టు అక్కడికి వెళ్లేది లేదని పాక్ క్రికెట్ బోర్డుకు ఐసిసికి నివేదించింది. దీంతో పాక్‌కు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. హైబ్రిడ్ మోడల్‌కు ఒప్పుకొనేది లేదంటూ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా.. ఒకవేళ టోర్నీ రద్దయితే ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి. భారత్ లేకుండా ఆడించినా, టోర్నీ నిర్వహించినా ఫలితమదే. దీంతో ఈ నిర్ణయాన్ని తమ ప్రభుత్వం చేతుల్లో పెట్టాలని పిసిబి నిర్ణయించింది. ఈమేరకు ఐసిసి పంపిన ఈ-మెయిల్‌ను ప్రభుత్వానికి పిసిబి పంపినట్లు సమాచారం. ఐసిసి మాత్రం షెడ్యూలింగ్ పేరుతో దాన్ని రద్దు చేసే యోచనలో ఉన్నట్లు వార్తలూ వచ్చాయి. హైబ్రిడ్ మోడల్‌కు పాక్ అంగీకరిస్తే.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ లేదా షార్జా వేదికగా నిర్వహించే అవకాశం ఉంది. భారత్ నిర్ణయాన్ని మాత్రం పాక్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్, ఇంజమాముల్ హక్ తప్పుబట్టారు. ఐసిసి టోర్నీలను బిసిసిఐ ఓ జోక్‌గా మార్చేసిందని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత జట్టు వస్తే సకల మర్యాదలు చేసి, సాదరంగా ఆహ్వానిస్తామని ఇప్పటికే పాక్ కెప్టెన్ రిజ్వాన్ తెలిపిన సంగతి తెలిసిందే. అయితే, భద్రతాపరమైన కారణాలతో టీమిండియాను పంపేందుకు బిసిసిఐ అంగీకరించడం లేదు.

14న ఎల్బీ స్టేడియంలో ప్రజా విజయోత్సవాలు ప్రారంభం

- 14 వేల మంది పిల్లలతో విద్యాదినోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 14వ తేదీన హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. దాదాపు 14 వేల మంది పాఠశాల విద్యార్థులతో విద్యాదినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో ఈ ఏడాది కాలంలో విద్యార్థుల కోసం చేసిన గణనీయమైన మార్పులు, డైట్ చార్జీల పెంపు, రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ తదితర ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని ఆమె గుర్తుచేశారు. ఎల్బీ స్టేడియంలో ఈనెల 14న నిర్వహించే కార్యక్రమ ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, బుర్రా వెంకటేశం, కార్యదర్శి శరత్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 14 నుంచి డిసెంబర్ తొమ్మిదో తేదీ వరకు 26 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారని గుర్తుచేశారు.ఈ ఉత్సవాలలో మొదటి రోజైన 14న ప్రభుత్వ, గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మోడల్ అసెంబ్లీ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, ఈ ఏడాది కాలంలో విద్యాశాఖలో వచ్చిన గణనీయ మార్పులు, అభివృద్ధిపై ఏవీ ప్రదర్శన ఉంటుందని చెప్పారు. విద్యాశాఖపై ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్‌ను సీఎం ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతీ జిల్లా నుంచి విద్యార్థులు హాజరవుతారని వివరించారు. ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎండా, వానలకు విద్యార్థులు ఇబ్బంది పడకుండా షామియానాలు, నిరంతర విద్యుత్ సరఫరా, హాజరయ్యే విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక వేదిక నిర్మాణం తదితర ఏర్పాట్లను చేపట్టాలని చెప్పారు.

సీసీఐ కేంద్రాల వద్ద యథాతథంగా కొనుగోళ్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీసీఐ విధించిన నిబంధన సంబంధించిన జిన్నింగ్ మిల్లుల యజమానులు లేవనెత్తిన అంశాలపై చర్చించి పరిష్కరించిన నేపథ్యంలో మంగళవారం నుంచి సీసీఐ కేంద్రాల వద్దనే పత్తి కొనుగోళ్లు నిర్వహించనున్నట్టు మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లుల యజమానులు నిరసన నేపథ్యంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో రైతుల సంక్షేమం, ప్రయోజనాల దృష్ట్యా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్, సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తాతో పాటు రాష్ట్ర కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇతర సభ్యులతో చర్చించారు. సీసీఐ విధించిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లుల అభ్యంతరాలను చర్చించి పరిష్కరించినట్టు తెలిపారు. ఈ మేరకు పత్తి మార్కెట్లు, సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద యథాతథంగా కొనుగోళ్లు నిర్వహించనున్నట్టు తెలిపారు.

మోడీ పరివార్‌ది విభజన సిద్ధాంతం

- రవీంద్రభారతిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి
- పలువురికి అవార్డుల ప్రదానం

దేశాభివృద్ధి పథంలో గాంధీ పరివార్ : సీఎం ఎ.రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-కల్చరల్

ఒకవైపు దేశాన్ని మతపరంగా విభజించే సిద్ధాంతంతో మోడీ పరివార్ ముందుకెళ్తుండగా.. మరోవైపు హిందూ-ముస్లిం ఐక్యతతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నేడు ఈ రెండు సిద్ధాంతాలే ఉన్నాయని చెప్పారు. ప్రజలు గాంధీ ఆలోచన వైపా.. గాడ్సే ఆలోచనల వైపా.. నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాబోయే మహారాష్ట్ర, జార్ఖండ్ శాసన సభల ఎన్నికల్లో గాడ్సే వారసులను చిత్తుగా ఓడించేందుకు ఇక్కడి ముస్లిం సోదరులు సహకరించి దేశ సమైక్యతలో భాగస్వాములు కావాలని కోరారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతి ప్రధాన వేదికపై తెలంగాణ ఉర్దూ అకాడమీ నిర్వహణలో జాతీయ విద్యాదినోత్సవం, మైనారిటీ సంక్షేమ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..ముస్లింలు, హిందువులు ప్రభుత్వానికి రెండు కండ్లు అని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరమన్నారు. మైనారిటీ సంక్షేమం కోసం విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆనాడు నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసి.. దేశ విద్యావిధానం రూప కల్పనలో భాగస్వామి అయ్యారని గుర్తు చేశారు. ఆ విద్యా విధానం వల్లే నేడు ఎందరో సివిల్ సర్వీసుల్లో, ఇతర రంగాల్లో ఉన్నత విద్యావంతులుగా దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై అప్పుడప్పుడు అలిగినా ముస్లింలు ఎప్పుడూ తమ పార్టీ పక్షమేనని వివరించారు. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకులకు సీట్లు ఇచ్చినా ఒక్కరినీ గెలిపించుకోలేకపోయామని, అయినా షబ్బీర్ అలీని సలహాదారుగా, శాసన మండలి సభ్యులుగా అమీర్‌అలీ ఖాన్‌ను తీసుకున్నామని అన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ముస్లింలకు రిజర్వేషన్ కోసం పోరాడుతున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. మోడీ, షాలు తెలంగాణలో ముస్లింల రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తహెర్ బిన్ అహ్మద్ స్వాగతం పలుకుతూ.. రేవంత్ పాలనలో ముస్లింలకు సంక్షేమ కార్యక్రమాలు తప్పక అందుతాయన్నారు. ఉర్దూ భాషా ఉపాధ్యాయ నియామకాలకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఉర్దూ జర్నలిస్టుల కోసం ఉర్దూ కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, మురికివాడల్లో విద్యా వాలంటీర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంత రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు. అంతకుముందు వివిధ రంగాల్లో రాణిస్తున్న ముస్లిం ప్రముఖులకు, వృత్తి విద్యా రంగంలో మెరిట్ సాధించిన విద్యార్థులకు అవార్డ్స్ బహుకరించారు.

కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

(మొదటిపేజీ తరువాయి)

కూరుకున్న ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది. 49 లక్షలా 90 వేల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగించు కుంటున్నాయి.రూ.500కే ఆడబిడ్డలు వంటగ్యాస్ సిలిండర్ అందుకోగలుగు తున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందుకోగలుగుతున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో చిక్కుముడి విప్పుతూ పది నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేశాం. గతేడాది డిసెంబర్ 7న మేం బాధ్యతలు తీసుకున్న ఎల్బీ స్టేడియంలోనే నియామక పత్రాలు అందించి నిరుద్యోగుల తల్లిదండ్రుల కండ్లల్లో ఆనందం చూశాం. ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న 35వేల టీచర్ బదిలీలు పూర్తి చేశాం. ఇది మన ప్రజా ప్రభుత్వం. కేసీఆర్ వాస్తు కోసం సచివాలయం, ప్రగతి భవన్ కట్టుకొన్నారు, మా ప్రభుత్వం 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 563 గ్రూప్-1 ఉద్యోగాలకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించాం. త్వరలో నియామకపత్రాలు అందించి వారిని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేస్తాం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. "మీరు లేకపోయినా ఏం బాధలేదు. మీతో ప్రజలకేం పనిలేదు. తెలంగాణ సమాజం మరిచిపోయింది. ఇప్పటికైనా మీలో మార్పు రావాలి. ప్రభుత్వం చేసే మంచి పనులకు మద్దతు ఇవ్వండి" అని కేసీఆర్‌కు సూచించారు.

యువత మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా చూడాలి

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలైతున్నారని, వారిని గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో కొంత మంది వ్యక్తులు ఫాంహౌసుల్లో డ్రగ్స్ మత్తులో దీపావళి జరుపుకుంటున్నారని విమర్శించారు. వాటిని అరికట్టేందుకు పోలీస్ శాఖతో కలిసి రవాణా శాఖ తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. "కొత్తగా ఎంపికైన ఎంవీఐలు ఈ వేదికగా సూచన చేస్తున్నా. మీ గ్రామంలో విద్యార్థులు, నిరుద్యోగులతో మాట్లాడండి. పోటీపరీక్షలకు సిద్ధమయ్యేలా స్ఫూర్తి నింపండి. చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వస్తుందని వారికి విశ్వాసం కల్పించండి. ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించండి" అని సీఎం వారికి దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ కాలుష్య నగరంగా మారిపోతుందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. నగరాన్ని కాపాడేందుకు మూసీ పునరుజ్జీవం కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. ఆర్టీసీలోని పాత బస్సులను ఇతర జిల్లాలకు పంపించి 3వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో త్వరలో కొత్త రవాణా పాలసీని తీసుకుని రానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు సి.రమేష్, మమతా ప్రసాద్, డీటీసీలు శివలింగయ్య, చంద్రశేఖర్‌గౌడ్, తెలంగాణ రవాణా శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి. రవీంద్ర కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏలు, ఎంవీఐలు, ఏఎంవీఐలు తదితరులు పాల్గొన్నారు.

దీన్ని దాడి అనకండి

లగచర్ల ఘటనపై వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ స్పందించారు. ట్రెసా, టీఎన్‌జీఓ జిల్లా అధికారులు దాడిని నిరసిస్తూ.. విధులను బహిష్కరించి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టగా వారిని కలెక్టర్ వారించి అది దాడి కాదని, తనపై దాడి జరగలేదని తెలిపారు. కాగా, ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా లగచర్ల గ్రామసభలో పాల్గొనడానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కాడ ప్రత్యేక అధికారి కె.వెంకట్‌రెడ్డి, కొండగల్ తహసీల్దార్ విజయ్, ఇతర రెవెన్యూ సిబ్బందిని బాధిత రైతులు కొంతమంది తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ ఘటనపై ఐజీ సత్యనారాయణ,ఎస్పీ కె.నారాయణరెడ్డితో కలిసి కలెక్టర్ చర్చించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని..నిరసన చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. మీడియా కూడా అడగటంతో.. తనపై జరిగినది దాడి కాదని, దాన్ని దాడి అనకూడదని అన్నారు.రైతులు తనతో మాటాడటానికి పిలిచారని,తాను వారితో మాట్లాడటానికి వెళ్లానని, జరిగిన ఘటన పోలీసువాళ్లు చూసుకుంటారని తెలిపారు.తన విధులు తాను నిర్వహిస్తానని,జిల్లా ఉద్యోగులు తమ విధులు నిర్వహించాలని వారికి నచ్చజెప్పారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం : మల్టీ జోన్ 2 ఐజీ సత్యనారాయణ

లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ కాడ ప్రత్యేక అధికారి, డీఎస్పీపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని మల్టీ జోన్-2 ఐజీ సత్యనారాయణ అన్నారు. వికారాబాద్‌లోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐజీ మాట్లాడారు. రైతులు నిరసన వ్యక్తం చేస్తుంటే కొంతమంది జిల్లా అధికారులపై దౌర్జన్యం చేశారని, రాళ్లతో విచక్షణా రహితంగా కొట్టారని తెలిపారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే దాడి చేసి గాయపరిచారని చెప్పారు. ఇప్పటికే మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసి 15 మందిని గుర్తించామని చెప్పారు. దాడిలో 120 మంది దాకా ఉన్నారని, రైతులను రెచ్చగొట్టే విషయంలో మూగవోని సురేష్ ప్రధాన పాత్ర పోషించారని చెప్పారు. పథకం ప్రకారం జిల్లా అధికారులను గ్రామంలోకి తీసుకెళ్లారని తెలిపారు. పోలీసులు ఎప్పుడూ రైతుల పక్షాన ఉంటారని, రైతులకు సహాయం చేద్దామని వచ్చిన అధికారులపై దౌర్జన్యం చేసి దాడులు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

జిల్లా ఉద్యోగుల విధుల బహిష్కరణ : ట్రెసా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయేందర్, రాష్ట్ర కార్యదర్శి మనోహర్ చక్రవర్తి

లగచర్లలో అధికారులపై జరిగిన దాడిని ట్రెసా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయేందర్, రాష్ట్ర కార్యదర్శి మనోహర్ చక్రవర్తి తీవ్రంగా ఖండించారు. గ్రామస్తులకు ఇబ్బందులు ఉంటే అధికారులకు చెప్పాలి కానీ భౌతికదాడులకు దిగడం సరికాదన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దాడికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి విధుల బహిష్కరణ, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగులందరూ నల్లబాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని అన్నారు.

వికారాబాద్ కలెక్టర్‌పై దాడికి టీఎన్జీవో, టీజీవో ఖండన

- నిరసనగా నేడు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తోపాటు కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై కొంతమంది రైతుల పేరు మీద జరిగిన దాడిని టీఎన్జీవో, టీజీవో తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు ఆయా సంఘాల అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులు ముజీబ్ హుస్సేని, ఎ.సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీనికి నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. నిందితులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని, జిల్లా అత్యున్నత అధికారిగా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో ప్రభుత్వ ఉద్యోగుల రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ పరిష్కరించుకోవడానికి మార్గం తప్పక ఉంటుందని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సంయుక్త కార్యాచరణే కీలకం

వాతావరణ నిధి తక్షణావశ్యకత

- అజర్‌బైజాన్ రాజధానిలో ఆరంభమైన వాతావరణ చర్చలు



బాకూ : ప్రపంచవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ, 2024 సంవత్సరం అత్యధిక వేడిమి గల సంవత్సరంగా నమోదవచ్చని హెచ్చరికలు వెలువడిన తరుణంలో వాతావరణ మార్పులపై చర్చలు అజర్‌బైజాన్ రాజధాని బాకూలో సోమవారం ప్రారంభమయ్యాయి. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అవసరమైన వాతావరణ నిధిపై తక్షణమే చర్చ జరగాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. అయితే తాజాగా అమెరికా అధ్యక్ష పీఠాన్ని మళ్లీ ట్రంప్ అధిష్టించడంతో ఈ చర్చలపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గ్లోబల్ వార్మింగ్‌ను కట్టడి చేసే చారిత్రక పారిస్ ఒప్పందం నుండి అమెరికా వైదొలగుతుందనే భయాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో వాతావరణ చర్చలు మళ్ళీ గాడి తప్పడాన్ని భరించే పరిస్థితి లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలను నమోదు చేసిన ఈ దశాబ్దం

2015-2024 దశాబ్ద కాలం అత్యధిక వేడిమి గల దశాబ్ద కానుందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) హెచ్చరించింది. ఆరు అంతర్జాతీయ డేటాబేస్‌ల ప్రాతిపదికన సోమవారం వెలువరించిన కొత్త నివేదికలో ఈ విషయం వెల్లడించింది. తీవ్రమైన వాతావరణ మార్పులతో మంచు ఫలకాలు కరిగి నీరవడం, సముద్ర మట్టాలు పెరగడం, ఫలితంగా పలు దేశాలు విపత్కర పరిస్థితులను ఎదుర్కొనడం జరుగుతోందని పేర్కొంది. పారిస్ వాతావరణ ఒప్పంద లక్ష్యాలు గొప్ప ప్రమాదంలో పడుతున్నాయని హెచ్చరించింది. ప్రతి దేశమూ 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ దిగువకే ఉష్ణోగ్రతలను కట్టడి చేసేందుకు కృషి చేయాల్సి వుంది. కానీ ఇప్పటికే 2024 సంవత్సరం 1.5 డిగ్రీలను దాటేసిందని ఇయు వాతావరణ పర్యవేక్షక సంస్థ కొపర్నికస్ హెచ్చరించింది.

సంయుక్త కార్యాచరణే కీలకం

ప్రపంచ ఆహార భద్రతకు ఈ వాతావరణ మార్పులు తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు, పెను తుపానులు, భారీ వర్షాలు, తరచుగా సంభవిస్తున్న వరదలు, కరువు కాటకాలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలను, ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. మానవ ఆరోగ్యాన్ని అనేక రకాలుగా దెబ్బ తీస్తున్నాయి. అంతేకాదు కీలకమైన మౌలిక వసతులను, జీవనోపాధులను నాశనం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం సమర్ధవంతమైన చర్యలు తీసుకుని తక్షణమే అమలు చేయని పక్షంలో లక్షలాదిమంది ప్రజలు క్షుద్బాధ వైపునకు నెట్టబడతారు.

ఇప్పటికే వాతావరణంలో సంభవిస్తున్న పెను మార్పులతో పంట దిగుబడులు తగ్గిపోయాయి. దీనివల్ల ఆఫ్రికా ఖండం తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది. కొన్ని ఆఫ్రికా దేశాల్లో వాతావరణ మార్పులు పంట దిగుబడులను దాదాపు 40శాతం మేరా ప్రభావితం చేశాయని కొన్ని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఆసియా, లాటిన్ అమెరికా దేశాల్లో సగటు పంట దిగుబడి 20నుండి 30శాతం తక్కువగా వుంటోంది. పశు,వ్యవసాయ రంగాల్లో కూడా ఉత్పాదకత బాగా పడిపోయింది. పైగా వ్యవసాయ రంగంలో చీడపీడలను, తెగుళ్ళను నియంత్రించడం కూడా కష్టమైపోతోంది. కొత్త కొత్త వైరస్‌లు, క్రిమి కీటకాలు పుట్టుకొస్తున్నాయ. కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. పెరుగుతున్న సముద్ర మట్టాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి.

ఇటువంటి పరిస్థితుల్లో యావత్ ప్రపంచం సాహోసేతమైన వాతావరణ కార్యాచరణకు ఉపక్రమించాల్సిన ఆవశ్యకత నెలకొంది. వ్యవసాయంతో సహా అన్ని రంగాలు కాలుష్య కారక వాయువులను తగ్గించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సి వుంది. పంటలను, సాగు పద్ధతులను వైవిధ్యభరితంగా రూపొందించాల్సి వుంది. ఇందుకోసం అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి. ఇవి ఆఫ్రికా వంటి దేశాల్లో చిన్న రైతులకు కూడా అందుబాటులో వుండేలా చూడాలి. అలాగే ఆహార మార్కెట్ల పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా వుంది. నిరుపేద దేశాల్లో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే గ్రామీణ నిరుపేద ప్రజానీకానికి ఉపాధి కల్పనకు కొత్త అవకాశాలను కల్పించాలి. వాతావరణ మార్పులతో వ్యవసాయరంగం కుదేలవుతున్న తరుణంలో వీరు వ్యవసాయేతర రంగాల వైపు దృష్టి సారించేలా చూడాలి. తక్కువ, ఒక మోస్తరు ఆదాయ దేశాల్లో సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయాల్సి వుంది. ఒక్క మాటలో చెప్పాలంటే పైన పేర్కొన్న రంగాల్లో సత్వర కార్యాచరణ చేపట్టడానికి మరిన్ని నిధులు అవసరం. ఇటువంటి సమయంలో అధికాదాయ దేశాలు తమ అంతర్జాతీయ బాధ్యతలను గుర్తెరగాలి. తక్కువ, మధ్య తరగతి ఆదాయ దేశాలకు సాయమందించాలి. బలమైన రీతిలో అంతర్జాతీయ సహకారం వుంటేనే ఆకలి బాధలు లేని ప్రపంచం సాకారమవుతుంది.



మళ్ళీ జపాన్ ప్రధానిగా ఇషిబా

టోక్యో : ప్రధాని షిగెరు ఇషిబాను జపాన్ పార్లమెంట్ సోమవారం మళ్ళీ ఎన్నుకుంది. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా ఇషిబా సంకీర్ణ ప్రభుత్వం అక్టోబరు 27 జరిగిన ఎన్నికల్లో తీవ్ర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఉభయ సభల పార్లమెంట్‌లో 465 సీట్లు కలిగిన, చాలా శక్తివంతమైన దిగువ సభలో ఇషిబా పాలక లిబరల్ డెమొక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి), జూనియర్ భాగస్వామి కొమెటో మెజారిటీని కోల్పోయాయి. పార్టీ ఆర్థిక కార్యకలాపాల పట్ల ప్రజలకు గల తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం ఈ ఫలితాల్లో కనబడింది. కాగా, ఎన్నికలు ముగిసిన 30రోజుల్లోగా కొత్త నేతను ఎన్నుకోవాల్సి వుంది. అందుకోసం ప్రత్యేక పార్లమెంటరీ సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఇషిబా ఈ పోటీలో 221-160ఓట్ల తేడాతో ప్రతిపక్ష నేత యోషిహికో నొడాను ఓడించారు. గత కేబినెట్ సభ్యుల్లో చాలామందిని తిరిగి నియమించే అవకాశాలు వున్నాయి. ఎన్నికల్లో ఓడినా ఇషిబా గద్దె దిగడానికి తిరస్కరించారు. ప్రభుత్వ సుస్థిరతను మరింత పెంచడానికి అవసరమైతే అదనపు సంకీర్ణ భాగస్వాములకు సహకరించడానికి కూడా సిద్ధమని చెప్పారు. కాగా, బడ్జెట్ సహా ఇతర అంశాలకు సంబంధించిన విధానాలపై ప్రతిపక్షం నుండి ఆమోదాన్ని పొందేందుకు ఇషిబా రాబోయే రోజుల్లో పోరాటం చేయాల్సి వుంటుంది.

బెంగాల్ బీజేపీ అధ్యక్షుడికి ఈసీ షోకాజ్ నోటీసు


న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్‌కు ఎలక్షన్ కమిషన్ సోమవారం షోకాజ్ నోటీసు జారీ చేసింది. జాతీయ చిహ్నం, పశ్చిమ బెంగాల్ పోలీసులపై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై సోమవారం రాత్రి 8 గంటలలోపు వివరణ ఇవ్వాలని ఈ నోటీసులో ఆదేశించింది. రాష్ట్రంలోని తల్దంగ్రా అసెంబ్లీ స్థానం ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఈ నెల 7న జరిగిన బహిరంగ సభలో సుకాంత ఈ వ్యాఖ్యలు చేశారు. సుకాంతపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీఎంసీ ఈసీని ఆశ్రయించింది.

మాజీ ఎంపీ ప్రజ్వల రేవన్న బెయిల్ పిటీషన్ కొట్టివేత

న్యూఢిల్లీ : లైంగికదాడి, వేధింపుల కేసులో అరెస్టయిన జేడీ(ఎస్) మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవన్న దాఖలు చేసి బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ కేసులో రేవన్న బయటకు వస్తే విచారణను ప్రభావితం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. రేవన్నకు బెయిల్ తిరస్కరిస్తూ అక్టోబర్ 21న కర్నాటక హైకోర్టు వెల్లడించిన తీర్పుపై జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీంతో ఆరు నెలలు తరువాత మళ్లీ బెయిల్ కోసం పిటీషన్ వేసే అవకాశం ఇవ్వాలని రేవన్న తరుపు న్యాయవాది ముకుల్ రోహత్గి సుప్రీంకోర్టును అభ్యర్థించారు. దాని గురించి ఇప్పుడే చెప్పలేమని ధర్మాసనం తెలిపింది. మొత్తం నాలుగు కేసుల్లో రేవన్నను కర్ణాటక సిట్ అరెస్టు చేసింది. రేవన్న మాజీ ప్రధానమంత్రి హెచ్‌డి దేవగౌడ మనవడు, హోలెనరసిపుర ఎమ్మెల్యే హెచ్‌డి రేవన్న కుమారుడు అనే విషయం తెలిసిందే.

కాలుష్యాన్ని ప్రోత్సహించడాన్ని మతం సమర్థించదు : సుప్రీంకోర్టు

- ఈ నెల 25లోగా శాశ్వత బాణసంచా నిషేధంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశం



న్యూఢిల్లీ : కాలుష్యాన్ని ప్రోత్సహించడాన్ని లేదా ప్రజల ఆరోగ్యంతో రాజీపడే కార్యకలాపాలకు ఏ మతం కూడా మద్దతు ఇవ్వదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం కాలుష్య రహిత వాతావరణంలో జీవించడం ఒక ప్రాథమిక హక్కు. అలాగే, ఏ మతం కూడా కాలుష్యాన్ని ప్రోత్సహించే లేదా ప్రజల ఆరోగ్యంతో రాజీపడే చర్యలను ప్రోత్సహించదని మేం భావిస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. అలాగే సంబంధిత భాగస్వామ పక్షాలతో చర్చించిన తరువాత ఈ నెల 25లోపు శాశ్వత బాణసంచాపై నిషేధం తీసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

దేశరాజధానిలో బాణసంచా నిషేధాన్ని సమగ్రంగా అమలు చేయడంలో విఫలమైన ఢిల్లీ పోలీసులు కేవలం ముడిసరుకును మాత్రమే స్వాధీనం చేసుకోవడం ఒక కంటితుడుపు చర్యగా విమర్శించింది. శాశ్వత బాణసంచా నిషేధం గురించి ఇందుకు సంబంధించిన భాగస్వామ పక్షాలందరికీ తక్షణమే సమాచారం ఇవ్వాలని, బాణాసంచా తయారీ, విక్రయాల నిషేధం గురించి వివరణ ఇవ్వాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. అలాగే బాణసంచా నిషేధాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, నిషేధం అమలు కోసం తీసుకున్న చర్యలను పేర్కొంటూ వ్యక్తిగతంగా అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కూడా ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది.

2020 ఢిల్లీ అల్లర్ల కేసు

- గుల్ఫిషా ఫాతిమా బెయిల్ పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ : 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో 31 ఏండ్ల సామాజిక కార్యకర్త గుల్ఫిషా ఫాతిమా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. అయితే ఫాతిమా బెయిల్ పీల్‌ను ఈ నెల 25న విచారించాలని ఢిల్లీ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ఉపా చట్టం కింద అరెస్టయిన ఫాతిమా నాలుగేండ్ల ఏడు నెలల నుంచి నిర్బంధంలో ఉన్నారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన ఢిల్లీ అల్లర్లకు భారీ కుట్ర చేశారని ఆరోపిస్తూ ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. సరైన విచారణ కూడా లేకుండా ఆమెను నిర్బంధంలోనే ఉంచారని, విచారణలో అనవసర జాప్యం జరిగితే ఉపా చట్టం వర్తించిందని ఆమె తరపు న్యాయవాది కపిల్ సిబాల్ తెలిపారు.

నెతన్యాహూ ఆమోదంతోనే లెబనాన్ పేజర్ పేలుళ్లు

జెరూసలెం : గాజా, లెబనాన్‌లపై అమానుష దాడులతో విరుచుకుపడుతున్న నెతన్యాహూ ప్రభుత్వం ఇటీవల లెబనాన్‌లో పేజర్ పేలుళ్లకు పాల్పడినట్లు ప్రకటించింది. లెబనాన్‌లో పేజర్ పేలుళ్లకు తాను ఓకె చెప్పినట్లు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ప్రకటించారు. నెతన్యాహూ ఆమోదంతోనే లెబనాన్‌లో పేజర్ ఆపరేషన్ చేపట్టినట్లు ఆదివారం ఆయన ప్రతినిధి ఒమర్ దోస్త్రీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని నెతన్యాహూ ధృవీకరించారని అన్నారు.ఈ ఏడాది సెప్టెంబర్‌లో లెబనాన్‌లోని సూపర్‌మార్కెట్లు, వీధుల్లో హిజ్బుల్లా కార్యకర్తలు వినియోగించిన పేజర్లు వరుసగా రెండు రోజుల పాటు పేలిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల్లో పాల్గొన్న హిజ్బుల్లా కార్యకర్తలు వినియోగించిన పేజర్లు కూడా పేలాయి. ఈ ఘటనల్లో సుమారు 40 మంది మరణించగా, సుమారు 3,000 మందికి పైగా గాయపడ్డారు. ఈ పేలుళ్లకు ఇజ్రాయిల్ కారణమని హిజ్బుల్లా గతంలోనే వాదించింది. ఇజ్రాయిల్‌పై ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసింది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో..

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు పోలీసుల నోటీసు
- ఆరోగ్యం బాగాలేక లింగయ్య గైర్హాజరు
- 14న హాజరు కావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ ఆదేశం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో తొలిసారిగా ఒక రాజకీయ నాయకుడికి జూబ్లీహిల్స్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆ కేసులో తమ ఎదుట హాజరు కావాలని ఈ కేసును పర్యవేక్షిస్తున్న ఏసీపీ వెంకటగిరి.. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నోటీసులో కోరారు. ఈనెల 8న జారీ చేసిన ఈ నోటీసులో మూడ్రోజుల్లోగా తమ ఎదుట హాజరు కావాలని ఏసీపీ కోరారు. అయితే, సోమవారంతో నోటీసు గడువు ముగిసినప్పటికీ.. లింగయ్య దర్యాప్తు అధికారుల ఎదుట హాజరు కాలేదు. ఒకపక్క, అధికారులు ఎదురు చూస్తుండగా.. సాయంత్రం సమయంలో అనారోగ్య కారణం వల్ల తాను హాజరు కాలేకపోతున్నానంటూ లింగయ్య నుంచి ఏసీపీకి సమాచారమందింది. అయితే, ఈ నెల 14న తప్పకుండా హాజరు కావాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ.. లింగయ్యకు నోటీసులు పంపించారు. గత ఎనిమిది నెలలుగా జూబ్లీహిల్స్ ఏసీపీ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు జరుపుతున్న విషయం విదితమే. ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి లబ్ది చేకూర్చటానికి విపక్ష కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, ఇతర పార్టీల నాయకులు, చివరకు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్టు దర్యాప్తు అధికారులు తేల్చారు. ముఖ్యంగా, అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు పర్యవేక్షణలో ఏర్పాటు కాబడ్డ ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఫోన్‌ట్యాపింగ్‌లకు పాల్పడినట్టు దర్యాప్తులో బయటపడింది. సంచలనం రేపిన ఈ కేసులో ఇప్పటి వరకు.. అప్పటి ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్ రావు, నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఎస్ఐబీకి చెందిన ఇద్దరు అదనపు ఎస్పీలు తిరుపతన్న, బుజంగరావులను స్పెషల్ టీం పోలీసులు అరెస్ట్ చేయటంతో ఈ నలుగురు నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసు దర్యాప్తును అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టకముందే.. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, మరో అనుమానితుడు ఐ న్యూస్ సీఈఓ శ్రవణ్ కుమార్‌లు దేశం విడిచి అమెరికాకు వెళ్లినట్టు పోలీసుల వద్ద సమాచారం ఉన్నది. ఈ కేసులో నిందితులుగా చేర్చిన వీరిని తీసుకురావటానికి దర్యాప్తు అధికారులు రెడ్‌కార్నర్ నోటీసును కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్‌రావుకు చెందిన పాస్‌పోర్ట్‌ను.. పాస్‌పోర్ట్ అధికారులు రద్దు చేసినట్టు తెలుస్తుండగా.. మరోపక్క, ప్రభాకర్‌రావు అమెరికాలోనే స్థిర పడటానికి గ్రీన్‌కార్డు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు కథనాలు వినిపిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు దర్యాప్తు అధికారులు స్వాధీనపర్చుకున్న ఫోన్‌ట్యాపింగ్ పరికరాలు, హార్డ్‌డిస్కులు, ఇతర ధ్వంసమైన పరికరాలపై పరీక్షలు నిర్వహించిన ఫోరెన్సిక్ ల్యాబ్ నిపుణులు.. ఈ కేసుకు సంబంధించిన మరికొంత సమాచారాన్ని దర్యాప్తు అధికారులకు అందించినట్టు తెలుస్తున్నది. మరొకవైపు, ఇప్పటికే అరెస్టయిన అధికారుల నుంచి విచారణలో అనేక అంశాలను దర్యాప్తు అధికారులు సేకరించారు. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం వెనక పోలీసు అధికారులు మాత్రమే లేరనీ, అప్పటి రాజకీయ ప్రముఖుల హస్తం కూడా ఉన్నట్టు దర్యాప్తు అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే లభించిన కొన్ని ఆధారాలనుబట్టి తాజాగా ఈ కేసులో మొదటిసారిగా రాజకీయ నాయకుడు చిరుమర్తి లింగయ్యను విచారణకు పిలిచినట్టు తెలుస్తున్నది. ఈ కేసులో ఇప్పటి వరకు తేలిన నిందితుల్లో ఒకరితో లింగయ్యకు సన్నిహిత సంబంధాలున్నట్టు బయటపడటంతో ఆయనను విచారించాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించినట్టు సమాచారం.

హీరా గోల్డ్ కేసులో నౌహీరా ఆస్తుల వేలానికి సుప్రీం అనుమతి

- తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా స్కీముల పేరుతో అక్రమంగా డిపాజిట్లు సేకరించి వేల కోట్ల కుంభకోణానికి తెరలేపిన హీరాగోల్డ్ కేసులో ఎండీ నౌహీరా ఆస్తులను వేలం వేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి సుప్రీం కోర్టు అనుమతించింది. అలాగే ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న ఆస్తుల వివరాలను ఈడీకి ఇవ్వాలని నౌ హీరాకు స్పష్టం చేసింది. హీరా గోల్డ్ స్కాం కేసులో దాఖలైన పలు పిటిషన్లపై అక్టోబర్ 18న విచారించిన సుప్రీంకోర్టు ఆ సంస్థ ఎండీకి గతంలో ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేసింది. అలాగే ఈ కేసుకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లను డిస్మిస్ చేసింది. అయితే ఈ కేసులో ఉపశమనం కల్పించాలని కోరుతూ గత నెల 22న నౌహీరా సుప్రీంకోర్టులో మిస్ లీనియస్ అప్లికేషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా తన ఆస్తులు వేలం వేసి డిపాజిటర్ల డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్టు నౌషేరా తరపు న్యాయవాదులు ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ప్రస్తుతం నౌ హీరా పేరుపై హైదరాబాద్‌లోని రెండు ఆస్తులను వేలం వేసేందుకు ఈడీకి అనుమతించింది. అలాగే ఎలాంటి వివాదాలు లేని ఇతర ఆస్తుల వివరాలను ఈడీకి సమర్పించాలని ఆదేశించింది. మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించింది. కాగా, ఈ కేసు డిసెంబర్ 17న మరోసారి ధర్మాసనం ముందుకు వచ్చే అవకాశం ఉంది.

మారుతి సుజుకి కొత్త డిజైర్ విడుదల

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి సరికొత్త డిజైర్ 2024ను విడుదల చేసింది. నాలుగోతరం డిజైన్‌తో పాటు ఫీచర్లు, ఇంజిన్‌లోనూ పలు మార్పులు చేసినట్లు ఆ కంపెనీ వెల్లడించింది. ఎక్స్‌షోరూం వద్ద దీని ప్రారంభ ధరను రూ.6.79 లక్షలుగా నిర్ణయించింది. మారుతి సుజుకిలో 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి కారు ఇదే కావడం విశేషం. ఆరు ఎయిర్ బ్యాగ్‌లు, మారుతీ జెడ్ సిరీస్ 1.2 లీటర్ త్రీ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చింది. మాన్యువల్ వేరియంట్‌లో లీటర్‌కు 24.79 కిలోమీటర్ల మైలేజీ, ఎఎంటి వేరియంట్ లీటర్‌కు 25.71 కిలోమీటర్లు మైలేజీ ఇస్తుందని ఆ కంపెనీ పేర్కొంది.

21న ఒప్పో ఫైండ్ ఎక్స్8 సిరీస్ విడుదల

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ ఒప్పో తన నూతన ఫైండ్ ఎక్స్8 సిరీస్‌ను నవంబర్ 21న గ్లోబల్ మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.ఇండోనేషియాలోని బలిలో ఫైండ్ ఎక్స్8, ఫైండ్‌ఎక్స్8 ప్రోను ఆవిష్కరించనున్నట్లు తెలిపింది. ఫైండ్ ఎక్స్‌ను 5,630 ఎంఎహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ, ప్రోను 5,910 ఎంఎహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీతో అందుబాటులోకి తెస్తోంది.

భారత్- ఇండోనేషియా దళాల 'గరుడ శక్తి' విన్యాసాలు



జకార్తా: 'గరుడ్ శక్తి' పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాల ఉమ్మడి విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, అవగాహనే లక్ష్యంగా నవంబర్ 1న జకార్తాలో ప్రారంభమైన ఈ ప్రత్యేక దళాల విన్యాసాలు నవంబర్ 12వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా భారత్ నుంచి 25మంది సిబ్బందితో కూడిన బృందం జకార్తాలోని సిజాంటుంగ్‌కు బయల్దేరి వెళ్లి అక్కడి సైనికులతో కలిసి విన్యాసాల్లో పాల్గొంది. భారత్ తరపున పారాచూట్ రెజిమెంట్ (స్పెషల్ ఫోర్సెస్) నుంచి సైనికులు ప్రాతినిధ్యం వహించగా.. ఇండోనేషియా నుంచి 40 మంది సైనిక సిబ్బందితో కూడిన ప్రత్యేక దళం కొపాసస్ ప్రాతినిధ్యం వహించింది.'గరుడ్ శక్తి 24 'లో భాగంగా నిర్వహించిన ఈ విన్యాసాలు ఇరు దేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారం పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక సైనిక విన్యాసాల రిహార్సల్స్ ద్వారా పరస్పర చర్యలను మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయి. ప్రత్యేక ఆపరేషన్లకు ప్రణాళిక, పర్యవేక్షణ, ప్రత్యేక దళాల నైపుణ్యాలను అభివ ద్ధి చేయడం, ఆయుధాలు, పరికరాలు, ఆవిష్కరణలు, ఎత్తుగడలపై సమాచారాన్ని పంచుకోవడం వంటివి కీలకాంశాలుగా ఉన్నాయి.

ట్రంప్, పుతిన్ ఫోన్లో మాట్లాడుకోలేదు

వాషింగ్టన్ పోస్ట్ కథనంపై క్రెమ్లిన్ వివరణ



మాస్కో : ఉక్రెయిన్ ఘర్షణలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్ ఫోన్లో మాట్లాడుకోలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో రెండోసారి అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్, పుతిన్‌కు ఫోన్ చేసి మాట్లాడారని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడంపై తన దార్శనికతను గురించి చర్చించారని ఆదివారం వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ఈ నేపథ్యంలో క్రెమ్లిన్ వివరణ వెలువడింది. 'కొన్ని గౌరవనీయమైన వార్తా సంస్థలు ప్రచురించిన సమాచార నాణ్యతకు ఇదొక స్పష్టమైన ఉదాహరణ.' అని పెస్కోవ్ సోమవారం వ్యాఖ్యానించారు. 'ఇది వాస్తవికతతో ఎంత మాత్రమూ సరిపోలడం లేదు. పూర్తిగా కల్పితం. ఈ సమాచారమంతా పచ్చి అబద్ధం." అని ఆయన మీడియాకు స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయమై అమెరికా, రష్యా నేతలు మాట్లాడుకోవడానికి ముందుగానే కీవ్‌కు ఆ సమాచారం తెలియచేశారని, దానికి కీవ్ కూడా ఆమోదాన్ని తెలియచేసిందని వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొనడాన్ని ఉక్రెయిన్ ఇప్పటికే తిరస్కరించింది. ఈ ఫోన్ కాల్ గురించి ఉక్రెయిన్‌కు ముందుగానే తెలియచేశారన్న వార్తలు అబద్ధమని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఆదివారం మీడియాకు తెలిపారు.

తాను గనక రెండోసారి అధికారంలోకి వస్తే 24గంటల్లోగా ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారం సందర్భంగా చెప్తుకుంటూ వచ్చారు. మాస్కో, కీవ్‌లు రాజీ కుదుర్చుకునేలా వారిపై ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా మిలటరీని, ఆర్థిక సాయాన్ని సాకుగా ఉపయోగించాలన్న ఉద్దేశ్యంతో ఆయన వున్నట్లు వార్తలు వచ్చాయి. ఉక్రెయిన్ ఘర్షణలకు కీలకమైన అంశాలు పరిష్కారమైతేనే తాము దేన్నైనా ఆమోదిస్తామని రష్యా ఇప్పటికే స్పష్టం చేసింది. యూరప్‌లో నాటో విస్తరణ కార్యకలాపాలను, రష్యన్లకు వ్యతిరేకంగా కీవ్ అనుసరించే వివక్షాపూరితమైన విధానాలను రష్యా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

పర్యావరణ సమస్యలు లేవనెత్తినందుకు ప్రజా భద్రత చట్టం కింద అరెస్టు

జమ్ముకాశ్మీర్ పోలీసుల దౌర్జన్యం





శ్రీనగర్ : పర్యావరణ సమస్యల అంశాన్ని లేవనెత్తినందుకు ప్రజ భద్రత చట్టం (పీఎస్ఏ) కింద ఒక యువ సామాజిక కార్యకర్తను జమ్ముకాశ్మీర్ పోలీసులు అరెస్టు చేయడం సంచలనం సృష్టిస్తోంది. పైగా ఈ చట్టాన్ని 2016లోనే జమ్ముకాశ్మీర్ హైకోర్టు రద్దు చేసింది. అయినా పోలీసులు ఈ చట్టం కింద అరెస్టు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటన పూర్తి వివరాల ప్రకారం దోడా పట్టణానికి చెందిన 25 ఏళ్ల రెహమతుల్లా ఈ నెల 6న పట్టణంలో పర్యావరణ సమస్యలు గురించి ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్టు చేశారు. పట్టణంలో ఘన వ్యర్థాలు పేరుకుపోతున్నాయని, దోడా డిప్యూటీ కమిషనర్ నియమాలను అమలు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. వ్యర్థాలను అశాస్త్రీయంగా డంప్ చేయడం, నిప్పు అంటించిన కారణంగా ప్రజలు అనారోగ్యం భారీన పడుతున్నారని తెలిపారు. ఈ వీడియో పోస్టు చేసిన తరవాత అంటే ఈ నెల 9న రెహమతుల్లాపై పట్టణ పోలీసులు పిఎస్ఎ కింద కేసు నమోదు చేశారు. ఉగ్రవాదులకు సానుభూతిపరుడిగా రెహమతుల్లా పనిచేస్తున్నాడని ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. ఆదివారం ఉదయం 5 గంటల సమయంలో ఇంటి నుంచి అదుపులోకి తీసుకున్నారు. పర్యావరణ సమస్యలపై ప్రశ్నించినందుకే రెహమతుల్లాను అరెస్టు చేశారని అతని కుటుంబ సభ్యులు, దోడా ఎమ్మెల్యే మహరాజ్ మాలిక్ (ఆప్) పేర్కొంటున్నారు. కాగా, పర్యావరణ సమస్యలపై ప్రశ్నించిన వారిని పిఎస్ఎ చట్టం కింద అరెస్టు చేయడం జమ్ముకాశ్మీర్ పోలీసులకు కొత్త కాదు. కొన్ని రోజుల క్రితమే కిస్తవార్ జిల్లాలోని చీనాబ్ వాల్యీలో నిర్మిస్తున్న పవర్ ప్రాజెక్టుల వలన పర్యావరణ సమస్యలు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఐదుగురు ట్రేడ్ యూనియన్ నాయకులను కూడా పీఎస్ఏ కింద జమ్ముకాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు.